# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 26, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- VI నంబరు --1

శక సంవత్సరము - 1926, శ్రావణం - 4

**MONDAY, THE 26rd JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- VI No. - 1**

4 - Sravan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

**( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై ఐదవ రోజు )**

**సోమవారము, జూలై 26, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**26-7-2004**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. సభా కార్యక్రమము (సభా సంఘం నియామకం)
5. ప్రత్యేక ప్రస్తావన (శ్రీ కళా వెంకటరావు టి.డి.పి. సభ్యులు)

6. ప్రకటన (రాజాజీ ఇన్స్టిట్యూట్ సెమినార్)

7. 2004 – 2005 సం.నకు సంబంధించిన బడ్జెట్పై చర్చ కొనసాగింపు

8. 2004–2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XVIII (18) – గృహ నిర్మాణం
అభ్యర్థన నెం . XXII (22) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . XXV (25) – మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం . XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం . XXI (21) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . XXIII (23) – వెనుకబడిన తరగతుల సంక్షేమం

(ఆమోదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

**MR.SPEAKER:** I have received five Adjournment Motions today.

1. Adjournment Motion given notice of by Sri Y. Ramakrishnudu and others regarding widespread corruption in appointment and transfers in the State - is disallowed

2. Adjounrment Motion given notice of by Sri N.Narsimhaiah and others regarding agitation, unrest and attempts to suicide by the people who had deposited lakhs of rupees earlier in the private banks like Vasavi, Charminar, Krushi, Prudential for the crisis and now Global Trust Bank due to moratorium imposed by Reservice Bank of India - is disallowed.

3.Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi regarding the plight of one lakh employees working in the private and government institutions for their salaries bedies the interest of ten lakh depositors and Rs. 3.00 crores deposits of A.P.State Wakf Board due to moratorium by Reserve Bank of India on Global Trust Bank - is disallolwed.

4. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding the plight of lakhs of account holders and depositors of Global Trust Bank due to sudden moratorium imposed by the Central Government on the said bank for three months throwing them in panic and distress - is disallowed and

5. Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu regarding cheep liquor rate contract scam to the tune of Rs. 20.00 crores - is disallowed.

శ్రీ ఎన్.నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, ఈగ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ డిపాజిటర్లు తమ సొమ్ము వెనక్కు రాకపోతే ఆత్మహత్యలే మాకు మిగిలేదని అంటున్నారు. అసలు బ్యాంకులు ఈ విధంగా డిపాజిటర్లను మోసం చేయడంలో, ఇలాంటి వైట్ కాలర్ అఫెన్సెస్ జరగడంలో అధికారుల పాత్ర ఏమిటనేది మనం చూడాలి. గతంలో మనం ఇక్కడఈ వైట్ కాలర్ అఫెన్సెస్ గురించిమాట్లాడుకున్న సందర్భంలో కృషి బ్యాంకు గురించి చర్చించుకున్నాము., వాసవి బ్యాంకు గురించి, ప్రుడెన్షియల్ బ్యాంకు గురించి చర్చించుకున్నాము. బ్యాంకులు ఈ విధంగా మోసం చేస్తే డిపాజిటర్ల పరిస్థితి ఏమిటి? కాబట్టి ఈ విషయాల గురించి ప్రభుత్వాన్ని ఒక స్టేట్మెంట్ ఇవ్వవలసినండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్ నగర్)ః అధ్యక్షా, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు డిపాజిటర్లు తమ సొమ్ము తమకు తిరిగి రాకపోతే అసెంబ్లీ ముందు ఆత్మహత్య చేసుకుంటామంటున్నారు. హైదరాబాదు ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న ఈ బ్యాంకులో హైదరాబాదు వాళ్లే కేవలం తొమ్మిది లక్షల మంది డిపాజిటర్లున్నారు వారికి న్యాయం జరిపించండి.

మిస్టర్ స్పీకర్ః ఇది ఇంపార్టెంట్ సమస్యనే. You come under different rule, I will examine.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్(కర్నూలు)ః అధ్యక్షా, ఈ విషయంలో మేము కనీసం ప్రజల ముందు సమాధానం చెప్పుకోవడానికి ప్రభుత్వం ఒక స్టేట్మెంట్ అయినా ఇవ్వమని చెప్పండి.

Dr. N.Janardhana Reddy: Sir, let the Government give a statement.

శ్రీ కె. రోశయ్యః అ ధ్యక్షా, actually Global Trust Bank is a private Bank. మన రాష్ట్రంలోనే ప్రారంభించబడి వేగంగా పెరుగుతుందనుకుంటున్న తరుణంలో రిజర్వ్ బ్యాంకు నుంచి మూడు మాసాల మారటోరియమ్ ప్రకటించడం జరిగింది. రిజర్ బ్యాంక్ అధికారులు నిన్న మరల చెప్పారు. డిపాజిటర్లకు ఏ మాత్రం నష్టం జరగదు. పొరపాటున కూడా డిపాజిటర్లకు వ్యతిరేకంగా జరగదు. వారి డబ్బు సేఫ్‌గా వుంటుందని చెప్పారు. అధ్యక్షా, కోఆపరేటివ్ బ్యాంకులతో మొదలుపెట్టబడింది ఈ కథ. అప్పటి నుండి ఒకటి తరువాత ఒకటి ఇలా కోఆపరేటివ్ సెక్టార్ బ్యాంక్స్ దెబ్బ తిన్నాయి.దీని వల్ల రాష్ట్రంలోతీవ్రమైన ఆందోళన నెలకొని వున్న విషయం డిపాజిటర్స్ అందరికీ తెలుసు. కోఆపరేటివ్ బ్యాంక్స్ పునరుద్ధరణ జరిగి డిపాజిటర్లందరికీ న్యాయం జరగడానికి నిరంతర కృషి జరుగుతూనే వుంది. అయితే ఇప్పటి వరకు అందరికీ న్యాయం జరిగిందని చెప్పే ధైర్యం నాకు లేదు. గతంలోప్రయత్నాలు చేశారు. ఇప్పుడూ చేస్తున్నాము. అయితే ఈగ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు తరహా వేరేగా వుంది. ఇది ఒక ప్రైవేట్ బ్యాంకు.దీనిలో ఒక సమస్య ఏమిటంటే ఇందులో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర ఏమిటనేది. ఈ విషయంలో మిత్రులందరితో కూర్చొని చర్చించి వారి సలహాలు తీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. ఈ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏ రకమైన ప్రమేయం వుంటుంది, ఏ రమైన పాత్ర నిర్వహించగలదు అనే విషయాలపై మిత్రులు నలుగురిని కూర్చోబెట్టి తమ అమూల్యమైన సలహాలు , ఆలోచనలను తప్పనిసరిగా పంచుకొని దీనికి ఏదో ఒక మార్గం వెదుకుదాము. రాష్ట్రంలో ఒకటి తరువాత ఒకటి చొప్పున కోఆపరేటివ్‌బ్యాంకులు మూతపడే దారిలోనే నడుస్తున్న దౌర్భాగ్యకర పరిస్థితులేర్పడ్డాయి అంతటితో ఆగకుండా ప్రైవేట్ బ్యాంకులు కూడా ..... మోస్ట్ ప్రిస్టేజియస్ బ్యాంక్ అని కూడా దీనికి పేరు వచ్చింది మొదట్లో. అలాంటి ఈ బ్యాంకు

కూడా ఈ విధంగా కావడం వలన మేము కూడా సీరియస్‌గా ఆలోచిస్తున్నాము.ఈ విషయంలోతప్పనసరిగా మిత్రుల సలహాలు తీసుకోవడానికి అభ్యంతరం లేదు.దీనిని ఎలాగైనా బేలవుట్ జరగకుండా చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి అందరి సలహాలు తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ సలహాలూ, సూచనలు తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని మంత్రి గారు చెబుతున్నారు కదా. మీ అందరితో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ సమావేశంలో మీ అభిప్రాయాలు చెప్పవచ్చు. అప్పుడు ఏమి చేయాలనేది డిసైడ్ చేయవచ్చు.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, అధ్యక్షా గౌరవనీయులు రోశయ్య గారు చాలా సానుకులాలంగా స్పందించారు. అయితే నేను కోరేదేమంటే ఈ బ్యాంకుకు సంబంధించి మునిగిపోయినడిపాజిటర్లు ఎవరు, వారి పేర్లేమిటి, వారు ఏ విధంగా మునిగిపోయారు అన్న వివరాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఈనాడు ప్రజలు ఎంతోకష్టపడి సంపాదించుకున్న డబ్బులో ఎంతో కొంత డబ్బునుపొదుపు చేసుకోవాలనే వుద్దేశంతో బ్యాంకులలో డిపాజిట్ చేసుకుంటున్నారు. అలాంటి డబ్బు వాళ్లకు తిరిగి రాదంటే వాళ్లు ఆత్మహత్యలు కూడా చేసుకునేపరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి విషయాలపై ప్రజలకు ధైర్యం కలిగించాలి. It is our look after. కాబట్టి ఈ విషయాలపై ఒక డీటెయిల్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ కె. రోశయ్య:అధ్యక్షా, గౌ.సభ్యులు నర్సింహయ్య గారు చెప్పినట్లు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి మన దగ్గర ఎటువంటి సమాచారం లేదు. ఎందుకంటే ఇది ప్రైవేట్ బ్యాంక్‌కాబట్టి ఆ వివరాల గురించి మనం వారితో డైరెక్ట్‌గా అడిగి తెలుసుకోవడడానికి కూడ వీలవుతుందని నేను అనుకోవడం లేదు. అవన్నీ రిజర్వ్ బ్యాంక్ ద్వారా మాత్రమే మనం అడిగి తెలుసుకోవలసివుంటుంది. కాబట్టి అలాంటి సేట్‌మెంట్ ఇవ్వడానికి ముందు మిత్రులు నలుగురితో కూర్చొని మాట్లాడి ఏ రకమైన పరిసితుల్లోఇలా జరిగింది, ఏ విధంగా ప్రొసీడ్ కావాలనే విషయాన్నింటిపై మనం మాట్లాడుకొని ఆ తరువాత రిజర్వ్ బ్యాంకుకు చెందిన సీనియర్ ఆఫీసర్‌ను రిక్వెస్ట్ చేసి ఈ విషయంలో ప్రజల్లో ఆందోళన నెలకొంది కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించవలసిందేనా, ఇందులో మా బాధ్యత ఏమిటి అని వారిని పిలిపించి అన్ని విషయాలు అడిగి తెలుసుకోవడానికి ముందే మనం నలుగురం కూర్చొని మాట్లాడుకుంటేబాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ పై . రామకృష్ణుడు(తుని): అధ్యక్షా, గదిలో మనం నలుగురురం కూర్చొని మాట్లాడుకొని ఏమి చేయాలన్నది నిర్ణయించడం ఒక పద్ధతి. కాకపోతే ఏమి చర్చించారన్నది ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరముంది. కాబట్టి దీన్ని సభలో కూడా చర్చించవలసిన అవసరముంది. అందుచేత ముందుగా ప్రభుత్వం ఏమి చేయాలనుకున్న దానిపై ఒక స్టేట్‌మెంట్ ఇచ్చినట్లయితే దానిపై సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పడానికి అవకాశముంటుంది. ప్రభుత్వాన్ని ఈ రోజు కాకపోయినా రేపైనా స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత రేపైనా దానిపై మాట్లాడతాము.

Mr. Akbaruddin Owaisi(Chandrayanagutta): Mr. Speaker, Sir, since the Global Trust Bank has been collapsed, more than 11 lakhs depositors in the state have lost their money and more over this is not first time, this has been happening in the state for the last few years. It started with Crushi Bank. Rs. 618 crores lost in Charminar Bank and Rs. 429 crores in Crushi Bank and hundreds of crores of rupees have been lost by the depositors in various private banks. On this very vital issue, we need to have a very serious discussion and we also need to stop this bad practice. The previous government has issued even a Government Order stating that no Government Employee or no Government Department should deposit their money in these private cooperative banks. Again, later on a fresh G.O. has been issued. Therefore, in order to have a thorough discussion on the public concern issue and to put an end to this kind of sorry state of affairs, a serious discussion has to be taken-up by the House

and before that I request the Government, through you, Mr. Speaker, Sir, to come up with a statement as the majority of the depositors are resorting to suicides in various parts of the State.
ఉ.8.40

శ్రీ జి. కిషన్ రెడి: అధ్యక్షా, హైదరాబాదులోని, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్స్‌లో, సుమారు 8 లక్షల మంది ఖాతాదారులు 15 వందల కోట్ల డిపాజిట్లు చేసుకున్నారు. ప్రజలు ఆత్మహత్యలు చేసుకోకుండా, వాళ్లలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలని మనవిచేస్తున్నాను. వివాహాల కోసం, ఆపరేషన్ల కోసం, మెడికల్, ఇంజనీరింగ్ అడ్మిషన్ల కోసం ప్రజలు డిపాజిట్లు చేసి ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకుని ఖాతాదారులకు ఇబ్బంది కలగకుండా, వాళ్లలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకుని అవసరమైతే కేంద్రప్రభుత్వంతో, ఆర్.బి.ఐతో కూడా చర్చించి, డిపాజిట్‌దారులు ఆత్మహత్మలు చేసుకోకుండా చూడాలని మనవిచేస్తున్నాను. అనేక మంది చిన్న చిన్న ఉద్యోగస్తులు ఆ బ్యాంకులో తమ జీతాలను చెల్లిస్తున్నారు. వారి జీతాలు కూడా ఆగిపోయే ప్రమదం ఉంది కాబట్టి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ లాగే అంతకు ముందు అనేక బ్యాంకులు మన రాష్ట్రంలో దివాళా తీసి, అనేక మంది డిపాజిట్‌దారులను వేదనకు గురి చేశాయి. మంత్రి గారేమో మన పరిధిలో లేవని సమాధానం చెప్పారు. ఇది మన రాష్ట్రలో జరుగుతుంది కాబట్టి, మన రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సమస్య కాబట్టి దీనిని ఏ రకంగా అయినా సరే పరిశీలించి, పరిశోధించి డిపాజిట్‌దారులకు న్యాయం చెయ్యవలసిందిగా కోరుతున్నాను. ఖాతాదారులు కొని వందల వేల కోట్లరూపాయలు డిపాజిట్లు చేసారు. ఇప్పుడు పది వేలు కూడా విత్‌డ్రా చేసుకుంటున్నారు. ఈ విధమైన పరిస్థితులలో మంత్రి గారు ఈరోజు కాకపోయినా రేపైనా సరే స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. మంత్రి గారు, స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చ జరిపి డిపాజిట్‌దారులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ కంటే ముందు కొన్ని ఫైనాన్స్ కంపెనీలు దివాళా తీసాయి. అందులో సుదా ఫైనాన్స్ కంపెనీ కూడా ఉంది. ఈ కంపెనీలలో చిన్న చిన్న బిడి కార్మికులు ఫైనాన్స్ పెట్టారు, అవి ఇప్పటివరకు వాపసు రాలేదు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించి డిపాజిట్‌దారులకు వెంటనే సొమ్ము ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు అందరితో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తానని చెప్పారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ విషయంలో మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చి, అందరితో సమావేశం ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు మీటింగ్ పెడతానని చెప్పారు కదా!

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను అందరినీ పిలిపించి ఈ విషయంపై చర్చిస్తానని చెప్పాను. వాళ్ల సలహాలు తీసుకొని అవసరమైతే రిజర్వ్ బ్యాంక్ వాళ్లతో కూడా మాట్లాడుతానని చెబుతున్నాను. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి కూడా నాకు ఏ అభ్యంతరం లేదు. రామకృష్ణుడు గారు బహుశ నా మాట వినలేదు కాబోలు.

MR. SPEAKER: Your Adjournment Motions have been dis-allowed.

(అంతరాయం)

Please take your seats. ఇప్పుడు క్వశ్చన్ అవర్‌కి వెళ్తాము.

శ్రీ కె. కళావెంకట్రావు(పనుకూరు): ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటో సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: వెంకట్రావు గారు, మనకు అప్రాప్రియేషన్ బిల్ ఉంది కదా! అప్పుడు మీరు మాట్లాడండి. I cannot allow anybody.

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట్): దీనిగురించి చాలా పేపర్లలో వచ్చింది.

MR.SPEAKER: Now, let us go to the Question Hour.

(అంతరాయం)

Question No. 716 has been postponed at the request of the Member.

(అంతరాయం)

మీరు వేరే ఫార్మ్‌లోరండి. I will examine that.

(అంతరాయం)

Now, Please take your seats. I have already dis-allowed the adjournment motion.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది చాలా అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌కి వెళ్తామండి. ఈరోజు మనకి చాలా అజెండా ఉంది.

శ్రీ కె.కళావెంకట్రావు: డిమాండ్స్ పై డిస్కషన్ లేకపోతే ఎట్లా సార్?

MR. SPEAKER: You come in a different form. I will examine that.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, రాజ్యాంగానికి విరుద్ధంగా పొజిషన్స్ చేస్తున్నారు.

MR.SPEAKER: You have your own options. ఆ విధంగా వస్తే నేను అలవ్ చేస్తాను.

శ్రీ ఇ. దయాకర్ రావు: ఒక్క ఐదు నిమిషాలు ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్: డిసలవ్ చేశాను కదా! వేరే రూపంలో రండి. మీరు మీ యొక్క నోటీసు ఇవ్వండి. నేను ఎగ్జామెన్ చేస్తాను. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పి. కేశవ్: రాజ్యాంగానికి విరుద్ధంగా పొజిషన్స్ చేస్తున్నారు. ఈ శాసనసభలో చర్చించకపోతే న్యాయం జరగదు. దయచేసి, మీరు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్): క్వశ్చన్ అవర్ తరువాత అవకాశం ఇవ్వండి.

ఉ.8.50

మిస్టర్ స్పీకర్:క్వశ్చ న్ అవర్ తరువాత మీకు ఆప్షన్సు ఉన్నాయి. యు హేవ్ యువర్ ఓన్ ఆప్షన్స్. మీకు తెలియంది కాదు. ఏఏ రూల్ క్రింద అవకాశాలుంటాయో మీకు తెలుసు.

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు వారి వారి సీట్లలో కూర్చున్నారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మలక్‌పేటలోని మునిసిపల్ కాలనీలో డ్రైనేజి పనులు

ప్రశ్న నెం .232 (338)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)–గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ. హైదరాబాదులోని మలక్‌పేట మున్సిపల్ కాలనీలో పూర్తి చేసిన కొత్త డ్రైనేజి లైన్ పనులు బాగా లేని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ. కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై ఈ పనుల నిర్వహణలో పెద్దయెత్తున దుర్వినియోగం చోటు చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలనా శాఖామాత్యులు(శ్రీ కోనేరు రంగారావు)**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో అన్నీ లేవని చెప్పారు. కాని హైదరాబాదు నగరంలో నిజాం కాలం నాటి సీవరేజ్ లైన్స్ ఈ రోజు వరకు నడుస్తున్నాయి. హైదరాబాదు నగరం బ్రహ్మాండంగా ఉందని అవార్డులు, రివార్డులు వచ్చాయనే మాటను ఎప్పటికప్పుడు చూస్తున్నాము. నిజాంకాలం నాడు వేసిన సీవరేజ్ లైన్స్ ఉండడం వల్ల ఏ రోజుకారోజు, ఏ పూటకాపూట హైదరాబాదులో నివసించేవారు చాలా ఇబ్బందులుపడుతున్నారు. అప్పట్లో ఒక కాలనీలో 200 లేక 300 గజాలున్న స్థలంలో రెండు బెడ్ రూమ్‌లున్న ఇల్లు ఉండేది. కాని ఇప్పుడు అదే స్థలంలో 20 బెడ్‌రూమ్స్ ఇల్లుగా మారిపోయింది. హైదరాబాదు అభివృద్ధి చెందుతున్న పరిస్థితులలో, ఏ రోజుకారోజు జనాభా పెరుగుతున్న సందర్భంలో , గృహ నిర్మాణాలు, 2 బెడ్ రూమ్ ఇళ్లకు బదులుగా 20 బెడ్‌రూమ్‌ల ఇళ్లు, బహుళ అంతస్తు నిర్మాణాలు చేయడం వల్ల సీవరేజ్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. సీవరేజ్ బోర్డును, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్‌ను ఎందుకు బాగు చేయలేకపోతున్నారు? ఈ రోజు

హైదరాబాదులో మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్, మెట్రో వాటర్ వర్క్స్ చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈనాడు దిన పత్రికలలో చూస్తున్నాము. ఇప్పుడే చూశాను. బల్దియా , వాటర్ బోర్డు మధ్య లోపించిన సమన్వయం – కోట్లాది రూపాయల ప్రజాధనం రోడ్లపాలు. రోడ్లు నిర్మించడం, పైప్‌లైన్స్ కోసం మరల ఆ రోడ్లను త్రవ్వడం జరుగుతుంది. ఎమ్‌సిహెచ్‌కు, మెట్రో వాటర్ వర్క్స్‌కు సమన్వయం లోపించడం వల్ల, ప్లానింగ్ లేకపోవడం వల్ల ఈ విధంగా జరుగుతుంది. హైదరాబాదు నగరాన్ని అందంగా తీర్చి దిద్దుతామని ఈ విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఈ విధంగా చేయడమేమిటి? వారం రోజుల క్రితం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి వేసిన రోడ్డును మరల డిపార్ట్‌మెంటల్ వర్క్ ఉందని , వాటర్ బోర్డు వారు త్రవ్వడం వల్ల మరల కటింగ్స్ పేరు మీద కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుంది. అవి సక్రమంగా ఖర్చు పెడితే, ఆ డబ్బులతో పది కి.మీ.ల రోడ్డు వేయవచ్చు. విజ్ఞులు, విజ్ఞాన వేత్తలు హైదరాబాదును బ్రహ్మాండంగా చేశామని, అవార్డులు, రివార్డులు వచ్చాయని అనడం పత్రికలలో చూస్తూ ఉంటాము. మీరు కూడా అప్పుడప్పుడు రోడ్ల మీద వెళితే గంటల తరబడి నిలబడ వలసిన పరిస్థితి హైదరాబాదులో ఉంది. దీనికి గల కారణం ఏమిటి? అంతే కాకుండా మంచి నీటిలో, మురుగు నీరు కలుస్తూ ఉంటే సామాన్య ప్రజానీకం అవే నీటిని త్రాగుతున్నారు. ఆ విధంగా ఉండడం ప్రజానీకం ఆరోగ్యంగా ఉంటారా? ఇది హైదరాబాదు నగర ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం . మంచినీటికి, వాటర్‌బోర్డుకు సమన్వయం చేయకపోతే ఇబ్బందుల పాలౌతున్నారు. నా నియోజక వర్గంలో ఎన్నికల కంటే ముందు మున్సిపల్ కాలనీలో గత ప్రభుత్వ హయాంలో ఒక డ్రయినేజి నిర్మించారు. దానికి అప్పుడు రు.50 లక్షలు ఖర్చు పెట్టారు. అది ఏ మాత్రం ఉపయోగకరంగా లేకపోవడం వల్ల ఇవన్నీ ఇబ్బందులు వస్తున్నాయి. మెట్రో వాటర్ బోర్డును, ఎమ్‌సిహెచ్‌ను సమన్వయం చేసి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఈ రోజు వర్షం పడింది. మరల వర్షం పడితే అసెంబ్లీ నుండి దాటలేని పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి మంత్రిగారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను.

جناب محمد ممتاز احمد خان ۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ پرانے شہر کے اندر سیوریج کا انتہائی ناقص سسٹم ہے اور پرانے شہر کے آدھے علاقوں میں تو سیوریج ہی نہیں ہے۔ لیکن اسکے باجود بھی سیوریج ٹیکس دیا جارہا ہے ۔کل دس تا پندرہ منٹ کی بارش سے شہر کے بیشتر علاقے جیسے لکڑی کا پُل' ملے پلی' اور پرانے شہر کے علاقے تالاب کٹہ' نشیمن نگر اور یاقوت وغیرہ میں سارے سیوریج مین ہول اُبل رہے تھے اور سارا شہر تالاب بنا ہوا تھا ۔ بڑے افسوس کی بات ہیکہ ڈھائی سو روپیئے لیکر پانی سپلائی کیا جا رہا ہے۔ لیکن ان گھروالوں کوپانی کاایک قطرہ بھی نہیں مل رہاہے۔ پرانے شہر میں سیوریج لائن remodel کرنے کیلئے پچھلے 20 سال سے مسلسل کہا جارہاہے ۔ جو لائن پرانے شہر میں فی الوقت موجود موجودہے وہ نظام کے زمانے کی ہے اور جبکہ population میں اور اب کے population میں کافی فرق ہوگیا ہے ۔ میں آپ کے ذریعہ حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ وہ پرانے شہر میں عوام کی تکالیف کو پیش نظر رکھتے ہوئے سیوریج لائین کو کب remodel کرنا چاہتی ہے ۔

ఉ.9.00

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు వేసిన ప్రశ్నకు, వారు ఈ రోజు వెలిబుచ్చిన ఆందోళనకు సంబంధం లేదు. అవి సపరేట్‌గా క్వొశ్చన్ వేసినట్లయితే నేను తప్పకుండా డీటైల్డ్‌గా సమాధానం వారికి తెలియజేసే వాడిని. మలక్‌పేటలో నిర్మించిన డ్రైనేజ్ మీద వారు మూడు ప్రశ్నలు వేశారు. దానికి నేను సమాధానం చెప్పాను. మలక్‌పేటలో యల్.ఐ.జి-హెచ్, యం.ఐ.జి-హెచ్ క్వార్టర్స్ వుండేవి. రాను,రాను అవి అంతస్తులుగా పెరిగి డ్రైనేజి సిస్టం చాలా ఎక్కువ అయింది. ఆనాడు వున్నటువంటి డ్రైనేజి ప్రాబ్లం, డ్రైనేజి సిస్టం మూడు,నాలుగు అంగుళాలు మాత్రమే వుండేది. ఆ తరువాత ఇటీవలి కాలంలో దానిని మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్కడ లోకల్‌గా వున్న ఎం.ఎల్.ఏ., అభ్యర్థన మేరకు డ్రైనేజి సిస్టంను

మార్చి దాదాపు పన్నెండు అంగుళాల పైపులు వేసి, ఆరు నుండి పన్నెండు అడుగుల వరకు లోతుగా, వెడల్పుగా ఆ డ్రైనేజిని మార్చడం జరిగింది. ఆ డ్రైనేజి పూర్తి అయింది. మూడు మాసాల టైం ఇచ్చారు. మూడు మాసాలలో పూర్తి చేశాము. దానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్స్, మా డిపార్టుమెంట్‌కి సంబంధించిన ఇంజనీర్స్ కలసి దీనిని చెక్ మెజర్‌మెంట్ వేసి మంచిగా వుంది, ఈ పని బాగా జరిగిందని వారు చెక్ మెజర్‌మెంట్ చేసిన తరువాత వారికి డబ్బులు ఇవ్వడం జరిగింది. వారికి సొమ్ములు చెల్లించడం జరిగింది. ఇది గౌరవసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు వేసిన ప్రశ్నకు మేము సంపూర్ణముగా సమాధానం చెప్పాము. ఇందులో అవకతవకలు జరిగాయనేటటువంటి సమాచారం స్పెసిఫిక్‌గా వున్నట్లయితే తప్పకుండా దానిమీద మేము విచారణ జరుపుతాము. గౌరవసభ్యులు చెప్పిన విషయంలో కూడా మేము తగిన చర్యలు తీసుకొని వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ గారు, హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలలో 10 మున్సిపాలిటీలు వున్నాయి. వీటికి సంబంధించి డ్రైనేజి సమస్య వుంది. దానికి ఒక సమగ్రమైన ప్రణాళిక చేయించాము. కొంత డబ్బు కూడా ఖర్చు పెట్టడం జరిగింది. మంత్రిగారిని మేము కోరేదేమిటంటే ఆ పది మున్సిపాలిటీలలోని డ్రైనేజి వ్యవస్థ మీద వారు కూడా తగిన విధంగా నిధులు ఈ సంవత్సరం కూడా కంటిన్యూ చెయ్యాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాము. సరౌండింగ్ ఏరియాలలో వున్న పది మున్సిపాలిటీలు చాలా వేగవంతముగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆ మున్సిపాలిటీలలో డ్రైనేజి సమస్య చాలా ఎక్కువగా వుంది. అందుకు తగినట్లుగా ప్రణాళిక చేశాము. ఫండింగ్ కూడా లాస్ట్ అయింది. కొన్ని మున్సిపాలిటీలలో ఇప్పుడు వర్క్స్ జరిగాయి. వాటిని కంప్లీట్ చేయడానికి ఫండ్స్‌ను కంటిన్యూ చెయ్యాలని, కంప్లీట్ చెయ్యడానికి మీరింకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని చెప్పి నేను మినిష్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నా నియోజకవర్గం హిమాయత్‌నగర్. ఇది హైదరాబాద్ నడిబొడ్డున వుంది. వాటర్ వర్క్స్ తవ్వని రోడ్డు ఒక్క కిలోమీటరు కూడా లేదు. వందల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెడుతున్నాము. మరలా వెంటనే మరుసటి రోజు నుండి తవ్వడం ప్రారంభిస్తారు. ఈ డ్రైనేజి కోసం, వాటర్ వర్క్స్ కోసం తవ్వకుండా వున్న రోడ్డు ఒక్క కిలోమీటరు కూడా కనిపించడం లేదు. వంద కోట్ల రూపాయల ప్రజాధనం ఈ విధంగా దుర్వినియోగం అవుతుంది. ఈ రెండు డిపార్టుమెంట్స్ మీద అనగా కార్పోరేషన మీద గాని, వాటర్ వర్క్స్ మీద గాని ఏ రకమైన కోఆర్డినేషన్ లేదు. కాబట్టి దయచేసి ఈ ప్రభుత్వ ధనాన్ని సేవ్ చెయ్యడానికి రెండు డిపార్టుమెంట్స్ మీద సరైనటువంటి కోఆర్డినేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు కోఆర్డినేషన్ కోసం ఒక సమన్వయ కమిటీని వేయడం జరిగింది. గతంలో కోఆర్డినేషన్ లేకపోవచ్చు గాని ఇప్పుడు కోఆర్డినేషన్ కోసం చెయ్యవలసినటువంటి ఏర్పాట్లన్నీ కూడా చేశాము. గౌరవసభ్యులు, పెద్దలు దేవేందర్ గౌడ్ గారు చెప్పినట్లు వారు ప్రారంభించినటువంటి ఏ కార్యక్రమాలకు కూడా ఆటంకాలు కలుగవు. ఈ డ్రైనేజి విషయంలో చాలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. దాని కోసం ధనాన్ని కూడా తగ్గించడం లేదు. ఎక్కువ ధనాన్ని వెచ్చించి ఈ సిస్టంను కంటిన్యూ చేస్తాము. ఈ డ్రెయినేజి ప్రాబ్లం లేకుండా చెయ్యడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని నేను అడిగేదేమిటంటే హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కి సంబంధాలు వున్నాయి. ఎందుకంటే మంత్రిగారు దానికి సంబంధం లేదని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ హైదరాబాద్‌లో వున్న ప్రధానమైన సమస్య ఇది. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ గాని, మునిసిపల్ కార్పోరేషన్ గాని కోట్ల రూపాయలు నష్టపడుతున్నాయి. ఆ కోట్ల రూపాయలను సరైన పద్ధతిలో ఖర్చు పెడితే హైదరాబాదులో

బ్రహ్మాండమైన అభివృద్ధి జరగడానికి అవకాశముంది. అందుకే సమన్వయం లేదు. ఈ సమన్వయం ఈ రోజు, ఇప్పుడే మంత్రిగారు వచ్చారు, ఇప్పుడే ఏదో జరిగిపోయిందని అనడం లేదు. ఇది చాలా సంవత్సరాల నుండి జరుగుతుంది. అందుకోసం మంత్రిగారి దృష్టికి మీద్వారా తీసుకురావడం ఏమిటంటే హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ చేసేటటువంటి వర్క్స్‌కు మొదలే ప్లాన్ చేయవలసిన అవసరం వుంది. రోడ్లను వేసుకునేటప్పుడు ఆ ప్రాంతానికి సంబంధించిన డ్రైనేజి సిస్టం గాని, సీవరేజ్ సిస్టం గాని, ఎలక్ట్రికల్ సిస్టం గాని వేసేటప్పుడు ఏదైనా రోడ్లు తవ్వవలసిన పరిస్థితులు ఇంకా ఏదైనా వుందా? అని ఆలోచించక పోవడం వలన ఈ రోజు హైదరాబాద్‌లో డ్రైనేజి సిస్టం ఈ విధంగా వుంది. ఇప్పుడే కొంతమంది చెప్పారు. హైదరాబాద్‌లో మెయిన్ రోడ్లు బాగానే కనిపిస్తున్నాయి కాని ఒక్క కిలో మీటరు లోపలకు వెళితే పాత పట్టణంలో గాని డ్రైనేజి సమస్య చాలా ఎక్కువగా వుంది. కోఆర్డినేషన్ అనేది చాలా ముఖ్యం. ఈ కోఆర్డినేషన్ లేకపోవడం వలన ఒక వైపు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, మరొకవైపు డబ్బు వృధా అవుతుంది తప్ప అనుకున్నది సాధించలేకపోతున్నాము. ఇది సంవత్సరాల తరబడి ఇలాగే జరుగుతుంది. దాని మీద ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించుకుంటే తప్ప ఈ హైదరాబాద్ అభివృద్ధి జరగదు. కేవలం మాటలు చెప్పుకోడానికి, మీద మీద కానరావడానికి, పైన పటారం లోన లొటారం అన్నట్లు వుంటుంది. అందుకోసం దయచేసి మంత్రిగారు దీని పైన ఒక సమగ్రమైన కమిటీని వేసి ఇదే సమన్వయంతో వుండేట్లుగా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మంచి కోఆర్డినేషన్‌తో మునిసిపల్ ఏరియాలలో వున్న డ్రెయిన్స్ అన్నీ కూడా పూర్తి చేయడానికి, డ్రెయిన్స్ వలన ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పూర్తి చెయ్యడానికి కావలసిన ఆలోచన చేస్తాము. ఇప్పటికే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందుచేత గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కోఆర్డినేషన్ చేస్తామని, కోఆర్డినేషన్‌కు కావలసినటువంటి చర్యలు కూడా తీసుకున్నామని చెప్పి తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## గొర్రెలు, మేకల పెంపకందార్ల సమస్యలు

ప్రశ్న నెం.233(232)

సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, ఎం.ఎ. గఫూర్, టి. వీరభద్రం(ఖమ్మం), పాటూరి రామయ్య(గిద్దలూరు), సున్నం రాజయ్య(భద్రాచలం), కె. వెంకట నరసయ్య(మధిర), జె. రంగారెడ్డి(మిర్యాలగుడ), కె. లక్ష్మణమూర్తి(నాగూర్), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం)–గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) గొర్రెలు, మేకల పెంపకానికి అటవీ, ప్రభుత్వ భూములను కేటాయించవలసిందిగా సహకార సంఘాలను పటిష్టపరచవలసిందిగా గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఉచిత భీమా సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం నుండి 2004, జూన్‌లో ప్రభుత్వానికి ఏదైనా విజ్ఞాపన అందిందా?
బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**పశు సంవర్థన, పాడిపరిశ్రమాభి వృద్ధి శాఖ మంత్రి గారు ( శ్రీ గొల్లపల్లి సూర్యారావు ):**

ఎ) లేదండీ.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి చాలా విషయాలు తెలుసు, నాకు మాత్రం మతిమరుపు చాలా అరుదు అని అధికారులు మాత్రం వారిని తప్పు దోవ పట్టించారు. రాష్ట్ర సంఘానికి నేను అధ్యక్షుడిని. నేను స్వయంగా రిప్రజెంటేషన్ తీసుకువచ్చి, ఇచ్చి అధికారులకు దానిలోని సాధకబాధకాలను గురించి అనేక విషయాలను గురించి చెప్పాము.

అధ్యక్షా, ఇప్పుడు బాధ వున్న అమ్మ బాధ గురించి చెబితే ఇది ఒక బాధకాదులే, ఇది ఏదో పెద్ద కథ అనుకుంటున్నట్లుంది మా ఎర్రబల్లి దయాకర్‌రావు గారు. వాస్తవంగా వారికి ఈ బాధ తెలియదు. మాంసం తినడం వరకే తెలుసు. మాంసం ఎట్లా వస్తుందో తెలిస్తే కదా, మొదలు ఆ బాధ తెలిసేది. కోడి మాంసం మాత్రమే తెలుసు ఆయనకు. నేను తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే ఈ వృత్తికి సంబంధించి సుమారుగా 5 లక్షల 31 కుటుంబాలు చేస్తున్న మాట వాస్తవమా, కాదా? ఒక కోటి ఇరవై ఏడు లక్షల గొర్రెలు, 56 వేల మేకలు వున్నాయి. వీటికి సంబంధించిన మందుల సదుపాయాల విషయంలో ఒక ప్రత్యేకమైన రిప్రజెంటేషన్ ఇచ్చాము. చాలా విషయాలు మీ అధికారుల దగ్గర పెండింగ్‌లో వున్నాయి. ఇది వాస్తవమా, కాదా?
1999లో ఈ శాఖకు 86 కోట్లు మంజూరు చేస్తే 6 కోట్లు ఇచ్చారు, 80 కోట్లు ఎగనామం పెట్టారు. ఫెడరేషన్ అనేది లేకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగడ అక్కడే ఉంది. విజయభాస్కర్ రెడ్డి గారి కాలంలో ఒక రూపం వచ్చింది. ఆ తరువాత చేస్తాం చేస్తాం అన్నారు కాని చెయ్యలేదు. నాబార్డ్ వాళ్లు డైరెక్ట్‌గా అన్ని సొసైటీలకు అప్పులు ఇస్తున్నారు, ఈ వృత్తి వారికి మాత్రం కోపరేటీవ్‌బ్యాంకుల వల్ల, మండల ఆఫీసుల వల్ల వస్తున్నాయి. గొర్రెలు విస్తారంగా చచ్చిపోతున్నాయి. వాటికి మందుల సదుపాయం లేదు. ఆరు వందల పశువుల సెంటర్లు ఎత్తివేశారు. వీటికి సంబంధించి పునరుద్ధరించమని చెప్పాము. ఈ విషయాలలో అధికారులు ఫీడ్ బ్యాక్ చేయకపోవడం బాధాకరంగా ఉంది. ఈ విషయాలను మంత్రి గారు అర్థం చేసుకున్నారా, లేదా ! అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, అధికారులు కరెక్ట్ సమాధానమే మాకు అందించారు. నేను వాస్తవాలు చెబుతున్నాను. సభను డీవియేట్ చేయడం నా ఆలోచన కాదు. గౌరవసభ్యులు మాట్లాడుతూ జూన్‌లో అప్లికేషన్ వచ్చిందా అని అడిగారు. నాకు జూలైలో వచ్చిందని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.
ఉ.9.10

ఈ రాష్ట్రంలో సుమారు 2.64 లక్షల మంది గొర్రెల కాపరులున్నారు. వారి జీవన విధానాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ఎప్పటికపుడు కావలసిన నిర్ణయాలను తీసుకొంటోంది. తీసుకున్న నిర్ణయాలను జీ.ఓ. ల రూపంలో జిల్లా అధికారులకు పంపించడం జరుగుతోంది. ఈ వృత్తిదారులు ఎవరైతే వున్నారో వాళ్ల సంక్షేమానికి సంబంధించి జిల్లా స్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో వెలుగు పథకం, డిఆర్‌డిఏ, ఎస్.సి.కార్పోరేషన్, బి.సి. కార్పోరేషన్‌ల ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులకు అధికారాలు ఇవ్వడం జరిగింది. ఈ గొర్రెల కాపరులకు సంబంధించిన సంఘాలను మూసివేయడం లేదు. ఆంధ్ర రాష్ట్రంలో ఆ విధంగా సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి వారికి హక్కులు కూడా వున్నాయి. సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, వాటి ద్వారా ప్రభుత్వం నుంచి గాని, ఇతరత్రా ఏజన్సీల నుంచి గాని డబ్బులు కావాలనుకున్నపుడు వారికి కావలసిన డైరెక్షన్స్ నేరుగా అన్ని జిల్లాలలో ఇస్తున్నారు. మన పెద్దలు చాలా విషయాలు అడిగారు. ఆరోజు నాకు సుమారు 19 కోర్కెలతో వాళ్లు ఒక మెమోరాండమ్ కూడా ఇచ్చారు. ఇంచుమించు వాటన్నింటి మీద ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది. గ్రామ స్థాయిలో వుండే

ఈ పేద గొర్రెల కాపరుల సంక్షేమానికి సంబంధించి గౌరవ సభ్యులు ఏవైనా సూచనలు, సలహాలు చేస్తే వాటిని పాటించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, గత ప్రభుత్వం ఈ గొర్రెల కాపరుల సంఘాలకు ఒక ఐదు ఎకరాల భూమి కొనుగోలు చేయడానికి లక్ష రూపాయల చొప్పున ఇచ్చింది. దాన్ని ఆవిధంగానే కంటిన్యూ చేస్తారా, లేక ఆపుతారా? తెలియ జేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా జన్మభూమి కార్యక్రమంలో వెటర్నరీ క్యాంపులు పెట్టి గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా గొర్రెలకు సంబంధించిన మెడిసిన్స్, చికిత్స తదితరమైనవన్నీ కూడా ఫ్రీగా సప్లై చేస్తూ వచ్చింది. దాన్ని కంటిన్యూ చేస్తారా? లేదా తెలియజేయాలి. ఇంకొక విషయమేమంటే, గత పది సంవత్సరాల క్రితం వున్న ప్రభుత్వం ఈ గొర్రెల కాపరుల సంఘాల నుంచి గ్రామ గ్రామాన విపరీతంగా డిపాజిట్స్ సేకరించి బ్యాంకుల్లో వేయించడం జరిగింది. వాళ్లకు ఆ డబ్బును వాపసు కూడా చేయలేకపోయింది. ఆ సంఘాలకు సంబంధించి గౌరవ అధ్యక్షులుగా పెద్దలు, మా మిత్రులు నర్సింహయ్య గారు వున్నారు. వాళ్లు ఏళ్ల తరబడి పోరాటం చేసి ఏమీ సాధించలేకపోతే గత మూడు సంవత్సరాల క్రితం వారికి న్యాయం జరిగింది. ఇప్పుడు వాళ్ల ప్రభుత్వం వచ్చింది కాబట్టి అ గొర్రెల కాపరులకు లోన్లు ఏమైనా ఇప్పిస్తారా? మరొక విషయమేమంటే ఇన్సూరెన్స్ . ఈ గొర్రెలకు రోగాలు వచ్చి చచ్చిపోతే వాటి మీద ఆధారపడిన వాళ్లు బజారున పడే పరిస్థితి వుంది. కాబట్టి ప్రభుత్వమే చొరవ తీసుకుని గొర్రెలకు సంబంధించి ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని చేయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . దీనపై గౌరవ మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ గొర్రెలు, మేకలు ఒక దగ్గర వుండేవి కావు. సంచరించే జాతులు ఇవి. ప్రభుత్వ భూముల్లో , శిఖం భూముల్లో, గుట్టలలో మేపుకునే పరిస్థితి గతంలో వుండేది. కాని ఇప్పుడు కొంచెం అవేర్‌నెస్ వచ్చి అంతా కాస్తు చేస్తున్నారు కాబట్టి ఈ గొర్రెలను, మేకలను ప్రభుత్వ భూముల్లో గాని , శిఖం భూముల్లో, గుట్టలలో మేపుకోవడానికి చట్టబద్ధమైన అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? తర్వాత ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి బ్యాంకుల్లో ఛార్జ్ తీసుకుంటున్నారు. గొర్రెలు చనిపోయినపుడు వెంటనే డబ్బులు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పెడుతున్నారు. అటువంటి నాదృష్టికి కూడా చాలా వచ్చాయి. దానిపై జిల్లా స్థాయిలో కూడా మాట్లాడడం జరిగింది. కావున దీనిపై ప్రభుత్వ నుంచి సరైన డైరెక్షన్ వుండాలని కోరుతున్నాను. అలాగే గత ప్రభుత్వం ఈ గొర్రెల పెంపకదార్ల సంఘాలకు భూమి కొనుగోలు పథకం క్రింద ఒక మూడు, నాలుగు ఎకరాలు అక్కడక్కడ కొనిచ్చిన మాట వాస్తవం . ఈ ప్రభుత్వం కూడా ఆవిధంగా భూమిని కొనిచ్చినట్లయితే గొర్రెలను మేపుకోవడానికి అవకాశం వుంటుంది కాబట్టి దాన్ని కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గత ప్రభుత్వం ఈ గొర్రెల పెంపకందార్లకు తమ గొర్రెలను మేపుకోవడానికి భూములు కొనుగోలు చేసి ఇచ్చినట్లు చెబుతున్నారు, కాని మాదగ్గర ఎక్కడా కూడా అది రాలేదు. గొర్రెలకు సంబంధించి ఉచితంగా మందులు, ఇన్సూరెన్స్ మొదలైన ఫెసిలిటీస్ మాదగ్గర వచ్చినట్లు ఎక్కడా కనిపించదు. దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను, మా మెట్‌పల్లి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారిని పంపించి, భూములు కొనుగోలు , మందులు, ఇన్సూరెన్స్ విషయాలను పరిశీలించి తగు చర్యలను తీసుకుని మా ప్రాంతంలోని గొర్రెల పెంపకందార్లకు కూడా ఆ ఫెసిలిటీస్ కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ జంగా కృష్ణమూర్తి (గురజాల): అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి వృత్తులలో గొర్రెల, మేకల పెంపకందార్ల వృత్తి ప్రధానమైనది. వారి యొక్క సమస్యలను అనేక పర్యాయాలు ఈ సభాదృష్టికి తీసుకొచ్చినా ఇప్పటి వరకు అవి పరిష్కారం కాని విషయం మనందరికీ తెలుసు . 1999లోనే దాదాపు 22 జిల్లాలలో 4240 మందికి సంబంధించి రూ. 2.50 కోట్లతో ఒక కార్పస్ ఫండ్‌తో ఒక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలనుకున్నారు. గొర్రెల, మేకల పెంపకందార్లకు సంబంధించి సెపరేట్‌గా ఒక ఫెడరేషన్ వుంటేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆలోచన వున్న మాట వాస్తవం . 1994 వ సంవత్సరంలో, అదే విధంగా

2001 లో కూడా పశుసంవర్ధక శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఏర్పాటు కోసం డైరెక్టర్స్‌ను కూడా నియమించడం జరిగింది. కాబట్టి తప్పని సరిగా వారి సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఆలోచించి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమం ద్వారా భూముల కొనుగోలు విషయమై ఈ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘాలకు లక్ష రూపాయల చొప్పున ఇచ్చిన మాట యదార్థం . ఈ గొర్రెల కాపరులు బి.సి. వర్గం క్రిందకు వస్తారు. ఈ వర్గాలకు సంబంధించి జిల్లాస్థాయిలో వుండే బి.సి. కార్పోరేషన్ గాని, వారి వెల్ఫేర్ యాక్టివిటీస్ చూసే సంస్థలు ఏవైతే వున్నాయో వాళ్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అవి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటాయి. ఇక ఇన్సూరెన్స్ విషయానికొస్తే, ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చే గొర్రెలు, మేకలు ఎపుడైనా ప్రమాదవశాత్తు అనారోగ్యానికి గురై చనిపోయినట్లయితే వాటికి మనం ఇన్సూరెన్స్‌ను ఇస్తున్నాం .
ఉ.9. 20

ఇన్‌స్యూరెన్స్ కంపెనీలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. ఇన్‌స్యూరెన్స్‌కు సంబంధించిన అధికారులు, ఏజెన్సీ ఉంది కనుక తప్పకుండా స్పందిస్తాము. నర్సింహయ్యగారి వంటి పెద్దలు పర్స్యూ చేస్తున్నప్పుడు, తీసుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి. ఈ మేకలు, గొర్రె ల ఆరోగ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో 4,976 క్లినిక్స్ – హాస్పటల్స్ కానీ చిన్న చిన్న క్లినిక్స్ కానీ పని చేస్తున్నాయి. వాటి ద్వారా ఎక్కడి కక్కడ ఏ రకమైన అనారోగ్య మయినా స్పందిస్తున్నాము. మొన్న నేను ఈ సభలో ఉండగానే అదిలాబాద్ జిల్లాలో గొర్రెలు చాలా వేగంగా తెగులు వచ్చిన గంటలోనే చనిపోతున్నాయని శాసన సభ్యుల ద్వారా తెలుసుకున్నాను. వెంటనే టీమ్‌ను పంపాము.వాటి ఆరోగ్యం విషయంలో ఇప్పుడు జరుగుతున్న సెషన్‌లోనే ఒక నిర్ణయం తీసుకున్నాము. వెటర్నరీ మొబైల్ క్లినిక్స్ 26 ఆంధ్రప్రదేశ్‌లో పెడుతున్నాము. ఎప్పటికప్పుడు ఈ పశువుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడమే కాకుండా కావలసిన నిధులు కూడా సమకూర్చడం జరిగింది. బహుశా వచ్చే నెలలో వీటి ఆరోగ్యం విషయంలో ప్రత్యేకమైన చ ర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది చాలా కాలం తరువాత చర్చకు వచ్చింది. జూన్ కానీ జులై కానీ ఒప్పుకుని, అధికారులు సమాచారం ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు. మంత్రి అంటే నాకు గౌరవం.గ్రామాలలో, జిల్లాలలో ఏర్పడ్డాయి. ఎన్నికలు జరిగాయి. లేనిదల్లా రాష్ట్రంలోనే బాడీ లేదు. విజయ భాస్కర రెడ్డి గారు మారిన తరువాత, ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో, ఎంత ప్రేమ ఒరగబెట్టారో అర్థం అవుతోంది. ఫెడరేషన్ చేస్తారా, లేదా? కృష్ణమూర్తి గారు చెప్పారు. సుమారు రు. 10 కోట్ల నుండి రు. 14 కోట్ల వరకూ వ్యక్తుల నుంచి వచ్చిన ప్రజా ధనం మన వద్ద ఉంది. ఫెడరేషన్ లేక అప్పులు రాకపోవడం నిజం కాదా? ఫెడరేషన్ ఉంటే రావడానికి వీలుందా, లేదా? స్పెసిఫిక్ చెప్పండి. తుమ్మలలలో మేపుకోడానికి ఇంతకు ముంది జి.వొ ఉంది. అప్లయ్ చేసే విషయం జిల్లా కలెక్టర్స్, ఎం.ఆర్.వొల మీద ఆధారపడి ఉంటుంది. స్పెసిఫిక్‌గా అమలు చెయ్యకపోతే ఆదేశాలు ఇచ్చే వీలు ఉందా? గుట్టలలో, అడవులలో మేపుకుంటే, పుల్లర పెట్టారు. అంటే పన్ను. పెట్టిన పుల్లర తగ్గిస్తారా, లేకుండా చేస్తారా? కొనసాగిస్తారా? ఇప్పుడు ఈ పరిస్థితులలో మేకలపై నిషేధం అన్నారు, మళ్లీ వెనక్కి పోయారు. ఈ ప్రభుత్వమేమయినా మేకలపై నిషేధం వైపు పోతుందా? జన్మభూమిలో అసలు మందులు ఇవ్వలేదు. మేము ప్రొటెస్ట్ చేస్తే తప్ప ఇవ్వలేదు. మందులు ఇవ్వడానికి మేకల పాప్యులేషన్ విషయంలో ఎకౌంట్ చెయ్యలేదు. మందులు ఇవ్వలేదు. రికార్డెడ్ ఫ్యాక్ట్. మందులు ఇచ్చే వీలు చేస్తారా, లేదా? గుట్టల మీద మేపుకోడానికి స్పెసిఫిక్ జి.వొ ఇవ్వాలి. చెరువులు, తుమ్మలకు సంబంధించి స్పెసిఫిక్ జి.వొ ఇవ్వాలి. వారు కష్టాలతో బ్రతుకుతున్నారు. కోట్లాది రూపాయలు ఉన్ని, మాంసం, తోళ్లతో వస్తాయి. వోట్లు వేసి మనను ఇక్కడకు పంపారు. వారికి గణనీయమైన ప్రాధాన్యత లేదు. అనేక బాధలు ఉన్నాయి. ఫెడరేషన్ విషయంలో కానీ స్పెసిఫిక్ జి.వొల విషయంలో కానీ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పండి. వారికి ఏం చెప్పడానికి లేదు. గతంలో ఉన్న వారు అవి చేశాం, ఇవి చేశాం, అన్నీ చేశాం అన్నారు.

ఒక పెద్ద మనిషి గ్రామంలో చెప్పాడు.   మా వద్ద చెబుతారు. '' అమ్మా అంగటి నుంచి రంగమ్మ వస్తుంది, పైసలు తీసుకుని గాజులు పెట్టాలి'' అంటే రంగమ్మ వచ్చేది నిజమే, పైసల  గురించి  వారు చెప్పేదేమిటి?  వారికి సౌకర్యాలు తగిన విధంగా లేవు. స్పందన ఉండాలి. స్పెసిఫిక్‌గా  చెప్పాలి. ఇంత కంటే మంచి సమయం రాదు.  తమ జిల్లాలో విషయం కూడా మీకు తెలుసు.

శ్రీ సున్నం రాజయ్యః  మంత్రి గారు సమధానంలో క్లినిక్స్ అన్నారు. ఎక్కడా కూడా లేవు. పశు సంవర్ధక శాఖ జె.డిలు ఎక్కడ ఉన్నారో తెలీదు.  నా నియోజక వర్గంలోని రామానుజపురం,  గంపెనగూడెం గ్రామాలలో  వందలాది ఒర్రెలు చనిపోతే, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడితే నాలుగు రోజుల వరకూ పట్టని పరిస్థితి. చనిపోతున్నాయి. డైరెక్టర్‌తో మాట్లాడి వత్తిడి చేస్తే తప్ప టీకాలు, మందులు వేసిన పరిస్థితి లేదు. వారికి ఇన్  స్యూరె న్స్ ఇస్తున్నారా, లేదా?గ తంలో డి.ఆర్.డి.ఎ ద్వారా త్వరగా గొర్రెలు, మేకలు కొనుగోలు చేసే వారు. ఆ స్కీము ఇప్పుడు లేదు. ''వెలుగు'' ద్వారా చేశారు కానీ సౌకర్యం ఇప్పుడు లేదు. డి.ఆర్. డి.ఎ ద్వారా 10, 15 యూనిట్స్ పెట్టి కొనుగోలు చేస్తారా?

శ్రీ ఇ. దయాకర రావుః  నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ జి. సూర్యారావుః   నర్సింహయ్య గారు  చెప్పారు. వారు ఈ వారి సంఘానికి గౌరవ అధ్యక్షులు. వీటి విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, ఇప్పుడిప్పుడే మా నోటీసుకు తెస్తున్నారు. మేము కూడా స్పందిస్తున్నాము. వారు జులైలో మాకు నివేదిక ఇచ్చారు.  నర్సింహయ్య గారు జూన్‌లో అందిందా అంటే అందలేదు కనుక అందినట్లు ఎట్లా చెప్ప గలను? జులైలో వచ్చింది. ప్రత్యేకమైన  కొన్ని జి.వొలు – ఈ  మేకలు, గొర్రెలు, పశువుల యొక్క ఆరో గ్యం విషయంలో, వాటి యొక్క ఆహార పద్ధాలను తీసుకోడానికి ఎక్కడయితే ప్రభుత్వ భూములు –  నర్సరీల వద్దకు వెళ్లరాదు కానీ బంజరు భూములు, అటవీ భూములలో, అవసరమయితే రజకుల చెరువుల వద్ద ఉండే  గడ్డి కూడా మేపుకోడానికి ప్రత్యేకంగా  జి.వొ ఇచ్చాము. మనిషి ప్రాణాలకు ఎంత ప్రాధాన్యత  ఉందో, పశువుల  ఆరోగ్యం విషయంలో అంతే ప్రాధానత  ఇచ్చి, పక డ్బందీగా   ప్రతి క్షణం ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తుందని మనవి చేస్తున్నాను. ఇంకా ఏమయినా ఉంటే జిల్లా స్థాయిలో, అసెంబ్లీ అయిన తరువాత ఎక్కడికక్కడ పర్యవేక్షిస్తూ, పకడ్బందీగా వాటి ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉంటామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః నెక్స్ట్ క్వశ్చన్    .....

( ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహ య్యయ ః ఫెడరేషన్ రించి వారు చెప్పలేదు.

శ్రీ ఇ. దయాకర రావుః నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ జి. సూర్యారావుః ఫెడరేషన్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ముఖమంత్రి గా రితో మాట్లాడి, దీని మీద నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డిః నకిలీ మందులు రు. 6 కోట్ల విలువగ లవి ఇచ్చారు.

శ్రీ నోముల నర్సింహయ్యః సభా సమయం వృధా చెయ్యాలని లేదు.  ఇది పది సంవత్సరాలకు పైగా  పెండింగ్ గల సమస్య. ఫెడరేషన్ ఏర్పాటు చెయ్యకుండా ఉంది. శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగారయిన ఆర్థిక శాఖ మంత్రిగారు సీనియర్ కనుక

పశుగణాభివృద్ధి శాఖ మంత్రిగారికి సహకారంగా వచ్చి, ఫెడరేషన్ ఏర్పాటు ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలి. జి.ఓలను పకడ్బందీగా అమలు చేసే ఏర్పాటేమయినా చేస్తారా?

శ్రీ ఇ. దయాకర రావు: నాకు సమాధానం రాలేదు. రు. 1 లక్ష మంజూరు చేస్తారా, లేదా? చెప్పాలి. జన్మభూమి క్రింద మందులు ఇచ్చారు. దానిని కంటిన్యూ చేస్తారా?

శ్రీ జి. సూర్యా రావు: జన్మభూమి క్రింద గతంలో ఏం జరిగిందో వారికీ తెలుసు. జన్మభూమి క్రింద ఏమీ జరగలేదు అనేది తెలిసి ఉండి, జరిగింది, ఇప్పుడు కూడా అమలు చేస్తారా అంటే ఏదయినా జరిగి ఉంటే కదా చేసేది. నేను కూడా గత మూడు సంవత్సరాల నుంచీ జిల్లా స్థాయిలో రిప్రజంటేటివ్‌గా ఉన్నాను. జన్మభూమి గురించి ఇక్కడ మాట్లాడుకోవడం మంచిది కాదు. ఏమీ జరగలేదు. జరగని దానిని గురించి చెప్పమంటే ఏం చెప్పాలి? ఫెడరేషన్ విషయంలో మాకు కూడా ప్రత్యేకమైన ఆలోచన ఉంది. నాకు వ్యక్తిగతంగానూ ఉంది, ప్రభుత్వపరంగానూ ఉంది. తప్పకుండా ముఖ్యమంత్రిగారితో మాట్లాడతాను. నర్సింహయ్య గారిని దగ్గర పెట్టుకుని మాట్లాడతాను. సామాజికంగాను, ఆలోచనపరంగాను పెద్దగా ఆ కాపరులు మేధావులుకాదు. గ్రామ స్థాయిలో అత్యంత బీద వారు. రాజకీయపరమైన ప్రాధాన్యత లేని వారు. వారికిఒక పథకం ఇవ్వడం అవసరం. వారిలో అవేర్‌నెస్ తీసుకురావడం అవసరం. తప్పకుండా మంచి ఆలోచనతో సానుకూల నిర్ణయం తీసుకుంటాము.

ఉ 9.30

MR.SPEAKER: Question No.155. Minister for Animal Husbandry.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఎట్లా సర్? సమాధానం రాలేదు. ఫెడరేషన్ గురించి చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఫెడరేషన్ గురించి ఆలోచన చేస్తాము అని చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- 6 నెలల్లో పెట్టమనండి. టైమ్ పెట్టమనండి. టైమ్ చెప్పకుండా ఎలా సర్?

శ్రీ ఇ. దయాకర రావు:- నేను అడిగిన దానికి ఆన్సర్ రాలేదు సర్.

MR.SPEAKER: He said that he will take it up. Please take your seat.

(అంతరాయం)

MR.SPEAKER: Question No.155.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఏమిటి సర్ ఇది? I want to protest.

మిస్టర్ స్పీకర్:- ఏమిటి అండీ? మీరు అనుబంధ ప్రశ్నలు వేసే సమయంలో మంత్రి గారి దగ్గర సమాధానం ఉంటే he will pass on it. ఫెడరేషన్ విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటాము అన్నారు. It is an assurance to the House.

(అంతరాయం)

శ్రీ జి. సూర్యారావు:- ఫెడరేషన్ విషయంలో దయచేసి నర్సింహయ్య గారు అర్థం చేసుకోవాలి. తమరు పెద్దలు. తమకు అన్ని విషయాలు తెలుసు. ఇది పాలసీ డెసిషన్. ముఖ్యమంత్రి గారితో మాట్లాడకుండా నేను తమతో మనవి చేయలేను.

ఇంచుమించు నాలుగు, ఐదు రోజులలో నేను, తమరు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి మాట్లాడి వీలయినంత త్వరలో నిర్ణయం తీసుకుంటాము. నేను కూడా బలహీన వర్గం నుంచి వచ్చిన వ్యక్తినే. ఫెడరేషన్ పెట్టాలని నేను కూడా కోరుకుంటున్నాను. నేను కోఆపరేటివ్ మినిస్టర్ గా ఉన్నప్పుడు వాషర్‌మెన్ ఫెడరేషన్ పెట్టించాను. నాయీ బ్రాహ్మిన్ ఫెడరేషన్ పెట్టించాను. ఇప్పుడు కూడా గొర్రెల కాపరుల విషయంలో ముఖ్యమంత్రి గారితో మాట్లాడి పాజిటివ్ నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఎప్పుడు?

శ్రీ జి. సూర్యారావు:- ఎప్పుడు అంటే వారందరికీ తెలుసు. వీలయినంత త్వరలో చేస్తాము.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావు:- ఎట్లా సర్ మీరు? నాకు రిప్లయ్ రాలేదు. లక్ష రూపాయల గురించి చెప్పలేదు.

(అంతరాయం)

MR. SPEAKER: We crossed 9.30 a.m.. Hereafter single supplementaries.

## సహకార పాల ఉత్పత్తి కేంద్రాల ఆధునికీకరణ

ప్రశ్న నెం. 234 (155)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం సహకార రంగంలో పాడిపరిశ్రమలను ఆధునీకరించే కార్యాచరణ ప్రణాళిక ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇ) నష్టాలలో నడుస్తున్న డైరీ ఫారమ్‌లను ప్రైవేటీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఈ) నెల్లూరు జిల్లాలో సహకార పాడిపరిశ్రమను మూసివేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ జి. సూర్యారావు):**

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ సహకార రరంగంలోని పాడిపరిశ్రమల కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగు పరిచేందుకు, పెరిగిన పాలసేకరణ, భవిష్యత్తులో విక్రయాలను తట్టుకునేందుకు వాటిని ఆధునీకరించే, పటిష్టపరిచే ప్రణాళికలు రూపొందించింది.

- హైదరాబాదులో మెగా డైరీప్లాంటును ఏర్పాటు చేయడం.
- కొత్త ప్రాంతాలకు వర్తింపచేయడానికి, శుభ్రమైన పాల ఉత్పత్తి కోసం బల్క్ మిల్క్ కూలర్లను ఏర్పాటు చేయడం.
- సమర్థవంతమైన పర్యవేక్షణ కొరకు మార్కెటింగ్, సేకరణ కార్యకలాపాల కంప్యూటరైజేషన్, నెట్‌వర్కింగ్.
- సామర్థ్యానికి మించి సేకరిస్తున్నట్టి పాల శీతలీకరణ కేంద్రాలను పటిష్టపరచడం.

ఇ)లేదండీ.

ఈ) లేదండీ.

శ్రీ ఏ. వివేకానంద రెడ్డి:– అధ్యక్షా, 9.30 కంటే ముందే జవాబు మొదలయ్యింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– సభ్యులు ప్రశ్న అడగరు. ఉపన్యాసం ఇస్తారు.

శ్రీ ఏ. వివేకానందరెడ్డి:– కిషన్ రెడ్డి గారూ నా గురించి మీకు ఎందుకు? ప్రతి సారి సమధానాల్లో ఔనండీ, కాదండీ, లేదండీ అనే జవాబులు చెబుతుంటే నిజంగా కొంత బాధ పడేవాడిని. ఈ రోజు మంత్రి గారు మొదటి ప్రశ్నకు ఔనండీ అన్నారు. రెండవ ప్రశ్నకు సమాధానం చాలా ఎక్కువ చెప్పారు. సి కి, డి కి లేదు అన్నారు. నాకు కర్ణానందంగా ఉంది సర్. ఎందుకంటే ఇది సన్నకారు రైతాంగం ఏర్పాటు చేసుకునే సొసైటీలు. అధిక వర్షాలకు వ్యవసాయం లేనప్పుడు, వ్యవసాయం దెబ్బ తీసినప్పుడు వారు బ్రతుకు జీవనం సాగించడానికి డైరీ ఫారమ్స్, సొసైటీస్ సహకారంగా ఉంటాయి. నేను మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. గత ప్రభుత్వంలో ప్రైవేటు యాజమాన్యంలో ఉన్న డైరీస్, కో ఆపరేటివ్ సొసైటీలకు గానీ, కో ఆపరేటివ్ డైరీ వ్యవస్థకు గానీ చాలా నష్టం చేకూర్చి, ఇబ్బందికర పరిస్థితిలో ఉంది. నూతన డైరీస్ ప్రారంభించడానికి వచ్చినప్పుడు ఎ.పి.ఎస్ టాక్స్‌లో కాని, పవర్ కానీ ఎలాంటి రాయితీలు కల్పిస్తారో తెలియజేయమని అడుగుతున్నాను. అదే విధంగా మెషినరీ మీద సబ్సిడీ ఏమైనా ఇచ్చే విషయం ఆలోచిస్తారా? ఎమ్.ఎమ్.పి.పై యాక్ట్‌ను తుంగలో తొక్కే కార్యక్రమం ప్రైవేటు యాజమన్యాం చేస్తున్నారు. దానిని నిరోధించే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందా? చిత్తూరు, ఒంగోలు డైరీలను పునఃప్రారంభిస్తారా? రైతు రాజ్యం వచ్చిందని రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. ఎలక్ట్రిసిటీ మీద ఉన్న అప్పులు కానీ, ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో కాని రైతులు చాలా ప్రశాంతంగా ఉన్నారు. మన ప్రభుత్వం వారు ప్రకటన చేసిన తరువాత ఎన్.డి.డి.బి వారు రు.350 కోట్లు లోనుగా ఇస్తామని చెప్పిన తరువాత అవతల ఖాయిలా పడిన డైరీలను మనం ఇంప్రూవ్ చేస్తామని చెప్పిన తరువాత ముఖ్యమంత్రి గారిని పాడి పరిశ్రమలో ఉన్న వారు అభినందిస్తున్నారు. అందుకని నేను అడుగుతున్నాను. మంత్రి గారిని కరక్టుగా సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– 9.30 గంటలకు ముందే మంత్రి గారి సమాధానం మొదలయ్యింది అన్నారు. Benefit of doubt will go to the member.

శ్రీ జి. సూర్యారావు:– ఈ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అన్నది ప్రభుత్వ పరిధిలో రెండు రకాల ఆర్గనైజేషన్స్ ద్వారా నడుస్తున్నది. కో ఆపరేటివ్ యాక్ట్, Macs Act 95 ద్వారా రెండు విధాలుగా జరుగుతోంది. వీటి పరిధిలో ఇది పకడ్‌బందీగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం చేస్తున్నది. ఈ నాడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి యువతరం బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రైవేటు వారు, నిరుద్యోగ యువకులు పట్టభద్రులుగా ఉండి, సబ్జెకు మీద డిగ్రీ కలిగిన వారు కూడా కో ఆపరేటివ్ పరిధిలో పాల కేంద్రాలు పెట్టుకుని జీవిస్తున్నారు. పోటీతో కూడుకున్న వ్యాపారం. మేలైన మంచి క్వాలిటీతో ఉన్న పాలను పంపిణీ చేయడం ద్వారా ఈ వ్యాపారం జరుగుతోంది.

ఉ.9.40

అందుచేత ప్రైవేటు వారికి ప్రభుత్వం నుండి రాయితీలు యిస్తారంటే అది కేవలం సొసైటీ రిజిస్ట్రేషన్ చేసుకునే వరకే ప్రభుత్వం ఆలోచన, సహకారం తప్ప వేరుగా వారికి ఫైనాన్షియల్ శాంక్షన్ , సబ్సిడీలు యిచ్చే పరిస్థితులు, అవసరాలు ప్రభుత్వం ద్వారా లేవు. నెల్లూరు డైరీ గురించి మాట్లాడారు. మూసే పరిష్కారం, ఆలోచన లేవని మనవిచేశాను. అక్కడ పకడ్బందీగా ఉద్యోగులకు జీతాలు యిస్తున్నాము. మెషినరీ పకడ్బందీగా పనిచేస్తోంది. ప్రభుత్వం నుండి, కార్పొరేషన్ నుండి కావలసిన అవసరాలు తప్పకుండా వారికి యిస్తున్నాము. ఇన్ టైమ్ రైతులకు రావలసిన బకాయిలను యిస్తున్నాము. నెల్లూరు పాల కేంద్రాన్ని మూసే ఆలోచన లేదు. దాన్ని చక్కగా లాభాల బాటలో నడిపిస్తున్నారు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ ప్లాంట్స్ మోడ్రనైజ్ చేయడానికి గాని, కొత్త ఛిల్లింగ్ ప్లాంట్స్ పెట్టడం కోసం గాని, మోడ్రనైజేషన్ కోసం గాని ఈ రాష్ట్ర ప్రభుత్వంతో ఎగ్రిమెంట్ ఎంటర్ అయిందా? ఎగ్రిమెంట్ అయినట్లయితే ఎంత డబ్బు మన రాష్ట్రానికి యివ్వడానికి సిద్ధపడింది? చిత్తూరు డైరీ మన దేశంలోనే రెండవ స్థానంలో వుంది. అక్కడ రోజుకు మూడు లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోంది. ఆయొక్క చిత్తూరు డైరీని ఒక పథకం ప్రకారం అప్పుడున్న పాలకులు నాశనం చేయడం జరిగింది. దాన్ని రివైవ్ చేస్తారా, లేక కొత్త డైరీని పెడతారా? చిత్తూరు డైరీ క్రింద వున్న ఛీజ్ ప్లాంట్ దేశంలోనే మంచి ఛీజ్‌ప్లాంట్‌గా చెప్పబడుతోంది. ఆ ఛీజ్ ప్లాంట్ మూసివేయబడింది. ప్రొడక్షన్‌కంటే ఒక్క నెల ముందుగానే అమ్మకం ఆర్డర్స్ వచ్చేవి. అటువంటి ఛీజ్ ప్లాంట్‌ను మూసివేయడం జరిగింది. దాన్ని రివైవ్ చేస్తారా? మీరు కొత్త ప్లాంట్ పెడుతున్నారా లేక వున్న ప్లాంట్‌ను రివైవ్ చేస్తారా?

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వారి సమాధానంలో మెగా డైరీ ప్లాంట్ ఏర్పాటుచేసే ఆలోచన వుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా అక్కడక్కడ పాల సేకరణ కోసం బల్క్ మిల్క్ కూలర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నేను తమ ద్వారా అడుగుతున్నాను. చిత్తూరు డైరీక్రింద వున్న ఛీజ్ ప్లాంట్, ఒంగోలు లోని 30 టన్నుల పౌడర్ తయారుచేసే ప్లాంట్ యన్‌డిడిబి సహకారంతో కట్టారు. చిత్తూరు దగ్గర వున్న బాలాజీ డైరీని యన్‌డిడిబి సహకారంతో కట్టాము. యన్‌డిడిబి సహకారంతో ఆనాడు ఎపిడిడిసి అక్కడున్న కోఆపరేటివ్స్ ద్వారా కొన్ని ప్లాంట్స్ ఏర్పాటు చేసింది. ఒంగోలు మిల్క్ పౌడర్ ప్లాంట్‌ను కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేస్తే ,అక్కడ పాల ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేసినప్పుడు ఏమాత్రం మౌలిక సదుపాయాలు వున్నాయి? ఏవిధంగా పాల ఉత్పత్తి వుంది? కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా వారికి ఏవిధంగా ఉపయోగపడుతుందనే ఆలోచన లేకుండా చేసిన పరిస్థితులు చాలా వున్నాయి. యన్‌డిడిబి సహకారంతో రు. 300 కోట్లు తెస్తామని చెబుతున్నారు. చిత్తూరు డైరీలో పాల సేకరణ 3 లక్షల లీటర్స్ నుండి పడిపోయిందని మిత్రులు చెబుతున్నారు. అదే విధంగా చిత్తూరు వారికి కూడా కొన్ని టెక్నికల్ ఫాల్ట్స్ వున్నాయి. మూసివేయడానికి రకరకాల కారణాలు వున్నాయి. అదేవిధంగా చిత్తూరులో యన్‌డిడిబి సహకారంతో కొన్ని కో ట్ల రూపాయలు ఖర్చు చేసి బాలాజీ డైరీ పెట్టారు. ఫెడరేషన్ వారు తాము నడపలేమని అంటే యన్‌డిడిబి తీసుకొని ట్రయల్ రన్ చేస్తే , కేవలం 8 వేల లీటర్లు మాత్రమే పాల సేకరణ వున్నందున వారు మూసివేసే పరిస్థితి వుంది. మీరు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదు. మరొకరిని యిబ్బంది పెట్టాలనేది కాదు. కేంద్ర ప్రభుత్వమే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాన్ని తెచ్చింది. ఇక్కడ ఒక్క చోటే కాదు. గతంలో కూడా మేము చెప్పిన ప్లాంట్స్ చాలా వున్నాయి. ఎక్కడైతే అవసరాలు వున్నాయో, ఎక్కడైతే పాల ఉత్పత్తికి సహకారం వుంటుందో అక్కడ రు. 300 కోట్లు ఖర్చు చేస్తే ఉపయోగపడే అవకాశం వుంది. బల్క్ కూలర్స్ ఏర్పాటు చేయాలంటే రు. 15 లక్షల నుండి రు. 20 లక్షల వరకు ఖర్చు చేయవలసి వుంటుంది. మీరు బల్క్ కూలర్స్‌ను ఏర్పాటు చేసే సందర్భంలో , అవసరాలకు అనుగుణంగా అవసరమైన చోట్ల ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తారా?

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ రిలవెంట్ క్వశ్చన్స్‌కు మాత్రమే సమాధానం చెప్పండి.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, సరళీకృత ఆర్థికవిధానం పేరిట సహకార రంగాన్ని సమాధి చేసిన మాట నిర్వివాదాంశం . చాలా చోట్ల బాగా నడిచే డైరీలను కూడా మూతవేయించారు. కొత్త ప్రభుత్వాన్ని ముఖ్యంగా మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. 'సి, డి' ప్రశ్నలకు వారు 'లేదు' అని సమాధానం చెప్పారు. చాలా మంచి సమాధానం యిచ్చినందుకు అభినందనలు. మంత్రిగారు కోఆపరేటివ్ చట్టం క్రింద కొన్ని యంఎసి (మ్యాక్) చట్టం క్రింద కొన్ని వున్నాయని చెప్పారు. MAC చట్టం క్రింద తీసుకురావడం కోసం క్రమంగా వాటికి తిలోదకాలు యివ్వడం జరిగింది. అందువల్ల MAC చట్టం క్రిందికి తెచ్చిన డైరీస్‌ను తిరిగి కోఆపరేటివ్ చట్టం క్రిందికి తీసుకురాండి. లేకపోతే ఆ డైరీస్ పోతాయి. ఈ డైరీలు MAC చట్టం క్రిందికి వచ్చాక ,

వారికి యిష్టం వచ్చినట్లుగా రిటైర్డ్ ఆఫీసర్స్‌ను పెట్టుకుంటున్నారు. వారి అరాచకాల వల్ల డైరీస్ నష్టపోతున్నాయి. రిటైర్డ్ పీపుల్‌ను తీసుకోవద్దు అని గవర్నమెంట్ పాలసీ డెసిషన్ తీసుకుంది. విశాఖ డైరీలో, యింకా చాలా చోట్ల రిటైర్డ్ పీపుల్ వున్నారు. అటువంటి రిటైర్డ్ అఫీసర్స్‌ను తీసివేస్తారా, లేదా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. కొత్తగా ప్రైవేట్ డైరీస్ ఏర్పాటు చేస్తే ట్యాక్స్ ఎగ్జమ్షన్ యిస్తారా అని అడిగాను. ఎటియస్ ట్యాక్స్‌కు ఎగ్జమ్షన్ వుంది. అదే విధంగా పవర్‌లో 50 శాతం ఎగ్జమ్షన్ యిస్తారు. ఇటువంటివేవీ కోఆపరేటివ్ డైరీస్‌కు అందడంలేదు. అదే విధంగా మిషనరీ మీద కూడా సబ్సిడీ యిస్తారా? ఒక్కొక్కసారి ఒక్కొక్క పేరుతో రెండు సంవత్సరాలకు ఒకసారి ఒకసారి ప్రైవేట్‌రంగం, మరొకసారి పబ్లిక్ రంగం, మరొకసారి కంపెనీ పేరుతో ప్రైవేట్ యాజమాన్యం లబ్ది పొందుతోంది. చిత్తూరు, ఒంగోలు డైరీలను పునఃప్రారంభించే అవకాశం వుందా, లేదా? చిత్తూరు, ఒంగోలులలో మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీలు వున్నాయి. చిత్తూరు, ఒంగోలు డైరీలకు సంబంధించి యంయంపిపై యాక్ట్ వుంది సర్. ఈ యాక్ట్ ప్రకారం 10 వేల లీటర్స్ పాలు కలెక్ట్ చేయవలసి వుంటే 60 నుండరి 70 వేల లీటర్స్ వరకు కలెక్ట్ చేస్తున్నారు. ఇందువల్ల విజయ డైరీ పడిపోయే పరిస్థితి వుంది. విజయ ఫీకి దేశ వ్యాప్తంగా పేరు ప్రతిష్టలు వున్నాయి. చిత్తూరు విషయానికి వచ్చినప్పుడు కాళహస్తి కోవాకు బస్‌లలో కూడా సప్లయ్ వుంది. అది కూడా పోయింది. విజయ ఫీ పాయె, కాళహస్తి కోవా పాయె. అధ్యక్షా, మాకు నిర్దిష్టమైన సమాధానం కావాలి. వీటిని రిఓపెన్ చేస్తారా, లేదా? యంయంపిపై యాక్ట్‌ను ప్రైవేటు యాజమాన్యానికి పూర్తిగా వర్తింపజేస్తారా, లేదా?నెల్లూరు వారికి ఫీడ్ మిక్స్ యిచ్చే అవకాశం వుంది. దాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. హర్యానా నుండి వచ్చే దూడలను నెల్లూరు డైరీకి యివ్వవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గుంటూరు, నెల్లూరు విషయాలు కూడా చెప్పవలసిందిగా కోరుతున్నాను.
ఉ.9.50

శ్రీ జి. సూర్యారావు : స్పీకర్ సార్, ప్రధానంగా ఈ ప్రశ్న ఆనం వివేకానందరెడ్డిగారు వేశారు. కాబట్టి వారికి పూర్తి వివరణ ఇవ్వవలసిన బాధ్యత ఉంది. నెల్లూరులో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ పెడతారా లేదా అని అడిగారు. తప్పకుండా అక్కడ ఉన్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూసి, వీలైతే నేను కూడా ఆ ప్రాంతానికి వెళ్లి, దాని మీద ఆలోచించి, సరైన నిర్ణయం తీసుకోవడమే కాకుండా, ఈ విషయాన్ని గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుని వెళ్లుతానని మనవి చేస్తున్నాను. అదే విధంగా చిత్తూరు, ఒంగోలు డెయిరీలు అంటున్నారు. అయితే ఒంగోలు డెయిరీ గురించి ప్రస్తుతం నా దగ్గర సరైన సమాచారం లేదు. ఆ సమాచారాన్ని మళ్లీ రప్పించుకొని ఏ రకమైన నిర్ణయాలు తీసుకోవాలో తప్పకుండా ఇంచు మించు పది, పదిహేను రోజుల్లోనే తీసుకోవడం జరుగుతుంది.....

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : దాని మీద మళ్లీ నిర్ణయం తీసుకోవడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారిని జవాబు చెప్పనీయండి.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, ఎన్‌డిడిబి కూడా రాష్ట్రంలో ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నటువంటి పనిచేయనటువంటి డెయిరీలు ఏవయితే ఉన్నాయో, వాటిని రెస్టోర్ చేయడం కాని, లేదా ఉన్న వాటిని పకడ్బందీగా నడిపించడం కోసం కాని ఆర్థిక సహాయం అందిస్తామని ముందుకు వచ్చింది. ఆ నేపథ్యంలోనే రాజమండ్రి, చిత్తూరు, కడప లోని మూడు కేంద్రాలను కూడా తిరిగి ప్రారంభించడానికి 200 కోట్ల రూ.ల మేరకు మొన్న 24వ తేదీన ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అదే విధంగా ఒంగోలు డెయిరీ గురిం చి నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. అవసరమయితే రెస్టోర్ చేయడానికి ఆర్థిక పరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే మాట కూడా మనవి చేస్తున్నాను. తరువాత

మ్యాక్స్ గురించి అడిగారు. డెయిరీలు మ్యాక్స్ కింద ఉన్నా, 1964 చట్టం కింద ఉన్నా, ఎంఎంపిపై కింద ఉన్నా , ప్రభుత్వానికే సర్వాధికారాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏ క్షణంలో అయినా ఎక్కడికైనా వెళ్లి తనిఖీ చేసే సర్వాధికారాలు ఉన్నాయి. అవకతవకలు జరుగుతున్నా, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నా, ప్రజలకు ఇబ్బంది కల్గించే చర్యలు తీసుకుంటున్నా, ఏ యాక్ట్ కింద ఉన్నప్పటికీ కూడా అటువంటి వాటి మీద ప్రభుత్వం తగిన తనిఖీలు చేసి, వాటి మీద అజమాయిషీ చేసి, వాటిని పకడ్బందీగా నడిపించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మాక్స్ యాక్ట్ అన్నారు.....

(శ్రీ ఆనం వివేకానంద రెడ్డి నుండి అంతరాయం )

ఇది రెండు డిపార్టుమెంట్లతో కూడుకున్న విషయం . పాల కేంద్రాలు అయితే నా పరిధిలోకి వస్తాయి, యాక్ట్స్ విషయం అయితే కోఆపరేటివ్ మినిస్టర్ పరిధిలోకి వస్తుంది. కాబట్టి మేమిద్దరం కూర్చుని తప్పకుండా ఈ విషయంలో ఒక ఆలోచనకు వస్తాము. వీలైతే దీని మీద ఒక నిర్దిష్టమైన నిర్ణయాన్ని త్వరలోనే తీసుకుని, వాటిని పకడ్బందీగా నడిపించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రభుత్వం జి.ఓ. జారీ చేసిన తరువాత కూడా రిటరైన ముగ్గురు అధికారులను తిరిగి నియమించడం జరిగింది.

శ్రీ జి. సూర్యారావు : రిటరైన వారిని తిరిగి తీసుకునే ప్రసక్తే లేదు. ఇంతకు ముందు సభ్యులు రిటరైన ఒక ఆఫీసర్‌ను నియమించిన విషయాన్ని నా దృష్టికి తీసుకుని రాగానే ఒక నోట్ పంపించి, వివరణ కోరడం జరిగింది. మాక్స్, 1995 కింద ఉన్న డెయిరీల మీద ఇప్పటికీ ఎవరయితే పెత్తనం కొనసాగిస్తున్నారో, వారి మీద తప్పకుండా చర్యలు తీసుకోవడమవుతుంది. అటువంటి వాటి మీద నిఘా ఉంచుతాము. అదే విధంగా రిటరైన వారిని తీసుకున్నట్లయితే వారిని వెనక్కి రప్పిస్తాము, భవిష్యత్‌లో కూడా ఎవరినీ నియమించబోమని తెలియచేస్తున్నాను.

## సింగూరు ప్రాజెక్టు నుండి నీటి విడుదల

ప్రశ్న నెం. 235(641)

సర్వశ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్), సోలిపేట రామలింగారెడ్డి (దొమ్మాట)– గౌ. భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రతీ సంవత్సరం ఘనాపురం ఆనకట్ట కింద నలభై వేల ఎకరాల భూమిని సాగు చేయుటకు సింగూరు ప్రాజెక్టు నుండి 4 టిఎంసిల నీటిని విడుదల చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?
(ఆ) అయితే దానిని ఎప్పటిలోగా అమలు చేస్తారు?

**భారీ సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి. లక్ష్మయ్య ):**

(అ) లేదండీ. ఘనాపూర్ ఆనకట్ట వ్యవస్థ కింద గల 21,625 ఎకరాలకు నీరు అందించడానికి సింగూరు ప్రాజెక్టు నుండి ఇదివరకే 4.6 టిఎంసిల నీటిని కేటాయించడమయింది.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయినా 1992 నుండి ఘనాపూర్ ఆనకట్ట కింద ఉన్న ఆయకట్టుకు సింగూరు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడమవుతున్నది.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినవంటి సమాధానంలో కొంచెం నిజం లేకపోలేదు. అయినప్పటికీ కూడా మా మెదక్ జిల్లాలో కేవలం ఒకే ఒక జీవనది మంజీరా ఉంది. ఈ నదీ పరివాహక ప్రాంతం కింద లక్ష ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. కాని 1977 సంవత్సరంలో హైదరాబాద్ నగరానికి మంచి నీటిని అందించే నిమిత్తం అప్పటి ప్రభుత్వం సింగూరు గ్రామం వద్ద సింగూరు ప్రాజెక్టును, ఆ తరువాత మంజీరా బ్యారేజ్‌ను కట్టారు. దానితో ఘనాపూర్ ఆనకట్టు కింద ఉన్న భూములకు సాగునీరు లేకుండా పోయింది. 1905వ సంవత్సరంలో అప్పటి నిజాం ప్రభువు ఆ ప్రాంతంలో ఉన్న రైతులందరికీ కూడా సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఘనాపూర్ ఆనకట్ట కట్టారు. దాని కింద 40 వేల ఎకరాలు కాదు 60 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. కాని ఈ రోజు ఆ ప్రాంతం అంతా కూడా ఎడారి ప్రాంతంగా తయారయ్యే ప్రమాదం ఏర్పడింది. 4 టిఎంసిల నీటిని కేటాయించామని మంత్రిగారు చెపుతున్నారు. అయితే అధికారులు వారికి తప్పుడు సమాచారం ఇచ్చారని తమరి ద్వారా వారికి తెలియచేస్తున్నాను. 1992 నుండి ఇప్పటి వరకు కేవలం రెండుసార్లు తప్ప ఎప్పుడూ కూడా ఆ ఆనకట్టు కింద ఉన్న ఆయకట్టుకు 4 టిఎంసిల నీటిని అందించలేదు. 1992 సంవత్సరంలో మా తండ్రిగారైన స్వర్గీయ నారాయణరెడ్డిగారు, రామాయంపేట మాజీ శాసనసభ్యులు విఠల్‌రెడ్డిగారు ఇద్దరూ కలిసి అప్పటి గత ప్రభుత్వంతో పోరాడి ఒక జి.ఓ.ను విడుదల చేయించుకున్నారు. సింగూరు నుండి ఘనాపూర్ ఆనకట్టుకు నీరు విడుదల చేయించుకునేందుకు ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లడం, ఆ తరువాత ఇరిగేషన్ డిపార్టుమెంట్ యొక్క ప్రిన్సిపల్ సెక్రటరీని కలవడం, ఆ పిమ్మట, హైదరాబాద్ నగరానికి నీటిని సరఫరా చేసే మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డు వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌ను కలసిన తరువాతనే జి.ఓ. విడుదల చేయడం జరుగుతున్నది. మా జిల్లాలోని పంటలను గత 27 సంవత్సరాలుగా ఎండబెట్టుకుని, హైదరాబాద్ నగరానికి మంచినీరు అందిస్తున్నాము. ఈ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. ఇది రాష్ట్ర మొత్తానికి సంబంధించిన వ్యవహారము. హైదరాబాద్ నగరానికి ఇప్పుడు ఇతర ప్రాంతాల నుండి కూడా నీటిని మళ్లించి ఇస్తున్నారు. కాని మా మెదక్ జిల్లాలో మంజీరా నదే ఏకైక జీవనది. దాదాపు రెండు లక్షల ఎకరాలను పండించుకుంటున్నారు. నర్సాపూర్, రామాయంపేట, మెదక్, ఆందోల్ తదితర నియోజకవర్గాలకు సంబంధించిన వ్యవహారం ఇది. 4 టిఎంసిల నీటిని అలొకేట్ చేశారు కరక్టే. కాని ఈ 27 సంవత్సరాల్లో కేవలం రెండుసార్లు మాత్రమే నీటిని విడుదల చేశారు. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, ప్రతీ సంవత్సరం మేము ముఖ్యమంత్రి దగ్గరకు, అక్కడి నుండి సంబంధిత అధికారులను కలిసి కోరిన తరువాతే జి.ఓ. జారీ చేయడం కాకుండా, పర్మినెంట్‌గా ఒక జి.ఓ.ను జారీ చేయాలి. మేము ఆ అధికారులను కలిసే అవసరం లేకుండానే శాశ్వతమైన జి.ఓ. జారీ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య : అధ్యక్షా, నేను నీటి కేటాయింపు గురించి మాత్రమే చెప్పాను కాని నీరు విడుదల చేయబడిందని చెప్పలేదు. అందులో అబద్ధం ఏమీ లేదు. ఘనాపూర్ ఆనకట్టు కింద మహబూబ్‌నగర్ కెనాల్ కింద రీలోకలైజ్డ్ ఆయకట్టు 11,425 ఎకరాలు, అట్లాగే ఫతేనగర్ కెనాల్ కింద 10, 200 ఎకరాలు మొత్తం 21,625 ఎకరాల రీలోకలైజ్డ్ ఆయకట్టు ఉంది. గత 12 సంవత్సరాల నుండి ఈ ఆయకట్టుకు లభ్యత ఉన్న మేరకు నీటిని విడుదల చేయడం జరుగుతున్నది. 1993 లో 2.039 టిఎంసిలు, 1994లో 0.751 టిఎంసిలు, 1995 లో 1.992 టిఎంసిలు, 1996లో 2.924 టిఎంసిలు, 1997లో 2.670 టిఎంసిలు, 1998 లో 4.052 టిఎంసిలు, 1999 లో 2.774 టిఎంసిలు, 2000 సంవత్సరంలో 4.320 టిఎంసిలు, 2001 లో 1.964 టిఎంసిలు, 2002 లో 2.028 టిఎంసిలు, 2003 లో 2.499 టిఎంసిలు విడుదల చేయడం జరిగింది. ఇక్కడ ఏమిటంటే ఈ ప్రాజెక్టు అలొకేషన్‌లోనే ఘనాపూర్ ఆనకట్టుకు 4.06 టిఎంసిల నీటిని కేటాయించడమయింది. నీటి లభ్యతను బట్టి తప్పనిసరిగా ఈ మేరకు నీటిని విడుదల చేసే అవకాశాన్ని తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఇక ముందు కూడా పరిశీలిస్తుంది.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్న ఏమిటంటే పర్మినెంట్‌గా ఒక జి.ఓ.ను మీరు విడుదల చేస్తారా లేదా? ఎందుకంటే ప్రతీ సంవత్సరం మేమంతా ముఖ్యమంత్రి దగ్గరకు, ప్రిన్సిపల్ సెక్రటరీ దగ్గరకు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్

సప్లయ్ ఎం.డి. దగ్గరకు వెళ్లి మాట్లాడిన తరువాతనే జి.ఓ. ఇష్యూ చేస్తున్నారు అది ఒకటి. రెండవది, నీటిని మాత్రము అలాట్ చేస్తున్నారు, కాని విడుదల చేయడం లేదు. మా జిల్లాకు ఉన్న నది ఇది ఒకటే. సాగునీరు లేక పంటలన్నీ ఎండిపోయి, హైదరాబాద్‌కు వలస వచ్చే అవసరం రైతులకు కల్గుతున్నది.

ఉ. 10.00

మేము హైదరాబాదుకు వలస రావలసిన పరిస్థితి ఏర్పతుంది. కాబట్టి దానిని గురించి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. పి. లక్ష్మయ్య : అధ్యక్షా, రెండవ జి.ఓ ఇష్యూ చేయడం గురించి వారు అడుగుతున్నారు. గతంలో ప్రాజెక్టులకు నీటి ఎలకేట్ చేయడంలో కూడా సంబందిత ఘనాపూర్ ఆనకట్టకు 4.06 టిఎమ్‌సిల నీటిని కేటాయించడం జరిగింది. ప్రతి సంవత్సరం నీటి లభ్యతను బట్టి, అవసరాన్ని బట్టి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## గుంటూరు జిల్లాలోని కొండవీటి వాగు క్రింద డ్రైన్లు

ప్రశ్న నెం.236(604)

Sri M. Hanumantha Rao(Mangalagiri), J.Krishna Murthy, D.Manikya Varaprasada Rao(Tadikonda), G.Venkata Reddy (Bapatla)- Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether it is a fact that due tof heavy rains, the low lying areas under Kondaveeti Vagu in Mangalagiri, Guntur District are being submerged and causing heavy losses;
b) Whether there are any proposals with the Government to construct the drains to link up with River Krishna to over come this problem; and
c) If so, the time by which it will be completed?

MINISTER FOR MAJOR IRRIGATION( SRI P. LAXMAIAH):

Sir, answer to
a) Yes Sir
b) Yes Sir. The excavation of flood flow canal for diverting flood waters to Kondaveeti vagu into River Krishna on downstram of Prakasam Barrage near Kankadurgamma Varadhi at an estimated cost of Rs.750.00 lakhs was projected undjer Centrally Sponsored Schemes to the Minister of Water Resources on 21-10-2003 under Flood Proofing Programme for implementation during X Five Year Plan.
c) On receipt of sanction from the Government of India, the project will be completed within two years during X Five Year Plan

శ్రీ ఎమ్. హనుమంత రావు : అధ్యక్షా, కొండవీటి వాగు ముంపు వల్ల దాదాపు పది గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. ప్రతి సంవత్సరం కూడా అధిక వర్షాలు వచ్చినపుడు కొండవీటి వాగు కొండ నుంచి వచ్చే నీటితో కూడా, కొండవీటి వాగు పరీవాహక ప్రాంతంలో చాలా గ్రామాలు జలమయం అయ్యేని. అయితే ఈ విషయాన్ని గతంలో కూడా మేము ప్రస్తావించాము. గౌ. చెన్నా రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్టిమేషన్‌తో శంకుస్థాపన చేయడం జరిగింది. తర్వాత వచ్చినటువంటి ప్రభుత్వాలు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. గతంలో మంత్రి మండవ వెంకటేశ్వర రావు గారు దీనిపై ఒక సదస్సు కూడా ఏర్పాటు చేశారు. అందులో ఈ విషయమ్మై పరిశీలించడం జరిగింది.

అయినప్పటికీ, దానిని ఏరకంగానూ , ఏ విధమైన ప్రతిపాదనలు తీసుకున్న దాఖలాలు లేవు. గత సంవత్సరం కూడా రైతులు చాలా మంది అక్కడ పంటలు పండించి , ముంపుకు మునిగి పోవడం మూలంగా పంటలను నష్టపోయారు. ఆ విషయం తమకు తెలుసు. మంత్రి గారు ఇది వాస్తవమని అంగీకరించారు. అయితే ఏ రకమైన ప్రతిపాదన చేయాలని

ప్రభుత్వం ఆలోచిస్తున్నది? ఒక రెండు సంవత్సరాల లోపు ఇది తయారవుతుందని ' సి ' ప్రశ్నకు మంత్రి గారు సమాధానం ఇచ్చారు. , ఇక్కడ కరువు ఉంది. మరి ఏ విధంగా ఫ్లడ్‌ఫ్లో వాటర్‌ను ఏ విధంగా స్టోరేజ్ చేసుకుని గానీ , పంటలకు ఉపయోగించుకునేందుకు గానీ, త్రాగు నీటికి గానీ ఉపయోగించుకునే పరిస్థితులున్నాయో ఆలోచించి, ఆ విధంగా ప్రజలకు ఉపయోగం ఉండే విధంగా ఒక ప్రతిపాదన చేయాలి. ఆ విధంగా ప్రభుత్వం చేస్తున్నదీ లేనిదే వివరంగా తెలియజేయాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

డా. పి. లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆందోళన చెందుతున్న విషయమై ఇప్పటికే ప్రభుత్వ దృష్టిలో ఉంది. ఇందులో 3 అంశాలున్నాయి. గతంలో విటిపిఎస్ కు ప్రకాశం బ్యారేజ్ వద్ద 17.39 మీటర్స్ నీటి నిల్వను, ఆ మేరకు ఉపయోగించడం వల్ల కొండవీటి వాగులో వరదలు వచ్చినపుడు దాదాపు 9 గ్రామాలు, 13,500 ఎకరాలు మునిగిపోవడం జరిగింది. 1953 సంవత్సరంలో ఫ్లడ్ ఫ్లోని బట్టి దానిపై వంతెన నిర్మించడం జరిగింది. ఇప్పుడు ప్రోసెస్‌లో ఉండవల్లి రెగ్యులేటరీని రూ. 3,20 కోట్లు పెట్టి పునర్నిర్మాణం చేయించే కార్యక్రమం చేపట్టాం . ఇది సెప్టెంబర్ మాసానికి పూర్తి అవుతుంది. అంతే కాకుండా విటిపిఎస్ ప్రకాశం బ్యారేజ్ నుంచి లిఫ్ట్ ద్వారా నీరు తీసుకుంటున్నాము. కాబట్టి 17.39 మీటర్స్ హైట్‌ను మెయిన్టెయిన్ చేయవలసిన అవసరం లేదు. ఫ్లడ్స్ వచ్చినపుడు ఇంకో మూడు మీటర్స్ తక్కువ ఉంటుంది .

రెండవ విషయం ఉండవల్లి రెగ్యులేటర్‌ను మోడ్రనైజ్ చేయడానికి రూ. 3.20 కోట్ల తో పనులు చేపట్టాము. తర్వాత కేంద్ర ప్రభుత్వానికి ఫ్లడ్ ప్రూఫింగ్ కింద దాదాపు రూ. 7.50 కోట్లతో ఈ పథకం వచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్ కూడా చేసి రాష్ట్రాన్ని శాశ్వతంగా ముంపుకు గురి కాకుండా చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. హనుమంత రావు : ఈ కొండ వీటి వాగు శాశ్వత పరిష్కార అవనిదే రైతుల సమస్యలు తీరే పరిస్థితి లేదు. మరి వారు ఫ్లడ్ ఫ్లో వాటర్ అక్కడ విటిపిఎస్ నుంచి నిల్వ తగ్గింది కాబట్టి ఫ్లడ్ వాటర్ అందులోకి పోవచ్చని అంటున్నారు. అది కరెక్టు కాదు. ఎందుకంటే ఫ్లడ్ వచ్చినపుడు ఈ వాటర్ డౌన్ కు వచ్చి మొత్తం ప్రాంతం మునిగిపోతుంది. ఔట్ లెట్ తప్పనిసరిగా అవసరం ఉంది. వాటి మీద చర్య తీసుకోవాలి. ' ఉండవల్లి, పెనుబాక, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం, నీరుకొండ, నిడమర్రు, కురగల్లు, కంతేరు మర్లాం లాంటి గ్రామాలన్నీ ప్రతి సంవత్సరం మునిగిపోతున్నాయి. వరద వచ్చినపుడు, 4 లేక 5 రోజులు నీరు నిల్వ ఉండటంతో పంటలు పండించుకునే రైతులకు పంటలు దెబ్బతిని, చాలా నష్టం వాటిల్లుతోంది. అందువల్ల దీనికి ఔట్ లెట్ చాలా ముఖ్యం .

ముఖ్యమంత్రి , రాజశేఖర్ రెడ్డి గారు అక్కడకు పర్యటించినపుడు వాటిని ఆయన స్వయంగా చూశారు. తప్పని సరిగా వెంటనే రైతులను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. తప్పనిసరిగా చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. మీరు కేంద్ర ప్రభుత్వం జలవనరుల వద్దకు పంపించినప్పటికీ కూడా అక్కడ చాలా జాప్యం జరిగే పరిస్థితులున్నాయి. అలాకాకుండా వెంటనే జరగాలంటే ఔట్ లెట్ అవసరం . అప్పుడు దానికి రూ. 7.50 కోట్ల ఖర్చు అయ్యే పరిస్థితి ఉండదు. మీరు ఏవిధంగా అంచనా వేశారో గానీ, దానిని క్లియర్‌గా మరొక సారి పరిశీలన చేయాలి. సరైన ఆలోచన చేసి ఇంజినీర్స్‌ను అక్కడికి పంపించి , ఎస్టిమేషన్‌ను రివైజ్ చేసి, అవసరానుగుణంగా, వెంటనే పనులను చెపట్టవలసిన అవసరం ఉందనే విషయాన్ని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

డా. పి. లక్ష్మయ్య : అధ్యక్షా, రెండు సార్లు సమాధానంలో చెప్పాను. ఒకటి ఫ్లడ్ ఫ్లో వాటర్ లెవెల్ మూడు మీటర్స్ తగ్గుతుంది. అందుకు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. రెండవ విషయం ఉండవల్లి రెగ్యులేటర్‌ను , కేంద్ర ప్రభుత్వం

నుంచి పథకం వచ్చే లోగానే రూ. 3.20 కోట్లతో సిల్ట్ తీసి వేయడం, రెగ్యులేటర్ ఆధునికీకరణ ఈ సెప్టెంబర్ మాసాంతానికి పూర్తి చేస్తాము. దీనితో ఫ్లడ్ ఫ్లో వాటర్ డిస్చార్జ్ అయ్యే అవకాశం మెండుగా ఉంటుంది. శాశ్వతంగా చేసే కార్యక్రమం రూ. 7.50 కోట్ల అంచనాతో ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. త్వరలోనే అది వస్తుంది. పథకం ద్వారా వచ్చే డబ్బుతో ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను పూర్తి చేస్తాము. శాశ్వత పరిష్కారం తప్పనిసరిగా కలుగుతుంది. రాజశేఖర రెడ్డి గారు హామీ ఇచ్చారనే మాటను వారు చెబుతున్నారు. హామీ మేరకు ప్రభుత్వం తప్పనిసరిగా ఈ పథకాన్ని పూర్తి చేస్తుంది. ముంపునకు గురి కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిది. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని మరొక సారి గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

## బయోడీజిల్ మొక్కల పెంపకం

ప్రశ్న . నెం . 237(388)

శ్రీ దేవినేని ఉమా మహేపశ్వర రావు (నందిగామ) – గౌరవనీయులైన , అడవులు , పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించడానికి రాష్ట్రంలో బయోడీజిల్ మొక్కలను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం వాస్తవమేనా?

బి ) అయితే, ఎంత విస్తీర్ణంలో సదరు మొక్కలను పెంచుతున్నారు?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి ( శ్రీ ఎస్. విజయరామ రాజు ):**

ఎ) అవునండీ .

బి) 2004–05 సంవత్సరంలో సుమారు 2.00 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఈ మొక్కలు పెంచుతున్నారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, ప్రత్యామ్నాయంగా బయో డీజిల్ మొక్కలు పెంచాలని దేశ వ్యాప్తంగా , గత డిసెంబర్‌లో కూడా 10 వ పంచవర్ష ప్రణాళికలో బయో డీజిల్ కోసం భారీ పెట్టుబడులు పెట్టాలని రూ. 50 లక్షల హెక్టార్లలో దీనిని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో భారత వ్యవసాయ శాఖ ఉంది అనే స్టేట్‌మెంట్స్ చాలా వచ్చాయి. అదే విధంగా, మంత్రి గారు రెండు లక్షల ఎకరాలలో దీనిని పెంచుతామని చెప్పారు. ఈ బయో డీజిల్ మొక్కలను పెంచడానికి ఏ ఏ జిల్లాలు అనువుగా ఉన్నాయి, ఏ ఏ నేలలు అనువుగా ఉన్నాయి? దీని కోసం ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలు, ఎంత ఖర్చు పెడుతున్నది? ఎంత పెట్టుబడి పెడుతున్నదీ, ఎంత దిగుబడి వచ్చేదీ తెలియజేయాలి.

ఉ 10 .10

ఎన్ని సంవత్సరాలు పెట్టుబడి పెట్టిన తరువాత దిగుబడి వస్తుంది ? ఈ బయోడీజిల్ మొక్కల కోసం ఇప్పటికే టెండర్లు పిలిచారని పేపరో, వచ్చింది . దగ్గర దగ్గర మొక్కకు రు 15 సబ్సిడీ ఇస్తామనీ, మొక్కఖరీదు రు 29 ఉంటుందని టెండర్లలో వచ్చింది . నీటి యాజమాన్య సంస్థలకు ఇస్తామని చెబుతున్నారు . రెండు శాఖల మధ్య యుద్ధం అని పేపర్లో వచ్చింది . అందువలన దీనిని హార్టికల్చర్ శాఖ చూస్తుందా, అగ్రికల్చర్ శాఖ చూస్తుందా లేక ఫారెస్ట్ శాఖ చూస్తుందా అనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి . మారెప్పగారు చాలా స్పష్టంగా చెప్పారు . ఆయన శాఖ కార్యదర్శి గోపాల్‌గారు, రఘువీరా రెడ్డిగారు జెట్రోపా మొక్కలు చూడడానికి చెన్నై వెళ్లారు . ఈ పరిస్థితి అయోమయంగాంది . వ్యవసాయ శాఖ మంత్రిగారు జెట్రోపా మొక్కల గురించి విస్తారంగా మాట్లాడుతుంటే, నా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఆ విత్తనాలు ఇప్పించమని , మొక్కలు ఇప్పించమని అడుగుతున్నారు . ఇవి క్లారిఫై చేయకపోతే , ఏ ఉష్ణోగ్రతలో ఏమొక్క పెరుగుతుందో స్పష్టంగా

చెప్పకపోతే , ఇది ఇండస్ట్రీతో కూడా ముడిపడి ఉంది . మార్కెటింగ్ సదుపాయం కూడా ప్రభుత్వం నుండి స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది . ఇది మార్కెటెంగ్‌తో ఇంటర్‌లింక్ అయింది కాబట్టి ఎక్కడెక్కడ ఇండస్ట్రీలు పెట్టబోతున్నారు, ఈ మధ్య అక్కడక్కడ బాగా వినపడుతుంది, ఎన్నికల్లో బాగా కష్టపడ్డారు కాబట్టి ఇండస్ట్రీ ఇస్తాము పెట్టుకోండి అని చెబుతున్నారు, దీనికి ఎంత ఖర్చవుతుంది, ఎక్కడెక్కడ పెట్టబోతున్నారు . ఏ విధంగా రైతాంగాన్ని ఆదుకోబోతున్నారు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎస్ విజయ రామరాజు ః అధ్యక్షా, మా ప్రభుత్వం ఇది ఒక మంచి ఉద్దేశ్యంతో సన్నకారు రైతుల విషయంలో పంటలు పోతుంటే వారిని ఆదుకోడానికి నిర్ణయం చేస్తున్నారు . ఇది మల్టీపర్పస్ ప్రాజెక్టు . రైతులను ఆదుకోడానికి, పర్యావరణ ఇంధన కాలుష్యాన్ని నివారించడం దీని ముఖ్యోద్దేశ్యం . ఇది చేయడానికి ఈ సంవత్సరం 15 లక్షల ఎకరాలలో ప్లాన్ చేశారు . ఇంత సదుద్దేశ్యంతో చేసినప్పుడు సభ్యులు ఇలా చెప్పడం మంచిది కాదు . వెనకటికి ఒక పెద్దమనిషి వెళితే, శుభం పలకరా మంకెన్నా అంటే పెళ్లికూతురు ముండ ఎక్కడుంది అన్నట్లుగా, దీసీజ్ ........... ఎక్కడయితే రైతులు అన్నిరకాలుగా ఇబ్బందిపడుతున్నారో, నష్టపోతున్నారో, ఎక్కడయితే భూములు సారవంతంగా లేక పంటలు పడడంలేదో, అక్కడ జెట్రోపా, పుంగామియా వేస్తున్నారు . దీనివలన మంచి ఫలితం వస్తున్నది . కాలుష్య నివారణ జరుగుతున్నది . కాలుష్యం పోతే వాతావరణంలో సమతుల్యం వస్తుంది . ప్రభుత్వం దీనిపై ప్రాథమిక దశలో వున్నాము . తప్పకుండా దీనిని విజయవంతం చేస్తామని సభ్యులకు హామీ ఇస్తున్నాను .

శ్రీ డి ఉమా మహేశ్వర రావు ః అధ్యక్షా, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో టెండర్లు పిలిచిన మాట వాస్తవమా ? రఘువీరా రెడ్డిగారు జోక్యం చేసుకుని క్యాన్సిల్ చేసిన మాట వాస్తవమా ? నీటి యాజమాన్యాలకు ఇచ్చారని ఏదైతే ఈనాడు పేపర్లో వచ్చిందో దానిని నిజంకాకపోతే ఖండించాల్సిన అవసరం ఉంది . మొక్కకు ఎంత ఖర్చవుతుంది ? టెండర్లు పిలిచి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు . మంచి ఉద్దేశ్యంతో చేస్తే మేము సపోర్ట్ చేస్తాము . అందరూ బయోడీజిల్‌ను ప్రోత్సహించాలి గానీ ఇక్కడ రకరకాల పేర్లతో , మొక్కలతో రైతులను మోసగించే పరిస్థితి ఉంది కాబట్టి ఏ విధంగా చేస్తున్నారు ? ఇప్పుడే ఫారెస్ట్ శాఖ మంత్రిగారు చెప్పారు . నిన్నటి వరకు పేపర్లో రఘువీరా రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు . మారెప్పగారు నన్ను మద్రాసు ఎందుకు తీసుకుపోలేదని ఆయన అంటున్నారు .

శ్రీ ఎస్ విజయ రామరాజు ః వర్షాభావ జిల్లాలయిన అనంతపూర్, చిత్తూరు, కర్నాలు, కడప, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో జెట్రోపాను ప్రోత్సహిస్తున్నాము . అలాగే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో పుంగామియా తప్పకుండా చేస్తాము . సందేహం లేదు . మీకు సక్రమమమైన రిప్లయి కావాలి . పేపర్లో చాలా వస్తూ ఉంటాయి . గతంలో మీ ప్రభుత్వంలో కూడా చాలా వింతలు, కథలు, బోలెడన్ని వచ్చాయి .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః ఈ ప్రశ్నలో మాపేరు కూడా ఉంది . అవకాశం ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ ః ఇది సింగిల్ సప్లిమెంటరీ, 9 . 30 తరువాత 10 పేర్లు ఉన్నాగానీ, ఫస్ట్ మెంటర్‌ను పిలుస్తాము . దీనికి ఇంకా ప్రాధాన్యత కావాలని అనుకుంటే, మెంబర్ రిక్వెస్ట్‌ను బట్టి పోస్ట్‌పోన్ చేస్తారు .

శ్రీ ఎస్ విజయ రామరాజుః అధ్యక్షా, ఈ మొక్కలు ఎక్కడ దొరుకుతాయని గౌరవసభ్యులు అడిగారు . ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నర్సరీలో పెంచుతున్నారు, ఉచితంగా దొరుకుతాయి . జెట్రోపా మొక్కల పెంపకంపై వాతావరణ వివరాల పరిస్థితి నా దగ్గర లేదు . వాటిని తరువాత నేను ఇస్తాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః సార్, తెలంగాణాలోని మెట్ట .......

మిస్టర్ స్పీకర్ ః మీ పేరు ఉన్నమాట వాస్తవమే గానీ టిడిపి వారి కోటాలో వచ్చింది . మీ పేరు కావాలంటే మీరు వేరే ఫాంలో రండి .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః సార్, మెట్టప్రాంతాలలో తీసుకుంటారా, కొన్ని జిల్లాల్లో చెప్పారు .

మిస్టర్ స్పీకర్ ః ఈ ప్రోగ్రాం మీరు రాష్ట్రవ్యాప్తంగా చేపడతారా ?

శ్రీ ఎస్ విజయరామరాజు ః తప్పకుండా చేస్తాము .

శ్రీ చాడా వెంకట రెడ్డి ః సార్, మెట్టప్రాంతాలు తెలంగాణా జిల్లాల్లో చాలా వున్నాయి . వాటి గురించి చె ప్పకపోతే ఎట్లా ? మా కు అడిగే అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ? నేను అడిగేది, నా పేరు ఉంది నేను సోది చెప్పడంలేదు . నా పేరు ఉన్నా అవకాశం ఇవ్వకపోతే ఇది చాలా అన్యాయం . మాపార్టీ వైపున 5, 6 మంది ఇస్తున్నాము . మాకు ఎక్కువ అవకాశాలు రావడంలేదు , అన్యాయం జరుగుతున్నది . వచ్చినపుడు కూడా ఒకమాటకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ?

## కర్నూలు జిల్లాలోని వెలుగోడులో 30 పడకల ఆసుపత్రి

ప్రశ్న నెం . 238 (308)

శ్రీ ఇ ప్రతాప రెడ్డి (ఆత్మకూరు)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆ ప్రాంతాపు జనాభాను దృష్టిలో ఉంచుకుని 30 పడకల ఆసుపత్రిని నిర్మించని విషయం వాస్తవమేనా ?

బి . కర్నూలు జిల్లా, వెలుగోడు మండలంలోని వెల్పనూరులో నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని ప్రజలు వినియోగించుకోవడంలేదన్న విషయం వాస్తవమేనా ?

సి . అయితే, వెల్పనూరు నుండి మండల ప్రధాన కార్యస్థానమైన వెలుగోడుకు సదరు ఆసుపత్రిని తరలించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

**ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ కె రోశయ్య )ః**

ఎ. ఆత్మకూరు లో ప్రస్తుతమున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ( యుపిహెచ్‌సి ) ఆసుపత్రిగా నవీకరించి, స్థాయిని పెంచడానికి ప్రభుత్వం పరిపాలనా మంజూరు నిచ్చింది . 10 పడకలతో అదనపు వార్డు ఏర్పాటు, ఆపరేషన్ థియేటరు , లేబర్‌రూమ్, ప్రస్తుతమున్న భవనానికి మరమ్మతులు నవీకరించడం వంటి సౌకర్యాలతో రు 34 లక్షల వ్యయంతో నవీకరణ, స్థాయిని పెంచే అంశాలను చేపట్టి, పూర్తిచేయడమయింది .

బి . వెల్పనూరులో 1988 సంవత్సరం నుండి 30 పడకల ఆసుపత్రి వున్నది . ఇది పనిచేస్తున్నది .

సి .	వెలుగోడులో ఎపిఇఆర్‌పిఇ నిధులతో పిహెచ్‌సి కోసం ఒక కొత్తభవనాన్ని నిర్మించడం జరిగింది . వెల్పనూరు నుండి వెలుగోడుకు ఆసుపత్రిని తరలించే విషయం ప్రభుత్వ పరిశీలనలో లేదు .

ఉ.10.20

శ్రీ ఇ.ప్రతాప రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ ' ఆత్మకూరులో ప్రస్తుతం వున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా నవీకరించి, స్థాయిని పెంచడానికి ప్రభుత్వం పరిపాలనా మంజూరు నిచ్చింది. 10 పడకలతో అదనపు వార్డు ఏర్పాటు, ఆపరేషన్ థియేటరు, లేబర్ రూమ్, ప్రస్థుతమున్న భవనానికి మరమ్మతులు, నవీకరించడం వంటి సౌకర్యాలతో రు.34 లక్షల వ్యయంతో నవీకరణ, స్థాయిని పెంచే అంశాలను చేపట్టి పూర్తి చేయడమైంది ' అని అన్నారు.

అంటే అంతకు ముందు లేదని ఒప్పుకుంటూనే, ఇప్పుడు ఇచ్చామని అన్నారు, చాలా సంతోషం. ఈ రోజు కేవలం ఈ బిల్డింగ్స్ కట్టడం వల్ల, లేకపోతే పడకలను పెంచడంవల్ల లాభం లేదు. 5 మంది డాక్టర్లు వుండవలసిన చోట ఇద్దరు డాక్టర్లు కూడా లేకపోవడం వాస్తవమా కాదా ? అట్లానే నర్సుల సంఖ్య కూడా తగినంతగా లేదు. బెడ్ షీట్స్ మురికిపట్టి పోయి, వాటిని ఉతకడానికి దోభీలు కూడా లేరు. అన్నింటి కంటే ముఖ్యమైన విషయం నీటి సౌకర్యం లేకపోవడం, వాచ్‌మెన్ లేకపోవడం – ఇవన్నీ మీ దృష్టికి వచ్చాయా లేదా, వచ్చినట్లయితే ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

50,000 జనాభా వున్న ఆత్మకూరు హెడ్ క్వార్టర్స్‌లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లేదు. డాక్టర్లు లేరు, బిల్డింగ్స్ కూడా నిరుపయోగంగా వున్నాయి. వెల్పనూరులో 1988 నుంచీ 30 పడకల ఆసుపత్రి వుందని అన్నారు. మేము కూడా వుందనే అంటున్నాము. అక్కడ వున్న రైతులందరూ కూడా 2 ఎకరాలు, 3 ఎకరాలు చొప్పున మొత్తం 20 ఎకరాల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. 10,000 జనాభా వున్న వెల్పనూరులో, 1988లో హాస్పిటల్ కట్టడం జరిగింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ అది నిరుపయోగంగా వుంది. మధ్యలో ఒకరిద్దరు డాక్టర్లు వున్నా కూడా తరువాత అసలు డాక్టర్లే లేని పరిస్థితి వుంది. ఆసుపత్రి భవనం ఖాళీగా వుండి, అక్కడ ట్రాక్టర్లను నిలిపి వుంచడం, బర్రె గొడ్లను కట్టివేయడం, పూర్తిగా ఒక గొడౌన్‌లాగ వాడుకుంటూ వుండడం వంటి విషయాలు మీ దృష్టికి వచ్చాయా ? అక్కడ కేవలం ఒక్కరే డాక్టర్ వున్నారు, ఆయన కూడా కర్నూలు నుంచి రావాలి. 50 శాతం కంటే ఎక్కువగా ఆ భవనం నిరుపయోగంగా వున్న విషయం వాస్తవమా కాదా ?

1988లో మీరు పంపించిన ఎక్విప్‌మెంట్ – బెడ్స్, ఎక్స్–రే మెషిన్లు వంటివి – ఇంకా వాటి సీల్ ఓపెన్ చేయలేదు. అంటే ఏ రకంగా ఆసుపత్రి నడుస్తోందనేది అర్థం చేసుకోవలిన అవసరం వుంది. ఈ హాస్పిటల్‌లో ఇన్–పేషెంట్స్ ఎంత మంది వచ్చారో, రికార్డ్స్ చూసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, హాస్పిటల్‌లో వుండవలసినంత మంది డాక్టర్లు కాని టెక్నీషియన్స్ కానీ లేరనే మాట వాస్తవం. అప్‌గ్రేడెడ్ పి.హెచ్.సి. అయిన ఆత్మకూరు ఆసుపత్రిలో 30 పడకలు వుండగా, మొత్తం 26 మంది స్టాఫ్‌కు గాను19 మంది వున్నారు, 7 వేకెన్సీలు వున్నాయి. అక్కడ పాప్యులేషన్ 67,859 మంది. వెలుగోడులో మొత్తం 41,730 మంది జనాభా వుండగా, అక్కడ పి.హెచ్.సి.లో మొత్తం 21 పోస్టులు మంజూరు అయ్యాయి, 16 మంది పనిచేస్తున్నారు, 5 వేకెన్సీలు వున్నాయి.

వెల్పనూరు పి.హెచ్.సి. వెలుగోడు మండలంలో వుంది. అక్కడ మంజూరు కాబడిన పోస్టులు 30 కాగా 16 మంది పనిచేస్తున్నారు, 14 వేకెన్సీలు వున్నాయి. గత 6 మాసాలలో 17,279 మంది అవుట్ పేషెంట్స్‌గా ట్రీట్‌మెంట్ పొందారు. ఆత్మకూరు మండలంలో జనాభా 67,859 మంది వున్నారు. అప్‌గ్రేడెడ్ పి.హెచ్.సి. అయిన ఆత్మకూరు ఆసుపత్రిలో 30 పడకలు వుండగా అందులో 10 పడకలు అదనంగా మంజూరు చేయబడ్డాయి. అక్కడ సౌకర్యాలు లేని, మంజూరు చేయబడిన సిబ్బంది

లేరనే మాట వాస్తవం.  అదే కాకుండా చాలా హాస్పిటల్స్‌లో కూడా లేరు.  31-3-204 వరకూ కాంట్రాక్ట్ పద్ధతి మీద పనిచేస్తున్న డాక్టర్లు కాని, టీచర్లు కాని వున్నారు.  వారికి జీతాలు సక్రమంగా చెల్లించబడలేదు.  దానిని ఇటీవల సవరించి, వారికి జీతాల కోసం డబ్బును కూడా రిలీజ్ చేయడం జరిగింది.

వెల్దునూరు ఆసుపత్రిలో జనవరి 2004లో 759 మంది పురుషులు, 1452 మంది మహిళలు, 978 మంది చిన్న పిల్లలు మొత్తం 3189 మంది అవుట్ పేషెంట్స్‌గా వెళ్లి వచ్చారు.  ఫిబ్రవరిలో ఈ 3 క్యాటగిరీలు కలుపుకుంటే, 2227 మంది, మార్చిలో 3554 మంది, ఏప్రిల్ నెలలో 3272 మంది, మే నెలలో 2910 మంది, జూన్ నెలలో 2527 మంది, టోటల్‌గా 17,679 మంది పేషెంట్స్ ట్రీట్‌మెంట్ పొందారు.

డాక్టర్లు సక్రమంగా లేకపోయినా, విధిలేని పరిస్థితులలో  అవుట్ పేషెంట్స్‌గా ట్రీట్‌మెంట్ పొందడం తప్ప మరొక మార్గం లేదు కాబట్టి అక్కడ పరిస్థితులు చాలా అసంతృప్తి కరంగా వున్నా పేషెంట్స్  అక్కడకు వెళ్లి ట్రీట్‌మెంట్ పొందుతున్నారు.  గౌరవ సభ్యులు హాస్పిటల్‌లో అదనపు సిబ్బంది, ఎక్స్-రే ప్లాంట్ వంటి పరికరాలను ఇంకా సీల్ ఓపెన్ చేయలేదని అన్నారు.  నేను తప్పకుండా డి.ఎం. అండ్ హెచ్.ఒ. ని వెళ్లి చూడమంటాను.  పరికరాలను పంపి కొన్ని సంవత్సరాలు గడచినా, వాటిని ఓపెన్ చేసే పరిస్థితి లేకపోతే, ఇంత కంటే బాధాకరమైన విషయం మరొకటి లేదు.  ఇందుకు బాధ్యులు ఎవరో తెలుసుకుని, తగు విధంగా జరిగిన పొరపాటును సవరించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి :  అధ్యక్షా, స్టాఫ్ లేరు, శాంక్షన్ ఇస్తామని అన్నారు, సంతోషం.  అట్లాగే డాక్టర్లు కూడా లేరు.  తరువాత 20 ఎకరాల స్థలంలోవున్న ఆసుపత్రిని ఏ విధంగా వాడుకుంటున్నారంటే,   ఆసుపత్రి భవనం ఖాళీగా వుండి,  అక్కడ ట్రాక్టర్లను నిలిపి వుంచడం, బర్రె గొడ్లను కట్టివేయడం, పూర్తిగా ఒక గొడౌన్‌లాగ వాడుకుంటూ వుండడం జరుగుతోంది.   అవుట్ పేషెంట్స్ గురించి చెప్పారు.  ఇన్‌పేషెంట్స్ ఒక్కరూ చేరలేదు.  ఇక తప్పక అవుట్ పేషెంట్స్ వెళుతున్నారు.  ఎక్విప్‌మెంట్ లేదు.  వేలాది రూపాయల ఖరీదైన ఎక్విప్‌మెంట్ అక్కడకు పంపిస్తే, అది చాలా నిరుపయోగంగా పడి వుంది.  వెలుగోడు చుట్టప్రక్కల పెద్దపెద్ద విలేజెస్ వున్నాయి.  ఈ ప్రభుత్వంలోనైనా కనీసం దాని పరిస్థితిని మార్చి, ప్రజలకు మేలు కలిగేలా ఆ ఆసుపత్రిని తీర్చిదిద్దుతారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :  అధ్యక్షా, నేను కర్నూలు జిల్లా కలెక్టర్‌తో నిన్ననే మాట్లాడడం జరిగింది.  ఇటీవల కొద్ది రోజుల క్రితమే కాంట్రాక్ట్ బేసిస్ మీద డాక్టర్లను నియమించడానికి గాను ఇంటర్‌వ్యూలు జరుగుతున్నాయి.  నేను వారితో పర్సనల్‌గా చెప్పాను.  ఈ హాస్పిటల్‌లో వెంటనే డాక్టర్లను నియమించే ప్రక్రియను పూర్తి చేయమని చెప్పాను.  సాధ్యమైనంత త్వరలో ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయిస్తాను.  మరొక మాట, ఆ ఆసుపత్రి ప్రెమిసెస్ చాలా అధ్వాన్నంగా వుందనే విషయం మీద కూడా ఒక రిపోర్ట్‌ను తెప్పించుకుని తగు చర్య తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి :   అధ్యక్షా, అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి.  ఆత్మకూరు చాలా పెద్ద టౌన్. అయినా అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదు.  ఆత్మకూరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె.రోశయ్య :  ఆత్మకూరు ప్రాపర్‌లోనే వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది.  దానిని బాగు చేసి సౌకర్యవంతంగా చేసుకోవడం తప్ప అక్కడ మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు.

## పలాసలో పోలీసు స్టేషన్ల ఏర్పాటు

ప్రశ్న నెం.239(108)

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ (సోంపేట)- గౌరవనీయులైన హోమ్ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) శ్రీకాకుళం జిల్లా, పలాస మండలంలో పట్టణ గ్రామీణ పోలీసు స్టేషన్లను నెలకొల్పేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే ఈవిషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి ?

**హోమ్ శాఖా మంత్రి ( శ్రీ కె.జానారెడ్డి ):**

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే కాశీబుగ్గ గ్రామీణ పోలీసు స్టేషను మంజూరు కోసం, అంతే కాకుండా అదనపు సిబ్బందితో కాశీబుగ్గ పట్టణ పోలీసు స్టేషను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. ప్రభుత్వం 17-9-2002 తేదీ గల హోం శాఖ మెమో నెం.19803/పిఎస్‌సి/ఎ1/2002-1 లో సమ్మతించలేదు. ప్రస్థుతం పరిశీలనలో వుంది.

శ్రీ కె.అచ్చన్నాయుడు ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ ఈ మధ్య కాలంలో ఏర్పాటు చేయడం జరిగింది. సుమారుగా 60,000 మంది జనాభా ఆ పట్టణంలో వున్నారు. పెద్ద రైల్వే స్టేషన్ కూడా వుంది. ఇంకొక విషయాన్ని మంత్రిగారు అర్ధం చేసుకోవాలి. ఆంధ్ర ప్రదేశ్ కు చిట్టచివర వున్న డివిజన్ టెక్కలి డివిజన్. ఆ డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌కు 100 కి.మీ. దూరంలో పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీ వుంది. ఒరిస్సాకు అతి దగ్గరలో ఈ మునిసిపాలిటీ వుండడం వల్ల అక్కడ ఏ నేరం జరిగినా కూడా అక్కడ ఎవరూ పట్టించుకోని దయనీయ పరిస్థితి ఏర్పడుతోంది.
ఉ.10.30

మంత్రిగారి ప్రతిపాదనలో అక్కడ అధికారికంగా, రెండవ పోలీస్ స్టేషన్ అవసరమని పంపించారు. ఇంతకన్నా చిన్నపట్టణంలో అంటే ఉదాహరణకు అనకాపల్లిలో జనాభా తక్కువ ఉన్నారు. అక్కడ 5 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. అక్కడ అవసరం లేదు కాబట్టి ఇంతకన్నా తక్కువ జనాభా ఉన్న పట్టణంలో పోలీస్ స్టేషన్‌లు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ 60,000 జనాభా ఉన్నారు, ఇక్కడ చాలా అవసరం ఉంది. క్రైమ్ రేట్ కూడా ఒక్కసారి తెప్పించుకుని చూసినట్లయితే, తెలుస్తుంది. క్రైమ్ రేట్ చాలా ఎక్కువగా ఉంది. చాలా అవసరం ఉంది, కాబట్టి పరిశీలించడం కాదు, అక్కడున్న అధికారులు జనాభాను దృష్టిలో పెట్టుకొని, క్రైమ్ రేట్ దృష్టిలో పెట్టుకొని చూస్తే, పలాసలో రూరల్ పోలీస్ట్ స్టేషన్ అవసరం ఉంది. మంత్రిగారు పరిశీలిస్తామనే మాట కాకుండా తక్షణం అక్కడ పోలీస్ స్టేషన్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డిః ప్రశ్న, కాశిబుగ్గ స్టేషన్‌ని పట్టణ స్టేషన్‌కి చేయండని వేశారు.అక్కడ రూరల్ ప్రాంతానికి చేయండని వచ్చింది తప్ప పలాస క్రింద రాలేదు. వారి భావన ఏమిటంటే పలాస, కాశిబుగ్గ రెండూ కంబైన్డ్‌గా కలిసే ఉంటాయి. ఇప్పుడున్నది పట్టణ పోలీస్ స్టేషన్ చేసి, ఇంకొకటి రూరల్ చేసి రెండిటికి ఉపయోగకరంగా అనే ఉద్దేశ్యంతో ఈ ప్రతిపాదన కాశిబుగ్గ కొరకు వచ్చింది. 2002లో దీనిని సమ్మతించలేదు. డబ్బు లేక, ఆర్థిక ఇబ్బందులవల్ల 2002లో దీనిని నెగటివ్ చేయడం జరిగింది. ఇప్పుడు క్రైమ్ రేట్, ఇతరత్రా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తిరిగి పునఃపరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మెంబరు రిక్వెస్ట్ మేరకు క్వ.నెం: 620 పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## ఎ.పి.ఐ.ఐ.సి. భూమిలో అపార్ట్‌మెంట్ల నిర్మాణం

ప్రశ్న నెం: 240-ఎ (89 టి)

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి (పెందుర్తి)- గౌరవ భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

ఎ) మునిసిపాలిటికి అధిక నష్టం వాటిల్లే విధంగా విశాఖపట్నం జిల్లాలోని గాజువాక మునిసిపాలిటి పరిధిలోపల ఎపిఐఐసికి చెందిన భూములను పరిశ్రమల అభివృద్ధి కొరకు కేటాయించడానికి బదులుగా అక్రమంగా కార్మికుల యూనియను అపార్టుమెంట్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందా?
బి) అయితే, ఈ భూములను దుర్వినియెగం కాకుండా నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి( శ్రీ బి. సత్యనారాయణ ):**

ఎ) విశాఖపట్నం జిల్లాలోని గాజువాక ప్రాంతంలో పారిశ్రామిక వర్కర్లకు 744 ఇండ్ల నిర్మాణం కొరకు గాజువాక మండల వర్కర్ల సంక్షేమ సంఘానికి 12 ఎకరాల 34 సెంట్ల విస్తీర్ణం మేరకు భూమిని అప్పగించడమయింది. వసూలు చేసిన ఆస్తి పన్నులో 35 శాతాన్ని పారిశ్రామిక ప్రాంత స్థానిక అధికార వర్గం సంబంధిత మునిసిపాలిటికి జమ చేస్తున్నందున మునిసిపాలిటి ఆదాయానికి ఇఎలాంటి నష్టం రావడం లేదు.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి: విశాఖపట్టణంలోని గాజువాక గోడు వినండని పత్రికల్లో వచ్చింది. అసలు ఈ ప్రాంతానికి సంబంధించి మంత్రిగారు సమాధానం చెప్పినందుకుగాను వారికి తమ ద్వారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ భూమి 12 ఎకరాల 34 సెంట్లు. ఈ భూమిని ఎపిఐఐసివారు అక్కడ పరిశ్రమలో పని చేసే వర్కర్స్‌కి ఇవ్వాలి. దానికి భిన్నంగా అపార్ట్‌మెంట్ లేఅవుట్ చేయడానికి అధికారం ఉందా? ఆ అపార్ట్‌మెంట్ కూడా పెద్ద గాలి వస్తే, పడిపోయే పరిస్థితి ఉంది. మంచినీరు లేకుండా, ఓవర్‌హెడ్ ట్యాంక్ లేకుండా కాలనీ నిర్మించవచ్చా? గతంలో 1995లో అలాట్ చేసిన పరిస్థితి చూస్తే, విశ్వేశ్వరయ్య కాలనీలో ఉన్న వారు షుమారు 16 రోజులు ధర్నా చేసిన పరిస్థితి ఉంది. ఇప్పటివరకూ ఓవర్‌హెడ్ ట్యాంక్ కట్టలేదు. వారందరూ రోడ్డు మీద కూర్చునే పరిస్థితి ఉంది. ఎపిఐఐసి కంస్ట్రక్ట్ చేసినవి వర్కర్ల పేరున అలాట్ చేయడం కాకుండా, దానికి భిన్నంగా అపార్ట్‌మెంట్ చేసి వేరే వారి పేరు మీద అమ్మవచ్చునా? ఆ విధంగా అపార్ట్‌మెంట్ కట్టవచ్చునా?

శ్రీ బి. సత్యనారాయణ: సభ్యులు ఆ విధంగా అపార్ట్‌మెంట్ కట్టవచ్చునాఅని అంటున్నారు. ఆ విధంగా కట్టడానికి వీలు లేదు. కానీ అక్కడ కొంతవరకూ అవకతవకలు జరగడం జరిగింది. ఇది 1991లో అక్కడున్న కార్మిక సంక్షేమం కోసం అప్పుడున్న ప్రభుత్వం వారికి స్థలాన్ని కేటాయించడం జరిగింది. అక్కడున్న వర్కర్ సొసైటీ కొన్ని అవకతవకలకు పాల్పడడంవల్ల అందులో కార్మికులకన్నా ప్రభుత్వ రంగ ఉద్యోగులు చేరడంతో వారికి స్థలం ధరను పెంచి మరొకసారి రివైజ్డ్ ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది. అందులో ఏమయినా అవకతవకలు జరిగి ఉంటే, సంబంధించిన వారిపై ఎంక్వయిరీ జరిపించి చర్య తీసుకుంటాము. రెండవ విషయం, వాటర్ ట్యాంక్ గురించి, మంచినీటి సమస్య గురించి సభ్యులు చెప్పడం జరిగింది. అక్కడ సొసైటీవారు స్థలాన్ని తీసుకొని వారొక ప్రైవేట్ బిల్డర్‌కి కన్‌స్ట్రక్షన్ కోసం ఇవ్వడం జరిగింది. ఆ బిల్డర్ పేరు మెజర్స్ పృథ్వీ కన్‌స్ట్రక్షన్స్. వీరు పూర్తిగా దానిని కట్టకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఇది వాస్తవం. ఎపిఐఐసి వారు, ఈ కంపెనీ వారితో ఈ విషయమై

సమావాశాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కంపెనీవారు కట్టడానికి ముందుకు వచ్చారు. వాటర్ కాంట్రిబ్యూషన్ 40 శాతం అడుగుతున్నారు. అక్కడున్న మెంబర్స్ డబ్బు కడితే, వారిది, వీరిది కలిపి పూర్తి చేయడం జరుగుతుంది. అందులో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వం నిర్దిష్టంగా ఆలోచిస్తున్నది. 744 మందిలో ఇంకా 27 మందికి రిజిస్ట్రేషన్ జరగలేదు. సభ్యులు ప్రశ్న వేసిన తరువాత సదరు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అవకతవకలకు సంబంధం ఉన్న వారి మీద పరిశీలన జరిపించి తప్పు జరిగితే, వారిపై చర్య తీసుకోమని చెప్పడం జరుగుతుంది. సొసైటీకి సంబంధించి సదరు రిజిస్ట్రార్‌కి, జిల్లా కలెక్టర్‌తో, ఇ.డి.,తో ఎంక్వయిరీ జరిపించి, సొసైటీ మీద చర్య తీసుకోమని చెబుతాము. నీటి సమస్య గురించి ఇబ్బంది పడుతున్నారని సభ్యులు చెప్పారు. ఆ విషయమై పరిశీలించి సమస్య లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డిః మంత్రిగారు అన్ని సమాచారాలకూ సంబంధంచి స్పందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సొసైటీకి అసలు అలాట్ చేయవచ్చా, లేదా? ఈసొసైటీ వల్ల ఎపిఐఐసికి తీవ్రమైన నష్టం వాటిల్లింది. ప్రభుత్వానికి షుమారుగా రు.20 నుండి రు.30 కోట్ల వరకూ నష్టం జరిగింది. నిర్మాణం కూడా పూర్తిగా సరయిన నాలెడ్జ్ ప్రకారంగా జరగలేదు. గతంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల జరిగింది. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం కాదు. గతంలో జరిగిన నిర్లక్ష్యానికి కమిటి వేసి పరిశీలించాలి. కన్‌స్ట్రక్షన్ కూడా ఎప్పుడు కూలి పోతుందో తెలియదు. ఆ విధంగా ఉంది. ఒక విజిలెన్స్ కమిటీని వేసి దర్యాప్తు చేస్తే బాగుంటుంది. మొన్ననే ఇ.డి వచ్చి ఇన్స్‌పెక్ట్ చేసి దర్యాప్తు చేశారు. వారు కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి మంత్రిగారు కమిటిని వేయించి పరిశీలన జరిపించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణః సభ్యులు ఎపిఐఐసిని ఇన్‌వాల్వ్ అవ్వవలసిందిగా కోరుతున్నారు. పూర్తిగా ఈ స్థలాన్ని సొసైటీకి కేటాయించడం జరిగింది. కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించిన దానిలో ఎపిఐఐసికి ప్రమేయం లేదు. ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేదు. వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని జరుగుతున్న అవకతవకలకు ప్రభుత్వం స్పందించి ఇన్‌వాల్వ్ అవ్వడానికి అవకాశం ఉంది. కాబట్టి సభ్యులు చెప్పిన సూచనను తీసుకొని తప్పకుండా ఏ విధంగా ఇన్‌వాల్వ్ అవ్వాలో ఆ విధంగా ఆలోచన చేసి అన్యాయాలను అరికట్టడానికి ప్రయత్నం చేస్తాము.

## పత్తికొండలో బాలికల రెసిడెన్షియల్ పాఠశాల

ఎస్.ఎన్.క్యూ.నెంః 88 హెచ్ (240 బి)

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి (పత్తికొండ)- గౌ. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

ఎ)కర్నూలు జిల్లా, పత్తికొండలో బాలికల నైవాసిక పాఠశాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

బి) అయితే, మార్కెటు యార్డు స్థలం నుండి 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

సి) ఆ భూమిలో భవన నిర్మాణం కొరకు టెండర్లను పిలవడం జరిగిందా? అయితే దానికి సంబంధించిన వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ )ః**

ఎ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం (ఎపిఆర్‌పిఆర్‌పి) వెలుగు-2 క్రింద కర్నూలు జిల్లా, పత్తికొండ గ్రామంలో బాలికల నైవాసిక పాఠశాలను మంజూరు చేయడం జరిగింది.

బి) అవునండి. మార్కెటింగు ఉశాఖ డైరెక్టరు ఆమోదం పెండింగులో వుండగా సర్వే నెం. 858/2లో మార్కెటు యార్డు స్థలం నుండి 5.97 ఎకరాల విస్తీర్ణం మేరకు భూమిని కర్నూలు జిల్లా కలెక్టరు కేటాయించి 08-04/2003 తేదీన అప్పగించారు.

సి) అవునండి. ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్య గృహనిర్మాణ, మౌలిక సదుపాయాల కకల్పన అభివృద్ధి సంస్థ ఇంజనీర్-ఇన్-చీఫ్ టెండర్లను ఖరారు చేసి, ఆ పనిని కాంట్రాక్టరుకు అంటే, హైదరాబాదులని మెసర్స్ శ్రీ బాలాజీ ఇంజనీర్స్ అండ్ కాంట్రాక్టర్స్‌కు అప్పగించారు. కాంట్రాక్టర్లు పనిని ప్రారభించినప్పుడు, భూమిని కేటాయించడానికి మార్కెటింగ్ శాఖ నిరాకరించారని తెలుపుతూ కర్నూలు కలెక్టరు నుండి సమాచారం అందింది. తొలుత ఇచ్చిన కేటాయింపును జిల్లా కలెక్టరు రద్దు చేశారు. ఈ మధ్య కలెక్టరు గారు ఇంకొక సైట్ ఇస్తానని చెప్పారు. అది ప్రత్తికొండ నుండి 5 కి.మీ దూరంలో ఉన్న గ్రామంలో చూశారు. త్వరలో దానిని తీసుకొని హ్యాండోవర్ చేస్తామని చెప్పారు.

ఉ. 10.40

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి :- అధ్యక్షా, కలెక్టర్ గారు భవన నిర్మాణాన్ని నిలుపు చేశారని చెప్పడం అవాస్తవం. అక్కడ మార్కెట్ యార్డుకి సంబంధించిన 16 ఎకరాల స్థలం ఉంది. దాంట్లో మార్కెట్ యార్డు ద్వారా నిర్వహించు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. కరెంటు, వాటర్, కాంపౌండ్ వాల్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేక అది నిరుపయోగంగా ఉంది. బాలికల పాఠశాలలో 350 మంది విద్యార్థినులు ఉన్నారు. మూడు సంవత్సరాల నుండి వారు ప్రయివేటు బిల్డింగ్‌లో తలదాచుకొంటున్నారు. వారుంటున్న బిల్డింగ్స్ సరిగాలేక, అన్ హై జీనిక్ కండీషన్స్ ఉన్నందువల్ల, ఒక అమ్మాయి ఈ మధ్య కాలంలో చనిపోయింది. ఈ విషయమై పెద్ద రభస జరిగింది. ఈ పాఠశాల నిమిత్తం పర్మనెంట్ బిల్డింగ్ అవసరమని, మార్కెటింగ్ శాఖ వారిని రెక్వెస్ట్ చేస్తే, నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డు 16 ఎకరాల స్థలం నుండి 5 ఎకరాల స్థలం ఇవ్వడానికి వారు ఒప్పుకొన్నారు. కలక్టర్ గారు రికమండ్ చేశారు. కలక్టర్, కమీషనర్ గారితో మాట్లాడి టెండర్లను కాల్‌ఫర్ చేయడం జరిగింది. కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేసే సమయంలో సెక్రెటరీ గారి నుండి ఒక లెటర్ వచ్చింది. మార్కెటు యార్డులో పాఠశాల భవనాన్ని నిర్మించడం వల్ల విద్యార్థినుల హెల్త్ కండీషన్స్ దెబ్బతింటాయని, వెంటనే పనులను ఆపు చేయమని ఆ లెటర్ సారాంశం. మార్కెటు యార్డులో యాక్టివిటీలు లేనప్పుడు విద్యార్థినుల హెల్త్ ప్రాబ్లమ్స్ ఎక్కడ నుండి వస్తాయి. మంత్రి గార్ని కోరేదేమంటే, కలక్టర్, ఇక్కడ ఉన్న స్టేట్ లెవల్ అధికారులు, లోకల్‌గా ఉండే వాస్తవమైన పరిస్థితులను గమనించకుండా ఆర్డర్స్ ఇస్యూ చేస్తారు. అటువంటి ఆర్డర్స్‌ని 'వీటో' చేయడానికి ఎప్పుడూ నాన్ అఫీషియల్ గవర్నమెంట్‌కి పవర్స్ ఉండాలని మంత్రి గార్కి చెపుతున్నాను. వాస్తవాలు గమనించండి. మీరు వచ్చి యింక్వయిరీ చేయండి. స్థలం మార్కెటు యార్డుకి అవసరం ఉందా, లేదా తెలుసుకోండి. ఏదో భేషజాలకు పోయి అక్కడ మార్కెటు యార్డులో బిల్డింగ్ కట్టవద్దని చెప్పడం సరైనది కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ :- అధ్యక్షా, ఈ ప్రత్తి కొండ బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో 232 మంది చదువుకొంటున్నారు. అది బాలికల రెసిడెన్షియల్ స్కూల్. అక్కడ పక్కా భవనం నిర్మాణం చేయాల ని టెండర్లు పిలవడం జరిగింది. కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పడం జరిగింది. అక్కడ కలక్టర్ మార్కెటు శాఖ పూర్వ ఆమోదం లేకుండా, వారి అనుమతి లేకుండా సూమోటో అతను నిర్ణయం తీసుకొని హాండోవర్ చేయడం జరిగింది. **ఆ తరువాత ఆ కలక్టరే, మళ్లీ ఆ శాఖ పై అధికారులతో** వద్దన్నారు. ఒకవేళ హాస్టల్ భవనం ఇక్కడ కడితే పిల్లల ఆరోగ్యం బాగుండదని, దుమ్ము ధూళి పడుతుందని అన్నారు. దీని కోసం సూమోటో చేసే అధికారం లేదు. ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్‌కి, మిగతా స్కూల్స్‌కి తప్పక పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము. మంచిగా రన్ చేయాలనే ఆలోచనతో ఉంది. దీంట్లో ఎటువంటి భేషజం లేదు. సుబ్బారెడిగారు మాజీ మంత్రి వర్యులు వారంటే నాకు గౌరవం ఉంది. నాకు ఎటువంటి భేషజాలు లేవు. వీలైతే మళ్లీ ఒకసారి ప్రయత్నం చేస్తాను. మార్కెటింగ్ శాఖ వారితో మాట్లాడతాను. 16 ఎకరాల భూమి ఉంది, అందు 5 ఎకరాలు ఇవ్వమని అడుగుతాను. లేకపోతే, కనీసం మూడు ఎకరాలైనా ఇవ్వమని అడుగుతాను. వారు ఇస్తే తప్పకుండా దానిని కట్టడానికి ప్రయత్నం చేస్తాను. వారు స్థలాన్ని

ఇవ్వమంటే, దూదికొండ గ్రామంలో భూమి ఉందని కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. ఒకవేళ అది దొరికితే సరే సరి, లేకపోతే, మరో గ్రామంలో నైనా కట్టడానికి ప్రయత్నం చేస్తాను. ఆ స్కూల్ ఆ నియోజకవర్గంలోనే ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.సూబ్బారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు ఆ నియోజకవర్గంలోనే ఉంచుతామని అంటున్నారు. అక్కడ మార్కెట్ యార్డుకి సంబంధించిన 16 ఎకరాల స్థలం ఉంది. ఆ మార్కెట్ యార్డు ద్వారా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. దీనికి కరెంటు, వాటర్, కాంపౌండ్ వాల్ వంటి సౌకర్యాలు కూడా లేక నిరుపయోగంగా ఉంది. అక్కడ బాలికల పాఠశాల కడితే నష్టమేమిటి? ఇక్కడ ఉన్న సెక్రెటరీ గారు, అక్కడ పాఠశాల కట్టవద్దని ఆర్డర్స్ ఇచ్చారు. ఆ ఆర్డర్స్‌ని ఎం.ఆర్.ఓ. గార్కి, నాకు కూడా పంపించారు. కలక్టర్ గారు, without taking prior permission from Marketing Department కలక్టర్ ఎట్లా ఆర్డర్స్ ఇస్తారు. ఆర్డర్స్ ఇచ్చాక, వర్క్ స్టార్ట్ చేసేటప్పుడు సెక్రెటరీ నుండి ఆర్డర్స్ వచ్చాయని మంత్రి గారు చెపుతున్నారు. సెక్రెటరీ గారు ఆ మార్కెటు యార్డులో బ్రహ్మాండ మైన వ్యాపారం జరుగుతోందని అనుకొంటున్నారు. కానీ, అక్కడ వ్యాపారం జరగడం లేదు.అక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవు. పాఠశాల భవనం కడితే 350 మంది విద్యార్థినులు వీధిన పడకుండా ఉంటారు. ఈ విషయంలో మీరు ఇనీషియేటీవ్ తీసుకోవడంలో ఉన్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ :- అధ్యక్షా, సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను. నాకు కూడా తప్పకుండా అక్కడే కట్టించాలని ఉంది. కానీ, సైట్ అవేలబిలిటీ లేకపోతే మా వైపు నుండి ఏమీ చేయలేము. ఏదేమైనప్పటికీ, నావైపు నుండి నేను ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ సమయంలో హౌజ్‌లో లేకపోవడం దురదృష్టకరం. నేను ముఖ్యమంత్రి గారితో ఈ విషయమై డిస్కస్ చేయడం జరిగింది. వారికి లెటర్ కూడా వ్రాయడం జరిగింది. వారు సానుకూలంగా ఉన్నారు. మీరు ఒక డెసిషన్ తీసుకోండి. సెక్రెటరీ ఆర్డర్స్ పర్మనెంట్ కాదు. ఫైనల్ కాదు. Ministers can have always a say in any Department or in any Administration.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, అవసరమైతే మా శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గార్ని అక్కడకు పంపి, చూసి రమ్మని చెపుతాను. వారు చెప్పే విషయాలను పరిశీలించిన మీదట, ఆ శాఖ మంత్రిగారితో మాట్లాడి సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తాను. ఇక్కడే చెప్పుకోవడం బాగుండదు. అయిన తరువాత చెపుతాను.

## మల్కాజిగిరి మండలంలో సెటిల్మెంట్ల క్రమబద్ధీకరణ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 240(86-డి)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి, మల్కాజ్‌గిరి మండలంలోని సర్వే నెం.278లో 300 ఎకరాల భూమిని సెటిల్‌మెంట్‌ల కోసం అనుమతించిన విషయం వాస్తవమేనా ?

బి) భూమి యాజమానత్వాన్ని క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం విఫలమైన విషయం వాస్తవమేనా ?

సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

**రెవెన్యూ శాఖ మంత్రి ( డి. ప్రసాదరావు) :**

ఎ) అవునండి. సర్వే నెం.278లో మొత్తం విస్తీర్ణం 236 ఎకరాల 24 గుంటలు మాత్రమే. 300.00 ఎకరాలు కాదు.

బి) లేదండి. 236 ఎకరాల 24 గుంటలలో ఇప్పటి వరకు 2484 చదరపు గజాలు మాత్రమే క్రమబద్ధీకరించడమయింది.

సి) ఆక్రమణల క్రమబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు ప్రాసెస్‌లో వున్నాయి.

శ్రీ గుమ్మడి నర్సయ్య :- అధ్యక్షా, మాకు ఉన్న సమాచారం ప్రకారం భూమికి సంబంధించిన విషయాల్లో అవకతవకలు జరిగాయని తెలిసింది. దీని విషయమై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల అన్యాక్రాంతమయింది. మంత్రి గారి సమాధానం నాకు అర్థం కాలేదు. ఇప్పటికైనా అన్యాక్రాంతమైన దానిని ప్రభుత్వం స్వాధీనంలో తీసుకొని ప్రజలకు పంచడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంట్):-అధ్యక్షా, సర్వే నెం. 278లో 236 ఎకరాల 24 గుంటల భూమి మల్కాజ్‌గిరి మండలం నా నియోజకవర్గంలో ఉంది. గడచిన 30 సంవత్సరాల నుండి దాదాపు 20వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పేద ప్రజలు, కార్మికులు ఉంటున్నారు.

ఉ.10.50

అయితే ఇప్పుడు భూదాన యజ్ఞ బోర్డు ల్యాండు అనుకుని గతంలో భూమిని పంచడం జరిగింది. 1994 వ సంవత్సరంలో ప్రభుత్వ భూమిగా దానిని డిక్లేర్ చేయడం జరిగింది. అయితే అది ఆక్రమిత ల్యాండుగా చెప్పి, బుల్‌డోజర్స్‌తో అక్కడ ఇళ్లను తీసివేస్తారనీ, మరోటనీ అనుకోవడం మూలంగా అక్కడ నివసించే ప్రజలందరూ ఎప్పుడు ఏమవుతుందోనని, తమ ఇళ్లు ఏమవుతాయోననీ భయపడ్డారు. ఆ సందర్భంలో 1995 వ సంవత్సరంలో ప్రభుత్వం కొంతమంది పేదలకు పట్టాలు పంచడం జరిగింది. అది రిక్రియేషన్ జోన్ అని, ఎలా ఇస్తారని అప్పుడు కొందరు కోర్టుకు పోయారు. ఈ రోజు ఎక్కడా ఖాళీ స్థలాలు లేవు, ప్రభుత్వం భూమి పంచే పరిస్థితీ లేదు. అక్కడ అందరూ ఆల్ రెడీ 30 సంవత్సరాల క్రితమే ఆ భూములను ఆక్రమించుకున్నారు. అయితే గత సంవత్సరం వారందరికీ జి.ఓ. 515 ప్రకారం గజానికి రూ. 40 చొప్పున కట్టవలసిందిగా పార్వతీనగర్, అంబేద్కర్ నగర్, టెలికాం కాలనీ వాసులకు ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం జరిగింది. అయితే 515 జి.ఓ మార్చి నాటికి అయిపోయింది. ఆ జి.ఓ ప్రకారం అక్కడ ఉన్న 20 వేల కుటుంబాలకు సరైన న్యాయం జరుగుతుంది కాబట్టి ఆ జి.ఓ సమయాన్ని పొడిగిస్తారా? 1990 సంవత్సరం వరకు ఇళ్లు కట్టుకున్న వారికి రెగ్యులరైజ్ చేస్తూ జి.ఓను పొడిగిస్తారా?

అదే విధంగా రెగ్యులరైజ్ చేయడానికి అక్కడ ఉన్నటువంటి రిక్రియేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌కు ఆ భూమిని మళ్లిస్తారా? అలాగే 40 రూపాయల గజం రేటుకు మీరు పేద ప్రజలకు ఆ భూమిని మీరు ఇస్తారా? తెలియజేయవలసిందిగా రెవిన్యూ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇద్దరు గౌరవ సభ్యులూ మాట్లాడింది వేరే వేరే విషయాలు. ఒకటి అక్కడ ఉన్న భూమి దురాక్రమణకు గురి అయింది. ఆ పేదలకు పట్టాలు పంచే కార్యక్రమం చేస్తున్నారా అని నర్సయ్య గారు అడిగారు. ఈ విధంగా ఆక్రమణలకు గురయిన భూమిని రెగ్యులరైజ్ చేసే కార్యక్రమాన్ని మరి కొంత కాలం పొడగిస్తారా అని అడిగారు. 1995 వ సంవత్సరంలో ఎవరయితే ఈ విధంగా ఇళ్లు కలిగి, మరి కొత్త గవర్నమెంట్ స్థలాన్ని ఆక్రమించుకున్నారో వారికి , కొన్ని కండిషన్స్‌ను పెట్టి రెగ్యులరైజ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. సబ్సిక్వెంట్‌గా 2003 సంవత్సరంలో ఒక జి.ఓను విడుదల చేయడం జరిగింది. 2004 సంవత్సరంలో ఆ జి.ఓ లాస్ట్ డేట్ అయిపోయింది. ఈ జిల్లాలో ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీ ఇలాంటి ఆక్రమణలన్నింటినీ ఆ జి.ఓ పరిధిలో ఉన్న కండిషన్స్‌కు ఫిట్ అయితే, ఆ కేసులన్నింటికీ మార్కెట్ ధరలను ఫిక్స్ చేసి రెగ్యులరైజ్ చేసే విధంగా నడుస్తున్నది. పట్టణాలలో చీఫ్ ల్యాండ్ కమిషనర్ కమిటీ ఆధ్వర్యంలో ల్యాండ్ ఉంటుంది. ఆ కమిటీ వాళ్లు ల్యాండ్‌ను రెగ్యులరైజ్ చేస్తారు. ఈ ప్రక్రియలో మొన్ననే ఈ కటాఫ్ డేట్ అయిపోయింది. ఇది పొడిగించాలా లేదాన్న విషయమై ఒక పాలసీ డెసిషన్ తీసుకోవలసిన అవసరం ఉంది.

ఇది రాష్ట్రమంతటికీ సంబంధించిన విషయం . ఒక సర్వే నెంబరుకు సంబంధించింది కాదు. ఈ వ్యవహారాన్ని డీటెయిల్డుగా డిస్కస్ చేసి డెసిషన్ తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడిన తర్వాత, దీనిని పరిశీలనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఆక్రమణలకు సంబంధించిన ఈ పర్టిక్యులర్ సర్వే నెంబర్‌లో కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఒక కెటగిరీ మున్సిపాలిటీలోను, కార్పొరేషన్‌లోనూ, నగర పంచాయత్‌లో చొప్పున మూడు రకాలుగా భూమిని ల్యాండ్ లెస్ పూర్ కి పట్టాలు ఇచ్చే అవకాశాలు ఈ జి.ఓ లో ఉన్నాయి. 80 చదరపు గజాలు, 100 చదరపు గజాలు, 120 చదరపు గజాలు ఇవ్వడం జరిగింది. మున్సిల్ కార్పొరేషన్‌లో అయితే 120 చదరపు గజాలు, మున్సిపాలిటీలో అయితే 100 చదరపు గజాలు, నగర పంచాయతీ అయితే 80 చదరపు గజాలు ఇవ్వడం జరుగుతుంది. కొంత మందికి పట్టాలు ఇచ్చే కార్యక్రమం జరిగింది. మిగతా అందరికీ చేయలేదు. ప్రభుత్వ ఆస్తులు ఎక్కడా ఆక్యుపై చేయలేదు. ఇది కమర్షియల్ కాంప్లెక్స్ . అందులో కొంత భూమిన ఆక్రమించారు. కమర్షియల్ కాంప్లెక్స్‌కు కూడా రెగ్యులరైజ్ చేయమని చెప్పి రీసెంట్‌గా ఈ సంవత్సరంలో ఒక జి.ఓను ఎన్నికలకు ముందు విడుదల చేశారు. దాని కింద ఎన్ని వచ్చాయి? ఎన్ని రెగ్యులరైజ్ చేశారు? రెకమెండ్ చేసిన వాటన్నింటినీ , అంటే కమిటీ వేటిని అయితే రెకమెండ్ చేసిందో, వాటిని రెగ్యులరైజ్ చేస్తారు. కమిటీ రెగ్యులరైజ్ చేయని వాటికి ప్రభుత్వం ఇంకా విధాన పరమైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధాన పరిమితులకు అనుగుణంగా ఒకసారి రాష్ట్రం అంతటా రెవ్యూ చేసి ఏఏ మేరకు ఎక్కడ భూమి ఉందీ, ఏ మేరకు చేయవలసిన అవసరం ఉంది అన్న ఆలోచన చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నర్సయ్యగారు పట్టాలు ఇస్తారా అని అడిగారు. ఈ నిర్ణయం జరిగిన తర్వాత ప్రభుత్వ భూములు ఎక్కడయితే ఆక్రమణలో ఉన్నాయో , ఆ భూములను వెనుకకు తీసుకోవలసిన భూమి ఏది ? ఎంత ఉంది అన్న విషయాలను గుర్తించిన తర్వాత, దానిని తీసుకోవడం జరుగుతుంది. తర్వాత ఆ ల్యాండును ఎవరికి ఇవ్వాలి ఎలా చేయాలి ఏ ప్రాసెస్ అనుసరించాలన్న దానిని బట్టి తగు చర్యలు అప్పుడు తీసుకుంటాము. తర్వాత కూడా ఆ ల్యాండు పేదలకు ఇచ్చే అవకాశం ఉందా లేదా అన్న విషయం నిర్ధారణ అయితే, వారు చెప్పిన సూచనలను పరిశీలన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఏ . గఫూర్ : అధ్యక్షా, మల్కాజ్‌గిరిలో ఆక్రమించుకున్న భుముల విషయమై అక్కడ ఎక్కువ మంది పేద, మధ్యతరగతి వాళ్లు ఉన్నారు. ఇది భూదాన ఉద్యమం సందర్భంగా వచ్చిన భూమి అని , సర్కారు భూమి అని డిస్ప్యూట్ ఉంది. పేదలు ఆ భూమిన ఆక్రమించుకున్నారు అంటున్నారు. నా రిక్వెస్ట్ , మంత్రి గారు 236 ఎకరాల భూమని ఇందులో ఉంటే , వారు చెప్పింది 24,847 చదరపు గజాలు అని . అంటే ఇప్పుడు ఆ ఉన్నదానిలో వారు చెప్పింది పావు భాగం కూడా కాలేదు. పావు భాగంలో కూడా మీరు పట్టాలు ఇవ్వలేదు. అంటే మీరు విఫలమయినట్లా? సఫలమైనట్లా? నాకు అర్థం కావడం లేదు.

నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇప్పుడు జి.ఓ లేదు. ఆ జి.ఓను తిరిగి సమయం పెంచి, దాని ప్రకారం అక్కడ నివసిస్తున్న వారి భూములను రెగ్యులరైజ్ చేస్తారా? పేద , మధ్యతరగతి వారిని డబ్బు కట్టమంటే కట్టలేరు. ధనికుల నుండి డబ్బున మీరు వసూలు చేయండి నాకు అభ్యంతరం లేదు. కమర్షియల్ కాంప్లెక్స్ విషయంలో అది గవర్నమెంట్ లిబర్టీ . మాకు అభ్యంతరం లేదు. పేద , మధ్యతరగతి వారుంటున్న భూములను రెగ్యులరైజ్ చేయడానికి మీరు ఏదయినా ఒక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసి, ఒక ఆరు మాసాల వరకూ సమయాన్ని పెట్టి, ఈ అడ్మినిస్ట్రేషన్‌ను స్పీడప్ చేయండి. ఆ విధంగా పేద, మధ్య తరగతి వారికి ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ జి. సాయన్న : అధ్యక్షా, దాదాపు 95 శాతం ఇక్కడ ఖాళీ స్థలాలు లేవు. ఖాళీగా ఉన్న భూమి రాళ్లతోనూ, వాటర్‌తో నిండి ఉంది. ఆభూమిలో వాడ్డెర వారు రాళ్లను కొట్టి జీవిస్తున్న, _పేద ప్రజలే ఉన్నారు. దానిని మీరు రెగ్యులరైజ్ చేయడానికి, రిక్రియేషన్ జోన్ అంటున్న భాగం కూడా ఉంది. 236 ఎకరాల భూమిలో సగం రిక్రియేషన్ జోన్‌కు చెందిన భూమి ఉంది. దానిని రెసిడెన్షియల్ జోన్ చేసి ,అక్కడ నివశించే వారికి పట్టాలు ఇవ్వండి. ఇప్పుడు కొత్తగా వచ్చిన వాళ్లకు ఇవ్వకండి. పాత ఇళ్లున్న వారికి పట్టాలు ఇప్పించండి. మిగిలిన దానిని గవర్నమెంటు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ కాలనీలలో నివాసం ఉండే వారికి రెగ్యులరైజ్ చేస్తారా? రూ. 40 గజం చొప్పున తీసుకోమని గతంలో రెవ్యూ చేసి , వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. క్లియర్‌గా ఉన్న భూములకు కూడా నోటీసులు ఇచ్చారు. అదే పద్ధతిలో దానిని వీరికి వర్తించే విధంగా చేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇది చాలా జెనియన్ ప్రాబ్లెం . కొన్ని వేల మందికి సంబంధించిన సమస్య. దీనిని టోటల్‌గా సర్వే చేశాం . అడ్మినిస్ట్రేషన్ పరంగా చూస్తే , ఇది రిక్రియేషన్ జోన్‌లోకి వచ్చింది. ఈ విషయమై గవర్నమెంట్ డెసిషన్ తీసుకొంటే సరిపోతుంది. ఈ విధంగా చాలా సందర్భాలలో తీసుకున్న డెసిషన్ తీసుకున్నారు. అలాగే, 515 జి.ఓను చేయమని గఫూర్ గారు అన్నారు. అండర్ వాట్ జి.ఓ అన్న సమస్య వచ్చింది. ప్రెజెంట్ జి.ఓ ను ఈ సమయం వరకు అని నిర్ణయించాలి. ఆ విధంగా వారికి ఒక టైం ఇస్తే బాగుంటుంది.

రిక్రియేషన్ జోన్ అయితే తేలిపోతుంది. దాని గురించి మీకు ఇవ్వడానికి ఇబ్బంది ఉండదు. అడ్మినిస్ట్రేషన్ చేయాలి. దీని మీద చాలా వర్కౌట్ చేయడం జరిగింది. ఇది జెనియన్ కాబట్టి, గవర్నమెంట్ రెకమెండ్ చేసింది. ఈ విషయాన్ని దయచేసి సింపతిటిక్‌గా చూసి, కొంత సమయం ఇచ్చి, టైం ఎక్స్‌టెన్డ్ చేసి చేయాలని, అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా. వెంకట్ రెడ్డి : హైదరాబాద్ అంటే దాదాపు రంగారెడ్డి జిల్లాను ఆనుకుని ఉన్న ప్రాంతం . అక్కడ వాల్యబుల్ ల్యాండ్స్ ఉన్న విషయం అందరికీ తెలుసు. ఈ ప్రభుత్వ పాలసీ పేద వాళ్లందరకీ ప్రాధాన్యం ఇవ్వడం . పేదలకు ఇళ్లు లేని వారికి భూములను, ఇళ్లను ఇస్తామన్నదే ఈ ప్రభుత్వ పాలసీ కాబట్టి దానికి సంబంధించి, ఆక్రమిత భూములను గుర్తించి ,

ఒక సిస్టం ప్రకారం ఆ భూములను పంపిణీ చేయడానికి జి.ఓ తీసి వాళ్లందరికీ ఆ భూములు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఇక్కడ మల్కాజ్‌గిరిలో పేదలు ఇండ్లు నిర్మించుకోవడం జరిగింది. గత ప్రభుత్వం వేలాది ఎకరాల భూమిని బాగా ధనికులైన వారికి నామినల్ రేటుకు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం ఎందుకిలా చేసిందో తెలియదు. అడిగితే ప్రోసెస్ డిలే అంటున్నారు. నేను మనవి చేసేదేమంటే అక్కడ ఉన్న వారు పేదలు, మధ్యతరగతి వారు. వారికి వారు ఉన్న స్థలాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ సర్వే నెంబర్‌లో పేదవారికి, రెగ్యులరైజ్ చేయవలసిన భూమి 2,844 చదరపు గజాలు అని చెప్పాను. కానీ కమిటీ రెకమెండ్ చేసినటువంటి కేసులు సుమారు ఒక లక్షా, 23 వేల,639 చదరపు గజాలు. కమిటీ రెగ్యులరైజ్ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఎన్‌క్రోచ్ చేసిన చోట ప్రభుత్వం రేట్ ఫిక్స్ చేసి వారిని డబ్బు కట్టవలసిందిగా చెప్పడం జరిగింది. కానీ ఆ విధంగా డబ్బు కట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. రెగ్యులరైజ్ చేయడంలో కూడా డబ్బు కూడా చెల్లించవలసిన అవసరం ఉంది. అలా వారు చేయకపోవడం వల్ల భారీ ఎక్స్‌టెంట్ , సుమారు ఒక లక్షా 23 వేల పైన చదరపు అడుగులు రెగ్యులరైజ్ కాలేదు.

ఇక పట్టాలు ఇచ్చే కార్యక్రమం దీనికి భిన్నమైంది. పట్టాలు ఇచ్చే కార్యక్రమం నిరంతరం జరుగుతుంది. ఇప్పుడు ప్రభుత్వ భూమి పేద ప్రజలకు ఇవ్వడానికి అనుకూలంగా ఉంటే అది వారికి ఇవ్వడానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి కార్యక్రమం చేస్తుంది.

ఉ.11.00

ఈ ప్రశ్నకు సంబంధించి మార్కెటు కాంప్లెక్సులు ఉన్నాయి. కొంత కాలం ఎక్స్‌టెండ్ చేయమని మీరు అడిగారు. ఇది ఒక సర్వే నెంబరుకు సంబంధించినది నిర్ణయం తీసుకోవడం జరగదు కదా? రాష్ట్ర వ్యాప్తంగా ఈ జి.ఒ.ను ఎక్స్‌టెండ్ చేస్తే మరి కొంతమందికి ప్రయోజనం అవుతుందా? లేదా? ఎన్ని ఇట్లాంటి ప్రపోజల్సు ఉన్నాయి. ఇప్పటికే జిల్లా అధికారులను సమాచారం పంపించమని అడిగాము. ఇది ఎక్స్‌టెండ్ చేసి కొంతమందికి ప్రయోజనం కల్గించే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. జోన్ చేంజ్ ప్రతిపాదన ఇంతవరకు ప్రభుత్వానికి అందలేదు. ప్రతిపాదనవస్తే ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తుంది. ప్రతిపాదన రెవెన్యూకి వస్తే వెంటనే ప్రతిపాదన ఉన్నటువంటి అంశాలన్నిటిని పరిశీలనలోకి తీ సుకోవడం జరుగుతుంది.

## సచివాలయ సమీపాన ఐమాక్స్ థియేటరు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .240-డి( 80-క్యూ )

సర్వశ్రీ పి.జనార్దనరెడ్డి, టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల), ఎం .ముఖేష్ (మహరాజ్‌గంజ్)– గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) సచివాలయం సమీపంలో ఎన్.టి.ఆర్. గార్డెన్స్ వద్ద ఐమాక్స్ థియెటర్‌ను ఏర్పాటు చేసేందుకోసం మెసర్స్ ప్రసాద్ ప్రొడక్షన్స్ లిమిటెడును రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా?
బి) అయితే, దానిని ఏర్పాటు చేసేందుకోసం విధించిన షరతులేమిటి?
సి) దానికి ఇచ్చిన ప్రోత్సాహకాలు ఏమిటి?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (డా.జె.గీతారెడ్డి):**

ఎ) అవునండీ
బి) 1998, ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానపు నిబంధనల ప్రకారం ఆ ప్రాజెక్టును ఇవ్వడమయింది.

ప్రాథమిక నిబంధనలు షరతులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. మొత్తం 10,832 చదరపు గజాల ( 9060 చదరపు మీటర్లు) భూమిని 33 సంవత్సరాలకు కౌలు ప్రాతిపదికన కేటాయించడమైంది.
2. 5 శాతం వార్షిక పెరుగుదలతో మార్కెట్ విలువలో 5 శాతం వార్షికంగా చెల్లించాలి. మార్కెట్ విలువ చదరపు గజం ఒక్కంటికి రూ. 11,000/-లు
3. నెలకు రూ.2.50 లక్షల అడిషినల్ డెవలప్‌మెంటు కన్సిడిరేషను లేదా నికర ఆదాయంలో 15 శాతం ఈ రెంటిలో ఏది ఎక్కువయితే ఆ మొత్తాన్ని వాణిజ్య పరంగా కార్యకలాపాలు చేస్తున్న తేదీ నుండి రెండు సంవత్సరాల విరామం తరువాత చెల్లించాలి.
4. పెట్టుబడిదారు ఐమాక్స్ థియోటర్, మల్టి ప్లెక్స్‌లు, ఫుడ్ కోర్టులు, షాపింగ్ అర్కేడ్ మొదలగు వాటిని నిర్మించడానికి అవసరమయిన అన్ని అనుమతులు, కావలసిన లైసెన్సులను పొందవలసి ఉంటుంది.
5. ఏవేని నిబంధనలు, షరతులను పాటించడంలో విఫలమైనప్పుడు, సముచితమైన నోటీసును ఇవ్వడం ద్వారా ఒప్పందాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వానికి హక్కు ఉంది.
6. కౌలు కాలం ముగిసిన మీదట, పొడిగించిననే తప్ప, అన్ని నిర్మాణాలతోపాటు భూమి ప్రభుత్వానికి తిరిగి సంక్రమిస్తుంది.

సి) మెసర్స్ ప్రసాద్ ప్రొడక్షన్స్ లిమిటెడుకు ఈ క్రింది ప్రోత్సాహకాలను ఇవ్వడమయింది.

1. ఐమాక్స్ థియేటర్, మల్టిప్లెక్స్‌ల కోసం 5 సంవత్సరాలకు వినోదపు పన్ను మినహాయింపు.
2. సీట్లు, ప్రవేశ రేట్ల వర్గీకరణ సడలింపు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఐమాక్స్ థియేటర్ విషయంలో 10,832 చదరపు గజాలు , గజం 11 వేల రూపాయలకు మార్కెట్ రేటు కట్టారన్నారండీ. ఈ ఐమాక్స్ థియేటర్ హుస్సేన్‌సాగర్ దగ్గర వుంది. మొదలు ఎన్.టి.ఆర్. పార్క్ కట్టాలని నిర్ణయించడం జరిగింది. నెక్లెస్ రోడ్డులో ప్రసాద్ ల్యాబ్ వాళ్లకి ఎన్.టి.ఆర్. ట్రస్టు భవనం వాళ్లు ప్రక్కప్రక్కనే ఉన్నారు. ఈ విషయం పైన తరువాత చెబుతాను. పేపర్ అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చినప్పుడు మంత్రిగారు చెప్పినట్లు ఐమాక్స్ థియెటర్‌కు 5 సంవత్సరాలు వినోదపన్ను మినహాయింపు చెప్పడం జరిగింది. అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చినప్పుడు కొంతమంది అందులో పాల్గొనడం జరిగింది. తరువాత షార్టు లిస్టు చేసినట్లు ఉన్నారు. షార్టు లిస్టు చేస్తే ఇద్దరు వచ్చారు. మొదలు ప్రసాదు ప్రొడక్షన్ లిమిటెడ్ తరువాత ఇ. సిట్ ఎంటర్‌టైన్‌మెంటు ప్రయివేటు లిమిటెడ్. వారు పేపర్ అడ్వర్‌టైజ్‌మెంటులో ఐమాక్స్ థియేటర్‌కు ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్స్ 5 సంవత్సరాలు హాలిడే అని చెప్పడం జరిగింది. వట్టి ఐమాక్స్ థియోటర్‌కు మీరు ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్స్ హాలిడే ఇచ్చారా? మిగతా మల్టిప్లక్స్ థియోటర్‌కు అడ్వర్‌టైజ్‌మెంటులో వారికి ట్యాక్సి హాలిడే అని చెప్పారా? చెప్పలేదా? ఇప్పుడు ఐమాక్స్ థియోటర్‌ను ఏవిధంగా టూరిజం డెవలప్‌మెంటు క్రింద ఇచ్చినారు? ఐమాక్స్ థియోటర్ హైద్రాబాదులోనే చాలా బాగా సెంటర్ ప్లేస్‌లో ఉన్నది. ముఖ్యంగా వాల్యుబుల్ ల్యాండ్ ఐమాక్స్ థియెటర్ ప్రసాద్

ల్యాబ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే అక్కడ అట్మాస్ఫియర్ క్రియేట్ చేయడం జరిగింది. మామూలు థియెటర్లకు హైద్రాబాదులో తెలుగు సినిమాకు ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి 11 శాతం వారానికి వసూలు చేయడం జరుగుతుంది. ఐమాక్స్ థియోటర్లో హింధీ, ఇంగ్లీష్ సినిమా నడిస్తే 23 శాతం ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి వసూలు చేయడం జరుగుతుంది. ఈ థియోటరు టూరిజం డెవలప్‌మెంటు క్రిందకు ఇచ్చినట్లయితే రేట్సు ఏమైనా తక్కువ ఉన్నాయా? టూరిజం వాళ్లు బయట నుంచి వచ్చిన వాళ్లకి ఏమైనా కన్‌సిషన్సు ఇస్తున్నారా? అది లేదు. మన రాష్ట్రంలోనే ఎక్కడ లేని రేట్సు ఈ థియెటర్లో శ్లాబ్ రేటు ఒక్క టిక్కెట్ 180 రూపాయలు ఉన్నది. అందులో 5 సినిమాలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఐమాక్స్ థియోటర్లో స్పైడర్ 2 నడుస్తుంది. అదే థియేటర్లో వేరువేరు టైమింగ్స్ పెట్టి సినిమాలు నడస్తున్నాయి. హరిపాటెడ్ సినిమా నడుస్తున్నది. మిగత థియెటర్లలో రక్షా హిందీ సినిమా నడుస్తుంది దానికి 23 శాతం ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి వసూలు చేస్తున్నారు. హమ్‌తుమ్ ఇంకో సినిమా థియెటర్లో, ఇంకో థియెటర్లో ప్యాయి అని ఇంగ్లీష్ సినిమా నడుస్తుంది , శ్రీ ఆంజనేయం అని 4 షోలు నడుస్తున్నాయి, గయాబ్ హిందీ సినిమా నడుస్తుంది అమ్మాయి బాగుందని ఇంకోసినిమా నడుస్తుంది జ్వాలా సినిమా నడుస్తుంది. ప్రభుత్వం అప్పుడు ఎందుకు ఇచ్చారో నాకు అర్థం కావడం లేదు. మంత్రిగారు చెప్పిన 10,832 చదరపు గజాలు, గజం 11 వేల రూపాయలు చొప్పున లెక్కకట్టి ఇస్తే సంవత్సరానికి ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి 10 కోట్ల రూపాయలు అవుతుంది. లీజ్‌కె అయితే సంవత్సరానికి 50 లక్షల రూపాయలు అవుతుంది. ఇటువంటి కన్‌సిషన్ వారికి ఎందుకు ఇవ్వవలసి వచ్చింది . షార్టు లిస్టుతో ప్రసాద్ ప్రొడక్షన్ వారికి మొదలు పేపర్ అడ్వర్‌టైజ్‌మెంటులో వట్టి ఐమాక్స్ థియోటర్‌కు ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి హాలిడే ఇవ్వడం జరిగిందా? ఇ సెట్ ఎంటర్‌టైన్‌మెంటు ప్రయివేటు లిమిటెడ్ వాళ్లు ఉన్నారా? కాంపిటీషన్ వుంటే వారు కాంపిటీషన్‌కు రాకుండా వారికి యాత్రిక్ నివాస్, సికింద్రాబాదులో వున్నది . 7 మల్టిపుల్ థియోటర్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. వారికి కూడా ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్సి ఫ్రీ ఇవ్వడం జరిగింది. ఒక థిక్కున రాష్ట్రం ఆర్థికంగా దివాలాతీసి వుంటే రాష్ట్ర ప్రభుత్వం కన్‌సిషన్సు ఎందుకు ఇవ్వవలసి వచ్చింది. నేను మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఆ నాటి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుగారు పర్మిషన్ రాకుండానే 23-7-2003 నాడు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. మున్సిపల్ పర్మిషన్ రాలేదు, హుడా పర్మిషన్ రాలేదు, పోలీస్ పర్మిషన్ రాలేదు. ఫైర్ సర్వీసెస్ పర్మిషన్ రాలేదు. వీళ్ల ఎవరి పర్మిషన్ లేకుండా అప్పటి ముఖ్యమంత్రి పోయి దానిని ప్రారంభోత్సం చేసి అక్కడ ఉపన్యాసం ఇచ్చారు .

ఉ.11.10

థియేటర్ కట్టేందుకు పర్మిషన్స్ దొరకకుండా చేయాలని ఎన్నో ప్రెజర్స్ వచ్చినప్పటికీ తాను పర్మిషన్ ఇచ్చానని చెప్పారు. ఢిల్లీలోని ఉపహార్ థియేటర్ తగలబడితే వందలాది మంది చనిపోయారు. ఇక్కడ ఏదైనా అయితే దానిని ఎవరు బాధ్యులు? పర్మిషన్స్ లేకుండా ఇల్లీగల్‌గా కన్‌స్ట్రక్ట్ చేయబడిన దానికి స్వయంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఏవిధంగా ప్రారంభోత్సవం చేస్తారు? ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ హాలిడే, షాపింగ్ కాంప్లెక్సులకు పర్మిషన్ ఇచ్చారు. ఈరోజు చిన్నచిన్న వ్యాపారస్తులు సేల్స్‌టాక్స్ కట్టటంలేదని వారిని వేధిస్తున్నారు. వారి దుకాణాలను సీజ్ చేస్తున్నారు. అప్పటి ఆ గవర్నమెంట్ కళ్లు మూసుకుంది. ఇప్పటి గవర్నమెంట్ కూడా కళ్లు ఎందుకు మూసుకోవాలి. ఐమాక్స్, మల్టిప్లెక్స్ థియేటర్‌లు అక్కడ నడుస్తున్నాయి. అక్కడ పార్కింగ్ లేదు. వచ్చేపోయే జనానికి చాలా ఇబ్బంది అవుతోంది. అక్కడ ఉన్న హుడా స్థలాన్ని చెడగొట్టి పార్కింగ్ చేయటం జరుగుతోంది. దీనిపై అప్పటి ముఖ్యమంత్రిగారు లాలూచీపడ్డారు. ఆయన ఉన్న ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్..............

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ................. (అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి: సర్, ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ ఒకటి ఉన్నది. 1978లో అప్పటి ప్రభుత్వ ప్రసాద్ ల్యాబ్‌కు 10 ఎకరాల స్థలం ఇవ్వటం జరిగింది. ఆ 10 ఎకరాల స్థలం ప్రక్కనే ఉన్న ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ పర్మనెంట్ ఛైర్మన్ చంద్రబాబునాయుడుగారు. అందులో 2000 గజాలు ఎన్‌క్రోచ్ చేయటం జరిగింది. అక్కడ హుడావారి రోడ్డు ఉన్నది. ఆ

రోడ్డును కూడా చంద్రబాబునాయుడుగారి ట్రస్ట్‌భవన్‌వారు కబ్జా చేశారు. రాష్ట్రాన్ని, బీద ప్రజలను అందరినీ దోచుకోవటం జరిగింది.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ................. (అంతరాయం)

శ్రీ పి. జనార్దనరెడ్డి: స్నో వరల్డ్ ఉంది. దానికి కూడా అప్పటి ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు. దానికి కూడా పోలీస్ పర్మిషన్ లేదు. వీటన్నింటికీ ముందుగానే పర్మిషన్స్ ఉండాలి. ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేసినప్పటికీ పర్మిషన్స్ ఉన్నాయా చెప్పమనండి. మల్టిప్లెక్స్ థియేటర్స్‌కు టాక్స్ హాలిడే ఇచ్చారా, లేదా? పేపర్లో కూడా ఎడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వటం జరిగింది. వారికి కావలసినవారికి, ప్రసాద్‌వారికి ఫేవర్ చేయాలనే ఉద్దేశ్యంతోటే ఇది సృష్టించటం జరిగింది, అక్కడ ఐమాక్స్ థియేటర్ కట్టటం జరిగింది.

శ్రీమతి జె. గీతారెడ్డి: గౌరవసభ్యులు మార్కెట్ వేల్యూ గురించి చెప్పారు. 10,000 చదరపు గజాలను అంత తక్కువ రేటులో ఇవ్వటం జరిగిందని చెప్పారు. ఆనాడు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో అక్కడ ఉన్న రేట్లు తెప్పించుకోవటం జరిగింది. ఖైరతాబాద్, మింట్ కాంపౌండ్ ఏరియాల్లో రెసిడెన్షియల్, కమర్షియల్ స్థలాలకు సంబంధించి రూ.4,000 మినిమమ్ రేటుగా ఉండగా రూ.11,000 హయ్యస్ట్ రేటుగా ఉంది. రూ.11,000 హయ్యస్ట్ రేటును వారినుండి కట్టించుకోవటం జరిగింది.

ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ ఎగ్జంప్షన్‌గురించి చెప్పారు. 1998 టూరిజం పాలసీ క్రింద ప్రతిఒక్కరికి 5 సంవత్సరాల ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ హాలిడే ఇవ్వటం జరిగింది. ఆవిధంగానే ఇక్కడ కూడా ఇచ్చాము. కన్‌సెషన్స్‌కు సంబంధించి స్టాంప్ డ్యూటి 70% వారికి ఇవ్వటం జరిగింది. అదేవిధంగా 5 సంవత్సరాల ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ హాలిడే ఇవ్వటం జరిగింది. ఈ నోటిఫికేషన్ నావద్ద ఉన్నది. From the Revenue and Commercial Taxes Department that IMAX theatre and Multiplexes theatres with four screens by Prasad Media Creation has been given an exemption of entertainment tax. So, that has been done. With regard to concessions, concessions are available to other sectors in Andhra Pradesh like industry, Information Technology, Food Processing, etc. That was one of his questions. About rates, IMax is a different theatre. The screen is almost 80 feet height and 100 feet wide. High fidelity, three dimensions ఉంటుంది కాబట్టి, ఖర్చు ఎక్కువ ఉంటుంది కాబటిt they have rates depending upon the length of the film at Rs.180/- Rs.150/- Rs.130/-. For regular Multiplexes, they are charging a flat rate of Rs.60/- per ticket. లీజు ఎమౌంట్ చెప్పటం జరిగింది. About lease amount, it is 5% of the rate over there with escalation of 5% every year. సేల్స్‌టాక్స్‌గురించి వారు చెప్పారు. సేల్స్ టాక్స్ అధికారులతో మాట్లాడితే వారు సేల్స్ టాక్స్ కడుతున్నారని చెప్పారు. ఇక్కడ వారికి సేల్స్ టాక్స్ విషయంలో, ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ విషయంలో హాలిడే ఇచ్చాము. ఐమాక్స్‌లో ఫుడ్ షాప్స్ ఉన్నాయి. 4 రెస్టారెంట్లు బషీర్‌బాగ్‌లో ఉన్నాయి. Rs.6.21 crores for all the 5 restaurants upto 2004 and they have paid the tax due. నాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. అఫిషియల్‌గా నేను తెలుసుకుని ఇంకా వారికి చెప్పటం జరుగుతుంది. The Hon'ble Member has said that without permission, the then Chief Minister has inaugurated. I will read out the date of the inauguration. Multiplex IMax theatres inaugurated by the then Chief Minister on 23rd July, 2003 and the commerical activities of the theatre started on 25th July, 2003. According to the Cinematography Act, the licencing authority is the Police Commissioner. The Police Commissioner will only give licence after he receives No Objection Certificate from the Fire Services. You many note that the 'NOC' by the Fire Services Department was given on 20th March, 2004 and the final licence came on 12th April, 2004. This is all the information that I can provide to the Hon'ble Member. ఎన్.టి.ఆర్. భవన్‌గురించి మాట్లాడుతూ ప్రసాద్ లాబ్స్‌గురించి చెప్పారు. దీనికి సంబంధించిన క్వశ్చన్ కాకపోయినా నావద్ద ఇన్ఫర్మేషన్ ఉన్నది. స్నో వరల్డ్‌గురించి కూడా నేను ఇన్ఫర్మేషన్ తెప్పించుకున్నాను.

When it was advertised 15 applications were received. దాంట్లో ముగ్గురిని షార్ట్‌లిస్ట్ చేశారు. కోర్ కమిటి వేసి సెలెక్ట్ చేయటం జరిగింది.

MR. SPEAKER: Pertaining to this question, you answer.

SMT. J. GEETHA REDDY: Yes sir.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా సినిమా థియేటర్లకు పోలీస్ కమిషనర్ అనుమతి, దానితోపాటు అగ్నిమాపకశాఖవారి అనుమతులు ప్రధానం. మిత్రులు జనార్దనరెడ్డిగారు చెప్పినట్లు ఢిల్లీలో ప్రమాదం సంభవించినది. ఐమాక్స్ థియేటర్‌లో ఏక పర్యాయం ఐదారు వేలమంది ప్రేక్షకులు సినిమా చూడవచ్చు. బాధ్యతగల ముఖ్యమంత్రి హోదాలో ఉండి తనక్రింద పనిచేసే పోలీసు కమిషనర్ అనుమతిలేకుండా, అగ్నిమాపకశాఖ అనుమతిలేకుండా ఉన్నదానికి ప్రారంభోత్సవం చేయటం అనేది ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. ఈమధ్య కాలంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే కనీసం ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకునే అవకాశం కూడా ప్రేక్షకుడు కోల్పోతాడు. దయచేసి గమనించండి. గౌరవమంత్రివర్యులు ప్రాపర్టీ వేల్యూ గురించి మాట్లాడుతూ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో దాని వేల్యూ రూ.11,000 ఉందని చెప్పారు. రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఉన్న విలువకన్నా ఒరిజినల్ మార్కెట్‌లో కనీసం 10 రెట్లు అధికంగా ఉంటుంది. యూసఫ్‌గూడలోనే గజం భూమి కనీసం రూ.10,000 పైన పలుకుతోంది. నెక్లెస్ రోడ్డులో ఏవిధంగా చూసినా లక్ష రూపాయలకు తక్కువ గజం ఉండదు. The property is worth more than Rs.100 Crores.
ఉ.11.20

అధ్యక్షా, మొత్తం ఈ ఐ మ్యాక్స్ థియేటర్ ప్రాజక్ట్ కాస్ట్ ఎంత? Putting IMax and other Five theatres together what is the total project cost అనేది ఒక కశ్చన్. ఇంకో క్వశ్చన్ ఏమంటే గత సంవత్సర కాలంలోపల ఈ ఐ మ్యాక్స్ థియేటర్ తో పాటుగా వాస్తవంగా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చే అవకాశం లేకున్నప్పటికీ మిత్రులు జనార్థన రెడ్డి గారు చెప్పినట్లు కేవలం ఐ మ్యాక్స్ థియేటర్‌కు మాత్రమే ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చే విధంగా పత్రికల్లో ప్రకటన వచ్చింది. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగాఈ ఐ మ్యాక్స్ థియేటర్‌ను మొదటి సారిగా నిర్మించడం జరిగింది కాబట్టి దానికి ఒక సంవత్సరం పాటు ట్యాక్స్ఎగ్జెంప్షన్ ఇవ్వడమనేది ఒక ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్న అంశం కాబట్టి, హైదరాబాదు నగరంలో ఇటువంటి థియేటర్ లేదు కాబట్టి దీనికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు. There is some meaning to support it. కాని ఈ ఐమ్యాక్స్ థియేటర్‌తో పాటుగా ఏవైతే ఇతర ఐదు థియేటర్స్ వున్నాయో వాటికి కూడా ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం సమంజసం కాదు. గతంలోమామూలు రహదారిగా వున్న ఈ స్థలంలో 1981లో బుద్ద పూర్ణిమ అనే ప్రాజెక్టును నెలకొల్పడం జరిగింది.1993-94లో ఒక అంతర్జాతీయ షాపింగ్ కాంప్లెక్స్‌ను నెలకొల్పడానికి అనుమతి కోరగా హుడా వారు అనుమతివ్వలేదు. ఎందుకంటే అది ఎన్టీఆర్ మార్గ్ అట. అందుకొరకు అనుమతివ్వలేదు. అప్పుడు ఇంకా ఎన్టీఆర్ మార్గ్ అని దానికి నామకరణం చేయలేదు. అప్పటికింకా బుద్ద పూర్ణిమ ప్రాజెక్టు కింద ఒక రహదారిగానే వుండేది.అక్కడ ఏవిధమైన కమర్షియల్ యాక్టివిటీస్ చేపట్టడానికి వీలు లేదని హుడా వారు అటువంటి ప్రపోజల్స్‌ను అప్పుడు రిజెక్ట్ చేశారు. అధ్యక్షా, ఇప్పుడు మేము సెక్రటేరియట్ పక్కన అటువైపు వెళ్లాలంటే కనీసం రెండు మూడు నిమిషాల సేపు వాహనాలు బ్రేక్ డౌన్ కావలసిందే. ఎందుకంటే ఈ ఐ మ్యాక్స్ థియేటర్ మరియు దానికి సంబంధించిన ఇతర థియేటర్లకు సంబంధించిన పార్కింగ్ లేనందువల్ల మొత్తం ఆ పార్కింగ్ అంతా ఇక్కడే చేస్తున్నారు. ఆ థియేటర్ల పార్కింగ్ కోసం ఎన్టీఆర్ మార్గ్‌ను, నెక్లెస్ రోడ్డును ఆక్కుపై చేసుకొని ఉపయోగించుకోవడం వల్ల ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతున్నది. ఆ విధంగా ఆ థియేటర్ల పార్కింగ్ కోసం ఆశ్రితపక్షపాతంతో ప్రభుత్వ స్థలాలను ఆక్యుపై చేయడానికి అవకాశం కల్పించడం జరిగింది. మిత్రులు జనార్థన రెడ్డి గారు చెప్పినట్లు ఈ విషయంలో గత ముఖ్యమంత్రి గారు ఆ థియేటర్ల వారితో లాలూచీ పడ్డారనేది సత్యం. పారదర్శకతకు మా ప్రభుత్వం నిదర్శనమని చెప్పుకునే అప్పటి ముఖ్యమంత్రి ఆశ్రిత పక్షపాతంతో ఏ విధంగా లాలూచీ పడ్డారన్నదానికి ఇది నిదర్శనం. సామాన్య ప్రజలకు సంబంధించి

పన్నుల వసూలు విషయంలో వారిని ఒత్తిడి చేసి వారి నుండి బలవంతంగా వసూలు చేసిన గత ప్రభుత్వం సంపన్న వర్గాలు వీక్షించే ఐమ్యాక్స్ థియేటర్ మరియు ఇతర ఐదు థియేటర్లకు ఎంటర్‌టైన్‌మెంట్‌ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వడాన్ని వెంటనే నిలిపివేయాలి. ఎందుకంటే జగిత్యాల లాంటి మామూలు పట్టణంలోనే ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ క్రిందఒకథియేటర్‌లో నెలకు రు. ఐదు లక్షలు వసూలౌతుంది. అలాంటిది హైదరాబాదు నగరంలో ఇంకా ఎక్కువ వసూలౌతుంది. గత సంవత్సర కాలంగా ఐ మ్యాక్స్ థియెటర్‌తో పాటుగా మిగిలిన ఐదు థియేటర్లకు కూడా కోట్లాది రూపాయల మేరకు ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం వల్ల ఆ ట్యాక్స్ డబ్బుతోనే సంవత్సర కాలం లోపల ఆ థియేటర్ల కాస్ట్ ఎంతవుతుందో దానికి సరిపోతుంది. కాబట్టి ఈ ఐదు థియేటర్లకు ఇచ్చిన ఎంటర్‌టైన్‌మెంటు ట్యాక్స్ ఎగ్జెంప్షన్ రద్దు చేయాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

అదేవిధంగా పోలీస్ కమీషనర్ మరియు ఫైర్ సర్వీస్ వారి పర్మిషన్ లేకుండా అప్పటి ముఖ్యమంత్రి గారు దీనిని ప్రారంభోత్సవం చేశారు.దయచేసి వీటిపైన లీగల్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. వీటన్నిటి మీద అప్పటి ముఖ్యమంత్రి పై ఐపీసీ కింద ప్రాసిక్యూట్ చేయాలని కూడా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.నగేష్ (ఆలేర్)ః అధ్యక్షా, బేసిక్ క్వశ్చన్ ఏమంటే ఐ మ్యాక్స్ థియేటర్‌కు ఎందుకోసం ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇచ్చారు? ఎందుకంటే ఇది చిన్న పిల్లలకు ఒక రీసర్చ్ కోసం, ఒక ఎంటర్‌టైన్‌మెంట్ కోసం research-cum- entertainment కోసం పెట్టడం జరిగింది.అయితే ఇప్పటి వరకు చిన్న పిల్లల కోసం ఎటువంటి రీసర్చ్ జరగలేదు. కేవలం ఆశ్రితపక్షపాతంతో తమ వారికోసం ప్రభుత్వం ఈ సంస్థను ప్రైవేట్ పరం చేయడం జరిగిందనేది నగ్న సత్యం .

(తెలుగు దేశం సభ్యుల వైపు నుంచి తీవ్ర అభ్యంతరాలు)

అధ్యక్షా, బేసిక్ క్వశ్చన్ అది. దానికి సరియైన సమాధానం రాకుండా మిగతా వాటికి సరియైన సమాధానం దొరకదు. కాబట్టి గత ప్రభుత్వం ఆశ్రిత పక్షపాతంతోవ్యవహరించి ప్రజలను ఏ విధంగా మోసం చేసిందన్న విషయాలన్నీ నిగ్గు తేలాలంటే ప్రభుత్వం ఈ విషయంపై ఒక హౌస్ కమిటీని వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

AKBERUDDIN OWAISI: Through you, I would like to ask the Hon'ble Minister one thing. My Hon'ble friend Sri P.Janardhana Reddy has very rightly pointed out with regard to exemption of tax. Sir, if the tax has to be exempted, it can be exempted for the IMax theatre. But not for the other theatres. Because the theatres are charging more than the usual theatres are charging in the city. Secondly, in the answer, the Hon'ble Minister has said that for failure to adhere to any of the terms and conditions, the Government has a right to terminate the agreement by giving appropriate notice. Sir, what more is needed to terminate the agreement? The theatres were inaugurated without the permission from the police and fire departments. I think this is more than enough for the agreement to be terminated. I am sure sir, there might have been pressure by the then Government to give permissions without any proper inspection and without following the rules laid down by the Fire Department. Through you, I request the Government to appoint a House Committee so that it goes back and inspects again and see as to whether the permissions given by the Police Department and the Fire Department are in accordance with the laws laid down by the Fire Department. My third question is that is this the only land which was given for Multiplexes? Or is there any other land in the city which has been given for new Multiplexes. If so, what are the terms and conditions? If we are going to give on the same terms and conditions, it is a total loss of revenue. Speaker Sir, recently, an auction was held by the HUDA at Banjara Hills and the land was auctioned at Rs.40,000 to Rs.50,000/- per square yard. Through you, I request the Government to appoint a House Committee. Because more than Ac.5,000 of land has been given by the Telugu Desam Government to IMG, Sports Academy, Bio-Technology, etc.

Sir, Ac.4,000 of precious land of Telangana was given just for pea nuts in Hyderabad city. Once again, I

میں تو یہ بولوں گا کہ نظام سرکار بھی اپنی جاگیر اس طریقہ سے تقسیم نہیں کرے جو انہوں نے اپنے باپ کی جاگیر سمجھ کر 4 ہزار ایکڑ تلنگانہ کی زمین دے دیئے ۔

wanted to know as to whether permission was given to other Multiplexes that are coming up. Also whether, the Fire Department has given permission according to law. Sir, tax exemption should not be given. Now also, so many food courts are there. These people are minting money. But what is the State getting out of it. Sir, our demand is to appoint a House Committee.
ఉ.11.30

శ్రీ నోముల నరసింహయ్య ః అధ్యక్షా, ఇపుడు తమరి ద్వారా మనవి చేసేదేమంటే, మంత్రిగారు స్పష్టం చేయవలసిన రెండు, మూడు విషయాలున్నాయి. మంత్రిగారేమో తనే ఈ పర్మిషన్ ఇచ్చినట్లు, ఈ ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చినట్లు, ఈ ప్రభుత్వమే ఎగ్జంప్షన్ ఇచ్చినట్లు చెబుతున్నారు, అదే నా బాధ . ఈ ఐమాక్స్ థియేటర్‌కు నేను మాత్రం వెళ్లలేదు, కాని అందులో వినోదం పేరుతో దోపిడీ జరుగుతోంది. ప్రభుత్వానికి ఆదాయం రావడానికి నేను వ్యతిరేకం కాదు. వినోదం కోసం అంత పెద్ద ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నపుడు దాన్ని టేకప్ చేయడానికి ఎవరైనా రావచ్చా? ఓపెన్‌గా ఏమైనా పబ్లికేషన్స్ ఇచ్చారా? ఎంత మంది వచ్చారో మంత్రిగారు వివరంగా చెప్పాలి. వచ్చిన వాళ్లు ఏమైనా చెప్పారా? మీరు పెట్టిన కండిషనాలిటీస్‌ను ఫుల్ ఫిల్ చేస్తామని చెప్పారా? ఈయనికి ఏపద్ధతుల్లో ఇచ్చారు, మీరకున్న మెరిట్స్ వస్తే ఇచ్చారా? లేకపోతే ఒక్కడే యునానిమస్‌గా వస్తే ఇచ్చారా? అధ్యక్షా, పన్నుల వసూలు విషయంలో గత ప్రభుత్వం ఆఖరికి చెప్పులు కుట్టుకునే ముచ్చ వాళ్లను కూడా వదలిపెట్టలేదు. వినోదం పన్నుకు హాలిడే ఏమిటండీ? వినోదం కోసం పన్ను కడతారు ఉన్నవాళ్లు . నాలాంటి వాడైతే అక్కడికి వెళ్లలేడు, నలుగురు కుటుంబ సభ్యులతో ఐమాక్స్ థియేటర్‌కు వెళ్లడం సాధ్యమవుతుందా? వినోదం పన్ను ఏ మేరకు వాళ్లకు ఎగ్జంప్షన్ ఇచ్చారో మంత్రిగారు సవివరంగా చెప్పవలసిన అవసరం వుంది. దాన్ని రెవ్యూ చేస్తారా? లేదా? అధ్యక్షా, తమరు అక్కడికి చాలా సార్లు వెళ్లి వుంటారని నేను భావిస్తున్నాను. మూడు రోజు క్రితం ఈ క్వశ్చన్ పోస్ట్‌పోన్ అయిన తర్వాత నేను ఐమాక్స్ థియేటర్‌వైపు వెళుతూ అక్కడ ఆగాను. వెంటనే అక్కడ వున్న గార్డ్స్ మావద్దకు వచ్చి, సార్ ఇక్కడి నుంచి వెళ్లండన్నారు. మావాడు బండి నుంచి దిగి, ఇదేమైనా మీ సొంతమా అంటే, లేదండీ ఇది మా సినిమా థియేటర్‌కు సంబంధించిన స్థలం అని చెప్పారు. రోడ్డును ఆక్రమించుకుని పార్కింగు చేసుకున్నారు, అక్కడ ఎవరినీ ఆగనీయరు. మనం ఎంఎల్ఏ ల మని క్లియర్‌గా తెలుస్తున్నా కనీసం అక్కడ నిలబడనీయని పరిస్థితి వుంటే ఇక సామాన్యులను ఏవిధంగా ట్రీట్ చేస్తారో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. మంత్రిగారు ఈవిషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను .

అధ్యక్షా, ఇక్కడ నిబంధనలకు నీళ్లు వదలారన్నది ప్రధానాంశం . ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నది మరొక అంశం . ఈ రెండు విషయాలకు సంబంధించి ఒక హౌస్ కమిటి గాని, మరేదైనా కమిటీ వేసి thorough enquiry చేయించి దోషులెవరైనా సరే వారిని ఖచ్చితంగా శిక్షించవలసిన అవసరం వుంది. హైదరాబాదు చుట్టుప్రక్కల 2800 ఎకరాలను పంచిపెట్టారు, ఎవరి ఆస్తి అని పంచి పెట్టారు? ఎక్కడికక్కడ హైదరాబాదును ముక్కలు చేసి అమ్ముకున్నారు, ఎవరి ఎస్టేట్ ఇది? వాళ్లు తప్పు చేసినా, ఎవరు తప్పు చేసినా వాస్తవాలు వెల్లడి కావాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి ః అధ్యక్షా, ముందు మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. ఇక్కడ కోట్ల కుంభకోణం జరిగింది, అసలు టెండర్స్ పిలవలేదు. వాళ్ల బంధువులకు, చుట్టాలకు ఇచ్చారు, ప్రభుత్వ ఆస్తులను చుట్టాలకు ధారాదత్తం చేశారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలోనే కొంత కన్‌ఫ్యూజన్ వుంది. ఐమాక్స్ థియేటర్‌కు ఏపద్ధతుల్లో స్థలాన్ని కేటాయించారన్నది ఒక అంశమైతే, ఆనాడు ముఖ్యమంత్రిగారు ఏవిధమైన పర్మిషన్స్ లేకుండా కట్టిన ఆ థియేటర్‌కు వెళ్లి దాన్ని ప్రారంభించారన్న మరొక అంశం . పర్మిషన్ లేనటువంటి థియేటర్‌ను ముఖ్యమంత్రిగారు ప్రారంభించడానికి గల కారణాలేమిటి? ఇందులో ఏదో రకమైన సంబంధం, లాలూచి వున్నట్లు దీన్ని బట్టి అర్థం అవుతోంది. దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరపవలసిన అవసరం వుంది. అధికారం వుంది కదా అని ఇష్టం వచ్చినట్లుగా తమ చుట్టాలకు కోట్ల

విలువైన ప్రభుత్వ ఆస్తులను ధారదత్తం చేయడం, ఇష్టం వచ్చినట్లుగా వినియోగించుకునే పరిస్థితి మంచిది కాదు. ఓవైసీగారు చెప్పినట్లు అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా ప్రభుత్వ సొమ్మును తమ బంధువులకు ఇవ్వడం మంచి పద్ధతి కాదు. దీని మీద హౌస్ కమిటీ వేయించి లోతుగా అధ్యయనం చేయాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్): అధ్యక్షా, ప్రతి ఒక్కటీ రాజకీయం చేయడం వీరికి అలవాటై పోయింది. మనం హైదరాబాదులోనే చదువున్నాం, అంతా చూశాం, గతంలో ఈ ప్రాంతం ఎంత దుర్గంధంగా వుండేదో మనకు తెలుసు . ప్రతిదీ ముడి పెడుతున్నారు. ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ గురించి పి. జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడారు. దానికి మేము ప్రతి సంవత్సరం రూ. 90 వేల నుంచి రూ. 1.08 లక్షల వరకు ల్యాండ్ లీజు క్రింద రెంటల్ పే చేస్తున్నాం . వాస్తు కోసం దానికి ప్రక్కన వుంది కాబట్టి మా ల్యాండు కొంత వాళ్లు తీసుకోవడం, వాళ్ల ల్యాండును మేము తీసుకొని మధ్యలో గోడ కట్టుకోవడం జరిగింది. అంతే గాని వాళ్లకు సహాయం చేసి లబ్ధి పొందారని చెప్పడం వాస్తవం కాదు. కేవలం ఒక పార్టీ ఆఫీసు కోసం ఒక రూపాయి రెంటల్ బేసిస్ మీద కాంగ్రెస్ వాళ్లు గాంధీ భవన్‌ను తీసుకున్నారు. ఆ ఒక్క రూపాయి కూడా కట్టడం లేదు. దాని ద్వారా మీరు ఎంత కిరాయి సంపాదించుకుంటున్నారో చెప్పండి. ఇప్పటికే వీళ్లు చేసే రాజకీయాల మూలంగా రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు రాకుండా పోతు న్నాయి. అధ్యక్షా, నాకేమనిపిస్తోందంటే, ఈ ఐమాక్స్ థియేటర్ వున్న స్థలం మీద జనార్ధన్ రెడ్డిగార్కి కన్ను పడింది. దాంట్లో గుడి సెలు వేసి ఆక్యుపై చేసుకోవాలనుకున్నాడు. కాని ఆయన పాపం ఐదు సంవత్సరాలుగా ఎంఎల్ఏ గా లేరు. లేకపోవడంతో బాధ అనిపిస్తోంది. ఈరోజు ఐమాక్స్ థియేటర్‌కు అండర్‌గ్రౌండ్ పార్కింగ్ లేదా? ఆ ఏరియా బ్యూటిఫికేషన్ జరిగిందా లేదా? మొన్న వరల్డ్ కాన్ఫరెన్స్ జరిగినపుడు టూరిజం డిపార్టుమెంటు వాళ్లు వచ్చిన డిగ్నిటరీస్‌ను తీసుకెళ్లి ఐమాక్స్ థియేటర్‌ను చూపించారు. ఆరోజు హైటెక్ సిటీ కట్టినపుడు, స్పోర్ట్స్ స్టేడియం, బిజినెస్ స్కూలు కట్టినపుడు కూడా రాజకీయం చేశారు. మనం వాళ్లకు ఎన్ని రకాలు ఇచ్చాం చెప్పండి. దాని వల్ల ఈరోజు ఎన్నో లక్షల మందికి ఉద్యోగాలు వచ్చిన విషయాన్ని మరిచిపోతు న్నారు. రాష్ట్రంలో ప్రతిదీ రాజకీయం చేస్తున్నందువల్ల ఈ రాష్ట్రానికి వచ్చే ప్రాజెక్టులన్నీ ఆగి పోతున్నాయని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఈరోజు జనార్ధన్ రెడ్డిగారు హైదరాబాదులో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడికి పోయి అక్కడ మొత్తం గుడిసెలు వేయించి ఆక్యుపై చేసుకుంటున్నాడని మనవి చేస్తున్నాను. అటువంటి వ్యక్తి గతంలో వున్న ముఖ్య మంత్రిగారు ఈ విధంగా చేశారని మాట్లాడడం సమంజసం కాదు.

శ్రీమతి జె. గీతారెడ్డి : అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, పోలీసు పర్మిషన్, ఫైర్ సర్వీసెస్ డిపార్టుమెంటు లైసెన్స్ లేకుండానే థియేటర్‌ను ఇనాగురేట్ చేయడం జరిగిందన్నారు. ఆల్‌రెడీ నేను చెప్పడం జరిగింది. ప్రాజెక్టు కాస్ట్ గురించి అడి గారు, ఈ ప్రాజెక్టు కాస్ట్ రూ. 50 కోట్లు, రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం రూ. 67 కోట్లు అయింది. ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్ టోటల్ ఎంత అని అడిగారు. Entertainment tax for multiplex, for four screeens is Rs. 1.84 lakhs per year. For I Max it is Rs. 59 Lakhs per year. if you take for the last five years, the Entertainment Tax comes to Rs. 9.29 crores.

ఉ.11.40

ఐమాక్స్‌కి ఐదు సంవత్సరాలకు రు.7.08 కోట్లు వస్తుంది. This is the revenue not coming because of exemption of entertainment tax. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ గురించి అడిగారు. He knows very well what Buddha Poornima Project is. వారు చెప్పడం జరిగింది. ఇట్ వజ్ పార్క్డ్ ఇన్ 1981. There in the year 2000 Buddha Poornima Authority was transferred to the Tourism Department and it had authority over Buddha Poornima Project till 12.12.2000. Between 25th October, 2000 and 12 th December, 2000 the Buddha Poornima Authority was under the Tourism Department when these permissions were given. It has, now, been given back to HUDA. అంటే రిజిస్ట్రేషన్ నుండితెచ్చిన రేటు కంటే హయ్యెస్టు రేటుకు ఇవ్వడం జరిగింది.

That is what happened. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుండి వచ్చిన రేట్లలో హయ్యెస్టు రేటు ఇవ్వడం జరిగింది. To cancel the entertainment tax. అంటే లీగల్ ఒపీనియన్‌కు పంపించాము. We are waiting for legal opinion. He demanded for legal action. That is his demand. నగేష్ టిఆర్ఎస్ నుండి మాట్లాడుతూ చిల్డ్రన్ అండ్ రిసెర్చ్ అని అన్నారు. In a way, he is correct.The objectives of Hi Max are scientific and educative films screening. It is to the extent of screening scientific and educative films. దానిలో మనకు చూపించిన ఫిల్మ్స్ ఇంతవరకు He is saying Spiderman, Everest and Blue Planet. They are all children films. ఒవైసీగారు కమిటీ ఫార్మ్ చేయమన్నారు. Any other lands given by Government to any other multiplex అన్నారు. All in all there have been other requests also. Wherever Government has given to e City and it is another multiplex that is coming in S.P. Road in Secunderabad. ఇ సిటీకి, ఐ మాక్స్‌కి ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఎగ్జమ్షన్ ఇవ్వడం జరిగింది. There are others, GS builders, e City Entertainment Constructions, KMS Properties Constructions Ltd., and Raghavendra Films Constructions. The Government has, only, given entertainment tax exemption to two Hi Max theatres. He wanted House Committee. తరువాత మార్కెట్ వాల్యూ డిస్కషన్‌కి వచ్చింది. నర్సింహయ్యగారు మాట్లాడుతూ In open publication this is published in Economic Times of India in all the States. 15 people responded to this advertisement. ఆ లిస్టు చెప్పమంటే చెబుతాను. అందులో Three got short-listed. దానిలో ఒక కోర్ కమిటీ వేసి చూస్తే రెండు సరిపోయినట్టుగా వచ్చింది. It was awarded to Prasad Labs because వారు షేరింగ్‌లో ఓవరాల్‌గా 15 శాతం రెవిన్యూలో చేస్తామన్నారు. Whereas e City only 6.81% sharing. Revenue sharing was more by Prasad. This award is given to Prasad Labs. Why entertainment tax? అంటే టూరిజమ్‌లో 1998లో అప్పటి ప్రభుత్వంలో ఉన్న టూరిజమ్ పాలసీ ప్రకారం ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఎగ్జమ్షన్ ఇవ్వడం జరిగింది. వెంకట రెడ్డిగారు రెవ్యూ చేయించమంటున్నారు. కొంత మంది లీగల్ కమిటీ అంటున్నారు. కొంతమంది హౌస్ కమిటీ అంటున్నారు. These are all questions that have come up and I have answered every Member. I do not know what they would like to know further.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పడం జరిగింది. అడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తే పదిహేను మంది ఇందులో పార్టిసిపేట్ చేయడం జరిగింది. దానిలో ముగ్గురిని షార్ట్ లిస్ట్ చేయడం జరిగిందని అన్నారు. వారిలో ఇద్దరిని ఫైనల్ చేయడం జరిగింది. ప్రసాద్ ప్రొడక్షన్స్ లిమిటెడ్, ఇ-సిటి ఎంటర్‌టెయిన్‌మెంట్ లిమిటెడ్ వారిలో ఎవరికి ఇవ్వాలి. దానికి సంబంధించి అప్పటి ముఖ్యమంత్రిగారు చంద్రబాబు నాయుడుగారు ప్రసాద్‌గారికి బంధువుని వారికి ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

(అంతరాయం)

వినండి. ఆయన మాట్లాడిన దానికి జవాబు ఇస్తాను. దానికి సంబంధించిన క్వశ్చన్. బంధువు అవునా, కాదా? చెప్పమనండి. చంద్రబాబుగారిని పిలవండి, ఆయన చెబుతారు.

SRI N. JANARDHAN REDDY: Sir, I am on a Point of Order.

మిస్టర్ స్పీకర్ః ఏ సభ్యుడి పైనా అయినా ఆరోపణ చేయాలంటే మీరు ప్రియర్ నోటీసు ఇవ్వాలి. అటు వైపు నాగం జనార్ధన్ రెడ్డిగారికి కూడా చెబుతున్నాను. ఎవరిపైన అయినా ఆరోపణ చేయాలంటే ముందుగా నోటీసు ఇవ్వాలి. మీరు వారిని , వారు మీ పై ఆరోపణ చేశారు. మీరు ఇద్దరూ నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేశారు. Any allegation without giving proper notice and which are not in the right form will be expunged from the records.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే అడ్వర్టయిజ్‌మెంట్‌లో మోసం జరిగిందని తెలుపుతున్నాను. ఎందుకంటే ఐ మాక్స్ దియేటర్ కోసం జిఓ నెం .194, తేది 19 అక్టోబర్, 2000 విడుదల చేయడం జరిగింది. దానిలో entertainment tax relief shall be given initially for five years for Hi Max theatres only.
ఇది పేపర్‌లో అడ్వర్టయిజ్‌మెంట్‌లో కూడా ఉంది. మరల మల్టిప్లెక్స్ థియేటర్స్‌కు ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఫ్రీ ఎలా ఇచ్చారు? ఇది మోసం కాదా? ఇది దగా కాదా? దోపిడి కాదా? ఇసిటి వారు 15 శాతం కాకుండా 20 శాతం ఇస్తామన్నారు. వారు కోర్టుకు వెళ్లకుండా ఉండాలని వారికి ఎస్‌పి రోడ్డు మీద మల్టిప్లెక్స్ ఇచ్చి ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఫ్రీ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు హుడా క్రింద ఉందని చెప్పారు. హైదరాబాదు సిటీలో పర్మిషన్ ఇవ్వాలంటే మున్సిపల్ వారు కాని హుడా వారు కాని పర్మిషన్ ఇవ్వాలి. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టును టూరిజమ్ వారు ఎందుకు తీసుకోవలసి వచ్చింది? టూరిజమ్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకొని ఐమాక్స్ థియేటర్ ఫార్మాలిటీస్ అయిపోయిన తరువాత మరల హుడా వారికి అప్పచెప్పాలని మంత్రిగారు చెబుతున్నారు. ఇదేమిటి? అధ్యక్షా. అందేరేమే చౌపట్ రాజా. ఇంత అన్యాయం జరుగుతుందా? బుద్ద పూర్ణిమ ప్రాజెక్ట్ అనేది ఎక్కడైనా ఒక ప్రాజెక్ట్ కడితే అది ప్రాజెక్ట్ అంటారా? అధారిటీగా అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1981లో వచ్చింది.
ఉ.11.50

అధ్యక్షా, బుద్ధపూర్ణిమ అనేది ఎక్కడైనా ప్రాజెక్టులు వుంటే ప్రాజెక్టులు అంటారు. ఇది మీ అథారిటీ కాదు. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 1981లో వచ్చిన ఈ ప్రాజెక్టును బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు అంటారు. ఇప్పుడు అక్కడ ఏ ప్రాజెక్టులు వచ్చాయి? దీని గురించి మాట్లాడడం బాగుండదు కాబట్టి తరువాత మాట్లాడుదాము.

MR.SPEAKER: What is your demand?

శ్రీ పి. జనార్ధన రెడ్డి : ఈటింగ్ స్ట్రీట్‌ను ప్రభాకర్ రెడ్డి గారు రాజ్యసభ మెంబరుగా వున్నప్పుడు అతనికి ఇచ్చారు. రాక్ గార్డెన్ అని వారికి కావలసిన టి.డి.పి. కాండిడేట్స్‌కి ఇచ్చారు. తరువాత ఆ బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టును హుడాకు పంపిచడం జరిగింది. అక్కడ మిగిలింది బుద్ధుడి విగ్రహం మాత్రమే. మునిసిపల్ వాళ్లు ఎందుకు పర్మిషన్ ఇచ్చారు? అది కూడా ఇప్పుడు పోలీసు కమీషనర్ ఎందుకు పర్మిషన్ ఇవ్వాలి. అది కూడా టూరిజం డిపార్టుమెంటు వారు ఇచ్చేస్తే అయిపోతుంది. ఫైర్ సర్వీస్ ఎందుకు పర్మిషన్ ఇవ్వాలి?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అప్పుడు వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రోజులలో వున్న పోలీసు కమీషనర్ పర్మిషన్ ఇవ్వకపోతే కృష్ణారావు, పోలీసు కమీషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. మినిష్టరు గారు ప్రారంభించిన తరువాత ఫైర్ సర్వీస్ డైరెక్టరును, పోలీసు కమీషనర్‌ను మిగతా డిపార్టుమెంట్‌లను బెదిరించడం జరిగింది. మీరు పర్మిషన్ ఇవ్వకపోతే మిమ్ములను సస్పెండ్ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ఏప్రియల్, 2004లో పర్మిషన్ తీసుకువచ్చారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, నేను గుడిసెలు వేయించానని చెప్పడం జరిగింది. 1999 ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు గారు నా నియోజక వర్గములో ప్రత్యేకంగా తిరిగి నన్ను ల్యాండ్ గ్రాబర్ అని, రౌడీ షీడర్ అని ప్రజలను మోసం చేసి ఓట్లు తీసుకోవడం జరిగింది. వారు ముఖ్యమంత్రి అయ్యారు. మరలా 2004 సంవత్సరంలో నా నియోజక వర్గములోని ప్రతి జాగాలో తిరిగి నన్ను ల్యాండ్ గ్రాబర్

అన్నా, రౌడీ షీటర్ అన్నా ప్రజలు బుద్ధి చెప్పడు జరిగింది. విజయరామారావు గారు ఓడిపోతే నేను ఓడిపోతా, విజయ రామారావు గారు గెలిస్తే నేను గెలిస్తామన్నారు. ఈ రోజున మేము లక్షలాది మంది పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, వారిని ఆదుకోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు వారి దళారులను పెట్టుకొని వేలాది ఎకరాలను కబ్జా చేయడం జరిగింది. వాటిని ఈ రోజున అమ్మడం జరిగింది. చంద్రబాబు నాయుడు ల్యాండ్ గ్రాబర్ అని మీకు విన్నవిస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం జనార్ధన రెడ్డి గారూ, please take your seat. We are in question hour. మీ డిమాండ్ ఏదైనా వుంటే చెప్పండి.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

మినిష్టరు గారి దగ్గర వున్న సమాచారం మీకు అందజేశారు. ఫర్‌దర్‌గా ఏమైనా వుంటే చెప్పండి. What is your demand?

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు నన్ను ల్యాండ్ గ్రాబర్ అని అనడం జరిగింది. నేను మనవి చేసేదేమిటంటే 10 సంవత్సరాలు వారి గవర్నమెంటు వుంది. నేను సి.యల్.పి. లీడరుగా వున్నప్పుడు ఏమి చేశారో నాకు తెలియదు కాని నేను ఈ రోజున ఛాలెంజ్ చేస్తున్నాను. నన్ను ల్యాండ్ గ్రాబర్ అని ప్రూవ్ చేస్తే నేను నా పదవికి రాజీనామా పెడతాను. చంద్రబాబు నాయుడు గారు హుడా రోడ్డును కబ్జా చేశారు, దానిని నేను ప్రూవ్ చేస్తాను. ఆయన కూడా రాజీనామా పెట్టాలి. ప్రసాద్ ల్యాబ్స్‌లో ఎన్‌క్రోచ్‌మెంట్ చేశారు, నేను అది కూడా ప్రూవ్ చేస్తాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

జన్మభూమిలో వాళ్ల బావ అప్పారావు గారు హైదరాబాదులో కబ్జా చేశారు. వాళ్లను ప్రూవ్ చెయ్యమని చెప్పండి, నేను రాజీనామా చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : మీ డిమాండ్ ఏదైనా వుంటే చెప్పండి. ఇప్పుడు షార్ట్ నోటీసు క్వొశ్చన్ అవర్‌లో వున్నాము. మినిష్టరు గారు వారి దగ్గర వున్న సమాచారం చెప్పారు. ఫర్‌దర్‌గా మీ డిమాండ్ ఏమైనా వుంటే చెప్పండి. tell me, what is your demand.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : మంత్రిగారి జవాబులో ఏమైనా అవకతవకలు వుంటే క్యాన్సిల్ చేసేదానికి ప్రభుత్వానికి అధికారం వుంది. ఐమాక్స్ థియేటర్‌ను టూరిజం వాళ్లు హేండోవర్ చేసుకొని వెంటనే ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను వసూలు చెయ్యాలి, దీని మీద గవర్నమెంట్ రికవరీ చెయ్యాలి, హౌస్ కమిటీ వెయ్యాలని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

డా.యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మా మీద బురద చల్లుతున్నందుకు మాకు బాధగా వుంది.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

మేము మంచి మాటలు చెబుతామంటే మాకు అవకాశం రావడం లేదు. గవర్నర్ గారి బంగ్లా ఎదురుగా మదారసా మక్తా వుంది. దానిని ఎవరి ఆధ్వర్యంలో ఈనాడు ఆక్యుపై చేశారు. హైదరాబాద్ పట్టణంలో గుడిసెలు వేసుకొని, ల్యాండ్‌ను ఆక్యుపై చేసుకున్న

వారెవరో తెలియని వారు లేరు. గతంలో ఒకసారి ఇదే హౌస్‌లో భాస్కర ప్యాలెస్ గురించి చర్చకు అని చెప్పి ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు. బ్లాక్ మెయిల్ చేసి పైసలు సంపాదించేటటువంటి నాయకులకు ఇది సిగ్గుచేటని మనవి చేస్తున్నాను. ఈ రోజు మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఐమాక్స్ థియేటర్‌ను కూలగొట్టండి. వాళ్లు ఆక్యుపై చేసి గుడిసెలు వేశారు. మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఈనాడు మనం టూరిజం డైవలప్‌మెంట్‌లో ఐమాక్స్ థియేటర్‌ను ఎక్కడా చూడలేదు. బయటి దేశాలకు వెళితే గాని చూడలేని పరిస్థితి వుంది. అటువంటి ఐమాక్స్ థియేటర్ ఈ హైదరాబాద్ పట్టణానికి రావడం మనందరికీ సంతోషం. ఆ విషయం మీకు తెలియంది కాదు. మొత్తం మురికి నీళ్లతో నిండి వున్న ప్రదేశం అది. దానిని 11 వేల రూపాయలకు ఆనాడు హైయస్ట్‌గా తీసుకొని ఇచ్చిన దానికి ఈనాడు తప్పు పెట్టడం జరిగింది. ఈ రాష్ట్రం యొక్క డెవలప్‌మెంట్ ఏదీ మీకు అవసరం లేదు. గత రెండు నెలల్లో మీరు ఏమి చేశారు? నీరు-మీరు మీద హౌస్ కమిటీ అన్నారు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం పైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నారు. ఏలేరు స్కాం పైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నారు. ఆప్కాబ్ పైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అన్నారు. సూసైడ్ డెత్స్ పైన జ్యుడీషియల్ ఎంక్వయిరీ అన్నారు. వీకర్ సెక్షన్స్ పైన సీనియర్ ఐఏయస్ ఆఫీసర్ అన్నారు. diversion of funds in civil supplies department మీద సీనియర్ ఐఏయస్ ఆఫీసర్ అన్నారు. ఇంకొక వింతైన విషయమేమిటంటే ఎలాట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్స్ సిటీ సరౌండింగ్స్ అయితే క్యాబినెట్ సబ్ కమిటీ. ఇక్కడ మతలబు ఏముంది అధ్యక్షా. ఏమిటిదంతా? ఈ ప్రభుత్వం కేవలం ఎంక్వయిరీలకే సమయం వెచ్చిస్తున్నారు. ప్రజా సమస్యలు ఏవీ పట్టించుకోవడం లేదు. జనార్ధన రెడ్డి గారూ, ఒకటి చెబుతున్నాను. గతంలో ఎన్నికలప్పుడు ఒక్క నెల ఆగండి, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని మీరు చెప్పారు. అటువంటి పరిస్థితులలో ఈనాడు .....

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

జనార్ధన రెడ్డి గారి గురించి నేను ఒక్కటే మాట్లాడుతున్నాను. 1999 ఎన్నికలలో ఈయన గెలిచారా? గెలవలేదు.

MR. SPEAKER : One minute. Let us stop personal allegations. పర్సనల్ ఎలిగేషన్స్ చెయ్యాలంటే నోటీసు ఇచ్చి చెయ్యాలి. You have to stop here.

డా. యన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, వారు చెప్పింది ఏమిటి?

మిస్టర్ స్పీకర్ : అవునండీ వారు చెప్పింది, మీరు చెప్పింది Let us stop personal allegations. ఈ ప్రశ్న పైన మీ డిమాండ్ ఏమిటో చెప్పండి.

మ.12.00

అధ్యక్షా, ఈ హైదరాబాద్ పట్టణంలో గుడిసెలు వేసి , ల్యాండ్ ఆక్యుపై చేసిన పెద్ద పెద్ద నాయకులు ఎవరో ఎంక్వయిరీ చేయించండి. ఐమాక్స్ థియేటర్‌కి సంబంధించి ఈనాడు ప్రస్న వచ్చింది. మొత్తం అన్నింటిని ఎంక్వయిరీ చేయించండి. వాళ్ల బండారం బయటపడుతుంది.

MR. SPEAKER: This is short notice question. We have to stop all deviations now. We are getting back to the question.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, అసలు విషయం పక్కదారి పడుతుంది. ప్రశ్న ఒక చోట నుండి మొదలై అనేక రకాలుగా అది వెళ్తుంది. మిత్రులు ఎన్. జనార్ధనరెడ్డి గారు, పి. జనార్ధన రెడ్డి గారిపై గుడిసెలు వేయించారని ఒక ఆరోపణ చేశారు. నేను అనేది

ఏమిటంటే, పి. జనార్ధన రెడ్డి గారిపై ఆరోపణ ఉంది కాబట్టి మా ఇష్టం వచ్చినట్లుగా మేము భూములన్నింటినీ తీసుకుంటాం మాకు ఏ నిబంధన లేదనా? లేక రెండింటి మీద విచారణ కావాలనా?

( అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి ఎన్. జనార్ధన రెడ్డి గారికి కొంచం కోపం ఎక్కువగా వస్తుంది. వారు మాట్లాడుతున్నంత సేపు మేము సైలెంట్‌గా కూర్చొని విన్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యుడైన శ్రీ ఇ.దయాకర్ రావుచే అంతరాయం)

MR. SPEAKER: What is this? Please take your seat. మినిస్టర్ గారిని చెప్పనివ్వండి.

శ్రీ కె.రోశయ: అధ్యక్షా, తమరు ఒకటి ఆలోచించాలి. ఎన్. జనార్ధన రెడ్డి గారు, ఇప్పటి వరకు వేసిన ఎంక్వయిరీస్ గురించి చదవి చెప్పారు. ఈ సందర్భంలో వారిని ఒకసారి రీకాల్ చేసుకోమనండి. ఒక సారి పాత రికార్డ్స్ చూసుకోమని గుర్తుచేస్తున్నాను. ఇందాక " వేసుకెళ్లు" అనే మాట అటువైపు నుండి వచ్చింది. ప్రతి సందర్భంలో కూడా తొడ గొట్టి, మీసం మెలేసి ఎంక్వయిరీ వెయ్, ఎంక్వయిరీ వెయ్ అంటే, అబ్బెబ్బే మేము విచారణ చేయలేము, మాకు చేత కాదని చెప్పమంటారా! నేనేమంటున్నానంటే ఏదైనా విషయం వచ్చినప్పుడు దానికి తగినటువంటి వివరణ వారు ఇవ్వడానికి, వీలుంటే వారు ఇవ్వడం కాని, గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులుంటే, వారు కొంత క్లారిఫై చేయడానికి వీలు ఉండేది. ఆ విధంగా ఆలోచించాలి తప్ప, ప్రతిసారి వెయ్ విచారణ, వేస్కో విచారణ అంటారు, బయటకి వెళ్లినతరువాత మా పైన విచారణ చేస్తున్నారు, ప్రభుత్వానికి ఇదే పని అంటారు. 1,2,3,4,5 అలా జాబాతా చదివి చెబితే ఏమి ప్రయోజనం? ఈ ప్రశ్నకు మంత్రి గారి దగ్గర ఉన్న సమాధానం విని, సమగ్రమైన సమాధానం రాలేదు, మాకు సమాధానం కావాలని మంత్రిగారిని అడగాలి. అంతేకాని, విషయాన్ని పక్కదారి పట్టించి పరస్పర ఆరోపణలు వద్దని మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: Janardhan Reddy garu, take your seat. Any member not called is not entitled to speak. We are on short notice question. I have to get back to the question. ఈ షార్ట్ నోటీస్ క్వశ్చన్ పై మీ డిమాండ్స్ ఉంటే చెప్పండి. After this, I am closing this issue.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మేము అనసరంగా ల్యాండ్స్ అలాట్ చేసి ఉంటే గవర్నమెంట్‌ని హ్యాండోవర్ చేసుకోమనండి. అన్నింటికీ ఎంక్వయిరీలు వేస్తామంటున్నారు కాని, సంఘీ స్పిన్నింగ్ ఇండస్ట్రీస్‌లోని మూడు వేల బాల కార్మికుల విషయం గురించి ప్రాదేయపడినా మా రోధన అరణ్యరోధనగా మిగిలిపోయింది కాని విచారణ వేయలేదు. మీకొక న్యాయం, మాకొక న్యాయమా! మేము అనవసరంగా ల్యాండ్ అలాట్‌మెంట్ చేసి ఉంటే మొత్తం ప్రభుత్వాన్ని తీసుకోమనండి.

MR. SPEAKER: Minister Garu, the question before you is that some of the members demanded some type of enquiries. What is the reaction from the Government?

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు పి. జనార్ధన రెడ్డి గారు రెండవ సారి మాట్లాడుతూ Entertainment Tax was given only to I-max అన్నారు. మల్టీ ప్లెక్స్ తరువాత వచ్చాయి నా దగ్గర మొత్తం ఇన్‌ఫర్మేషన్ ఉంది. తరువాత, cancel the Entertainment Tax అని చెప్పారు. మన నిబంధనల ప్రకారం, పాలసీ ప్రకారం ఎగ్జెంప్షన్ ఇచ్చాము కాబట్టి దాని గురించి లీగల్ ఒపీనియల్ తెప్పించుకోవాలి. దాని మీద ఆన్సర్ చెయ్యలేను. అదే విధంగా నెక్లెస్ రోడ్, అథర్ ప్రాజెక్ట్స్ అన్నారు. Other

projects are e City and Rock Garden, other than I-max over there. Three are under Tourism. Regarding
e City, the project cost is Rs.4.6 crores. Commercial operations on this have started in May,2004. Hyderabad Entertainment and Amusement Developers Private Limited--వీరు రాక్ గార్డెన్ నక్లెస్ రోడ్డు వద్ద పెడతామంటే ..project cost is Rs.12.50 crores. The work has been stayed by High Court because of a public interest litigation. But I am also told that the writ petition was dismissed last week. e City గురించి చెప్పాలంటే e City Entertainment Private Limited by ZTV. This is a family entertainment with multiplex near Yatri Nivas premises and this project cost is Rs.27 crores. Here 70% of the work has already been done. తరువాత టూరిజం డిపార్ట్‌మెంట్ టేక్ బ్యాక్ అన్నారు. That needs to be examined. ప్రసాద్ ల్యాబ్స్, ఎన్.టి.ఆర్ భవన్ ల్యాండ్ ఎక్స్‌ఛేంజ్ గురించి చెప్పారు. వారికి ఇన్‌ఫర్మేషన్ కావాలంటే, నేను తెప్పిస్తాను. వారికి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడానికి నేను రెడీగా ఉన్నాను.

(అంతరాయం)

MR. SPEAKER: Government has expressed their view. వారు చెప్పవలసింది చెప్పారు. Do your want to add anything more?

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారిని నేను అడిగేది విని తరువాత చెప్పమనండి. అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చినప్పుడు 15 మంది పాల్గొన్నారు. మూడింటికి షార్ట్‌లిస్ట్ చేశామని చెప్పారు. ప్రసాద్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.సి.టి ఎంటర్‌టెయిన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ రెండు షార్ట్‌లిస్ట్ అయ్యాయి.

మ.12.10

షార్ట్ లిస్ట్ అయితే ఈ రెండూ కూడా ఏం చేశారంటే, – ఇది నేను చెప్పడం లేదు, జి.వొలో వారే ఇచ్చారు. అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చినప్పుడు, పేపర్‌లో ఇచ్చారు. 5 సంవత్సరాల పాటు ఎంటర్‌టెయిన్‌మెంట్ ట్యాక్స్‌కు హాలిడే ఇస్తామన్నారు. వారు ఈ విధంగా అప్లయ్ చేశారు. తరువాత ఈ–సిటీ వారికి ఎస్.పి రోడ్‌లో ఇచ్చారు. వారికి ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ ఫ్రీ. వారికి ఇచ్చారని, వీరికి ఇచ్చారు. ఇంత జరుగుతుంటే మంత్రిగారు లైట్‌గా చెబితే ఎట్లా? ఒక్కరి కోసం ఈ విధంగా చేశారు. ప్రసాద్ ల్యాబ్‌కు బినామీగా పార్ట్‌నర్‌షిప్ ఉంది. ఇందులో చంద్రబాబు నాయుడుగారికి ఉంది . కనుక నేను మనవి చేసేది, అధ్యక్షా అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు, దాని మీద నిలబడే బాధ్యత లేదు. .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER; Minister for Tourism any thing more?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. దామోదర రెడ్డి(తుంగతుర్తి)ః జనార్ధన రెడ్డిగారిని పూర్తి చెయ్యనివ్వండి. వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డిగారు ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ పి. జనార్ధన రెడ్డిః నేను మనవి చేసేది, బేసిక్‌గా తప్పు జరిగింది. నేను అనేది ఇద్దరిని సంతృప్తి చేశారు. ఎవరి డబ్బు? ప్రజలది. ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ ద్వారా వచ్చిన డబ్బుతో సంతృప్తి చేశారు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయం దెబ్బతిన్నది. ప్రసాద్ ల్యాబ్‌కు ఎందుకు ఇచ్చారు? మల్టీప్లెక్స్ కాంప్లెక్స్‌కు ఎందుకు మాఫీ చేశారు? రికవరీ చెయ్యండి. ఎంక్వయిరీ వెయ్యండి. హౌస్

కమిటీ వెయ్యండని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్‌ను టేకోవర్ చేసుకోమనండి. మంత్రిగారి జవాబులో ఉంది. మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ థియేటర్స్‌కు వసూలు చెయ్యలేదన్నారు. దానిని రికవరీ చెయ్యండి. ఒక వైపున రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలు చస్తున్నారు. ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. ఇట్లా చేస్తే ఎవరు బాధ్యులు? కనుక హౌస్ కమిటీ వెయ్యండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అధ్యక్షా, అడ్వర్టయిజ్‌మెంట్స్‌లో కేవలం ఐమ్యాక్స్‌కు మాత్రమే ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ లేదని చెప్పారు. మంత్రిగారు చెబుతూ సినిమా థియేటర్స్ కాంప్లెక్స్‌కు ట్యాక్స్ రద్దు చెయ్యడం టూరిజం డిపార్ట్‌మెంట్ పాలసీ విధానం అని అన్నారు. హైదరాబాదులోని అన్ని సినిమా థియేటర్స్‌కు దీనిని వర్తింపచేస్తారా? ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ కేవలం ఐమ్యాక్స్‌కు మాత్రమే. మిగతా కాంప్లెక్స్‌కు కాదు. ఇల్లీగల్‌గా మిగతా వాటికి ఎట్లా ఇచ్చారు? దయచేసి ఇచ్చిన రాయితీని వసూలు చెయ్యాలి. దాంతో పాటు బాధ్యులయిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. మంత్రిగారు చెప్పినట్లుగా జులై, 23, 2003లో అప్పటి ముఖ్యమంత్రిగారు ఈ కాంప్లెక్స్‌కు ఇనాగ్యురేట్ చేశారు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

పోలీస్ కమీషనర్ అనుమతి, అగ్నిమాపక సంఘం అనుమతి 2004 మార్చిలో వచ్చింది. ముందు పర్మిషన్ లేదు. అనుమతి లేని సినిమా థియేటర్స్ కాంప్లెక్స్‌లను ప్రారంభించడం ద్వారా, దానిని అమలులోకి తీసుకురావడం ద్వారా ఏదయినా ప్రమాదం సంభవిస్తే, దానికి బాధ్యులెవరు? అప్పటి ముఖ్యమంత్రి. మీరు అటువంటి బాధ్యతను విస్మరించి, చట్టానికి విరుద్ధంగా ప్రారంభించిన వ్యక్తిని చట్ట పరంగా ఎందుకు ప్రాసిక్యూట్ చెయ్యరు? మీరు చెప్పిన ప్రకారం కాంప్లెక్స్‌కు 10, 832 చదరపు అడుగుల స్థలం కేటాయించారు. ఈ స్థలం ఒకే సారి ఇచ్చారా? ఫేజ్డ్ మేనర్‌లో ఎలాట్ చేశారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం, 8 వేల గజాలు మాత్రమే ముందు ఇచ్చారు. ప్రారంభం చెయ్యబడిన తరువాత, అగ్ని మాపక శాఖ వారు పర్మిషన్ ఇవ్వడం సాధ్యం కాదని అన్న తరువాత, ఇప్పించడానికి గాను అదనంగా 2 వేల చదరపు అడుగులు మళ్లీ ఇచ్చారు. ప్రభుత్వ ఆలోచనా విధానం ఏ విధంగా కొనసాగిందో ఆలోచించాలి. కేవలం ఆ నాటి ముఖ్యమంత్రిగారి అస్మదీయులకు, బంధు వర్గానికి లాభం చేకూర్చాలనే ఆలోచనతో, పూర్తిగా నిబంధనలకు నీళ్లు వదిలారు. హుడా వారు అంతర్జాతీయ స్థాయిలో షాపింగ్ ఆర్కేడ్‌కు పర్మిషన్ ఇవ్వడానికి కోరితే, అందుకు 1993-94 లో నిరాకరించారు. నర్సింహయ్యగారు మనవి చేశారు. ఆ రోడ్డు నుంచి పోవాలంటే వెహికిల్స్ పోలేవు. పార్కింగ్ ప్లేస్ ఉందని అంటున్నారు. పార్కింగ్ ప్లేస్‌లో కాకుండా రోడ్డు మీదనే పార్క్ చేస్తారా? ఆటోలు, ట్యాక్సీలు రోడ్డు మీద ఎట్లా పార్కింగ్ చేస్తాయి? ఇన్ని అవకతవకలు జరిగాయి. వీటిని వెలుగులోకి తేవాలి. చట్టపరంగా బాధ్యులయిన వారి మీద హౌస్ కమిటీ వెయ్యాలి. హౌస్ కమిటీ ఒక్కటే ఇందుకు పరిష్కారం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉన్నారు. ఒక గంట నుంచీ ఈ ప్రశ్న మీద డిబేట్ చేస్తున్నాము. దీనికి సంబంధించినంత వరకు గౌరవ మంత్రిగారు కూడా చెప్పారు. ఒక్కసారి ఆలోచించాలి. అక్కడ ఒక మంచి టూరిజం పాలసీ క్రింద గత ప్రభుత్వం రాష్ట్రంలో అదొక కోర్ ఏరియాగా ఐడింటిఫై చేసింది. కోర్ ఏరియాగా ఈ ప్రభుత్వ బడ్జెట్ స్పీచ్‌లో కూడా ఐడింటిఫై చేశారు. అయా రాష్ట్రాలలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు టూరిజంను ఇంపార్టెంట్ ఏరియా క్రింద ఐడింటిఫై చేశారు. మేము కూడా అదే పద్ధతిలో భావించాము. ఐమ్యాక్స్ రావాలని అడ్వర్టయిజ్ చేసి ఇచ్చాము. రీసెంట్‌గా కూడా ఐమ్యాక్స్ కార్పొరేషన్ నుంచి ఒక ఎనౌన్స్‌మెంట్ వచ్చింది. ఎంటైర్ వరల్డ్‌లో హైదరాబాద్ ఈజ్ ది బెస్ట్ అని వారు కూడా సర్టిఫై చేశారు. అనుకున్న డబ్బు కంటే ఎక్కువ పెట్టారు. ఇంపార్టెంట్ సెంటర్ మనకు వచ్చింది. మంత్రిగారిని అడుగుతున్నాను. ఐమ్యాక్స్‌కే కాదు, మల్టీ కాంప్లెక్స్‌లకు కూడా మెట్రోపాలిటన్ సిటీఈ విధంగా ఎక్కడయినా కండిషన్స్ పెట్టారా? లేదా? ఇన్వెస్టిమెంట్స్, రావలసిన

లేటెస్ట్ టెక్నాలజీని ఇన్వైట్ చెయ్యాలి. మనం పాలసీ మేకర్సము. లావాదేవీలలో తప్పు ఉంటే ఎంక్వయిరీ వెయ్యండి. గవర్నమెంట్ మీ చేతిలో ఉంది. అభ్యంతరం పెట్టము. Sir, every time this kind of debate that is going on in this in this House is misleading. రేపయినా మీరు కొన్ని డెసిషన్స్ తీసుకుంటారు. ప్రభుత్వం అన్న తరువాత కొన్ని డెసిషన్స్ తీసుకోవలసి వస్తుంది. ఆ విధంగా కొన్ని డెసిషన్స్ ఆ నాడు గల ప్రభుత్వం తీసుకుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ప్రభుత్వం ఉంది. అనేక నిర్ణయాలు తీసుకున్నాము. నిజంగా పొరపాటు ఉంటే సరిచెయ్యండి. పొరపాటు ఉంటే తప్పకుండా బాధ్యుల మీద యాక్షన్ తీసుకోండి. వద్దనము. కానీ అనవసరంగా పొలిటికలైజ్ చేసి రాంగ్ ఇంప్రెషన్, బురద జల్లుతాము, కడుక్కోండి అనేలా ఈ పద్ధతిలో అనడం బాగా లేదు. అందుకే నేను ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్‌లోకి పోను. చాలా అన్‌పార్లమెంటరీ టాక్స్ జరిగాయి. అనవసర విషయాలు, పర్సనల్ ఎలిగేషన్స్ చాలా వచ్చాయి. Let us go back to the real issue. ఐ మ్యాక్స్ మనకు వచ్చింది. దానిలో పొరపాటు చేసి ఉంటే మీ చేతిలో గవర్నమెంట్ ఉంది. ఎట్లా చేస్తారో చెయ్యండి. బాధ్యులను శిక్షించండి. But this kind of debate మాత్రం నిజంగా చాలా బాధాకరమైనది.. As a former Minister of the House and also as a citizen of the State, I am feeling ashamed as to what is going on in this House.

**మ.12.20**

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు కోర్ ఏరియా డెవలప్ చేయాలి, టూరిజం డెవలప్‌మెంట్ కావాలి అని చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ డెవలప్ చేయడానికి మాకు అభ్యంతరం అని చెప్పలేదు. నేను మనవి చేసేది వీరు టూరిజం పేరు మీద వీరికి ఇస్తున్నారు. I - Max Theatre ఎవరిది? ప్రసాద్ ల్యాబ్ వారిది. ప్రసాద్ ల్యాబ్ వారు ఎవరు? చంద్రబాబు నాయుడు గారి బంధువులు. అదే విధంగా ఈ డిస్‌ప్యూట్ ఉంది. అది ఎవరిది? మాజీ రాజ్యసభ మెంబరు ప్రభాకర రెడ్డి గారిది. వారికి కావలసిన వారికి ఆస్థులు ధారాదత్తం చేస్తున్నారు. కాబట్టి దీని మీద హౌస్ కమిటీ వేయండి.

(అంతరాయం)

ఇందులో రష్యా, చైనా దేశాలలో అయితే ఇన్ని తప్పులు చేసినందుకు నడిబజారులో ఉరి తీసేవారు.

(అంతరాయం)

డా. జె. గీతారెడ్డి:- వారు అడిగిన ప్రశ్నలకు నాకు ఇంకా ఇన్ఫర్మేషన్ కావాలి. I have to get more information. I need some more time. I will try to get the information before the session is over.

MR. SPEAKER : I have an announcement to make.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మీ అనౌన్స్‌మెంట్ అయిపోయిన తరువాత Point of submission ఇవ్వాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు. Minister has replied.

(అంతరాయం)

మీరంతా కూర్చోండి. ఇప్పుడు మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. వారికి ఇంకా సమాచారం కావాలి అన్నారు. వారు ఫర్దర్‌గా ఇంకా ఇన్ఫర్మేషన్ తెచ్చుకున్న తరువాత they will take a decission. Let us leave it.

(అంతరాయం)

Now, Tea-Break for 10 Minutes.

**(The House then adjourned for Tea-Break at 12-24 PM for ten minutes)**

( టీ విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.48 నిముషములకు ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము(సభా సంఘం నియామకం)

శ్రీ ఆర్. దామోదర రెడ్డి: స్పీకర్ సర్,

మిష్టర్ స్పీకర్: ఇస్యూ క్లోజ్ అయింది. ఒకసారి యిస్యూ క్లోజ్ అయినాక అదే యిస్యూ రిఓపెన్ కాదు. మీరు అడిగిన దానికి గవర్నమెంట్ క్లారిఫికేషన్ యిచ్చింది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి: మేము హౌస్ కమిటీ కావాలని డిమాండ్ చేశాము. మా అభిప్రాయం మీరు తెలుసుకోవాలి కదా.

మిష్టర్ స్పీకర్: మీరు హౌస్ కమిటీ డిమాండ్ చేశారు. గవర్నమెంట్ యింకా కొంత టైమ్ కావాలని కోరడం జరిగింది. ఆ యిస్యూ క్లోజ్ అయింది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని పిలిపించండి. మాకు సరియైన సమాధానం కావాలి.

శ్రీ డి. నరేంద్రకుమార్: మీనుండి ఏ ప్రశ్నకు సరిగా సమాధానం రావడం లేదు. అన్ని యిస్యూస్‌లో చర్చ కొనసాగించండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, ఇటువైపు సభ్యులు హౌస్ కమిటీ డిమాండ్ చేస్తున్నారు. మంత్రిగారు అన్ని విషయాలు స్పష్టంగా చెప్పారు. ఫర్దర్ యిన్‌ఫర్మేషన్ కోసం క్వశ్చన్స్ వేశారు. ' నా దగ్గర సమాచారం లేదు. హౌస్ అయ్యే లోపల సమాధానం యిస్తాము' అని మంత్రిగారు చెప్పారు. మీరు ఆదేశిస్తే ఏ రోజంటే ఆరోజు సమాధానం యివ్వడానికి గవర్నమెంట్ రెడీగా వుంది . వుయ్ ఆర్ రెడీ .
మ.12.50

(శ్రీ పి. జనార్దనరెడ్డి, శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి మరియు శ్రీ పి. శశిధర్ రెడ్డిల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : చెప్పారండీ మినిస్టర్‌గారూ. They want some more time. Please take your seats. This is not proper. మీరు కూర్చోండి. I am not allowing.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : మేము హౌజ్ కమిటీ అడిగాము. దాని గురించి మంత్రిగారు చెప్పలేదు. ప్రభుత్వం నుండి క్లారిటీ లేదు.

మిస్టర్ స్పీకర్ : అవునండీ. మీరు డిమాండ్ చేశారు. The Government has been very clear. They want some more time to come back with reply.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : మేము చెప్పాము అధ్యక్షా. We are ready to come with all the information. ఎప్పుడు అవసరమయితే అప్పుడు ఆ ఆలోచన చేయవచ్చు. ఇప్పుడు దీని గురించి సభను జరగనీయకుండా చేయడం మంచిది కాదు. సభ యొక్క తదుపరి కార్యక్రమం తీసుకోండి.

SPEAKER: Now, let us go to Demands.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : సార్, మేము చెప్పేది కూడా వినండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : గవర్నమెంట్ నుండి క్లారిటీ లేదు.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ చెప్పవలసింది గవర్నమెంట్ చెప్పింది. You have to take your seats. The Government has given its opinion. There is nothing more beyond that.

(శ్రీ పి.జనార్ధనరెడ్డి తదితరుల నుండి అంతరాయం )

మీరు డిమాండ్ చేశారు. మీరు ఎంత చెప్పాలో అంతా చెప్పారు, ఆ తరువాత గవర్నమెంట్ నుండి వారు రిప్లయ్ ఇచ్చారు. That is a final reply by the Government. There cannot be anything more than that. Please take your seats. వేరే రూపంలో కావాలంటే రండి. కాని Government has made its stand very clear. గవర్నమెంట్ చెప్పవలసింది గవర్నమెంట్ చెప్పింది. ఇంకా ఫర్దర్‌గా ఏముంటుంది? Please take your seats. The issue is closed. I am not permitting.

(అంతరాయం )

జనార్ధనరెడ్డిగారూ, ప్రభుత్వం వారు చెప్పారు. వారికి ఇంకా సమయం కావాలన్నారు. This is not proper.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి, శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి, శ్రీ పి. శశిధర్‌రెడ్డి తదితరుల నుండి అంతరాయం )

SPEAKER: Please take your seats. Now discussion on Demands.

శ్రీ పి. కేశవ్ : సార్, స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇస్తామన్నారు.....

SPEAKER: You can raise it tomorrow. Let us go into Demands now.

శ్రీ కళా వెంకట్రావు : సార్, ఉదయం అడ్జర్న్‌మెంట్‌మోషన్ కింద అడిగాము....

మిస్టర్ స్పీకర్ : కళా వెంకట్రావుగారూ, మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ రేయిజ్ చేశారు. I have dis-allowed it. మీరు నాకు నోటీసు ఇచ్చారు స్పెషల్ మెన్షన్ కొరకు. You wait till tomorrow. You raise it tomorrow.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి, శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి, శ్రీ పి. శశిధర్‌రెడ్డి తదితరుల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ పి. కేశవ్ : పొద్దున మీరు అక్కడి నుండి డైరక్షన్ ఇచ్చారు అధ్యక్షా !

SPEAKER: You raise it tomorrow.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి తదితరుల నుండి అంతరాయం )

శ్రీ పి. శశిధర్ రెడ్డి : సార్, ప్రభుత్వం నుండి క్లియర్‌గా సమాధానం రాలేదు. వేల కోట్ల రూపాయల కుంభకోణం ఇది.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ క్లియర్‌గా చెప్పింది. ....

శ్రీ పి. శశిధర్ రెడ్డి : చెప్పలేదు సార్ ...

మిస్టర్ స్పీకర్ : మీరు వినండి. You have to listen to me. What is this? మీరూ మాట్లాడి, నేనూ మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : ప్రభుత్వం నుండి సరైన సమాధానం రాలేదు. ...

SPEAKER: I am sorry. The issue is closed. When the Chair is speaking, you have to listen. మీరు ఏదయితే డిమాండ్ చేశారో, ఆ డిమాండ్స్‌ను గవర్నమెంట్ ముందు పెట్టారు. The Government has answered. మీరు హౌజ్ కమిటీ అన్నారు. మినిస్టర్‌గారు తన దగ్గర ప్రస్తుతం ఇన్‌ఫర్మేషన్ లేదు, తెప్పించుకుంటాను, తెచ్చుకున్నాక అప్పుడు నిర్ణయం చేస్తామన్నారు. Please take your seats.

(అంతరాయం కొనసాగింపు )

చెప్పారండీ ! Please take your seats.

శ్రీ పి.శశిధర్ రెడ్డి : ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : చెప్పారు కదండీ ! మినిస్టర్‌గారు తనకు సమయం కావాలన్నారు. So, the issue is closed. మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : పోలీసు లైసెన్సు లేదూ, ఫైర్ స్టేషన్ లైసెన్సు లేదు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి. మీరు డిమాండ్స్ పెట్టారు. అన్ని వైపుల నుండి కూడా డిమాండ్స్ వచ్చాయి. ఇప్పుడు మినిస్టర్‌గారు చెప్పారు కదా ! They wanted some more time.

డా.జె. గీతారెడ్డి : అధ్యక్షా, వారు అడిగిన వాటికి సమాధానం ఇందాకే చెప్పాను. If they still feel ....

(హౌజ్ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

వారంతా హౌజ్ కమిటీ కావాలంటున్నారు. అయితే వారు అడిగిన వాటన్నింటికి సంపూర్ణంగా జవాబులు చెప్పాను. అయినా వారికి ఇంకా సంతృప్తి కలుగలేదు. సమాచారం తీసుకోవలసి ఉంది ఇంకా అని చెప్పాను. But, there is still demand for enquiry.

SPEAKER: You can come back.

DR. J. GEETHA REDDY: If they really want an enquiry, we will go for House Enquiry.

శ్రీ కళా వెంకట్రావు : సార్, స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇస్తామన్నారు.

శ్రీ పి. కేశవ్ : సార్, 304 కూడా ..

మిస్టర్ స్పీకర్ : కళా వెంకట్రావుగారూ, మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయిన తరువాత స్పెషల్ మెన్షన్ కింద అడిగారు. I have told you I will give it tomorrow. You take it tomorrow. Let us now go into discussion on Demands.

శ్రీ కళా వెంకట్రావు : డిమాండ్స్‌కు ఏమి తొందర ఉంది సార్? అవి ఎప్పుడూ వచ్చేవే !

SPEAKER: I will permit you tomorrow.

శ్రీ కళా వెంకట్రావు : మేము చెప్పవలసింది ఉంది సార్.

మిస్టర్ స్పీకర్ : అందుకనే చెపుతున్నాను. మీరు స్పెషల్ మెన్షన్ కింద you have sent me a notice. ఇప్పుడు మీరు పంపారు. I will permit you tomorrow. Now I am going to Demands.

శ్రీ పి. కేశవ్ : సార్ మీరు చెపుతున్నారు కాని, ఏవీ రావడం లేదు. 304 రావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : టైమ్ ఫ్యాక్టర్స్ అవీ అన్నీ ఉన్నాయి. ఎస్....కళా వెంకట్రావు.

శ్రీ పి. కేశవ్ : 304ను కూడా టేకప్ చేయండి.

SPEAKER: I have called Kala Venkatrao Garu. You can't expect a reply. I am very clear on that.

శ్రీ పి. కేశవ్ : ప్రభుత్వం నుండీ దేనికీ క్లారిటీ రాదు అనే దాంట్లో మాత్రం క్లారిటీ ఉంది సార్.

శ్రీ కళా వెంకట్రావు : స్పీకర్ సార్, కొత్తగా ప్రభుత్వం వచ్చింది. 60 రోజులు కూడా దాటలేదు. కాని చేసేటటువంటి పరిపాలనలో నియామకాలకు సంబంధించి కాని, బదిలీలకు సంబంధించి కాని, పైరవీలకు సంబంధించి కాని ఈ ప్రభుత్వం తాలూకు వైఖరి ఏమిటి అనేది మనం తెలుసుకోవలసిన పరిస్థితి ఉంది. ఈ జరుగుతున్నటువంటి విషయాలకు ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన పరిస్థితి కూడా ఉంది. మరి అలాంటి పరిస్థితుల్లో , ముందుగా అపాయింట్‌మెంట్స్ విషయం తీసుకుందాం .

అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానముల విషయానికి వస్తే .....

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

SPEAKER: Special Mention I have permitted him.

శ్రీ కళా వెంకట్రావు : క్రిస్టియన్లకు వాటికన్ సిటీ ఎంత పవిత్రమయిందో, హిందూ మతానికి సంబంధించి తిరుమలకు అంత పవిత్రత ఉంది. అదృష్టవశాత్తు, మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి టి.టి.డి. ద్వారా వచ్చే రాబడి వల్ల కాని, అక్కడ ఉన్నటువంటి పవిత్రత వల్ల కాని హిందువులు తిరుమల తిరుపతి కొండకు అంత ప్రాధాన్యత ఇస్తారు. అక్కడ వాటికన్, ఇక్కడ తిరుపతి.

మ.1.00

అయితే తిరుపతిలో వేసే పోస్టింగ్సు కోసం ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది? ఈ ప్రభుత్వం తాలూకు పరిస్థితి ఎలా ఉంది అంటే, అక్కడ జె.ఇ.ఓ.గా రెవెన్యూ రికార్డ్సు ప్రకారం, రెవెన్యూ పద్ధతులలో జాయింట్ కలెక్టరు స్థాయిలో ఉండే వ్యక్తిని అక్కడ పోస్టు చేస్తారు. కాని చట్ట ప్రకారం చేయాల్సిన పద్ధతిలో చేయకుండా ఈ రోజున ఎక్కడో డిఫెన్స్ సర్వీసులో ఉండే ధర్మారెడ్డి అనే కడపకు చెందిన వ్యక్తిని వేశారు. సుబ్బిరామిరెడ్డిగారు ఛైర్మన్ గా ఉన్నారు. ఈ ధర్మారెడ్డి గారిని జె.ఇ.ఓ.గా వేశారు. మరి ఈ ధర్మారెడ్డి గారిని ఏ పద్ధతిలో వేశారు? సుబ్బిరామిరెడ్డి గారు ఈయనకు బంధువు అంటున్నారు. ఈయనకు చట్ట పకారం, రూల్సు రెగ్యులేషన్సు ప్రకారం ఉండాల్సిన అర్హతలు లేవు. మరి ఏ ఉద్దేశంతో అక్కడ వేయాల్సిన పరిస్థితి వచ్చింది? తిరుమల తిరుపతి దేవస్థానంలో గత 10 సంవత్సరాలుగా బయటి చీరలు దేవుడి మీద పెట్టి, దేవుడి మీది చీరలను సినిమా యాక్ట్రెస్‌లకు, బ్యాంకు ఛైర్మన్లకు వేసే పద్ధతి ఉంటే, మరి ఈ ఛైర్మన్, జె.ఇ.ఓ. ఇద్దరూ తోడైతే ఇక ఈ పరిపాలన ఎట్లా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

స్వరంజిత్‌సేన్ అనే వ్యక్తిని హోం సెక్రటరీగా వేశారు. ఈయన భార్య అనితాసేన్ విదేశాలలో చిన్నపిల్లల్ని దత్తత పేరుతో అమ్మడం వంటివి చేశారని పత్రికలలో అనేక శీర్షికలలో చూశాము. దాని మీద చర్యలు తీసుకోవడం జరిగింది. జైలుకు వెళ్లారు, బెయిలు తీసుకుని బయటకు వచ్చారు. కేసు ఉంది. హోం డిపార్టుమెంటు పని ఏమిటి అధ్యక్షా? క్రిమినల్ ఇష్యూస్‌కి సంబంధించి హోం డిపార్టుమెంటు ఏం చేస్తారు? ఏదైనా డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు హైకోర్టు పోయే పరిస్థితి ఉంటే హోం

డిపార్టుమెంటు పర్మిషను తీసుకుంటారా లేదా అనేది ప్రభుత్వం చెప్పాలి. ఈ రోజు అటువంటిది హోం డిపార్టుమెంటు సెక్రటరీ గారి భార్య విదేశాలకు పిల్లల్ని అమ్మేరన్న కేసులో అరెస్టు అయి, జైలుకు వెళ్లి, బయటకు వచ్చి, కేసు నడుస్తూ వుంటే, ఆయన హోం సెక్రటరీ గా వస్తే దీనిని బట్టి ఈ ప్రభుత్వం పరిపాలనకు దిశ ఉందా? నిర్దేశం ఉందా? దశా దిశా ఉందా? అట్లాగే ఆయన భార్య మీద కేసు కోర్టులో నడిచేటప్పుడు హోం డిపార్టుమెంటుకి వస్తే అప్పుడాయన ఏం నిర్ణయం తీసుకుంటారు? ఇలాంటి పోస్టింగులు ఇస్తున్నారా?

అలాగే అడ్వకేట్ జనరల్ ఉన్నారు. వారి గురించి నాకేమీ తెలియదు. నేను ఈ మధ్య ఒక కేసు విషయంలో హైకోర్టు ఆడ్వకేటు ఒకరికి ఫోను చేసి మాట్లాడితే, ఆయన అన్నది – అన్నీ కంప్లీట్‌గా ఒకే వర్గానికి, పార్టీకి చెందిన అపాయింట్‌మెంట్సు నడుస్తున్నాయి తప్ప, లీగల్ నాలెడ్జి ఉన్న వారికి రావడం లేదని, ఎ.జి.పి. గాని, జి.పి. గాని, మిగతావి గాని ఏవీ లేవని అన్నాడు. ఇలా ఒక పద్ధతిలో హైకోర్టులో నెడుతోంది. సుదర్శన్‌రెడ్డి గారు ఎవరికి బంధువు? ఎవరికి క్లాస్ మేటు? ఎవరితో కలిసి చదువుకున్నారు? అక్కడి వారు ఏ విధంగా మాట్లాడుకుంటున్నారో ఆలోచించండి, అధ్యక్షా.

అదే విధంగా, ఢిల్లీలో 'అడ్వకేట్ ఆన్ రికార్డ్స్' అని ఒకరిని వేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన ఆంధ్రులు ఎందరో సుప్రీం కోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారు. చాలా తెలివైన వారు కూడా ఉన్నారు. వారిలో ఎవరూ కూడా కాకుండా, బెరైటీస్ కేసులో, ఎవరి మీదనో బురద జల్లే కార్యక్రమానికి రాజకీయ కేసులలో మనకు సహాయం చేసిన వారికి, ఫ్రీగా తీసుకువెళ్లి సక్సేనా అని ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అడ్వకేట్ ఆన్ రికార్డ్సు గా తీసుకువచ్చిన పరిస్థితి ఢిల్లీలో కనిపిస్తోంది. ఆంధ్రులకు ఆత్మ గౌరవం, అవకాశం లేవా అని నేను అడుగుతున్నాను.

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

SPEAKER: One minute Venkatrao garu. You wanted Special Mention. Adjournment Motion was dis-allowed కాబట్టి స్పెషల్ మెన్షన్ అంటే, you have to mention it. You being senior Member, I need not explain the position to you. Please conclude. మీరు చెప్పేది చెప్పండి. సేమ్ ఇష్యూ రెయిజ్ చేయాలంటే డిఫరెంట్ రూల్‌లో రండి. I will definitely permit you.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. ప్రీవియస్ స్పీకర్సు ఉన్నపుడు స్పెషల్ మెన్షన్ అంటే, మేము రిటెన్‌గా రాసి ఇస్తే, సబ్జెక్టు లోకి, టాపిక్‌లోకి పోవడానికి , beyond the scope స్పెషల్ మెన్షన్ చేస్తారా, చేయాలంటే మీరు సబ్మిట్ చేయండి అని స్పీకరు గారు అడిగే వారు. We cannot allow discussion on the subject. Let him mention.

SPEAKER: If the issue is so serious to you, definitely you can raise it. But you come under a different rule. Definitely you take time. ఆ సమయం తీసుకుని మీరు మాట్లాడవచ్చు. స్పెషల్ మెన్షన్‌గా మెన్షన్ చేసి వదిలి వేయండి. Under different rule you come, I will permit you.

శ్రీ కె. కళా వెంకటరావు : అధ్యక్షా, నేను ముందే మీ పర్మిషను తీసుకుని చెప్పాను, ఇది 60 రోజుల ప్రభుత్వంలో కొన్ని కార్యక్రమాల గురించి మెన్షన్స్ ఉన్నాయని, ఆ మెన్షన్స్ వరకే నేను చేస్తాను. ఎలాబరేట్‌గా వెళ్లాలంటే, it will take hours.

ఇక, భారతీరెడ్డి గారు అనే ఒక లేడీని వేశారు. సరే, ఈమె ఆంధ్రురాలు. బురద జల్లే కార్యక్రమం మీద సహాయం చేశారని, ఈమెను వేసుకున్నారు. దీనికి ఏం జవాబు చెబుతారు? సరే, ఇది వారికే విడిచిపెడతాము.

ఇక పీటర్ హసన్ గారు ఏ రాష్ట్రానికి చెందిన వాడు? పరిశ్రమలకు ఏ విధంగా ఈయన సహాయం చేస్తాడు? రహేజా అని బెంగుళూరు, బొంబాయిలలో రియల్ ఎస్టేటర్ ఉన్నారు. ఆయన దగ్గర ..

మిస్టర్ స్పీకర్ : వెంకట్రావు గారూ, పూర్తి చేయండి. వివరంగా కావాలంటే you come under a different rule. నేను మొదలే చెబుతున్నాను. If you go beyond the scope, I will withdraw the mike. పూర్తి చేయండి. ఇది స్పెషల్ మెన్షన్.

శ్రీ కె. కళా వెంకటరావు : ఈ పీటర్ హసన్ గారు పరిశ్రమల శాఖ సలహాదారుడిగా ఉన్నారు. ఈయన ఏ రాష్ట్రం వాడు. రహేజ అనే రియల్ ఎస్టేటర్‌కి ఈయనకు సంబంధం ఏమిటి, అంటే, ఆయన వద్ద ఈయన పి.ఆర్.ఓ. గా పని చేస్తున్నారు. ఒక రియల్ ఎస్టేటర్ వద్ద పి.ఆర్.ఓ. గా పని చేసిన ఈయన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చే అర్హుడా? ఈయనకు మధ్యప్రదేశ్‌లో కొన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఎవరో మధ్యప్రదేశ్‌లో ఉండే ఇండస్ట్రియలిస్టు. లైసెన్ ఆఫీసర్సుకి పి.ఆర్.ఓ.లుగా ఉన్న వాళ్లు ఈ రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. టెక్నికల్‌గా ఉన్నారు. పరిశ్రమలలో ఉన్నారు. అన్నింటిలో ఉన్నారు. మరి ఈ పీటర్‌హసన్ గారు ఎవరో ఆంధ్రప్రదేశ్‌లో అందరికీ తెలియాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా విదేశాలకు సంబంధించి, సి.సి. రెడ్డి గారి గురించి చెప్పాలంటే, ఇది ఒకసారి చూడండి. ( ఒక కాగితాన్ని గౌ. సభాపతికి చూపుతూ) ఈయన ' ఆటా' సభలకు అమెరికా వెళ్లారు. విదేశాలలో పెట్టుబడులు తీసుకురావడానికి వెళ్లారు. ఆటా పెట్టుబడలకు ఆట ఆడుకునే వ్యక్తిని మనం సలహాదారునిగా పంపితే, ' ఆంధ్రప్రదేశ్‌లో మేము అడుక్కుతింటున్నాము, మీరు మాకు సహాయం చేయండి ' అని, ఈ కార్టూన్ చూడండి అధ్యక్షా. ఎలాంటి పదవులలో నియమించారో చూడండి.

మిస్టర్ స్పీకర్ : వెంకట్రావు గారూ, మీ వద్ద చాలా సబ్జెక్టు ఉంది. You come under a different rule. I will permit you.

మ 1 . 10

## స్పెషల్ మెన్షన్ (శ్రీ కళా వెంకటరావు టి.డి.పి. సభ్యులు)

మిస్టర్ స్పీకర్ ః I have permitted you only to make a Special Mention. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ లో మెన్షన్ చేస్తున్నారు అన్నారు . కళా వెంకట రావుగారూ, మీరు మెన్షన్ చేస్తున్నాను అంటే నేను పర్మిట్ చేశాను . స్పెషల్ మెన్షన్‌కు డిబేట్‌కు చాలా తేడా ఉంటుంది . మెన్షన్ చేస్తున్నారు అంటే ఎలౌ చేశాను .

శ్రీ కె కళా వెంకట రావు ః జార్జిరెడ్డి అనే ఆయనకు బంధువు . సుదీర్ రెడ్డికి బంధువు . ఇలాంటి ఇంకా కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు .

శ్రీ పి . శశిధర్ రెడ్డి ః స్పెషల్ మెన్షన్‌లో పేర్లు ఎలా మాట్లాడుతున్నారు .

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ కన్‌క్లూడ్ .

శ్రీ పి . శశిధర్ రెడ్డి ః Is it a Special Mention, Sir.

శ్రీ కె కళా వెంకట రావు ః ఎన్నికల ముందు ఆయన ఒక స్టోరీ, స్క్రిప్ట్ రైటర్ మాత్రమే కాకుండా డైరెక్టర్‌గా ఉండేవారు . ఆయన ప్రజా సంబంధాల శాఖలోకి వచ్చారు . డైరెక్టర్, రైటర్, ఇప్పుడు కలక్టరు అయ్యారు . ఎన్నో విషయాలకు కలక్టరుగా మాట్లాడుతున్నారు . ఆయన పేరు రామచంద్ర రావు, ప్రజలకు ఆయనకు సంబంధం ఏమిటి ?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః I am sorry, I will not allow you. మీరు పేర్లను చదవాలి అంటే వేరే రూల్ క్రింద రండి . పరిశీలిస్తాను . I am sorry I cannot permit you. మీరు మెన్షన్ చేశారు . వెంకట రావుగారూ, కూర్చోండి . స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇచ్చాను . పేర్లు చెప్పాలి అనుకుంటే you come under a different Rule. వివరంగా పేర్లు చెప్పాలి అంటే మీరు రూల్ క్రింద రండి . ఎడ్జర్నమెంట్ మోషన్ డిసెలౌ చేశాను . స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వాలి అంటే ఇచ్చాను . మెన్షన్ చేశారు సరిపోతుంది . వివరంగా కావాలంటే, ప్రభుత్వం నుండి సమాధానం కావాలంటే రూల్ క్రింద రండి .

శ్రీ పి కేశవ్ ః సార్, మీరు చాలా లిబరల్‌గా వున్నారు . స్పెషల్ మెన్షన్‌కు అరగంట ఇవ్వండిసార్ .

మిస్టర్ స్పీకర్ ః I am sorry. మీరు ఏ సబ్జక్టు మాట్లాడినా ప్రాపర్ రూల్ వుంటుంది . మెన్షన్ చేస్తామని అన్నారు . ఇన్ని చదవాలి అంటే there is a different rule.

శ్రీ కె కళా వెంకట రావు ః ప్రజా సంబంధాలు ఉండేవారిని తీసుకుని వేస్తారు గానీ రైటర్, కలక్టరు, డైరెక్టరును పెట్టుకుంటాము అంటే ఏమి ఇన్ఫర్మేషన్ కలక్ట్ చేస్తామని ప్రభుత్వం చూచి, ప్రజలకు ఆలోచించి జవాబు చెప్పాలి . ఈరోజు మహారాష్ట్రలో ఒకాయన ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌గా చేసి ఈ దేశంలో విద్యుత్ ప్రాజెక్టుల క్రింద మొట్టమొదటి ఎన్‌రాన్‌ను ప్రిపేర్‌చేసి దానిని పెట్టి .......

మిస్టర్ స్పీకర్ ః This is the last chance for you.

శ్రీ కె కళా వెంకట రావు ః ఇది జరిగినందున రు 20 వేల కోట్లు ఈ కంపెనీకి ప్రతి సంవత్సరం మహారాష్ట్ర ప్రభుత్వం పే చేయాల్సివచ్చే ఎగ్రిమెంట్ తయారుచేసిన వ్యక్తి, ఎపి ఎలక్ట్రికల్ ప్రాజెక్టులు ఏమిచేయాలి అనే పద్ధతిలో అపాయింట్ చేశారు . ఆయన అబ్రహాం అనే వ్యక్తి ని అంత తొందరగా తీసుకుని వచ్చి, దేశంలో పవర్ ప్రాజెక్టులు పాడుచేసిన వ్యక్తిని తెచ్చి పబ్లిక్‌సర్వీస్ కమీషన్ మెంబరుగా చేస్తే 319 (సి ) ప్రకారం ఏ పోస్టులోకి తీసుకోవద్దు అంటే, జెన్‌కో ఛైర్మన్‌గా తీసుకోవాలని అటువంటి వ్యక్తిని తీసుకొనివచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా వేశారంటే ఈ ప్రభుత్వం ఆలోచించుకోవాలి, ప్రజలు ఆలోచించాలని మీద్వారా తెలియజేస్తున్నాను .

మ.1.20

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన వెంకట రావు గారు ఏదైనా ఇష్యూ మెన్షన్ చేయాలంటే, ఆయనకు సంపూర్ణమైన హక్కు వుంది, నిబంధనలకు లోబడి. స్పెషల్ మెన్షన్ చేస్తారంటే తమరు ఆయనకు అనుమతినిచ్చారు. జనరల్‌గా

స్పెషల్ మెన్షన్ అంటే ఒక అత్యవసరమైన విషయం మీద మరొక ఫార్మ్‌లో రావడానికి వీలు లేనిదానిని అనుమతిస్తారు. అది సాంప్రదాయం. అట్లా కాకుండా సెంబరాఫ్ అపాయింట్‌మెంట్స్ మీద అనేకమైన విషయాలను మాట్లాడుతున్నారు. నేను వారిని అడిగేది ఒకటే. గవర్నమెంట్‌కు వుండే రైట్ లేదనా మీరు వాదిస్తున్నారు.

లేకపోతే ఇండివిడ్యువల్‌గా ఏమైనా వుంటే, వేరే రూపంలో రావచ్చు. ఇది స్పెషల్ మెన్షన్ ఎట్లా అవుతుంది ? తమరి డైరక్షన్ కావాలి. స్పెషల్ మెన్షన్ గురించి ఈవాళ కొత్తగా వచ్చి నేర్చుకున్నది కాదు. సాంప్రదాయబద్ధంగా వస్తున్నది. నిబంధనలలో లేకపోయినప్పటికీ కూడా ఏదైనా ఒక ప్రత్యేకమైన విషయం మీద, మరొక రూల్ క్రింద రావడానికి వీలు లేనిదానిని తమరు అనుమతిస్తే దానిని స్పెషల్ మెన్షన్ అంటారు. మిగిలిన విషయాలన్నీ తీసుకొచ్చి మాట్లాడితే, వారు మాట్లాడే ప్రతి మాటకూ ప్రభుత్వం జవాబు చెప్పడానికి తయారుగా వుంది, రూల్స్‌కు లోబడి.

ఏ పద్ధతిలో వస్తారో, నోటీసు ఇచ్చి మెన్షన్ చేయమనండి, ప్రతిదానికీ జవాబు చెప్పడానికి ప్రభుత్వం తరపున తయారుగా వున్నాము. అంతే కాని, స్పెషల్ మెన్షన్ అని తమరు అనుమతిస్తే, దానిని మిస్ యూజ్ చేయడం మంచిది కాదు. యు మస్ట్ కంట్రోల్ ఇట్.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా విపులంగా చెప్పారు. ఎందుకంటే, మేము చాలా వర్రీగా వున్నాము. ఒక వైపున టైమ్ అవుతోంది. షార్ట్ నోటీస్ క్వశ్చన్‌కు ఎంత టైమ్ తీసుకున్నారో చూడండి. జీరో అవర్ లేదు, 304లు లేవు, రూల్ 74లు లేవు. మరి ప్రతిపక్షం వైపు నుంచి ఇంకెప్పుడు చెప్పాలి ? మేము చెప్పవలసిన అవసరం వుంది. అడ్మినిస్ట్రేటివ్ యాక్టివిటీ అనేది ప్రభుత్వానికి సంబంధించింది. అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్, అడ్మినిస్ట్రేటివ్ యాక్టివిటీస్ చేయడానికి they have got full right. అట్లాగే ఈ హౌజ్‌కు అడ్మినిస్ట్రేటివ్ అకౌంటబిలిటీ వుండాలి.

మీరేమైనా వయొలేషన్స్ చేసినపుడు, whether it is legislatively, administratively or financially, మాకు వుండే హక్కుల ప్రకారం మాట్లాడుతున్నాము. ఏమైనా తప్పు మాట్లాడితే స్పీకర్ గారు కంట్రోల్ చేయవచ్చు. కాని మీరు మాట్లాడడానికి వీలు లేదని అనే సందర్భం కూడా కాదు. ఒ.కె. ట్రాన్స్‌ఫర్స్ చేయడానికీ, అపాయింట్‌మెంట్స్ చేసుకోడానికీ మీకు హక్కు వుండవచ్చు. ఆ హక్కు కూడా చట్టపరంగా, రూల్స్ ప్రకారం చేసుకోవచ్చు. ఏవైనా వయొలేషన్స్ వచ్చినపుడు మేము క్వశ్చన్ చేసేందుకు కూడా మాకు హక్కు వుంది. Therefore, I am request you to kindly allow our Member to continue his speech.

మిస్టర్ స్పీకర్ : వెరీ రేర్ అకేషన్స్‌లో ఈ స్పెషల్ మెన్షన్ అనేది అలౌ చేయబడుతుంది. స్పెషల్ మెన్షన్ అంటే ఒక సబ్జక్ట్‌ను మెన్షన్ చేసి, you please bring to the notice of the House. స్పెషల్ మెన్షన్‌లో ఏమి చెప్పారు, ఈ అపాయింట్‌మెంట్స్ మీద మాట్లాడుతున్నారు. I have made it very clear. ఈ అపాయింట్‌మెంట్స్ మీద మీకేమైనా అభిప్రాయాలు వుంటే, లేక మీరు డిఫర్ అవుతున్నట్లయితే, మీ ఒపీనియన్‌ను అండర్ డిఫరెంట్ రూల్ యు కెన్ come. దాని మీద మీరు చర్చించవచ్చు. ఏది ఏమైనా స్పెషల్ మెన్షన్ క్రింద అవకాశం తీసుకుని, మీరు ఎలాబొరేట్‌గా డిస్కషన్‌కు పోతే, మిగతా సబ్జక్ట్స్ అన్నీ డీవియేట్ అవుతాయి. మీరు వేరే రూల్ క్రింద వచ్చినట్లయితే, అది డిస్కషన్‌కు వచ్చే అవకాశం వుంటుంది కాబట్టి, let us preserve it, let us maintain it so that other Members too can utilise this opportunity to make a Special Mention. Therefore, I request the Member to come under a different rule, so that I can definitely allow you to discuss. అందుచేత ఈ స్పెషల్ మెన్షన్ ప్రొవిజన్‌ను let us preserve it. Now, this issue is very clear.

SRI Y. RAMAKRISHNUDU: Mr. Speaker, Sir, I do agree with you that the Special Mention is not mentioned in our rules. స్పెషల్ మెన్షన్ అనేది రూల్స్ బుక్‌లో లేదు. తమరు పర్మిషన్ ఇచ్చారు, వారు మాట్లాడుతున్నారు. కాని నేను ఒకటే తమరికి మనవి చేస్తున్నాను. మనం రూల్ 50 లో, క్వశ్చన్ అవర్ గురించి కాని, షార్ట్ నోటీస్ క్వశ్చన్ గురించి కాని ఏముంది ? డిబేట్స్ చేయకూడదని వుంది. కాని మనం డిబేట్స్ చేస్తున్నాము. తమరు పర్మిషన్ ఇస్తున్నారు. ఒక పక్షానికి ఒక రకంగా, మరొక పక్షానికి మరొక రకంగా కాదు. మా దగ్గరకు వచ్చేసరికి ఇంత టైమ్‌లోనే చెప్పండని అనడం కరెక్ట్ కాదు.

తమరు కూడా టీ బ్రేక్ అయిన తరువాత అలా చేసారు, మేము ఏమీ మాట్లాడలేదు. That is totally against Rule 50 కి అగైనెస్ట్‌గా వున్నా తమరు అలా చేసారు, మేము కాదని అనలేదు. స్పెషల్ మెన్షన్‌కు వచ్చేసరికి మాకు 2 నిమిషాలు ఎక్స్‌ట్రా ఇవ్వమంటే కుదరదని అంటున్నారు. Therefore, we are requesting you to kindly allow our Member to continue his speech.

MR.SPEAKER: That is what I have told you just now that a new kind of flexibility is being adopted by the Chair. 150 మంది కొత్త మెంబర్స్ వున్నారు కాబట్టి వారికి ఏదో సందర్భంలో ఏదో అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో we are adopting that flexibility. ఈ ఆప్షన్స్ అన్నీ ఎందుకు పెట్టుకున్నాము ? స్పెషల్ మెన్షన్ కాని, జీరో అవర్ కాని, డిమాండ్స్ కాని. వర్కింగ్ లంచ్ పెట్టుకుని డిమాండ్స్ మీద చర్చించాలి, చాలా మంది కొత్త సభ్యులు వున్నారు, వారికి అవకాశం రావాలని అనుకున్నాము. I request the senior Members to kindly explain the limitations of this House. I request you to kindly cooperate with the Chair.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

వెంకట్రావు గారూ, మీరు ఎలాబొరేట్‌గా చెప్పారు. మీరు వేరే ఫార్మ్‌లో వస్తే, మీకు సమయం కేటాయించబడుతుంది, మీరు ఏ సబ్జక్ట్ మాట్లాడదలచుకున్నారో, దానిని సభ దృష్టికి తీసుకురావచ్చు. కాని మీరు స్పెషల్ మెన్షన్ అంటూ మాట్లాడకూడదు. In the name of Special Mention, let us not get back to the picture.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

నేను ఇంత మాట్లాడిన తరువాత మళ్లీ సబ్జక్ట్‌లోకి వెళతానంటే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

We have taken a view. స్పెషల్ మెన్షన్ పైన మనం అందరం ఒక వ్యూ తీసుకున్నాము. The provision of Special Mention in view of its importance. కొత్త సభ్యులకు మాట్లాడే అవకాశం కోసం ఈ ప్రొవిజన్‌ను మనం కంటిన్యూ చేద్దాము.

( తిరిగి అంతరాయం )

ఇప్పటికే చాలా టైమ్ అయిపోయింది. I have to make some important announcements. మీరు మాట్లాడారు. The discussion has to reach to its logical conclusion. మీరు ఇది మాట్లాడిన తరువాత వారు మళ్లీ మాట్లాడతానని అంటారు. వారు మాట్లాడిన తరువాత మళ్లీ మీరు మాట్లాడతానని అంటారు. అదే మీరు ప్రాపర్ రూల్ క్రింద వస్తే, గవర్నమెంట్

నుంచి రిప్లయ్ వస్తుంది, మీరు సప్లిమెంటరీలు కూడా అడగవచ్చు. But, when it is not under a proper rule, It will not be allowed.

( తిరిగి అంతరాయం )

If you want a reply from the government వారికి మనం నోటీసు ఇవ్వాలి. Now, they will say that they cannot reply.

డా. నాగం జనార్ధన రెడ్డి : ఏమీ నోటీసు లేకుండానే మా మీద వారు బురద జల్లారు. ఇప్పుడు వున్న వాస్తవాలు చెబుతూ వుంటే మీరు ఎందుకు పర్మిట్ చేయరు ? సర్, ఆయనను కంక్లూడ్ చేయనీయండి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే చాలా సమయం అయిపోయింది. You have made your stand, very clear. Now, I have to make some important announcements. Please cooperate with the Chair.

శ్రీ కె.కళావెంకట్రావు : అధ్యక్షా, ఈ అపాయింట్మెంట్స్ ఇంకా నాలుగైదు వున్నాయి. రామచంద్రరావు గారు, సోమయాజులు గారు, ఇంకా ఇద్దరు, ముగ్గురున్నారు. తమరు పర్మిట్ చేయడం లేదు కాబట్టి నేను మెన్షన్ చేసినంత వరకూ వదిలేస్తున్నాను. ఇవన్నీ కూడా అందరికీ తెలియాలి కదా. బదిలీలలో అవినీతికి సంబంధించి ఒక మాట చెబుతాను. రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఈ స్టాంప్స్ విషయాన్ని పరిశీలించవలసి వుంది. అదే విధంగా ఈ రిజిస్ట్రార్లు, డి.ఐ.జి.లు ఎవరైతే వున్నారో, వారిని ఒకసారి చూడవలసిన పరిస్థితి వుంది. అదే విధంగా '' మంత్రి కాదంటే సి.ఎం. పేషీ వుందిగా '' అనే వార్తలు వస్తున్నాయి.

( వార్తా పత్రిక జిరాక్స్ ప్రతిని అధ్యక్ష స్థానం వైపు చూపారు )

మ.1.30

అదే విధంగా, గందరగోళంలో బదిలీ విషయం. అదే విధంగా, గోయల్ని బదిలీ చేయాలి. నెల రోజుల్లో కోట్లు బదిలీ, నిజంగా బదిలీలా? కోట్ల బదిలీలు. పోలీసు ఉన్నతాధికారుల బదిలీలు. బదిలీల జాతర . ఫైవ్ స్టార్ హోటల్స్ ఖాళీ లేవు. బిల్లులు పే చేస్తున్నారు. ఆ డబ్బు అయిపోతే, జాతర జరగడం లేదు, మీళ్లీ ఇంటికి వెళ్లి వచ్చి మళ్లీ జాతర చేసుకునే పరిస్థితిలో డబ్బులు తెచ్చుకుని చేస్తున్నారు.

( అంతరాయం )

ఉత్తరాంధ్ర మంత్రి బ్రదర్ ఎవరు? ఉత్తరాంధ్ర మంత్రి బ్రదర్ ఎవరి? రు.5 లక్షలు, రు.10 లక్షలు బదిలీలకు. ఇది ఏమిటి? బదిలీలకు లీలలు. 60 రోజుల్లో ఇన్ని ఈ విధంగా ఎప్పుడైనా వచ్చాయా?

మిస్టర్ స్పీకర్: వెంకటరావుగారూ మీరు కూర్చోండి. మీరు సీనియర్ మెంబరు. ఒకటికాదు, రెండు కాదు, మూడు సార్లు చెప్పాను. మీరు కూర్చోండి. Please conclude now. Or else, I will withdraw the mike. Please take your seat. Kala Venkat Rao garu, please take your seat. What is this? You are a senior Member. I am sorry. Please take your seat. I will not permit. There is no need for anything. Please sit down. What is this? Everybody is supposed to cooperate with the Chair. Let us complete the agenda. You take your seat. Kala Venkat Rao garu, you are a senior Member. This is a Special Mention. We are bound by certain rules and procedures. I cannot go on like this. I am sorry. Please take your seat now. మీరు సఫీషియంట్గా మెన్షన్ చేశారు. మీరు కూర్చొండి.

( అంతరాయం )

శ్రీ కళా వెంకట్రావు: అధ్యక్షా,.....

MR.SPEAKER: You have made your point very well. Now please take your seat.

SRI P.KESHAV: We want to help the Chair.

శ్రీ నోముల నర్సింహయ్యః తమరు స్పెషల్ మెన్షన్‌కి ఇచ్చారు. నేను తమరిని కోరేదేమంటే, ఇది ఏమయినా ప్లేయర్స్ ఆడుకునే ఆటనా? అటూ, ఇటూ, మేము ఎక్స్‌ట్రా ప్లేయర్స్‌గా మిగిలాము. నా సబ్మిషన్ ఏమిటంటే, తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే, ఈ లీలలకు సంబంధించి రెండు నెలల్లోనే ఏమయినా అయితే ఇప్పుడే కాబట్టి , పురిట్లోనే కత్తిరిద్దాము. వారి లీలలు గతంలో చాలా ఉన్నాయి. చెప్పాలంటే సమయం అవుతుంది. Coming to the point ఇప్పుడు సమయం రెండు గంటలవుతోంది. స్పెషల్ మెన్షన్‌లో టైమ్ తీసుకుంటే మిగతాది ఎప్పుడు కావాలి. వారు పాతది అంతా చర్చ పెట్టుకుంటే మేము దానికి సిద్ధమే. గతంలో ఏమేమి జరిగాయి, తిద్దాము. పశువుల డాక్టర్‌ని తీసుకువచ్చి మనుషులకు పెట్టిన గొప్ప ఘన చరిత్ర వారికి ఉంది. చీఫ్ శెక్రటరిని సరాసరిన మాయం చేసిన చరిత్ర ఉంది. ఎవరినీ ఎక్కడా మేము సపోర్ట్ చేయము. ఒకసారి వాటిని డిస్కషనకి పెట్టండి. గతంలో ఏమి జరిగాయి, ఎప్పుడేమి జరిగింది చర్చిద్దాము. ఇప్పుడు వారన్నదంతా అనవసరం.

MR.SPEAKER: I will examine that request. Please take your seat.

ఛాడ వెంకటరెడ్డిః తమరు స్పెషల్ మెన్షన్‌కి అవకాశం ఇచ్చారు. డిబేట్ జరుగుతోంది. తొమ్మిదిన్నర సంవత్సరాలు వీరు అధికారంలో ఉన్నారు. వారు లేరు. వీరేమో వారిని కొంచెం రెండు నెలల్లో జరిగిన దాని మీద తప్పు పట్టడానికి చూస్తున్నారు , వారేమో వీరి పాలనలో అంటే తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తప్పులు పట్ట డానికి చూస్తున్నారు. ఈవిధంగా అయితే హౌజ్ ఎక్కడికి పోతుందో? ప్రజా సమస్యలు చర్చించకుండా పోతున్నాము. సమస్యలు చర్చించకుండా పోతున్నాము. ఇది చాలా సీరియస్‌గా చూడవలసిన అవసరం ఉంది. ఏ పిరియడ్‌లో ఏమి జరిగింది? ఎవరు అధికారంలో ఉంటే వారు చేస్తున్నారు. ఏదయినా ఉంటే రెండు మాసాలే కదా, దీనికి ఇంత సమయం అవసరమా? ఇంత సమయం అవసరం లేదు. త్వరగా సభను ఆర్డర్‌లో తీసుకురావలసిందిగా తమను కోరుతున్నాను.

(Interruptions from Sri Kala Venkat Rao and other Members belonging to the Telugu Desam Party)

MR.SPEAKER: Now, we will get back to the Demands. Kala Venkat Rao garu, I am telling you. You are a senior Member. I have permitted you. That is enough. Let us get into the other agenda. Now, please conclude and close. మీరు సీనియర్ మెంబర్. నేను చెప్పే అవసరం లేదు. రెండుసార్లు చెప్పారు.

శ్రీ కళా వెంకట్రావుః అధ్యక్షా, ఆఖరికి ఒక మంత్రిగారి పేషీలో డబ్బులు, డబ్బులు లేదంటే ప్రో నోట్ వ్రాయమనే దుస్థితి వచ్చిందంటే, ఇది ఏమిటి? మంత్రి పేషీలో ప్రోనోట్ తీసుకొని ట్రాన్స్‌ఫర్ కోసం ఈ దుస్థితి వచ్చిందంటే, ఒక్కసారి దీనిని ప్రజల దృష్టికి తేవాలని చెబుతున్నాను. దీనికి సంబంధించి ఒక జ్యుడీషియల్ ఎంక్వయిరీని వేయమనండి.

MR.SPEAKER: Before allowing Special Mentions, I will have to think twice. No more Special Mentions. You have made your Demand. Now, please take your seat. I have an announcement to make. Please Kala Venkat Rao garu, take your seat.మీరు జ్యుడీషయర్ ఎంక్వయిరీ అడిగారు. మీరు చెప్పారు. కూర్చోండి.

## ప్రకటన(రాజాజీ ఇన్‌స్టిట్యూట్ – సెమినార్)

I am to announce to the House that the Rajaji International Institute of Public Affairs and Administration will be conducting a Seminar on "Role of Committees in Andhra Pradesh Legislative Assembly" at 4.00 p.m. today, the 26th July, 2004 in the Central Hall of Old Assembly Building. All the Members are requested to participate in the Seminar. Press is also invited.

Now, let us get back to the agenda. You have made your mention.

శ్రీ కె. రోశయ్య:- మిత్రులు వెంకటరావుగారు, మిగిలిన స్నేహితులు కొన్ని స్పెషల్ మెన్షన్ పేరుతో ఒక బంచ్ ఆఫ్ ఆరోపణలు చేశారు. పత్రికలలో వచ్చింది వీరు చదివి జిరాక్స్ చేయించి అవస్థ పడి చేస్తున్నారు. ఇక్కడ వచ్చి చెబుతున్నారు. పత్రికలలో వచ్చిన వార్తల మీద ఎప్పటికప్పుడు ప్రభుత్వం తగు రీతిలో స్పందించి వాటిలోని నిజానిజాలు తెలుసుకునేటట్లు ప్రయత్నం చేస్తోంది. ఒక్కమాట వారు మర్చిపోరాదని కోరుతున్నాను. 2003 ఆగష్టునెల ఆ ఒక్క నెల ఆ నెల మనకు స్వాతంత్ర్యం వచ్చిన నెల. ఆగష్టు నెలలో ఈనాడు, వార్త, ఆంధ్ర జ్యోతి, ఆంధ్ర భూమి, ప్రజా శక్తి, ఆంధ్ర ప్రభ అన్నింటిలో ఒక్కటీ మినహాయింపు లేకుండా కోట్లాది రూపాయల కుంభకోణం ఈ రాష్ట్రంలో జరిగింది. Story after story పడీ పడీ పత్రికల వారు వ్రాశారు. ఆనాడు వారు ప్రభుత్వంలో ఉన్నారు. ఏ విధమైన చర్య తీసుకున్నారు. వారికి ఉచితమైన రీతిలో విచారించి ఉండవచ్చు. కాదనడం లేదు. పత్రికలలో వచ్చాయి కాబట్టి అటువంటి వార్తలు ఇదివరలో ఎప్పుడూ రాలేదా? ఇప్పుడ కొత్తగా వచ్చింది ట్రాన్స్‌ఫర్‌లో పైరవీలుఅని ఇటువంటి మాటలతో వారేదో లబ్ధి పొందుతామేమోఅని అనుకుంటున్నారు. వారి ముందున్న అపవాదాలు తెలుతాయి.

మ. 1.40

ఎవరేమిటో తెలుసు. ఇదివరకు ఆరోపణలు వచ్చాయి. మీరేమాత్రం ఖాతరు చేశారో కూడా తెలుసు. మేము స్పందించాల్సిన రీతిలో స్పందిస్తున్నాము. ముఖ్యమంత్రి గారి కార్యాలయం ఈ అంశానికి సంబంధించిన ఏ రకమైన కటింగ్స్, ఎక్కడ నుండి వచ్చినా, వాటిని చెత్తబుట్టలో పారేయడం లేదు. Appropriate action will be taken. Do not forget about it. We are running the administration. ఆ బాధ్యతలు తెలుసు. ఆరోపణలు వస్తే, ఆ ఆరోపణలపై నిజానిజాలను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న వారికి ఉంటుంది. ఆ బాధ్యతను నిర్వహిస్తున్నాం.

(Interruptions from Dr.N.Janardhana Reddy)

మిస్టర్ స్పీకర్ :- ఇది స్పెషల్ మెన్షన్. మీరు రూల్స్ తెలుసుకోవాలి. I request the Senior Members to kindly advise him. ఇంకా ఫరథర్‌గా అలౌ చేయను. I am not allowing the Government. Even if you want, I am not permitting.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, ఏప్రియల్ మాసంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనమైన విజయం సాధించిన విషయం మనందరకు తెలుసు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- స్పెషల్ మెన్షన్‌లో మీరు ప్రస్తావించారు. వారు దానిపై రియాక్ట్ అయ్యారు. Further, I will not allow. The Chair is not permitting. I am not permitting any more. You come under a different rule. I will definitely permit.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ :- స్పెషల్ మెన్షన్‌లో మీరు ప్రస్తావించాక, the Chair is very clear. ఎందుకంటే, మీరు నోటీస్ ఇస్తే, Government will come forward with a reply. ఆ తరువాత రిప్లయిపైన మీరు ప్రొటెస్ట్ చేయవచ్చు. స్పెషల్ మెన్షన్ మీరు రెయిజ్ చేశారు. ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారాన్ని ఇచ్చారు. ఫరదర్‌గా ఈ అంశంపై చర్చ కావాలంటే, you give notice. But now, I will not permit the Government. Also I will not permit you. I am sorry. This is the Ruling from the Chair. I am not permitting anyone. The issue is closed. కాబట్టి మీరు అర్థం చేసుకోవాలి. నేను మీకు ఫరదర్‌గా క్లారిఫై చేస్తాను జనార్ధనరెడ్డి గారు. If you want to protest, you can protest only on my ruling.

(అంతరాయం)

MR.SPEAKER: I am sorry. I have given my Ruling. I will not allow anything further on the subject. If you still insist, you can come under a different Rule. I will examine. But I will not permit anything more. This is a Ruling from the Chair. You can come under a different rule. Then I will examine. Let us preserve the Special Mention. I have already given a ruling that the issue is closed.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, అధ్యక్షా, గౌరవనీయులైన డాక్టర్ రాజశేఖరరెడ్డి గారి .........

## 2004 – 2005 సం.నకు సంబంధించిన బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు

MR.SPEAKER : We cannot go beyond this. Demands పై చర్చ కొనసాగిద్దాము. రంగనాయకులు గారు మీరు పూర్తి చేయండి.

శ్రీ పి. రంగనాయకులు(హిందూపూర్) :- అధ్యక్షా, సాంఘీక సంక్షేమం గురించి ఈనాడు మనం మాట్లాడుతున్నాము.

MR.SPEAKER: I have to make an announcement.

## ప్రకటన

I am to announce to the House that there is a working lunch which is already underway. Members can go for working lunch and even the press is invited.

శ్రీ పి. రంగనాయకులు :- అధ్యక్షా, కాంగ్రెస్ వారి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, ఆ తరువాత గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పిన మాటలు, అటు తరువాత బడ్జెటులో ఇచ్చిన వివరాలను పరిశీలిస్తే, ఇది 'సంక్షేమం కాదు, సంక్షోభం ' వచ్చే విధంగా ఈనాటి బడ్జెట్ అలకేషన్స్ రాష్ట్రంలో ఉన్నాయి. బిసి., ఎస్.సి., ఎస్.టి. మైనారిటీలు మన రాష్ట్రంలో 84 శాతం వరకు ఉన్నారు. వీరి సంక్షేమానికి కేటాయించిన నిధులను ఒక పర్యాయం పరిశీలిస్తే అతి తక్కువ అని తెలియజేస్తున్నాను. గత

ప్రభుత్వంలో బి.సి. లకు, మైనారిటీలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేసింది. ఎంతో మంది లబ్ది పొందారు. ఈ ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కింది. ' ఆదరణ' పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బి.సి. లకు అవసరమయ్యే పనిముట్లకోసం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలియజేస్తున్నాను. ఈనాడు కాంగ్రెస్ వారు ఎన్నో వాగ్దానాలు చేసారు. బి.సి. లకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర జనాభాలో 51 శాతం ఉన్న బి.సి.ల కోసం హాస్టల్ సీట్లు, స్కూల్ సీట్లు ఇవ్వాల్సిన అవసరం ఉంది. వీటి నిమిత్తం బి.సి., విద్యార్థులు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. మొన్ననే స్ట్రైక్ చేయడం కుడా జరిగింది. బి.సి. లకు స్కాలర్‌షిప్స్ ఇవ్వాలి. మీరు సరిగా విడుదల చేయకపోతే, బి.సి.లు ఈ ప్రభుత్వాన్ని ఏ విధంగా నమ్ముతారు. అంతేకాకుండా, ఈనాడు సోషల్ వెల్ఫేర్ లో చేనేత పరిశ్రమ గురించి చెప్పుకోవాలి. అనేక సందర్భాల్లో కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖ మంత్రి గారు భూధాన్ పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఎన్నో వాగ్దానాలు చేశారు.

మ. 1.50

చేనేత పరిశ్రమను ఆదుకుంటామని, తప్పకుండా సహాయం చేస్తామని అన్నారు. అయితే వారు చేసిన వాగ్దానానికి, ఇప్పుడు చేసిన బడ్జెట్ ఎలొకేషన్‌కి సంబంధం లేదు. ఈనాడు పరిస్థితి ఎలా ఉందీ అంటే వ్యవసాయ రంగం తర్వాత ఈనాడు చేనేత పరిశ్రమే ముఖ్యమైన పరిశ్రమ. రాష్ట్రంలో 70 లక్షల మంది ఈనాడు చేనేత పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తునారు. ఈనాడు వారి పరిస్థితి ఎలా ఉంది అంటే, ఎంతో అధ్వాన్నంగా ఉంది. ఈనాడు ప్రభుత్వం చెప్పింది, రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాము అని. ఆత్మహత్యలను నివారించడానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము అని. ఆత్మహత్యలు చేసుకున్న వారికి రూ. 1 లక్షా 50 వేలు ఇస్తున్నామని అన్నారు. ఆ విధంగా చాలా సహాయం చేస్తున్నామన్నారు. అయితే ఈ చేనేత కార్మికుల విషయంలో ఒక్క విషయం కాంగ్రెసు ప్రభుత్వం చెప్పడం లేదు. ఆత్మహత్యల గురించి ఈనాడు రైతులలో, వ్యవసాయదారులలో ఎంత సంక్షోభం ఉందో, ఈనాడు చేనేత పరిశ్రమలో కూడా అదే విధంగా ఉంది. చేనేత పని వారికి ఈనాడు పని లేని పరిస్థితి ఉంది. వాళ్లు నేసిన వస్త్రాలకు మార్కెట్ లేక అధ్వాన్న పరిస్థితి, సంక్షోభ పరిస్థితి ఉంది. వారి కుటుంబాలలో రెండు పూటలా భోజనం చేయలేని పరిస్థితి ఉంది.

ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు కాంగ్రెసు పార్టీ వారు చేనేత కార్యక్రమాల విషయంలో ఎన్నో వాగ్దానాలు చేశారు. అయితే వారి బడ్జెటులో ఏం చేశారో చెప్పడం లేదు. గత ప్రభుత్వంలో చేసిన బడ్జెటే తప్ప ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వం వచ్చేక దాని మీద అడిషనల్‌గా చేనేత పారిశ్రామికులకు ఎక్కువ చేస్తామన్న పరిస్థితి లేదు.

ఇక, ఆప్కో పరిస్థితి ఎలా ఉందంటే, దానిని ప్రక్షాళన చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈనాడు చేనేత పరిశ్రమ వారికి ముఖ్యంగా ' హేండ్లూం రిజర్వేషన్ యాక్టు ' ఉంది. ఈ పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడానికి కారణం ఒకటే. గతంలో 1985 వ సంవత్సరంలో ఒక జీవో వచ్చింది. అదే ' హేండ్లూమ్ రిజర్వేషన్ యాక్టు' . 11 రకాల వస్త్రాల పైన ఒక జీవో ఉంది. ఆ 11 రకాల వస్త్రాలను పవర్‌లూమ్సులో చేయకూడదని, హేండ్లూమ్‌లోనే చేయాలని ఉంది. 1993లో అమలోకి వచ్చింది. అప్పటి నుంచి ఎన్ని సంవత్సరాలు గడచినా నిజానికి ఈ యాక్టు అమలు కాలేదు. కాంగ్రెసు ప్రభుత్వం వాళ్లు ఇప్పటికైనా చిత్తశుద్ధితో దీనిని అమలు పరచవలసిన బాధ్యత వారిపై ఉంది.

అంతే కాకుండా ఈనాడు బి.సి. ల కోసం ఎన్నో హాస్టళ్లను తెరిచి, ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. చేనేతపని వారికి మాత్రం అన్యాయం జరిగింది. 'దీన్‌దయాళ్ హత్‌ఖర్గ్ ' అనే స్కీము ఉంది. ఈ స్కీములో ప్రభుత్వం గతంలో ఇల్లు కట్టుకోడానికి రూ.40 వేలు ఒక్కొక్క ఇంటికి ఇచ్చింది. ఆ రూ.40 వేల నుంచి రూ.75 వేలకు ఈ ఎమౌంటును పెంచాలని కోరుతున్నాను.

మైనారిటీస్ కోసం కాంగ్రెసు ప్రభుత్వం ఏదో మేలు చేస్తామని మొసలి కన్నీరు కారుస్తోంది. అయితే తెలుగుదేశం ప్రభుత్వం ఎంత బడ్జెటు పెట్టారో, ఆ బడ్జెటును తప్ప ఎక్కువగా మైనారిటీల కోసం ఒక్క రూపాయి కూడా పెంచని పరిస్థితి ఉంది. ఈ విధంగా ఉంటే మైనారిటీలు ఏ విధంగా కాంగ్రెసు పార్టీని నమ్ముతారు? గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు మైనారిటీల కోసం షాదీ ఖానాలు ఇచ్చారు. మసీదుల మరమ్మతులు చేశారు. 'మకాన్-దుకాన్' కార్యక్రమాలు పెట్టారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా ముస్లిములను ఆదుకుంటామని చెప్పి, ఈనాడు వారికి ఏ విధంగా నైనా బడ్జెటు ఎలొకేషన్సులో గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఒక్క రూపాయి కూడ పెంచలేదు.

అంతే కాకుండా, మొన్నటికి మొన్న మేము మెనారిటీల కోసం రిజర్వేషను యాక్టు చేస్తామని 5 శాతం విద్యాలయాలలోను, మిగిలిన అన్ని చోట్ల చేస్తామని అప్పటికప్పుడు హడావుడిగా వారి మెప్పు పొందాలని ఒక రిజర్వేషనును 5 శాతంతో చేశారు. అది వాళ్లకు కూడా తెలుసు. ఇప్పుడు మనం జీవో తెస్తే కోర్టుకు పోతారు, కోర్టుకు పోతే అది కొట్టేస్తారని వాళ్లకు కూడా తెలుసు. తెలిసి కూడా హడావుడిగా జీవో తెచ్చారు. ఎందుకంటే స్టాట్యుటరీ ప్రొటెక్షను లేకుండా రిజర్వేషను జీవో తెచ్చారు. ముస్లిమ్సుకి ఇప్పుడు అర్థం అయింది. ఇప్పుడు వాళ్లు కావాలని, అదే పనిగా, కంటి తుడుపు కోసం ఈ బిల్లు తెచ్చారు. కోర్టులో పోతుందని వారికి తెలిసే తెచ్చారని వారికి తెలుసు. ఒక్క మనవి చేస్తున్నాను. మేము పార్టీ తరపున అడుగుతున్నాము. ముస్లిములకు నిజంగా మేలు చేయాలనే అభిప్రాయం ఉంటే, తప్పకుండా మీరు ఈ బిల్లు తెచ్చే ముందు దీనికి అవసరమైన ప్రొటెక్షను తీసుకురావలసిన అవసరం ఉంది. ఎందుకంటే, మేము గత ప్రభుత్వంలో ముస్లిమ్సు కోసం బడ్జెటులో పెట్టిన ఎలొకేషన్సు కాకుండా రివైజ్డ్‌గా రూ.59 కోట్లు పెట్టామని, నమ్మకంగా, ప్రేమతో చెప్పారు. మొన్నటికి మొన్న అక్బరుద్దీన్ గారు తన ప్రసంగంలో చెప్పారు. మేమంతా కాంగ్రెసు పార్టీని నమ్ముకున్నాము. తప్పకుండా ఓట్లు వేశాము. మైనారిటీల కోసం ఎంతో సహాయం చేస్తారని ఆశించాము. అయితే బడ్జెటులో మేము ఆశించిన ఒక్క ప్రతిపాదనా మాకు అందలేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే మైనారిటీల కోసం గత ప్రభుత్వంలో చేసిన దాని కంటే ఎందుకు ఎక్కువగా బడ్జెటులో ఎలొకేషను చేయలేదని వారు అడిగేరు. మేము కూడా అడుగుతున్నాము. 5 శాతం రిజర్వేషను పూర్తిగా అమలు చేయడానికి , పకడ్బందీగా చేయడానికి చర్యలు తీసుకుని, బడ్జెటులో రూ.100 కోట్లు పెంచాలని డిమాండు చేస్తున్నాము.

సాంఘిక సంక్షేమ శాఖలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఈనాడు చేసిన బడ్జెటు పూర్తిగా సమంజసంగా లేదు. అందుకోసమే చెబుతున్నాము. గత ప్రభుత్వంలో చిత్తశుద్ధితో ఎస్‌సి, ఎస్‌టి లకు అన్ని కార్యక్రమాలూ చేస్తూ వచ్చాము. వారి కోసం అనేకమైన బలహీన వర్గాల గృహ నిర్మాణం చేపట్టాము. మేము ఇచ్చిన గృహాలను ఒకసారి పరిశీలన చేస్తే, కాంగ్రెసు పార్టీ వాళ్లు 5 సంవత్సరాలలో రూ.500 కోట్లు గృహ నిర్మాణానికి ఇస్తే, 9 ఏళ్ల కాలంలో చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం రూ. 2,470 కోట్లు ఈ గృహ నిర్మాణానికి ఇచ్చారు. అది ఒకసారి పరిశీలన చేయండి. ఈనాడు కాంగ్రెసు పార్టీకి బలహీన వర్గాల పైన ఎంత ప్రేమ ఉందో, తెలుగుదేశం పార్టీకి ఎంత ప్రేమ ఉందో పరిశీలన చేయండి. గతంలో మేమిచ్చిన ఇళ్లను ఈనాడు మీరు కేన్సిల్ చేశారు. ఇదేమి చర్య? ఆలోచన చేయండి. గతంలో ఇచ్చిన దాదాపు 3 లక్షల ఇళ్లను మీరు కేన్సిల్ చేశారు. ఇప్పుడు చెబుతున్నారు, సంవత్సరానికి 6 లక్షల ఇళ్లు ఇస్తామని. 6 లక్షలు ఎక్కుడున్నాయి? మేము ఇచ్చిన 3 లక్షల ఇళ్లు కేన్సిల్ చేశారు. కేన్సిల్ చేసిన ఆ 3 లక్షల ఇళ్లను కలుపుకుని 6 లక్షలు అంటున్నారు. మీరు ఇచ్చింది 3 లక్షలే. అందరికీ తెలుసు. మేము అడిగేది, ఎన్ని లక్షలని చెబుతున్నారు? రాష్ట్రంలో 84 శాతం ఉన్న బలహీన వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, బిసిల కోసం గత ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో రూ.2,470 కోట్లు గృహ నిర్మాణాలకు ఇస్తే, ఆ 3 లక్షల గృహాలను కేన్సిల్ చేసి, మీ నుంచి కేవలం 3 లక్షల గృహాలను చేర్చి, మొత్తం 6 లక్షలని చెబుతున్నారు. ఇది న్యాయం కాదు.

మ.2.00

అధ్యక్షా, ఇక్కడ ఫైనాన్సు మినిష్టర్ రోశయ్యగారు ఉన్నారు. కన్‌స్ట్రక్షన్ స్టేజీలో ఉండి ఏమైనా అవకతవకలు లేకుండా వుంటే మళ్లీ శాంక్షన్ చేస్తమని వారు చెప్పడం జరిగింది. కనుక మళ్లీ పునరాలోచన చేసి ఆ 3 లక్షల ఇళ్లు యధాతదంగా శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా బలహీనవర్గాలైన బిసి, ఎస్‌సి, ఎస్.టిలకు అదనంగా 6,7 లక్షలు ఇళ్లు ఇవ్వగల్గితే తప్పకుండా మేము అప్రిషియేట్ చేస్తాము. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే లక్షా 50 వేల రూపాయలు ప్యాకేజి ఇస్తామని చెప్పారు. అదే విధంగా చేనేత కార్మికులకు అదే పద్దతిలో ప్యాకేజి ప్రకటించవలసిన అవసరం వున్నదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే వ్యవసాయం రంగం తరువాత అతి ముఖ్యమైన రంగం చేనేత పరిశ్రమ. రైతులు ఏ విధంగా దీనావస్తలో ఉన్నారో అదే విధంగా చేనేత కార్మికులు ఉన్నారు. వారి పరిస్థితి దీనంగా వున్నది. రైతులకు హెల్ప్ లైన్ పెట్టారు. రైతులు ఎవరైనా వారి పరిస్థితి బాగా లేకపోతే ఒకసారి ఫోన్ కాల్‌చేయండి మేము ఆదుకుంటామని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. అనంతపురం జిల్లాలోనే 2 వేల హెల్పులైన్ కాల్సు వచ్చాయి. ఇంతవరకు 2 వేల కాల్సులో హెల్ప్‌లైన్‌లో వచ్చిన ఒక్క కాల్‌కి ప్రభుత్వం స్పందించిన తీరు ఎక్కడ లేదు. మొన్న కలెక్టర్‌గారు చెప్పారు. ప్రభుత్వం మళ్లీ పునరాలోచన చేసి వాళ్లు చెప్పింది నిజమా కాదా ఒకసారి చెప్పవలసిన అవసరం వున్నది. అనంతపురం జిల్లాలోనే 2 వేల కాల్సు వస్తే రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన చేస్తే లక్షలాది హెల్ప్‌లైన్ కాల్సు వచ్చి వుంటాయి. ప్రభుత్వం ఎంతమందికి సహాయం చేసింది చెప్పవలసిన అవసరం వున్నది. చేనేత కార్మికులు కూడా ఆత్మహత్య చేసుకుంటే వాళ్లకి లక్షా 50 వేల రూపాయలు ప్యాకేజి ప్రకటన చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. అందుకని మళ్లీ ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము.జనాభాలో 84 శాతం ఉన్న బిసి, ఎస్.సి., ఎస్.టిలకు ప్రత్యేకమైన ప్రణాళిక తయారు చేసి బడ్జెటు యాలకేషన్ అధికంగా చేయవలసిన అవసరం వున్నది . ఎందుకంటే వీళ్లే పట్టుకొమ్మలు, రాష్ట్రంలో ఇంతమంది జనాభా వుంటే బడ్జెటు యాలకేషన్ చాలా తక్కువ. కనుక బడ్జెటు రివైజ్ చేసి మళ్లీ బిసిలకు అదనంగా విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నం చేయాలి. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను హరిత విప్లవం చేస్తామని అంటున్నారు. అయితే బడ్జెటు లేకుండా ప్రత్యేకమైన ప్రణాళిక లేకుండా ప్యాకేజి లేకుండా వట్టి మాటలతో హరిత ఆంధ్రప్రదేశ్ ఎట్లా వస్తుంది? నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ద వుంటే ప్రజాసంక్షేమం కోసం కట్టుబడి ఉండడం కోసం బిసిలకు, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు మైనారిటిస్‌కు తప్పకుండా పగ్గబందిగా సహాయం చేయాలి. మొన్న మైనారిటీస్ కోసం ప్రభుత్వం చేసిన ప్రయత్నం అంతా ఫైల్యూర్ అయినది. కనుక రాబోయే రోజుల్లో తప్పకుండా పగ్గబందిగా సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری ۔ اسپیکر صاحب آندھراپردیش کے اقلیتوں کے تعلق سے جو مسائل پیش کئے گئے ہیں میں حکومت کو آپ کے ذریعہ توجہہ دلانا چاہتا ہوں ۔ سب سے پہلے میں بجٹ کے تعلق سے کہنا چاہتا ہوں کہ بجٹ میں 39 کروڑ روپے رکھے ہیں وہ انتہائی کم اور ناکافی ہیں ۔ آندھراپردیش میں تقریباً 7 کروڑ سے بھی زیادہ آبادی میں سرکاری اطلاعات کے مطابق ایک کروڑ کے قریب مسلمان بستے ہیں اور 84 لاکھ دیگر مائنارٹیز رہتے ہیں ۔ آبادی کے تناسب کے لحاظ سے جو رقم اقلیتی بہبود کیلئے مقرر کی گئی ہے وہ انتہائی ناکافی ہے جبکہ سابقہ حکومت باوجود اسکے بہت سارے چیزوں میں مسلمانوں کو نظر انداز کیا لیکن مائنارٹیز کیلئے 57 کروڑ روپیئے رکھے گئے تھے ۔ بہت سارے اسکیمیں عمل میں بھی آئیں اور خرچ بھی کئے گئے ۔ اب میرا حکومت سے یہ مطالبہ ہے کہ کانگریس کے انتخابی منشور میں جو وعدے کئے گئے ہیں وہ بہت سارے اقلیتوں کے اور خصوصاً مسلمانوں کے مسائل پر توجہہ دیں گے اور زیادہ سے زیادہ مائنارٹیز کے گرانٹس دیں گے ۔ ہمارا مطالبہ یہ ہیکہ خواتین کے لئے بھی ایک علحدہ مائناریٹی فینانس کارپوریشن قائم کیا جائے اور مائناریٹی فینانس کارپوریشن سے جو بھی امداد کی جارہی ہے وہ انتہائی ناکافی ہے ۔ مائنارٹیز فینانس کارپوریشن کے شرائط انتہائی کھٹن ہیں ۔ ہماری پارٹی یہ چاہتی ہیکہ درخواست گذاروں کو راست لون دیا جائے ۔ فلور لیڈر مجلس اتحادالمسلمین جناب اکبر الدین اویسی صاحب نے بھی ایوان میں کہا کہ مائنارٹیز فینانس کارپوریشن سے جو لون دیئے جارہے ہیں اسمیں تبدیلی کرتے ہوئے درخواست گذاروں کو Direct لون دیا جائے ۔ اس سے عوام کو سہولت ہوگی اور غریبوں کو استفادہ کا موقع ملے گا ۔ اردو کو دوسری سرکاری زبان کا موقف تو دیا گیا لیکن آج اردو کی زبوں حالی یہ ہیکہ سرکاری محکمہ جات میں بھی اُس پر عمل آواری نہیں ہو رہی ہے۔ میں چاہتا ہوں کہ اُس پر توجہہ دی جائے' اُس پر نگرانی کی جائے اور اسکے لئے سرکاری زبان کمشین کی نوعیت کا ایک کمیشن قائم کیا جائے تاکہ اردو کے اس عمل آواری کو دیکھنے کیلئے ہر محکمہ میں کہاں پر اردو کے ساتھ کونسا عہدیدار اور کونسا محکمہ ناانصافی کررہا ہے۔ اُس کی جانچ پڑتال کیلئے یہ کمیشن قائم ہونا بے حد لازمی ہے ۔ جب تک اردو کو روزگار سے مربوط اور وابستہ نہ کرے اسکو دوسری سرکاری زبان کا موقف دینے کا اردو داں عوام کو کوئی فائدہ حاصل نہیں ہوسکتا۔ آج ریاست میں ہر برسر اقتدار جماعت اردو کو دوسری سرکاری زبان کا موقف دینے کا وعدہ کرتی ہے لیکن اُس کی عمل آواری میں لاپرواہی کرتی ہے۔ ہماری پارٹی کا یہ مطالبہ ہیکہ اردو کیلئے ایک کمیشن قائم کیا جائے تاکہ تمام محکمہ جات میں اردو پر عمل آواری ہو رہی ہے یا نہیں اُس پر راست نگرانی کی جاسکے اور جو خامیاں ہیں انہیں دور کیا جاسکے ۔ اردو مدارس کا یہ عالم ہیکہ حیدرآباد میں خاص طور پر پرانے شہر میں ایک ایک عمارت میں تین' تین یا چار' چار اردو میڈیم اسکول چلائے جارہے ہیں ۔ اردو زبان کے جتنے بھی مدارس ہیں اُنکے ساتھ ناانصافی اور زیادتی ہو رہی ہے ۔ اردو میڈیم اسکولس اور تلگو میڈیم اسکولس کے لئے ایک ہی ڈپٹی انسپکٹر اسکول ہوتا ہے جو اردو کے اسکولس کی عمارتوں اور اسکے اساتذہ اور دیگر چیزوں کی دیکھ بھال کے لئے مقرر کیا جاتا ہے ۔ اردو کیلئے ایک علحدہ ڈپٹی انسپکٹر آف اسکول مقرر کرنا ضروری ہے ۔ حیدرآباد میں بارش کا موسم ہے

---

عمارتیں بوسیدہ اور زبوں حالی کا شکار ہیں اور جن مدارس کی عمارتوں میں تین' تین مدارس چل رہے ہیں اُن کا جائزہ لینا چاہیئے۔ مدراس میں اتنا بڑا واقعہ ہوا اسکول میں کئی بچے مرگئے یہ حکومت کی لاپرواہی کی وجہ سے ہوا۔ یہاں بھی گورنمنٹ اس پر توجہ دے کیونکہ بڑی بڑی عمارتیں اچھے اسکولوں کی تو ہیں لیکن جہاں غریب تعلیم پاتا ہے اُن اسکولوں کی عمارتیں انتہائی بوسیدہ اور خستہ حال ہیں۔ سب سے اہم مسئلہ اس وقت وقف بورڈ کا ہے۔ آج تین مہینوں سے وقف بورڈ بلکل مفلوج ہوکر رہ گیا ہے ۔ کوئی اجلاس نہیں ہورہاہے جس کی وجہ سے وقف جائیدادوں پر ناجائز قابضین اپنے قبضوں کو بڑھاتے جارہے ہیں- وہاں پر حکومت اور وقف بورڈ کے لوگ ناجائز قبضوں کو برخواست کرنے کیلئے کوئی کاروائی نہیں کررہے ہیں ۔ بالا پور کے قبرستان میں ایک سابقہ سرپنچ ایک بلڈنگ تعمیر کررہاہے۔ ایوان اسمبلی میں زیرو اوور (Zero Hour) کے اندر اس معاملہ کو اٹھانے کے باوجود بھی اُسکو نہیں روکا گیا ۔ بالا پور عید گاہ کے پاس نا جائز تعمیرات ہورہی ہیں- ملک پیٹ میں پرنس گارڈ قبرستان وقف بورڈ کی ملکیت ہے وہاں ضلع کلکٹر نے بورڈ لگا دیا ہیکہ یہ وقف بورڈ کی زمین نہیں ہے۔ ملک پیٹ میں موقوفہ جائیدادوں پر مورتیوں کو بٹھایا جاتاہے اُس طرف حکومت توجہ نہیں کرتی یہ تمام چیزیں میں حکومت کے علم میں لانا چاہتاہوں۔ وقف بورڈ کے 3 کروڑ روپے جو گلوبل ٹرسٹ بینک میں ڈوب چکے ہیں آپ بتلایئے کس کی منظوری سے اُس بینک میں یہ روپے جمع کئے گئے ۔ کیاکوئی Board کا Resolution ہے یا حکومت کے کوئی ایسے آرڈر ہیں جس کی بنیاد پر یہ بینک میں رقم جمع کی گئی ۔ آج اُس بینک کا دیوالیہ ہوگیاہے اور وہاں جو وقف بورڈ کے روپے پھنسے ہیں اُس کے ذمہ دار کون ہیں؟ حکومت ایسے نااہل چیرمین کو فوری برخواست کرے۔ وقف بورڈ کا 3 مہینوں سے کوئی اجلاس نہیں ہورہاہے تو بتلایئے کے ایسے چیرمین کو رکھنے سے کیا فائدہ ہے ۔ پتہ نہیں چیرمن وقف بورڈ کس نوعیت سے اس عہدہ سے خارج ہوناچاہتے ہیں۔ حکومت کو چاہیئے کہ چیرمین وقف بورڈ نکالنے کیلئے سخت سے سخت اقدام کرے۔ آج وقف بورڈ کی جائیداد پر پولیس ٹاسک فورس کا آفس ہے۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ حکومت ٹاسک فورس کے آفس کا کیا کرایہ وقف بورڈ کو دیتی ہے اور اب تک کتنا کرایہ دیا گیا ۔ کیا وہ بھی ناجائز قابضین میں شامل ہے۔ اِسکی وضاحت بےحدضروری ہے ۔ آج بہت سارے علاقوں میں ہزاروں ایکڑ وقف کی اراضی پر ناجائز قابضین ہیں'حکومت نےاس تعلق سے کیا اقدامات کئے۔ وقف بورڈ رول کے تحت D . R . O . ڈسٹرکٹ کاوقف آفیسر ہوتاہے اور R.D.O. بھی وقف بورڈ کی پراپرٹی کی حفاظت کرتے ہیں۔ کیا حکومت ان کے ذریعہ کوئی وقف کے جائیدادوں کی حفاظت کروائی اسکی بھی وضاحت ضروری ہے ۔ مسلمانوں کے تحفظات کا G.O. تو جاری کردیاگیا ہے اُس تعلق سے ہمیشہ ہماری جماعت یہ کہتی آئی ہے کہ پہلے وہ ایوان میں بل لاکر اُسے منظور کرے جب ہم مطمعن ہونگے- حکومت سے ہمارا مطالبہ ہیکہ بہت جلد تحفظات کا بل ایوان میں پیش کرکے منظوری لیں۔ آج محکمہ پولیس میں مسلمانوں کا تناسب کیا ہے'مسلمانوں کی بھرتی نہیں ہورہی ہے ۔ ملازمتوں میں مسلمانوں کو نظر انداز کیا جاتارہا ہے۔ بہت بڑے بڑے وعدے کئے جاتے ہیں لیکن جب ملازمتوں کو دینے کاوقت آتا ہے تو مسلمانوں کو یکسر نظرانداز کردیا جاتا ہے۔

حیدرآباد کیا ہندوستان کی یکجہتی کیلئے اور لاء اینڈ آرڈر کو برقرار رکھنے کیلئے مسلمانوں کوپولیس کی ملازمتوں میں مساوی مواقع دینے چاہیئے۔ آج پولیس کے محکموں میں ہمارا تناسب گھٹتے چلا جارہاہے۔ میں یہاں بتلانا چاہتا ہوں کہ پرانے شہر کی ترقی کیلئے کوئی حکومت نے کچھ بھی نہیں کیا۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی قائم کی گئی ۔ 9 سال کا عرصہ ہوا ایک بھی اجلاس قلی قطب شاہ اتھاریٹی کا نہیں ہوا ۔ چیف منسٹر صاحب اُس کے چیرمین ہوتے ہیں لیکن تاریخ شاہد ہے کہ چیف منسٹر صاحب کی نگرانی میں قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کا ایک بھی اجلاس منعقد نہیں ہوا ۔ مجلس اتحادالمسلمین نے نمائندگی کرتے ہوئے یہ اتھاریٹی قائم کروائی تھی۔ میری موجودہ چیف منسٹر صاحب سے گذارش ہیکہ وہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کا اجلاس طلب کریں اورنئے اور پرانے شہر کے اراکین اسمبلی کے ساتھ بلدی مسائل کو حل کروانے کیلئے اپنا وقت دیں اور کثیر تعداد میں رقم بھی جاری کرے۔ پرانے شہر میں چھوٹے کاروبار کرنے والے غریب لوگ ہیں اُن کو کوئی پوچھنے والا نہیں ہے۔ میں چاہوں گا کہ اُن غریبوں کی طرف بھی توجہہ کی جائے ۔ حیدرآباد میں سب سے بڑا مسئلہ بارش کے دنوں میں ڈرینج کا ہوتا ہے۔ حیدرآباد کے پرانے شہر میں اور نئے شہر میں بڑے بڑے منسٹر اور خود چیف منسٹر صاحب جاتے ہیں۔ راستوں میں لکڑی کا پُل ہے' سیف آباد ہے' ملے پلی وغیرہ ہیں ۔ یہاں جب بھی بارش ہوتی ہے تو دو ' دو گھنٹوں تک پانی سڑکوں پر جمع ہو جاتا ہے وہاں سے سواریوں کا گزرنا دشوار ہو جاتا ہے۔ Water and sewerage line کے لئے ایک ماسٹر پلان تیار کرنے کی ضرورت ہے تاکہ لوگوں کو تباہی سے بچایا جاسکے ۔ آپ کے ذریعہ میری حکومت سے گذارش ہیکہ مائناریٹیز کو زیادہ سے زیادہ رقمی امداد دیں خصوصاً پرانے شہر کے رہنے والے عوام کو اور بلدی مسائل کی جانب بھی حکومت توجہہ کرے ۔ آج بلدیہ حیدرآباد میں جنرل باڈی کا اجلاس چھ چھ مہینے تک نہیں ہوتا ہے بلدیہ کے قانون کے تحت بحیثیت کونسلر عوامی مسائل کو کہاں پیش کریں گے ۔ مسائل کو پیش کرنے کیلئے کہاں جائیں، مسائل کو سننے کیلئے کمشنر بلدیہ بھی تیار نہیں ہوتے اور نہ میئر تیار ہوتا ہے ۔ میں چاہوں گا کہ حکومت توجہہ کرے اور معلومات حاصل کرے کہ جنرل باڈی کا اجلاس کیوں نہیں ہوتا' جہاں عوام کونسلروں کو اپنے مسائل پیش کرنے کیلئے منتخب کرتے ہیں ۔ اس کے علاوہ بہت سارے مسائل ہیں جیسے اردو مدارس کی زبوں حالی اور تحفظات ان تمام چیزوں پر حکومت توجہہ کرے اور ان تمام چیزوں پر جلد سے جلد action لیں ۔ ہم چاہتے ہیں کہ اوقافی جائیدادوں کی تباہی کو دیکھتے ہوئے چیرمین وقف بورڈ کو جلد سے جلد برطرف کیا جائے اور اوقافی جائیدادوں کا تحفظ کیا جائے۔ میرا آخری سوال اسپیکر صاحب آپ سے متعلق ہے۔ میں چاہوں گا آپ توجہہ کریں کہ اسمبلی میں ایک اردو ترجمہ کرنے والے جس کو ٹرانسلیٹر کہتے ہیں ہے اُس کا تقرر عمل میں لائیں۔ ہم نے تحریری طور پر بھی آپ سے اردو ٹرانسلیٹر کے تقرر کیلئے گزارش کی ہے ۔ اُس پر آپ خاص توجہہ کیجئے ۔

-

మ.2.10

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, 2004-05 సంవత్సరానికిగాను సభకు సమర్పించిన బడ్జెట్ వెనుకబడిన వర్గాలకు నిరాశనే మిగిల్చింది. రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు ఈరోజు అనేక రకాలుగా అన్యాయం చేసింది. 2003-04 సంవత్సరంలో నివాసేతర స్కాలర్‌షిప్స్ కోసం రూ.7475 లక్షలో కేటాయించి 3,19,000 మందికి లబ్ధి చేకూర్చటం జరిగింది. గత సంవత్సరం 3,19,000 మందికి లబ్ధి చేకూర్చగా ఈ సంవత్సరం ఆ సంఖ్యను 2050 మందికి కుదించారు. నిధులు కూడా రూ.7475 లక్షలనుండి రూ.6190 లక్షలకు తగ్గించారు. ఈనాడు ఒక్కొక్క హాస్టల్‌లో ఇంగ్లీష్, లెక్కలు, సైన్స్‌వంటి ఒక్కొక్క క్లాస్‌లో 100, 200 మంది ఉంటారు. రూ.500 ఇచ్చి హాస్టల్స్‌లో ట్యూషన్స్ చెప్పాలని ఇందులో ప్రతిపాదించారు. గత సంవత్సరం ట్యూషన్ ఫీజులు చెల్లించలేదని బి.సి. విద్యార్థులు అనేక రకాలుగా ఆందోళన చేశారు. మహబూబ్‌నగర్ టౌన్‌లో ఆందోళన చేస్తే పోలీసులు విపరీతంగా కొట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా జైలులో పెట్టినవారికి బెయిల్ కూడా దొరకలేదు. బి.సి. విద్యార్థులకు సంబంధించిన గత సంవత్సరపు స్కాలర్‌షిప్స్ కూడా చెల్లిస్తామని మీరు మేనిఫెస్టోలో చెప్పారు. ఇప్పటివరకు ఎందుకు చెల్లించలేదు? హైదరాబాద్, విజయవాడ, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని బి.సి. విద్యార్థులు పెద్దయెత్తున ఆందోళన చేస్తుంటే ఆ స్కాలర్‌షిప్స్ ఎందుకు చెల్లించటంలేదు? బి.సి. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజులకు సంబంధించి గత సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం బడ్జెట్‌లో నిధులు తగ్గించారు. 2003-04 సంవత్సరంలో 66,943 మంది విద్యార్థులకు ప్రోత్సాహం కలిగేవిధంగా అప్పటి ప్రభుత్వం రూ.1841 లక్షల మొత్తాన్ని కేటాయించారు. గత ప్రభుత్వం 66,943 మంది కొరకు నిధులు కేటాయించగా ఈ ప్రభుత్వం కేవలం 45,000 మంది కొరకు మాత్రమే నిధులు కేటాయించినది. బి.సి.ల సంఖ్య పెరుగుతుందో, తగ్గుతుందో అదేవిధంగా బి.సి.లలో చదువుకునేవారి సంఖ్య తగ్గుతుందో, పెరుగుతుందో చెప్పాలి. 2003-04 సంవత్సరాలలో కేటాయించిన సంఖ్యతో పోల్చిచూస్తే 2004-05లో ఎందుకు ఆ సంఖ్యను తగ్గించారు?

మ.2.20

అదేవిధంగా గత సంవత్సరం బడ్జెట్‌లో ఈ బీసీ విద్యార్థుల హాస్టల్ ఫీజులకు సంబంధించి రు.1845 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం కేవలం రు.620లక్షలు మాత్రమే కేటాయించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థకు గత ప్రభుత్వం గత సంవత్సరంలో రు.7,029 కోట్లుమార్జిన్‌మనీ కింద కేటాయించి, 23 వేల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చగా ఈ సంవత్సరం దాన్ని సగానికి సగం తగ్గించి కేవలం రు.3,064 కోట్లు మాత్రమే కేటాయించి కేవలం పది వేల మంది లబ్ధిదారులకే ఉపయోగపడేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ బీసీ కార్పోరేషన్‌కు ఎక్కువ నిధులు కేటాయించి వారికి మరిన్ని ఉపాధి సౌకర్యాలు కల్పించవలసి వుండగా ఈ ప్రభుత్వం తక్కువ మొత్తం కేటాయించడంతో ఎక్కువ మందికి ఏ విధంగా లబ్ధి చేకూరుతుందని నేను అడుగుతున్నాను. కాబట్టి బీసీ కార్పోరేషన్‌కు మరిన్ని నిధులు కేటాయించి దాన్ని పటిష్టపరచవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి తక్కువ కేటాయింపులతో బీసీ కార్పోరేషన్ తిరోగమనంలో పయనించే ప్రమాదముందని నేను గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా రజకులసంక్షేమం విషయంలో కూడా ఎక్కువ నిధులు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. కాని వారికి కేటాయించిన ఇంత తక్కువ నిధులతో వారి అభివృద్ధి ఏవిదంగా సాధ్యపడుతుందో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల చెల్లింపు విషయంలో గత సంవత్సరంలో చెల్లించవలసిన బకాయిలను మేము చెల్లిస్తామని స్పష్టంగా చెప్పిన తరువాత ఈ సంవత్సరం కూడా వాళ్లకు చెల్లించనందున ఆందోళనకు దిగితే వాళ్లను జైళ్లలో పెట్టడం న్యాయం కాదు. కాబట్టి వాళ్లకు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతున్నాను. ఈరాష్ట్రంలో వ్యవసాయ రంగం తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం చేనేత రంగం. ఈ నాడు చేనేత రంగం అనేక ఇబ్బందులనెదుర్కొంటున్నది. నేడు చేనేత కార్మికులు సరియైన పని లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని మనవి చేస్తున్నాను. గతంలో ప్రతిపక్షనాయకులుగా వున్న రాజశేఖర రెడ్డి గారు చేనేత కార్మికుల శిబిరాన్ని సందర్శించి మా ప్రభుత్వం వస్తే వారి కష్టాలను తీరుస్తామని హామీ ఇవ్వడం

జరిగింది.ఈనాడు చేనేత కార్మికులు ఈ ప్రభుత్వంపై ఎంతో ఆశతో చూస్తున్నారు. వారి సమస్యల కోసం గత ఐదవ తేదీ నుండి ఆందోళన చేస్తున్నారు. గతంలో ఈ చేనేత రంగంలోనిఎందరో కార్మికులు ఆకలి చావులకు గురికావడం జరిగింది.ఆకలి చావులకు గురయ్యే చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రకటించడం జరిగింది. మరి ఈ చేనేత కార్మికుల సంక్షేమానికి సంబంధించిఈ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలను పోల్చి చూస్తే గతంలో కంటే నిధులు తగ్గించడం జరిగింది. మరి ఇటువంటి పరిస్థితుల్లో చేనేత కార్మికులను ఈ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను. ఈ నాడు మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల తరువాత ఎక్కువ సంఖ్యలో చేనేత కార్మికులఆ కలి చావులు సంభవించడం జరిగింది.చేనేత కార్మికుల సమస్యలకు ఈ ప్రభుత్వమే కారణమని నేను చెప్పడం లేదు. కాబట్టి పని లేకుండా వున్న చేనేత కార్మికులకుఈ ప్రభుత్వం పని కల్పించడం ద్వారా వారిని అన్ని విధాలుగా ఆదుకోవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం గతంలో కేటాయించిన నిధుల మేరకు కూడా ఈ బడ్జెట్‌లో చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించలేదని నేను ఆరోపిస్తున్నాను.

కాబట్టి ఈ ప్రభుత్వం చేనేత కార్మికులకు అందరికీగుర్తింపు కార్డులివ్వాలని, చేనేత కార్మికులకు సంబంధించిసిల్క్, యార్న్, నూలు, రంగులు, రసాయనాలు మొదలైన వాటిపై పన్నును 9.2 శాతానికి తగ్గించాలని, అదేవిధంగా చేనేత కార్మికులు ఏలాంటి ఆకలి చావులకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో జరిగిన ఆకలి చావులకు ఈ ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని ప్రకటించింది. ఆ ఎక్స్ గ్రేషియాను ఎప్పటి లోపల చెల్లిస్తారో చెప్పాలని కోరుతున్నాను.అదేవిధంగా ఈ నాడు రాష్ట్రంలో సెకండ్ లార్జెస్ట్ పాపులేషన్‌గా వున్న ఈ చేనేత కారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్యాకేజీని ఈ బడ్జెట్‌లోనే ప్రకటించాలని కోరుతున్నాను.అలాగే చేనేత కారులందరికీ వృద్ధాప్య పింఛన్ చెల్లించాలని, వారి వుత్పతులకు తగిన మార్కెంటింగ్ సౌకర్యం కల్పించాలని వారి వుత్పత్తులను నిల్వ చేసుకోవడానికవసరమయిన సౌకర్యాలు కల్పించాలని, వారి వుత్పత్తులపై వారికి తగిన రుణ సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా వారి వుత్పత్తులను ఎక్స్‌పోర్ట్ చేయడానికికూడా అవసరమైన చర్యలు తీసకోవాలని, వారి వుత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే వారికి డబ్బు చెల్లించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వంరైతులకు సంబంధించిన రుణాల చెల్లింపు విషయంలో ఏ విధంగా ఆరు నెలల పాటు మారటోరియం విధించిందో చేనేత కారుల రుణాలపై కూడా షెడ్యూల్డ్ బ్యాంకుల నుండి మారటోరియం ప్రకటించాలని కోరుతున్నాను.అదేవిధంగా చేనేత కారులు ప్రభుత్వ శాఖలకు తమ వుత్పత్తులను సరఫరా చేసిన తరువాత వారికి డబ్బు చెల్లింపు విషయంలో ఆలస్యం చేయకుండా వెంటనేచెల్లించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక గొర్రెల, మేకల పెంపకం దార్ల విషయాని కొస్తేప్రభుత్వ పరంగా ప్రతి మూడు నెలలకొకసారి గొర్రెలకు నట్టల మందు ఇవ్వవలసి వుండగా గత ఎనిమిది మాసాలుగా అది నిలిచిపోయింది. దానికి కారణం ప్రభుత్వం ఆరు కోట్ల రూపాయలు వెచ్చించి తీసుకొచ్చిన ఈ నట్టల మందు నకిలీదని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో పిటిషన్ వేయగా అది నిలిచిపోయింది. ప్రతి మూడు నెలలకొకసారి ఈ నట్టల మందు గొర్రెలకు ఇవ్వనట్లయితే అవి చనిపోయే ప్రమాదముంది. ఇప్పుడు వర్షాకాలం మొదలైంది కాబట్టి ఈకాలంలో వాటికి ఈ మందు తప్పకుండా ఇవ్వలసిన అవసరముంది. ప్రభుత్వంఈ విషయంలోతక్షణమేస్పందించి తగిన చర్య తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈ గొర్రెల కాపరులుతరచూ ప్రమాదానికి గురయ్యేఅ వకాశముంది కాబట్టి వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించవలసిన అవసరముంది. ఈ గొర్రెలను తడికల షెడ్లలో వుంచడం వల్ల అవి తరచుగా అగ్ని ప్రమాదానికి గురయ్యే అవకాశముంది కాబట్టి వాటిని సురక్షితమైన షెడ్లలో వుంచడానికి వీలుగా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. గొర్రెల పెంపకందార్లకు భూమి కేటాయించే విషయంలో వారు తమ వంతు వాటా చెల్లించినప్పటికీ ప్రభుత్వం చెల్లించవలసిన వాటాఇంకా చెల్లించనందువల్ల వారికి భూమి కేటాయించే విషయం పెండింగ్‌లో వుంది.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ డి.నరేంద్ర కుమార్ అధ్యక్షస్థానంలో వున్నారు.)

అదేవిధంగా కాపులను బీసీలుగా చేరుస్తూ గతంలో కీ.శే. విజయభాస్కర రెడ్డి గారు ఒక జీవోను ఇస్యూ చేయగా కోర్టు దాన్ని కొట్టివేసింది.అయితే ఇప్పటి వరకు అది ఇంకా పెండింగ్‌లోనే వుండిపోయింది. అదేవిధంగా ముదిరాజ్ కులస్తులను బీసీ ఏ గ్రూప్‌లో చేర్చాలన్న విషయం కూడా ఇంకా తేలకుండా వుండిపోయింది. కాని ముస్లిమ్‌లు తమను బీసీల్లో చేర్చమని అడగకుండానే వారిని బీసీల్లో చేర్చడం జరిగింది. ముస్లిమ్‌లకు సంబంధించిన హక్కుల కోసం వారు అడిగి వుండవచ్చు కాని వారిని బీసీల్లో చేర్చమని వారు ఎన్నడూ అడగలేదు.అలాంటి వారిని బీసీల్లో చేర్చడం ఎంత వరకు న్యాయం అని అడుగుతున్నాను. ఈ నాడుమన రాష్ట్రం కాని దేశం కాని అక్షరాస్యత విషయంలో వెనుకబడి వుండడానికి, బాల కార్మికుల సంఖ్య అధికంగా వుండడానికి కానికారణం ఎవరు? రాష్ట్రాన్ని సమారు 42 సంవత్సరాలు పాలించిన, అదే విదంగా ఈ దేశాన్ని 50 సంవత్సరాలు పాలించిన మీ పార్టీనే కారణమని నేను అంటున్నాను. ముస్లింల సంక్షేమానికి కాని మైనారిటీల సంక్షేమానికి కాని మీ ప్రభుత్వాలు గతంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు? గతంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ నాయకత్వంలో ఏర్పడిన రాజ్యాంగ సభ కూడా ఆ రోజున మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకించడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 58 సంవత్సరాలైనతరువాత ఇప్పుడు మతపరమైన రిజర్వేషన్లు ఎందుకు ఇచ్చారని అడుగుతున్నాను.

మ.2.30

ఆరోజు బి.ఆర్. అంబేద్కర్ గాని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్ తదిత రులందరూ కూడా దేశంలో మతపరమైన రిజర్వేషన్స్ ఉండకూడదని చెప్పారు. అటువంటిది యాభై సంవత్సరాల తర్వాత మొట్టమొదట ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున వున్న ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు ఎందుకు కల్పిస్తున్నారని అడుగుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం మరొక పునరాలోచించవలసిన అవసరం వుంది. జాతి దీర్ఘకాలిక ప్రయోజనాలను సైతం పనంగా పెట్టి రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ రాజకీయాల కోసం ఈ మతపరమైన రిజర్వేషన్స్‌ను కల్పిస్తున్నారు. మొట్టమొదటిసారిగా మీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత ఈ దేశాన్ని మతపరంగా విభజించారు. ఆరోజు మతపరమైన విభజనను మనమంతా వ్యతి రేకించాం . మతపరంగా దేశం విభజింపబడడానికి ప్రధాన కారణం ముస్లింలీగ్. స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తర్వాత అదే ముస్లింలీగ్‌ను ఎందుకు మీరు మంత్రివర్గంలో చేర్చుకున్నారని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఈవిధంగా కాంగ్రెస్ పార్టీ వారికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తోందే తప్ప నిజంగా వారికి ముస్లింల పట్ల చిత్తశుద్ధి లేదని వారి అభివృద్ధిని, సర్వేను చూస్తే స్పష్టం అవుతోంది. అంతే కాదు ముస్లింలను బి.సి. (ఇ ) లో చేర్చడం వల్ల భవిష్యత్తులో బి.సి. వర్గాల హక్కులకు ప్రమాదం వాటిల్లే అవకాశం వుంది. వారి హక్కులు హరించిపోయే అవకాశం వుంది. రాజ్యాంగం కొన్ని వర్గా లకే రిజర్వేషన్ ఎందుకు కల్పించిందనే విషయాన్ని ఆలోచిస్తే, సామాజిక అసమానత, సామాజికి వివక్షత కారణంగానే రిజర్వేషన్స్ బి.సి. ఎస్.సి, ఎస్.టి లకు కల్పించడం జరిగింది. ముస్లింలలో ఈ రకమైన వివక్షత లేదు, ఈ రకమైన సామాజిక అసమానత ముస్లింలలో లేదు. సామాజకి అసమానతలను దృష్టిలో పెట్టుకునే కొన్ని వర్గాలకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించ వలసిన అవసరం వుంది. ఇది పూర్తిగా తిరోగమన చర్య . ఈరోజు ముస్లింలను బి.సి. లలో చేరుస్తున్నారు కాబట్టి బి.సి. రిజర్వేషన్‌ను పెంచుతారా? బి.సి. హాస్టల్స్ బి.సి. విద్యార్థులకే సరిపోవడం లేదు, వాటికి సంబంధించిన వివరాలు నేను ఇంతకు ముందు చెప్పడం జరిగింది. ముస్లింలను బిసి లలో చేర్చడం వల్ల బి.సి. హాస్టల్స్‌కు నిధులు పెంచబోతున్నారా? బి.సి. హాస్టల్స్ సంఖ్యను పెంచబోతున్నారా? చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఉద్యోగాలకు సంబంధించి బి. సి. అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు ఎగ్జంప్షన్ ఇస్తున్నాం, ఇప్పుడు ముస్లింలకు కూడా అదే విధంగా ఉద్యోగాల విష యంలో ఐదు సంవత్సరాలు ఎగ్జంప్షన్‌ఇవ్వబోతున్నారా? ఈరోజు నెల్లూరు జిల్లాను తీసుకుంటే, వంద పోస్టులను అడ్వర్ట యిజ్ చేస్తే, ముస్లిం కమ్యూనిటీకి చెందిన వారు అక్కడ లేకపోతే ఎవరైనా సరే మత మార్పిడి చేసుకుని ముస్లిం సర్టిఫికేట్ తీసు కుని పోయి ఆ ఉద్యోగానికి అప్లై చేసుకునే అవకాశం వుంది. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలలో ఎంబిబిస్ అలాగే ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించి అప్పుడే పెద్ద ఎత్తున మత మార్పిడులు చేసుకుని, దొంగ సర్టిఫికేట్లు పెట్టి సీట్లు సంపాదించుకుంటు

న్నారు.  ముస్లింలను బిసి లలో  చేర్చిన తర్వాత  రేపు ఇంకా మత మార్పిడులు జరగవని ఏవిధంగా మీరు గ్యారంటీ ఇవ్వగలుగు తారు?  ఆంధ్రప్రదేశ్‌లో వున్న మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్‌లో  మత మార్పిడులు చేసుకుని, దొంగ సర్టిఫికేట్లు పెట్టి సీట్లు తీసుకున్న నిజమైన సంఘటనలున్నాయి.   ముస్లింలను బి.సి. లలో చేర్చడం ద్వారా ముస్లింలకు ఏవిధంగా లబ్ధి చేకూరుతుందో తెలియ జేయాలని కోరుతున్నాను.  మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్‌లో ఇప్పటికే మైనారిటీస్‌కు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా వారికి ప్రత్యేక హక్కులు కల్పించాం .  అయితే ఈరోజు ముస్లింలను తీసుకొచ్చి బి.సి. లలో కలిపారు .  కాబట్టి బి.సి. లకు కూడా  మైనారిటీ ఇనిస్టిట్యూషన్స్‌లో రిజర్వేషన్ కల్పిస్తారా?   ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడమన్నది ప్రభుత్వ తొందరపాటు చర్య అని చెబుతున్నాను.  దీని వల్ల భవిష్యత్తులో అనేక మైన repercussions రాబోతున్నాయి.  ఇది మత మార్పిడులను ప్రోత్సహించే విధంగా వుంది.  కాబట్టి ప్రభుత్వం దీని మీద ఆలోచన చేయవలసిన    అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు  స్థానిక సంస్థలలో పొలిటికల్ రిజర్వేషన్స్ వున్నాయి.  బి.సి(ఇ) క్రింద కొంతమందికి ఈరోజు స్థానం కల్పించాం .  వాళ్లు భవిష్యత్తులో  బి.సి. స్థానంలో పోటీ చేసే అవకాశం ఉంటుంది, కాబట్టి ఈ విషయాన్ని కూడా పొందుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.   అధ్యక్షా, ఇది సెక్యులర్ కంట్రీ, మనం సెక్యులరిజానికి కట్టుబడి వున్నాం . అటువంటి దేశంలో రెలిజియన్ పేర  రిజర్వేషన్స్ కల్పించడం ఏవిధంగా సబబని ప్రశ్నిస్తున్నాను.  ముస్లింలలో ఈరోజు నిజంగా వెనుక  బాటుతనం వుంది.  ముస్లింలలో నిరక్షరాస్యత వుంది, వారికి ఉపాధి అవకాశాలు లేవు, వాళ్లు కూడా ఈ దేశ పౌరులే.  వాళ్లను నిజంగా ఆదు కోవలసిన సామాజిక బాధ్యత మన మీద వుంది.  అధ్యక్షా, వాజ్‌పేయి గారి నాయకత్వంలో ఇబిసి కమిషన్‌ను ఏర్పాటు చేశాం . ఈరోజు అన్ని కులాలలో వెనుకబడిన వారున్నారు. కాబట్టి ఆర్థికంగా వెనుకబడిన వాళ్లందరినీ ఒక సెంటర్ పూల్ చేసి వాళ్లకు రిజ ర్వేషన్ కల్పించాలి . అంతేగాని ఈ విధంగా మతపరంగా కాదు  కావున ఈ మతపరమైన రిజర్వేషన్‌ను ఉపసంహరించాలని కోరు తున్నాను.  ఈ విధమైన మతపరమైన రిజర్వేషన్స్ వల్ల దేశంలో మత ఉద్రిక్తలు వస్తాయి.  గతంలో  మంత్రిగారు చెబుతూ తమిళ నాడు, కేరళ రాష్ట్రాలలో ఈవిధంగా వుందన్నారు.  ఎక్కడా కూడా ఈవిధంగా మతపరమైన  రిజర్వేషన్లు లేవు.  మన రాష్ట్రంలో వుండే లడాఫ్, ఫకీర్ లాంటి పేద ముస్లిం సోదరులున్నారో వారికి ఇప్పటికే బి.సి. రిజర్వేషన్ కల్పించారు.  కేరళ, తమిళ నాడులో కూడా ఆ రకంగానే వుంది.  ఎంటైర్ ముస్లిమ్స్ ఈ దేశంలో రిజర్వేషన్స్ లేవు.  ప్రభుత్వం ఈవిధంగా చేయడం చెడు సాంప్ర దాయం అనే అభిప్రాయం కలుగుతోంది.  మత వివక్షతను ప్రోత్సహించేదిగా , రెచ్చగొట్టేదిగా వుంది.  కనుక ప్రభుత్వం ఈ విష యంపై పునరాలోచన చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదనే అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకూడా వ్యక్తం చేయడం  జరిగింది. కావున ఈ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ మించకుండా ఏవిధంగా చర్య తీసుకుంటుందో తెలియజేయాలి.  మైనారిటీలను బుజ్జగించే ప్రయత్నం చేశారు.  దీనికి సంబంధించి జీ.ఓ. ఇష్యూ చేసినపుడే చెప్పాను, ఈ జీ.ఓ. నిలబడదు, తొందరపడి ఇష్యూ చేస్తున్నారని చెప్పాను. ఇన్ని రోజులుగా ముస్లింలను మోసం చేశారు, మళ్లీ ఈరోజు ముస్లింలను మోసం చేయడానికి ప్రయత్నిస్తు న్నారని చెప్పాను.  ప్రభుత్వ ఆలోచనను హైకోర్టు తిరస్కరిస్తే , ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పారు.  ఈ విషయంపై ఫుల్ బెంచ్‌కు అప్పీల్ చేసిన తర్వాత కూడా చట్టం తీసుకొస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.   హైకోర్టును అవమానపరుస్తున్నట్లుగా మాట్లాడుతున్నారు.   మీరు ఇప్పుడు ముస్లింలకు కల్పించిన సదుపాయం పొలిటికల్ రిజర్వేషన్స్‌లో గాని, మైనారిటీ సంస్థలలో కొనసాగుతుందా?  ఇప్పటికే మైనారిటీ సంస్థల్లో యాభై శాతం మైనారిటీస్‌కు రిజర్వేషన్ కల్పించాం .   మీరు  ఈ   విధంగా ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వడం వల్ల భవిష్యత్తులో బి.సి. లకు అన్యాయం జరిగే అవకాశం వుంది. కావున  బి.సి. ల   విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం వుంది.   అదే విధంగా కాపులను ఎప్పటిలోగా బి.సి. వర్గంలో చేర్చబోతున్నారో చెప్పాలి.  అలాగే ఈ మతపరమైన రిజర్వేషన్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.  దీన్ని ఉపసంహరించుకుని , నిజంగా మీకు ముస్లింల

మీద ప్రేమ ఉంటే ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా తీసుకుని, ఇతర వెనుకబడిన వర్గాల ప్రజలను అందులో చేర్చి ఒక చట్టబద్ధ మైన రిజర్వేషన్ తీసుకొస్తే అప్పుడు అన్ని వర్గాల ప్రజలు మీకు జేజేలు చెబుతారు.

అధ్యక్షా, నా నియోజకవర్గం ఎక్కువ ఎడ్యుకేషన్ వున్న నియోజకవర్గం . ఈ నియోజకవర్గంలో ప్రతిరోజు తెల్లవారు జామున 3.30 , 4.30 గంటలకు లేచి అమ్మాయిలు,అబ్బాయిలు సైకిళ్ల మీద ట్యూషన్స్‌కు, ఎంసెట్ కోచింగ్‌కు వెళతారు. వాళ్లకు రాజకీయాలు తెలియవు, ఓటుబ్యాంకంటే తెలియదు, కుర్చీ రాజకీయాలు, కుహనా లౌకిక వాదం, ఈ సెక్యులరిజం ఇవంటే ఏమిటో వారికి తెలియదు. వాళ్లకు తెలిసిందల్లా వాళ్ల పుస్తకాలు, కాలేజీ . ఇది తప్ప వేరే ప్రపంచం తెలియదు. అలాంటి పేద విద్యార్థులను ఆదుకోవలసిన అవసరం వుందా? లేదా? ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. బి.సి. స్కాలర్‌షిప్స్ పెంచాలని, చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, ముస్లింలకు బిసి రిజర్వేషన్‌ను ఉపసంహరించు కుని బి.సి. లకు నిధులు కేటాయించాలని, ఆర్థికపరమైన విషయాల ఆధారంగా ఈరాష్ట్రంలో రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టాలని, ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాలను కూడా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతూ, అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.40

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, ఈ సభ చాలా గౌరవ ప్రదమైనది, అత్యున్నతమైనది. ఈ శాసనసభలో నాకు మొదటిసారిగా సోషల్ వెల్ఫేర్ మంత్రిగా డిమాండు మీద సమాధానం చెప్పే అవకాశం కల్పించిన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారు నన్ను మంత్రి వర్గంలో తీసుకోవడం వల్ల నాకు సమాధానం చెప్పే అవకాశం కలిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలియచేస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో సుమారు 1500 కి.మీ. పదకొండు జిల్లాలలో పాదయాత్రను కాలి నడకన, మండుటెండలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 52, 53 సంవత్సరాల వయస్సులో గ్రామాలలో నడిచిన పరిస్థితి ఉంది. పేదలకు మంచినీటి సౌకర్యం , ఇళ్ల స్థలాల సౌకర్యం ఉందా, లేదా? గ్రామాల పరిస్థితి ఏమిటి? రైతుల పరిస్థితి ఏమిటి? వారికి ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉంది. కారులో వెళుతుంటే ధరఖాస్తు ఇస్తే పరిశీలిస్తామని చెబుతాము. రాజశేఖర్ రెడ్డిగారు పాద యాత్ర చేసినప్పుడు దళిత వాడ, గిరిజన వాడ , బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల వారు అందరూ వచ్చి వారికి జరిగే అన్యాయం గురించి, ప్రభుత్వం ఏ కార్యక్రమం చేయకపోవడం, పేదలకు ఇళ్ల స్థలాల విషయం, రైతులకు కరెంటు సరఫరా కాని విషయం, కరెంటు బిల్లుల విషయం అలాంటివన్నీ ఆయన దృష్టికి వచ్చాయి. అది దృష్టిలో పెట్టుకొని కాంగ్రెసు పార్టీ తరఫున వారు వాగ్దానం చేశారు. కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రంలో గుడిసెలు ఉన్న వారికి పక్కా ఇళ్లు కడతామని అన్నారు. దళితులకు, గిరిజనులకు, బలహీన వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడ్డ వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. నేను కూడా వారితో కొంత దూరం నడిచాను. వేలాదిమంది మహిళలు పేదవారు, ఎస్‌సిలు, ఎస్‌టిలు వచ్చి పక్కా గృహాలు వారి పార్టీ వారికే ఇస్తున్నారని, వారి కార్యకర్తలకే ఇస్తున్నారని ఒక్కొక్కరికి రెండు, మూడు ఇళ్లు ఇచ్చిన పరిస్థితులున్నాయని అన్నారు. మీరు ఎప్పుడు వస్తారు? మాకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని అడిగారు. వారు ఆ విధంగా పాదయాత్ర, బస్సు యాత్ర చేసి, ఆ విధంగా వాగ్దానం చేయటం వల్ల కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దళితులకు, గిరిజనులకు, గుడిసెలలో ఉన్న వారికి మా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 40 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. దానికి అనుగుణంగా ఏప్రిల్ 20న జరిగిన ఎన్నికలలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు కాంగ్రెసు పార్టీ తరఫున ఇచ్చిన వాగ్దానం నమ్మారు. ఆ విధంగా ఎన్నికలలో ఘన విజయాన్ని కలిగించారు. ఈ ప్రభుత్వం బలహీన వర్గాల గృహ నిర్మాణం క్రింద ఈ సంవత్సరం ఆరు లక్షల ఇళ్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొని బడ్జెట్‌లో నిధులు కేటాయించాము. ఫైనాన్షియల్ ఇయర్ ఇంకా 8 నెలలు మాత్రమే ఉంది. ఈ డిమాండ్ మీద చర్చ చేసి రిప్లై ఇస్తున్నాము. దీనికి సబ్సిడీ ఇస్తున్నామని అందరికీ తెలుసు. ప్రభుత్వ పరంగా కొంత సబ్సిడీని హడ్కో ద్వారా ఇస్తాము. సుమారుగా రు.417 కోట్లు ప్లాన్ క్రింద పెట్టి ఆరు లక్షల ఇళ్లు కట్టడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష

నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం 8 ,33,999 ఇళ్లు ఇచ్చామని చెప్పారు. మిగతా విషయాల జోలికి పోను. పెద్దలు యనమలగారు, జనార్ధన రెడ్డిగారు, దేవేందర్ గౌడ్ గారు సభలో ఉన్నారు వారికి చాలా అనుభవం ఉంది. నేను విమర్శించడం లేదు. నాకు కొద్దిగా హెల్త్ పర్మిట్ చేయడం లేదు. 8,33,999 ఇళ్లు కట్టడానికి కావలసిన సబ్సిడీ రు.499 కోట్లు . గత సంవత్సరం కేటాయించవలసినంత కేటాయించకుండా ఫిగర్స్ ఎక్కువ చెప్పి రు.255 కోట్లు మాత్రమే సబ్సిడీ మాత్రమే ఇచ్చారు. మీరు లెక్కలు చూడండి. దానిని బట్టి వారికి ఎంత చిత్త శుద్ధి ఉందో తెలుస్తుంది. ఉన్న ఫాక్ట్ చెబుతున్నాను. మేము చెప్పిన 6 లక్షల ఇళ్లు కాక, గత సంవత్సరం 3,45,000 మొత్తం కలిపి 9,45,000 ఇళ్లు కట్టడానికి ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గత సంవత్సరం ఇళ్లకు సంబంధించి సబ్సిడీ తక్కువ పెట్టింది. దానిని మేము ఇప్పుడు ఇస్తాము. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలకు 1999 ఎన్నికల ముందు ప్రకటించారు. మీరు కూడా స్పీకర్ స్థానంలో ఉన్నారు. మీకు కూడా తెలుసు. మీరు వాస్తవం చెబితే బాగుండదు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 7 లక్షల ఇళ్లు కడతామన్నారు. కట్టారా? 2000, 2001, 2002, 2003లో ఇళ్లు ఇవ్వాలి. ఎన్ని ఇళ్లు ఇచ్చారు. గత ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏపాటిదో మిమ్ములను అడుగుతున్నాను. కనీసం తెలుసుకోండి. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఆ ఇళ్లు ఇచ్చి, నియోజక వర్గాలలో ఇళ్లు ఇస్తామని ప్రతిపక్షం వారిని ఎలా ఓడించాలనే దురుద్దేశంతో, చెడ్డ ఆలోచనతో స్థానిక ప్రతిపక్షం వారికి 500 ఇళ్లు ఇచ్చి, వారి కార్యకర్తలకు ఒక్కొక్కరికి రెండు , మూడు ఇళ్లు ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ రాష్ట్రంలోని ప్రజలు గమనించి, మట్టి పెట్టాలనే ఆలోచనతో ఉన్నారని ప్రజలు భావించారు. అందుకు అనుగుణంగా ఘనమైన తీర్పు వచ్చింది. అందుకే 226 మంది సిపిఐ, సిపిఎమ్, అందరూ కలిసి ఎప్పుడూ లేని విధంగా గెలిచారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలని, ఫిగర్స్ చెబుతున్నాను. ఈ సంవత్సరం ఇందిరా ఆవాస్ యోజన క్రింద 76, 721 ఇళ్లు వచ్చాయి.

మ.2.50

అధ్యక్షా, మన దగ్గర ఈ సంవత్సరం ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద మనకు 76,721 ఇళ్లు వచ్చాయి. ఈ సంవత్సరం నుండి ఒక్కొక్క ఇందిరా ఆవాస్ యోజన ఇంటికి 25 వేల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు జరుగుతుంది. అదే విధంగా గ్రామీణ శాశ్విత గృహాలకు 22,500 రూపాయలు ఇస్తున్నాము. గత ప్రభుత్వంలో ఈ నిర్ణయం జరిగింది. అది కూడా ఎక్కువ చేయాలనే ఆలోచన గౌరవ సభ్యుల నుండి వస్తుంది. దీని మీద కూడా ఒక సబ్ కమిటీ వేస్తాము. ఒక్క విషయం గురించి చెప్పడం నేను మరచిపోయాను. నిన్న లేబర్ మంత్రిగారు జవాబు చెప్పారు. వారి చిత్తశుద్ధి గురించి, మీకు ఎంత గట్స్ వున్నాయో పేదలకు ఇళ్లు ఇవ్వడానికి అనే దానికి సంబంధించి నేను చెబుతాను. 2003వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఎట్లాగూ ఈ బీడీ కార్మికులకు ఇళ్లు ఇస్తుంది, వాటినప్పుడు చూద్దాములే అని ఇక్కడ శాంక్షన్ రాకముందే మీరు శాంక్షన్ చేశారు. గత ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చింది. ఇప్పుడు ఏమి చెబుతుందంటే రెండు సంవత్సరాలు అయినా బీడీ కార్మికులు కట్టుకున్న ఇళ్లు రూఫ్ లెవల్ వరకు ఇళ్లు కట్టుకున్నా, లెంటల్ లెవల్‌కు కట్టుకున్నా, బేస్‌మెంట్ లెవల్‌కు కట్టుకున్నా బిల్లులు రాక యం.డి., ఆఫీసుల ముందు ధర్నాలు చేసే పరిస్థితిని ఎవరు కల్పించారు? నిజంగా మీకు చిత్తశుద్ధి వుంటే డబ్బు కట్టించవలసి వుంది లేదా మంజూరు వచ్చాక ఇళ్లు మొదలుపెట్టవలసి వుంది. శాంక్షన్ కాకుండా అత్యుత్సాహంతో ఎట్లాగూ వస్తుంది, కడదాం, లబ్ది పొందుదాం అనే ఆలోచనతో మీరు మొదలుపెట్టారు. జీవో ఇస్యూ చేశారు కాని డబ్బులు మాత్రం ఇవ్వలేదు. మొన్న లేబర్ మంత్రిగారు జవాబు చెప్పేటప్పుడు ఈ వివరాలు చెప్పలేదు. డబ్బు కేటాయించకుండా, కేంద్రం నుండి రాకుండా, అక్కడి వాళ్ల ముద్ర లేకుండా ఇది మంజూరు చేశారు. లబ్దిదారులను వారి మానాన వదలివేశారు. వాళ్లంతా రోడ్డున పడ్డారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఈ హౌసింగ్ విషయంలో గాని, ఇతర విషయాలలో గాని ఏ విధంగా చూసినా గత ప్రభుత్వం కంటె ఖచ్చితమైన, మెరుగైన పరిపాలన ఇస్తుంది. అక్కడ వున్న గౌరవసభ్యులు మేము కూడా చాలా ఇళ్లు కట్టామని ఇప్పుడు చెబుతూ వుంటారు. గత 25 సంవత్సరాలలో కట్టినన్ని ఇళ్లు వచ్చే ఐదు సంవత్సరాలలో కట్టాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క దృఢ సంకల్పం. ఈ సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి వుందని తెలియజేస్తున్నాను. అర్బన్ హౌసింగ్ ప్రోగ్రాంలో 30 వేల వరకు యూనిట్ కాస్ట్ పెంచమని అడుగుతున్నారు. ఈ విధంగా ఆర్‌పిహెచ్ ఇళ్లు, యస్‌పిఆర్‌హెచ్ ఇళ్లు, యుపిహెచ్ ఇళ్లు, ఐఏవై ఇళ్లు, గృహిణి పథకం,

మత్స్యకారులకు గృహాలు, చేనేత కార్మికులకు గృహాలు, బీడీ కార్మికులకు గృహాలు, అల్పసంఖ్యాక వర్గాలకు గృహాలు, అర్బన్ మైనారిటీలు ఎవరైతే వున్నారో వారికి గృహాలు ఇవన్నీ కూడా కలిపి 11 రకాల స్కీంలు నడుస్తున్నాయి. తద్వారా ఈ రాష్ట్రంలో తప్పక ఈ గృహ నిర్మాణం పకడ్బందీగా ఈ రాష్ట్ర ప్రజల, పేదల మన్నన పొందడానికి తప్పక ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గౌరవసభ్యులకు, ఈ రాష్ట్ర ప్రజలకు ఈ వేదిక ముందు నుండి తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు చాలా మంది డిమాండ్స్ మీద మాట్లాడారు. అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడారు గాని వారు హౌసింగ్ గురించి ఏమీ మాట్లాడలేదు. రవీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ లబ్దిదారులకు చెల్లింపులు బ్యాంకు ద్వారా కాకుండా చెక్కుల ద్వారా చెల్లించాలని అడిగారు. ప్రస్తుత పద్ధతి ప్రకారం లబ్దిదారులు బ్యాంకు అకౌంట్ తెరచి, ఆ అకౌంట్‌కి చెల్లించవలసిన సొమ్ము జమ చేయుచున్నాము. అందువల్ల ఇందులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్దిదారులకే సొమ్ము పోతుంది. మధ్య దళారీలకు అవకాశం వుండదనే ఉద్దేశంతో ఇది చెక్కుల ద్వారా, బ్యాంకుల ద్వారా ఇస్తున్నాము. వారు అడిగిన పద్ధతిని పరిశీలిస్తాము. దీని మీద హౌసింగ్ సబ్ కమిటీ నడుస్తుంది. దానిలో ఇది కూడా చర్చకు తీసుకుంటాము. అదే విధంగా మండలం గ్రామ యూనిట్‌గా తీసుకొని గృహాలు కేటాయించాలని అన్నారు. దానిని కూడా పరిశీలిస్తాము.

ఇంతకు ముందు యస్.సిలకు, యస్.టిలకు ఇచ్చిన గృహాలు శిధిలావస్థలో వున్నాయి. కాబట్టి ఏమైనా స్పెషల్ కోటా మంజూరు చేస్తారా అని అడిగారు. వీటి గురించి సబ్ కమిటీలో ఆలోచన చేస్తాము. గౌరవసభ్యులకు కూడా ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నాము. అందులో కూడా అర్హులైన వారికి ఇళ్లు కట్టుకోడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. దేవరకొండ మండలంలో గృహాలు కాలిపోయినా ఇళ్లు మంజూరు కాలేదని రవీంద్ర కుమార్ గారు అన్నారు. ఇందిరా ఆవాస్ యోజన ఇళ్లు జిల్లా కలెక్టరు మంజూరు చేస్తారు, అయినప్పటికీ మా వైపు నుండి కూడా జిల్లా కలెక్టరుతో మాట్లాడి ఆలోచన చేస్తామని తెలియజేస్తున్నాను. ఖాదర్ ఆలీఖాన్ గారు మైనారిటీలకు గృహ నిర్మాణంలో రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికీ మైనారిటీలకు రిజర్వేషన్ వుంది. వారికి అర్బన్‌లో 20 శాతం వుంది, రూరల్‌లో వుందని చెప్పి వారికి తెలియజేస్తున్నాను. సునీతా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఆర్‌పిహెచ్ ఇళ్ల యూనిట్ కాస్ట్ పెంచాలని అడిగారు. అది కూడా పెంచడానికి మేము ప్రయత్నం చేస్తాము. ఈ విధంగా హౌసింగ్ డిపార్టుమెంట్ మీద చాలా చర్చ జరిగింది. 304లో చర్చ జరిగింది. వేరే, వేరే సందర్భాలలో కూడా చర్చ జరిగింది. ఈ విషయం గౌరవసభ్యులందరికీ తెలుసు.

చాలా మంది గౌరవ సభ్యులు కోత తీర్మానం ఇచ్చారు. ఈ డిపార్టుమెంట్ మీద 76 కోత తీర్మానాలు వచ్చాయి. అందులో సున్నం రాజయ్య గారే 56 కోత తీర్మానాలు ఇచ్చారు. వారి 56లో మూడు కట్ మోషన్స్‌లో అక్కడ ఇళ్లు మంజూరు చెయ్యడం జరిగింది. 438,458,480 కట్ మోషన్స్‌కి సంబంధించి మూడు గ్రామాలలో దుమ్ముగూడెం, లేకపల్లి, ఏటిపాకలలో 160 గృహాలు మంజూరు చేయడం జరిగింది. మా దగ్గర వున్న సమాచారం ప్రకారం చెయ్యడం జరిగింది. మిగతా యాభై మూడింటికి ప్రతిపాదనలు పరిశీలిస్తాము. కాబట్టి రాజయ్య గారు మీ యొక్క కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. నోముల నరసింహయ్య గారు, గఫూర్ గారు, సున్నం రాజయ్య గారు, ఎం. నరసింహయ్య గారు రంగారెడ్డి జిల్లాలోని యల్.బి. నగర్ మునిసిపాలిటీలోని కర్మన్‌ఘాట్ పరిధిలో నందనవనం వరకు హౌసింగ్ లోన్స్ మాఫీ చేయడం గురించి అడిగారు. మీ అందరికీ తెలియని విషయం కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు మంజూరు చెయ్యాలంటే మనం కొంత సబ్సిడీ ఇస్తాము, మిగతాది హడ్కో నుండి లోను తీసుకుంటాము. మరలా ఇదంతా మాఫీ చేసుకుంటూ పోతే హడ్కో లోన్ ఇవ్వదు. కాబట్టి మాఫీ చెయ్యడానికి అవకాశం లేదు. అందుకోసం గౌరవనీయులైన సభ్యులకు మనవి చేసేదేమిటంటే మీ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. శ్రీ ఏ.యస్. మనోహర్, శ్రీమతి పి. అరుణ గారు 416,418 కట్ మోషన్స్ ఇచ్చారు. చిత్తూరు పట్టణంలో వాంబే గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ గురించి అడిగారు. గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అటువంటి పథకం లేదు. కాలనీలకు సరఫరా నిమిత్తం చర్యలు తీసుకుంటారు. చిత్తూరు మునిసిపాలిటీ వారు ఇందుకు చర్యలు తీసుకుంటారు. అందుకోసం

గౌరవనీయ ఏ.యస్. మనోహర్ గారు, శ్రీమతి పి. అరుణ గారు వారి కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. శ్రీ పాటూరి రామయ్య గారు 428, శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు 486, శ్రీ ఏ.యస్. మనోహర్, శ్రీమతి పి. అరుణ గారు 417, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు 426 కట్ మోషన్‌లను ఇస్తూ అర్హులైన వారికి గృహాలు కేటాయించనందుకు నిరశనగా అని చెప్పి వారి కట్ మోషన్‌లను ఇచ్చారు. దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి మాత్రమే గృహాలు మంజూరు చేయడం జరుగుతుంది. ఇది గౌరవనీయులైన సభ్యులందరికీ తెలిసిన విషయమే. లబ్ధిదారుని వార్షిక ఆదాయంను, అతనికి గల ఆస్తిని మండల రెవిన్యూ ఆఫీసర్ చూసి, నిర్ధారించి, అతను అర్హుడైతే మాత్రం అతనికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. కాబట్టి దయచేసి మీ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవలసినదిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

గౌరవసభ్యులు కళా వెంకట్రావు గారు, శ్రీ పి. రంగనాయకులు గారు 415 కట్ మోషన్‌ను, శ్రీమతి యల్. లలిత కుమారి గారు 419 కట్ మోషన్‌ను, డా.యన్. జనార్థన రెడ్డి గారు 420 కట్ మోషన్‌ను, శ్రీ టి. జయప్రకాష్ గారు 422 కట్ మోషన్‌ను, 423 కట్ మోషన్‌ను శ్రీ సిహెచ్. బాబు రమేష్, గారు, శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు 427 కట్ మోషన్‌ను శాంక్షన్ అయిన ఇళ్ల నిర్మాణం ఆపివేశారని ఇచ్చారు. ఇంతకు ముందు మీకు సవివరంగా చెప్పాను. గతంలో కూడా చాలాసార్లు చర్చ జరిగింది కాబట్టి ఇంకా లోతుగా పోతే బాగుండదు. ఈ విషయమంతా మీకు తెలుసు కాబట్టి మీ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఈ. దయాకర్‌రావు గారు 421, శ్రీ దేముడు గారు 480, శ్రీ పార్థసారధి 427, శ్రీ జి. కిషన్ రెడ్డి 429, శ్రీ కొమిరెడ్డి రాములు 409 కట్ మోషన్స్‌ను బలహీన వర్గాలకు కావలసిన ఇళ్లకు నిధులు మంజూరు చేయనందుకు, సబ్సిడీ రుణం ప్రాధాన్యతా భాగం పెంచనందుకు, 10,20 శాతం తగ్గించినందుకు నిరసనగా వారి కట్ మోషన్స్‌ను ఇచ్చారు. ప్రభుత్వం నియమించినటువంటి మినిష్టర్స్ సబ్ కమిటి యూనిట్ కాస్ట్ పెంచడానికి ఆలోచిస్తుందని, దాని మీద పరిశీలన జరుపుతుందని, ఆరు లక్షల ఇళ్లకు 775.8 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటె బడ్జెట్ 45 శాతం ఎక్కువ కేటాయించడం జరిగింది. గత సంవత్సరం 535 కోట్ల రూపాయలు, ఈ సంవత్సరం 775 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. చాలా క్లియర్‌గా సుమారు 1240 కోట్లు ఎక్కువగా కేటాయించాము. దీనితో ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మీరు తెలుసుకోవాలని కోరుతూ ఈ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.
మ.300

అదే విధంగా కె. లక్ష్మన మూర్తి గారు నాగూరు నియోజకవర్గంలో గృహాలకు నిధులు కేటాయించాలని కట్ మోషన్స్ ఇచ్చారు. ఆ విషయమై జిల్లా కలెక్టర్ సంబంధిత మేనేజింగ్ డైరెక్టర్‌కి పంపించాలని, దానిని తప్పకుండా పరిశీలిస్తామని, ఈ కోత తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. గతంలో ఎప్పుడూ కేటాయించని విధంగా 8 నెలల కాలంలో 9 లక్షల 45 వేల ఇళ్లను కట్టడానికి ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, చరిత్రలో ఎప్పుడూ ఇన్ని ఇళ్లు ఏ ప్రభుత్వం కట్టలేదని, దయచేసి డిమాండ్ నెం. 18 క్రింద ఈ కట్‌మోషన్స్ విరమించుకోవాలని మీ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, 2004 -05 కి సంబంధించి డిమాండ్ నెం. 22 ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఈ సంవత్సరం 544 కోట్ల 50 లక్షల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ బడ్జెట్‌లో 111 కోట్లు ఎక్కవగా కేటాయించడం జరిగింది. ఈ ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి ఎంత కట్టుబడి ఉందో దీనిని బట్టి అర్థం అవుతుంది. 2002-03లో గత ప్రభుత్వం గిరిజనులకు 412 కోట్ల 52 లక్షలు కేటాయించి, ఖర్చు పెట్టింది మాత్రం 313 కోట్ల 37 లక్షలు. ఆర్థిక

సహకార సంస్థ, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ, గురుకుల విద్యార్థుల సొసైటీ, ఇంజనీరింగ్ శాఖలతోబాటు 10 ఐ.టి.డి.ఎలు, రెండు మాడా ప్రాజెక్టులు రాష్ట్రంలో వివిధ జిల్లాలలో గిరిజనాభివృద్ధి కోసం పనిచేస్తున్నాయి. గిరిజనులకు, దళితులకు అభివృద్ధి జరగాలంటే విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. విద్య ఉంటేనే పావర్టీ ఎరాడికేషన్ జరుగుతుంది. అందుకోసం, ఈ ప్రభుత్వం బడ్జెట్‌లో 51 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 505 వసతి గృహాలు, 501 ఆశ్రమ పాఠశాలలు మొత్తం రెండు లక్షల 22 వేల మంది పిల్లలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలోని పిల్లలకు కూడా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నాం. ఎస్.సి, ఎస్.టి హాస్టల్స్‌లోని సీట్లు పెంచమంటే, గతంలో పెంచలేదు. అందుకు ఎంత ప్రయత్నించినా ఫలితం రాలేదు. గత మూడు సార్లుగా ఎం.ఎల్.ఏగా గెలిచి సీట్ల పెంపు విషయమై అడిగినప్పటికీ సాధ్యం కాలేదు. పది సీట్లు కేటాయించమని పైరవీలు చేసే పరిస్థితి ఉన్నా దొరకని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి, డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో మా పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని ప్రజలు చాలా ఎదురుచూస్తున్నారు. అది దృష్టిలో పెట్టుకొని, ఎంత మంది గిరిజన పిల్లలు ధరాఖాస్తు చేసుకుంటే అంత మందికి ఎవరి ధరఖాస్తు డినై చేయకుండా అందరికీ ఇవ్వండని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, పదవ తరగతిలో గత సంవత్సరం 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ప్రమాణాలను మెరుగుపరచాలని ఆలోచిస్తున్నాం. రాష్ట్రంలో 74 గురుకల పాఠశాలలు ఉన్నాయి. అందులో 29 ఇంటర్మీడియేట్ స్థాయివరకు ఉన్నాయి. ప్రత్యేకంగా 5 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం 38 వేల మంది పిల్లలు మంచి విద్యను నేర్చుకుంటున్నారు. ఈ సంవత్సరం స్కూల్ తెరిచిన తరువాత 8450 పిల్లలకు అడ్మిషన్లు కల్పించడం జరిగింది. ఇదే కాకుండా ఎస్.టి పిల్లలకు for example బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో, రామంతపూర్ పబ్లిక్ స్కూల్స్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న స్కూళ్లలో చురుకైన పిల్లలకు అటువంటి మంచి స్కూల్స్‌లో అడ్మిషన్ ఇప్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పథకం ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం రెండేళ్ల క్రితం దీనిని రద్దు చేశారు. ఇది మంచి కార్యక్రమమని తిరిగి పునరుద్ధరించాలని చాలా డిమాండ్స్ వచ్చాయి. గతంలో వీరికి 5562 సీట్లు ఉన్నాయి. ఈ సంవత్సరం పది శాతం సీట్లు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కి పెంచాలని నిర్ణయించుకోవడం జరిగింది. బడ్జెట్‌లో కావలసిన డబ్బు పెట్టడం జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రామాంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూళ్లలో 23, 23 మొత్తం 46 మందికి సీట్లను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 69 వేల 427 విద్యార్థులకు లాభం జరిగే విధంగా గత సంవత్సరం అందరికీ బకాయి లేకుండా రిలీజ్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్, ఆర్థికాభివృద్ధి కోసం బడ్జెట్‌లో 211 కోట్ల 43 లక్షలు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం గత ప్రభుత్వం కేటాయించింది ఈ ఆర్థికాభివృద్ధికి 124 కోట్ల 70 లక్షలు. కాబట్టి ఎంత వేరియేషన్ ఉందో గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. ఈ పథకం క్రింద సాగునీటి వనరుల అభివృద్ధి, పండ్ల తోటల పెంపకం, కాఫీ తోట్ల పెంపకం మొదలగు కార్యక్రమాలు గిరిజనాభివృద్ధికి ఈ సంవత్సరం ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజనులకు త్రాగునీరు, రహదార్లు, విద్య, వైద్య సంస్థలకు భవనలు కట్టడానికి ఒక ఇంజనీరింగ్ శాఖ కూడా ఉంది. ఈ సంవత్సరం 74 కి.మి తారు రోడ్డును 15 కోట్ల 30 లక్షలతో చేపడతున్నాం. 125 విద్యాసంస్థలకు భవన నిర్మాణం చెపడుతున్నాం, సుమారు 35 కోట్ల రూపాయలు నాబార్డ్ రుణంతో ఇంకా 254 కి.మి తారు రోడ్డు ఈ సంవత్సరం మంజూరుకాబడుతోంది. ఈ విధంగా గిరిజన ప్రాంతాలలో మంచి కమ్యూనికేషన్ సదుపాయం కల్పించాలని, అదే విధంగా హాస్టల్స్‌కి, స్కూల్స్‌కి అన్నింటికి భవనాలు కల్పించాలని ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది.

మ. 3.10

ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలకు అన్నిటికీ కూడా రు. 29 కోట్లు కేటాయించాము. ప్రత్యేకంగా గిరిజనులకు హక్కులున్నాయి. 1955లో ఇవి వచ్చాయి. 1970లో పూర్తిగా గిరిజన ప్రాంతాలలో గిరిజనుల భూములు గిరిజనేతరులెవరు కొన్నా

చెల్లవు. అక్కడ గిరిజనేతరులు భూములు అమ్ముకుంటే గిరిజనులకే అమ్మాలి.ఇది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది. అందులో మా వద్దకు వచ్చిన కేసులన్నీ కూడా ఖచ్చితంగా పరిష్కారం చేసి, అక్కడి గిరిజనులకు భూమిని తిరిగి ఇచ్చేందుకు కృత నిశ్చయంతో ఉన్నాము. ఇప్పటి వరకూ గవర్నమెంట్ వద్ద గల కేసులు 72,862. ఇంతకు ముందు ఒక ప్రశ్న వస్తే వివరంగా చెప్పాను. 3,070 కేసులు మాత్రమే ఉన్నాయి. సాధ్యమయినంత త్వరలో వాటిని కూడా పరిష్కారం చేసి, అక్కడి గిరిజనులకు కేసులలో గల వారికి భూమి ఇవ్వడం జరుగుతుంది. వైద్య ఆరోగ్యం, గిరిజన సహకార సంస్థ ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులందరికీ తెలుసు. గత ప్రభుత్వంలో జి.సి.సికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది.ఈ సందర్భంగా ఈ సంవత్సరం జి.సి.సిని కోరాము. అక్కడ గల గిరిజనులకు కావలసిన నిత్యావసర వస్తువులు, పిడిఎస్ రైస్ కానీ ఇతరత్రా సౌకర్యాలు పంపిణీ చెయ్యాలి. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూసెస్‌ను సక్రమంగా కొనుగోలు చెయ్యాలి. దాని ద్వారా గిరిజనులకు సరసమైన రేటుకు వారికి కావలసిన వస్తువులను, వారు ఉత్పత్తి చేసిన వస్తువులకు మంచి రేటు రావడానికి ఆ సంస్థ బాగా పని చెయ్యాలని రు. 5 కోట్ల ఆర్థిక సహాయం కోసం బడ్జెటులో కేటాయించాము. అయ్యన్న పాత్రుడుగారు, కొండ, కు మ్మరి, యానాది తెగలను ఎస్.టిలలో చేర్చాలని అడిగారు. యానాదులు ఇప్పటికే గిరిజనుల క్రింద ఉన్నారు. కొండ, కుమ్మరి విషయంలో పరిశీలిస్తాము. పంచాయతీరాజ్, విద్య, ఆర్ అండ్ బిలలో ఎక్కువ బడ్జెట్‌లో చూపెడుతున్నారు కానీ కేటాయించలేదన్నారు. అది వాస్తవం కాదు. గిరిజన శాఖ డిమాండ్ పుస్తకం గౌరవ సభ్యులు సరిగ్గా చదివారో లేదో, ఈ సంవత్సరం బడ్జెటులో రు. 111 కోట్లు పెట్టడం జరిగింది. అదే విధంగా కాఫీ తోటలు పాడేరులో ఐ.టి.డి.ఎ పరిధిలో 69 లక్షల ఎకరాలలో పెట్టారు, ఈ సంవత్సరం 1 లక్షకు చెయ్యాలన్నారు. గతంలో 69 లక్షలలో చెయ్యడం వాస్తవం కాదు. అది 7 సంవత్సరాలకు సంబంధించిన ప్రాజెక్టు. ఈ కార్యక్రమాన్ని మేము కూడా ఎక్కువ చేసే ప్రయత్నం చేస్తాము. పాడేరులో సంచార వైద్యశాల ఏర్పాటు చెయ్యాలని కోరారు. పాడేరు 6 సంచార వైద్యశాలలు ఉన్నాయి. 26 పి.హెచ్.సిలున్నాయి. అంబులెన్స్‌లు సమకూర్చాలని అన్నారు. రవిబాబు గారు గత ప్రభుత్వం ఐ.టి.డి.ఎను నిర్వీర్యం చేశారని, పౌష్టికాహారం అక్కడి గిరిజనులకు సరఫరా చెయ్యాలని, 1/70 యాక్ట్‌ను అమలు చెయ్యాలని, మైదాన ప్రాంతాల విషయంలో కూడా దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తప్పకుండా వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. బాపూరావుగారు చెప్పారు. 1/70 యాక్ట్‌ను అమలు చెయ్యాలన్నారు. దీని ప్రకారం భూముల అమ్మకాలు, కొనుగోళ్లు నిషేధిస్తున్నారు. దానం, తనఖాను మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. దీని విషయంలో అన్ని రకాల బదలాయింపులను నిషేధించాము. స్పష్టంగా ఉంది. ఇంకా ఏదయినా ఉంటే మా దృష్టికి తెస్తే, తప్పకుండా చర్య తీసుకుంటాము. సవరించిన చట్టం షెడ్యూలు ప్రాంతాలకు కూడా వర్తిస్తుంది. చట్ట ప్రకారం బదలాయింపులు ఇప్పటికే జరిగినట్లు భావించాలి. తగిన మార్గదర్శక సూత్రాలను రూపొందించడం జరుగుతుంది. ఆశ్రమ పాఠశాలలో మంచి నీటి సౌకర్యం కావాలన్నారు. రు. 40 కోట్లు అన్ని పాఠశాలలకు ఇచ్చి, కార్యాచరణ పథకాన్ని రెండు నెలలలో చేపట్టి పూర్తి చేస్తాము. దేముడుగారు అడిగారు. బాలికల ఆశ్రమ పాఠశాలలలో కరెంటు, మంచినీరు, బాత్రూమ్ సదుపాయాలు లేవన్నారు. ఇంత వరకూ రు. 31 కోట్ల వ్యయంతో 643 పనులు చేపట్టాము. 483 పనులు పూర్తయినాయి. మిగతావి బాలికల పాఠశాలలలో ఈ సంవత్సరం పూర్తి చేస్తాము. స్పెషల్ టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆశ్రమ పాఠశాలలలో 449 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. డి.ఎస్.సి, 2003 నోటిఫై చేశాము. ఎంపిక కాగానే నియామకాలు చేస్తాము. ప్రాజెక్టు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, గిరిజన ప్రాంతాలలో రోడ్లు వెయ్యాలని అన్నారు.328కి.మి తారు రోడ్లకు రు. 48కోట్లు కేటాయిస్తున్నాము. దశలవారీగా పూర్తి చెయ్యడానికి ప్రయత్నిస్తాము. రాజారావుగారు అడిగారు. పాడేరు ఐ.టి.డి.ఎలో భవనాలు లేవన్నారు. కరెక్ట్ కాదు. ఐ.టి.డి.ఎలో 560 ఏకోపాధ్యాయ పాఠశాలలకు 180 మాత్రమే నిర్మించవలసి ఉంది. పాడేరులో డి.టి.డబ్ల్యు.వొల పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఎప్పుడు చేస్తారన్నారు. సాధ్యమయినంత త్వరలో చేస్తాము. విద్యార్థులకు పని చేసే వారు హాస్టల్స్‌లో 800 మంది పని వారు కావాలన్నారు. 400 మంది ఉన్నారు. ఇబ్బంది అవుతుందన్నారు. తగిన చర్యలు తీసుకుంటాము. కొయ్యూరులో జూనియర్ కాలేజీలు కావాలన్నారు. డిమాండ్ లేని కారణంగా జూనియర్ కాలేజీలను మూసివేయడం జరిగింది. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తిరిగి కాలేజీలను ఓపెన్ చేసే విషయం పరిశీలిస్తాము. గోవింద నాయక్‌గారు విద్యా కార్యక్రమాలకు 51 శాతం ఇస్తున్నారు, ఎక్కువ చెయ్యాలని అడిగారు. గత సంవత్సరం కంటే రు. 10 కోట్లు ఎక్కువ చేశాము. తక్కువ చేసిందేమీ లేదు. ఈ

ప్రభుత్వం గిరిజనులను సమగ్ర అభివృద్ధి చెయ్యాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పించాలనే ఉద్దేశంతో ఉంది. వారంతా జన జీవన స్రవంతిలో కలవాలి. రోడ్స్, హాస్టల్ భవనాలు, విద్యకు ఇంకా అవసరమయితే రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ప్రశ్న వచ్చింది. మహారాష్ట్ర పద్ధతిలో ఏమయినా ఉప ప్రణాళిక చేపడతారా అన్నారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ పద్ధతి కనుక వస్తే, 6 శాతం నిధులు అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు కేటాయించడం జరుగుతుంది. డబ్బు గిరిజన శాఖ పరిధిలోకి వస్తుంది. అది వచ్చిన తరువాత, ఈ మైదాన ప్రాంతాలలో గిరిజనులకు ఏం అవసరముందో,రోడ్లు అవసరమా, ఏం కావాలనేది చూసి, త్వరగా పూర్తి చేస్తాము. దాని మీద నిర్ణయం తీసుకుంటే ఎవరూ ఊహించనంత అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఆరుగురు మంత్రులు చెప్పాలి కనుక కంటిన్యూ చేస్తారా? రేపు తీసుకుంటారా? మేము కూడా అడగాలి కదా?

మిస్టర్ స్పీకర్ః ఫినిష్ చేద్దాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, త్వరగా పూర్తి చేస్తాను. సభ్యులు పర్మిషన్ ఇస్తే సోషల్ వెల్ఫేర్ గురించి నాకు అభ్యంతరం లేదు. అయినా కూడా చెబుతాను. కొన్ని విషయాలు చెప్పాలి. గౌరవ సభ్యులు చాలా మంది కోత తీర్మానాలు ఇచ్చారు. అన్నిటికీ చెబుతాను. రు. 114 కోట్లు ఎక్కువ చేశాము. మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ డిమాండ్‌ను యధాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి మీరు పర్మిషన్ ఇస్తే కొంత చెబుతాను. సాంఘిక సంక్షేమ శాఖకు గత సంవత్సరం రు. 807 కోట్లు కేటాయించారు. ఈ సారి రు. 53 కోట్లు అదనంగా కేటాయించాము. గత సంవత్సరం స్కాలర్‌షిప్ బకాయిలు రు. 61 కోట్లు ఉన్నాయి. రు. 39 కోట్లు రిలీజ్ చేశాము. వచ్చే నెల మొదటి వారంలో మిగతాది కూడా కేటాయిస్తాము.
ము 3.20

ఈ రాష్ట్రంలో 2312 ఎస్.సి బాలికల హాస్టల్స్ ఉన్నాయి. 2.75 లక్షల మంది అమ్మాయిలు, అబ్బాయిలు చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం ఏ హాస్టల్‌లో అయినా కూడా ఎవరైనా పిల్లవాడికి సీటు కావాలంటే డినై చేయకుండా అందరికీ సీటు ఇస్తాము. మీకు ఏమైనా ఇబ్బంది ఉందీ, ఏ పిల్లవాడికైనా సీటు కావాలి అంటే వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. 95 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. 1.22 లక్షల బాలబాలికలు చదువుతున్నారు. ఆ విధంగా విద్యకు అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మహారాష్ట్ర పద్ధతి వస్తే మీరు ఊహించలేని భవిష్యత్తు ఉంటుంది. మీరు ఇచ్చిన కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఈ మూడు డిమాండ్స్ మీద 21 సోషల్‌వెల్ఫేర్ డిమాండ్‌ను యధాతథంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి:– అధ్యక్షా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వికలాంగుల శాఖ, బాల నేరస్థులు, వీధిపిల్లల శాఖ గురించి నాకు జవాబు చెప్పడానికి అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో ఈ బడ్జెటు చూస్తే తెలుస్తుంది. ఏ మహిళలైతే ప్రతిసారి మమ్ములను గెలిపిస్తారు అని చెప్పి తెలుగుదేశం అధినేతలు చెప్పుకున్నారో, ఆ మహిళల మన్ననలే అందుకుని రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి కావడం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడం జరిగింది. మీ అందరికీ తెలిసిన విషయమే. ఎన్నో Financial constraints ఉన్నా రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తూ, బకాయిలు మాఫీ చేసి ఎంతో మాకు భారం పడ్డా మహిళలకు మాత్రం ఏ

విధాన అన్యాయం చేయరాదని ముఖ్యమంత్రి గారు ఆర్థిక శాఖా మంత్రి గారి ద్వారా యోచించిన మహిళా శిశు సంక్షేమ బడ్జెటు గురించి ఈ మూడు అంశాలపైన నేను చెప్పదలచుకున్నాను. టోటల్ బడ్జెట్ – టోటల్ బడ్జెట్ అనగానే మహిళా శిశు సంక్షేమ శాఖ, వికలాంగులు, జువైనల్ వెల్ఫేర్ శాఖ ఈ మూడిటికి కలిపితే ఈ సంవత్సరం రు.574,60,19,000 లు ఉంది. గత సంవత్సరం బడ్జెట్ 2003–2004 కి రు.560,44,85,000 లు ఉంటే దీనిలో పెరుగుదల ఉన్నదని మాత్రం అంకెలు చూస్తే తెలుస్తున్నది. ఈ విధంగా చెప్పాలంటే వుమన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్‌కి రు.540,06,55,000 లు, వికలాంగుల సంక్షేమానికి రు.21,67,21,000 లు, జువైనల్ వెల్ఫేర్, బాల నేరస్థులు, వీధిబాలలకి రు.12,090,5000 లు బడ్జెటు కేటాయించారు. సెక్రటేరియట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌కి రు.77.36 కోట్లు ఇవ్వడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ గురించి చెప్పాలంటే ఈ శాఖకు మూడు కార్యక్రమాలు ఉన్నాయి. అవి మహిళా శిశు సంక్షేమ శాఖ – గర్భస్థ స్త్రీ నుంచి ఆ మహిళకు 45 సంవత్సరాలు వచ్చేవరకు ఆ మహిళను ఆ మహిళ సంక్షేమాన్ని చూసుకుంటూ, ఆ శిశు సంక్షేమాన్ని చూసుకుంటుంది. ఈ కార్యక్రమంలో మూడు భాగాలు ఉన్నాయి. Implemention of ICDS - ఇది ముఖ్య కార్యక్రమం. Implementation of ICDS including those of World Bank. ICDS Projects total గా 363 ఉన్నాయి. అందులో 142 వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ప్రాజెక్టులు ఉన్నాయి. Management of Institutions of Women and Child Welfare సంస్థలు ఉన్నాయి. వాటి కార్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఉంది. ఏన్నో స్కీమ్స్ ఉన్నాయి, ఈ మహిళా శిశు, సంక్షేమ శాఖలో. ఆ స్కీమ్స్ రన్ చేయడానికి వీరి భాగం కూడా ఉంది. ICDS is the most important scheme. నేను ఇంతకు ముందు మనవి చేసినట్లు దీనిలో టోటల్ ప్రాజెక్ట్స్ 363 ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల క్రింద 56,578 అంగన్‌వాడీ సెంటర్స్ ఉన్నాయి. ఈ అంగన్‌వాడీ సెంటర్స్‌లో చిన్న పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వడం, ఇమ్యునైజేషన్ చేయించడం, ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ఇవ్వడం, తల్లుల హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతోంది. బిలో పావర్టీ లైన్ ఉన్నవారికి ఈ రాష్ట్రంలో మహిళలు, పిల్లలు రోజుకు 32 లక్షల మందికి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతోంది. ప్రతి రోజు 90 లక్షల మంది ఇతర స్కీమ్స్ నుంచి బెనిఫిట్ పొందే వారు ఉన్నారు. దీనిలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫండింగ్ ఉంది. వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ఉంది. Girl Child Protection scheme (ఆడ శిశు సంరక్షణ పథకం) ఉంది. ఇందులో ఏ కుటుంబంలో అయితే ఒకరు లేక ఇద్దరు ఆడ శిశువులు, ఒక ఆడ, ఒక మగ శిశువు ఉన్నా – ఒక ఆడ శిశువుకు రు.5 వేల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి 18 సంవత్సరాల వయసు వచ్చేవరకు బ్యాంకులో ఉంటుంది. ఆ పాపకు ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్‌కు రు.500 లు 8 వ తరగతిలో రు.1000 లు 10 వ తరగతికి రు.1000 లు ఇవ్వడం జరుగుతుంది. కిశోర ప్రాయంలో ఉన్న బాలికలకు న్యూట్రిషన్, హెల్త్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇవన్నీ కూడా చేయించాలని చెప్పి - it is a new scheme - ఇంకా వెయిట్ చేస్తున్నాము. స్టేట్ కాంపోనెంట్ 20 శాతం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి 80 శాతం వస్తుంది. స్టేట్ గవర్నమెంట్ రు.13 కోట్లు ఏలకేషన్ చేయడం జరిగింది. మరో స్కీమ్ – స్వయం సిద్ధ ప్రోగ్రామ్. ఇది కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీమ్. ఆడ వారికి 38 ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి. సోషల్ ఎంపవర్‌మెంట్‌లో ఉన్నాయి. ఒక్కో ప్రాజెక్టుకు 100 గ్రూపులు ఉన్నాయి. సోషల్ అసిస్టెన్స్ పైన అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నాము. చిల్డ్రన్ ఇన్‌స్టిట్యూట్స్ వచ్చేసరికి 81 Home for Girls బిలో 15 ఇయర్స్ బిలో పావర్టీ లైన్ ఉన్నవారికి - Food, Shelter, Clothing and Education are provided. Institutes for Women 18 ఉన్నాయి. దీనిలో స్టేట్ హోమ్స్, రెస్క్యూ హోమ్స్, Home for the aged ఉన్నాయి. Working Women Hostels 18 ఉన్నాయి మన రాష్ట్రంలో. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వెల్ఫేర్ బోర్డు ఉంది. Non Governmental Orgarisations స్వచ్ఛంద సంస్థల ద్వారా పని చేస్తున్నది. A.P. Women's Co-operative Finance ఉంది. అది వొకేషనల్ ట్రైనింగ్ తెలుగు బాలిక మహిళా ప్రాంగణం ద్వారా వుమన్ ఎంపవర్‌మంటే కాకుండా వివిధ కోర్సులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. నర్సింగ్, కంప్యూటర్స్, పారా మెడికల్, ఫ్యాషన్ డిజైనింగ్ ఇవన్నీ కూడా బాలికల మహిళా ప్రాంగణం ద్వారా వుమన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ సహకారం చేస్తున్నది. అలాగే State Finance Commssion for Women కూడా ఉంది.

మ.3.30

డిజేబుల్డ్ వెల్ఫేర్ గురించి రెండు మాటలు చెబుతాను. డిజేబుల్డ్ అంటే శారీరక వికలాంగులే కాకుండా మానసిక వికలాంగులు కూడా .వస్తారు. అదేవిధంగా బధిరులు, అంధులు, వీరందరూ డిజేబుల్డ్ వెల్ఫేర్ క్రిందికి వస్తారు. డిజేబుల్డ్ వెల్ఫేర్ కార్యక్రమాల్లో , ముఖ్యంగా యిన్స్టిట్యూషన్స్‌లో హాస్టల్స్, హోమ్స్, కాలేజెస్, స్కూల్స్ వున్నాయి. 37 హాస్టల్స్, 3 హోమ్స్, 11 రెసిడెన్షియల్ స్కూల్స్, రెండు జూనియర్ కాలేజెస్ వున్నాయి. టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ కూడా వుంది . ఇంకా స్కీమ్స్ గురించి చెప్పాలంటే డిజేబుల్డ్ వెల్ఫేర్‌లో , నిరుద్యోగులైన డిజేబుల్డ్ యువతీ యువకులకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ యిస్తూ ఎకనమిక్ రిహాబిలిటేషన్ చేస్తాము. సప్లయ్ ఆఫ్ టెక్స్ట్ బుక్స్, రియంబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజ్, ఐటిఐ, పాలిటెక్నిక్ స్టూడెంట్స్‌కు యిన్స్ట్రుమెంట్స్ యివ్వడం, రు. 1700 వరకు డిజేబుల్డ్ అడ్వకేట్స్‌కు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ యివ్వడం జరుగుతోంది. మ్యూజిక్ అంటే యింటరెస్ట్ వున్నవారికి మ్యూజికల్ యిన్స్ట్రుమెంట్ కొనడానికి రు. 1000 యివ్వడం జరుగుతోంది. వివాహాల విషయంలో వికలాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే వారికి రు.3000 క్యాష్ అవార్డ్ యివ్వడం జరగుతోంది. వీరిని ప్రొఫెషనల్ కోర్సులు చదవడానికి ఎంకరేజ్ చేయడం కోసం ఇంజనీరింగ్, మెడిసిన్, యంబిఎ, బిఇడి మొదలైన ప్రొఫెషనల్ కోర్సులు చేసేవారికి రు.4000 క్యాష్ అవార్డ్ యివ్వడం జరుగుతోంది. అంతే కాకుండా డిజేబుల్డ్ పెన్షన్స్ కూడా వున్నాయి అధ్యక్షా. డిజేబుల్డ్ వెల్ఫేర్ వారు పెన్షన్స్ స్కీమ్ క్రింద 1 లక్షా, 50 వేలమంది బెనిఫిషరీస్‌కు ఒక్కొక్కరికి రు.75 చొప్పున యివ్వడం జరుగుతోంది. అంతే కాకుండా డిజేబుల్డ్ ఛిల్డ్రన్‌కు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ వున్నాయి. మెంటల్లీ రిటార్డెడ్ వారికి స్కాలర్‌షిప్స్ యివ్వడమే కాకుండా మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డులు యివ్వడం జరుగుతోంది. వీరి విషయంలో బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయవలసిందిగా ప్రభుత్వ ఆదేశాలు రాగానే స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేస్తూ 2002-03 సంవత్సరంలో 2000 వేకెన్సీలకు గాను 1590 వేకెన్సీలను ఫిలప్ చేయడం జరిగింది. ఎక్స్‌టెన్షన్ పీరియడ్ మార్చ్ 2005 వరకు వున్నందున తప్పకుండా మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ ఉద్యోగాలలో వుంది. విద్యాసంస్థలలో కూడా వీరికి మూడు శాతం రిజర్వేషన్ వుంది. ఫండ్స్ ఒకరకంగా తక్కువ అనిపించినా 3% of funds are ear-marked from other schemes and other departments. Poverty alleviation schemes like DRDA, SC Corporation and ST Corporation are also there for the welfare of these people. ఇవన్నీ చేస్తూ , ఇతర డిపార్ట్‌మెంట్స్‌తో కోఆర్డినేషన్ చేస్తూ వీరికి ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, రిహాబిలిటేషన్ చేయడం జరుగుతోంది. వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ కూడా వుంది. ఈ కార్పొరేషన్ చేసే కార్యక్రమాలు అందులో క్యాలిపర్స్, ఆర్టిఫిషియల్ లింబ్స్ , హియరింగ్ ఎయిడ్స్, ఇవన్నీ వారికి యివ్వడం జరుగుతోంది. బాల నేరస్థులను గురించి చెప్పాలంటే వారికి కూడా 17 సదనాలు వున్నాయి. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాల నేరస్థులను ఈ యిన్స్టిట్యూషన్స్‌లో వుంచి, అపరాధ బాలల సంరక్షణ, భద్రత, చికిత్స, అభివృద్ధి, పునరావాస సేవలను మేము యివ్వడం జరుగుతోంది. స్ట్రీట్ ఛిల్డ్రన్ విషయంలో మేము నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ద్వారా సహకరిస్తున్నాము. సంక్షిప్తంగా నా శాఖలను గురించి నేను చెప్పాను. గౌరవసభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 'భేష్‌గా వుంది. మహిళల కోసం ప్రభుత్వం మంచి బడ్జెట్ కేటాయించింది' అని చెప్పారు. అంగన్ వాడీ వర్కర్స్ విషయంలో గత ప్రభుత్వంలో , అంగన్‌వాడీ వర్కర్స్ ధర్నా చేస్తే ఏవిధంగా గత ప్రభుత్వం వారిని గుర్రాలతో తొక్కించిందో వారు గుర్తు చేశారు. అదే అంశాన్ని షారా రాణి లేవనెత్తారు. వారు చేసిన ఒక ధర్నా గుర్తు చేసుకుంటే వారికి వచ్చే ఆనరోరియం రాకుండా ఆగిపోయింది. హౌస్ సైట్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కావాలన్న దానికి ప్రభుత్వం స్పందించింది. బ్యాక్‌లాగ్ పేమెంట్స్ దాదాపు జరిగినట్లే. వారు పర్మనెంట్ ఉద్యోగులు కారు కాబట్టి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రావు. మిగతా అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈనాడు అంగన్‌వాడీ వర్కర్స్‌కు దాదాపు వెయ్యి రూపాయలు, అంగన్‌వాడీ హెల్పర్‌కు రు. 500 యిస్తున్నాము. యస్ . కోట ఎంఎల్ఏ రవిగారు మాట్లాడుతూ సప్లిమెంటరీ న్యూట్రిషన్ గురించి మాట్లాడారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్ కొరకు 350 ప్రాజెక్టులు ఆల్‌రెడీ పనిచేస్తున్నాయి. ట్రైబల్ ఏరియాలో ఆ ప్రాజెక్టులు లేవని వారు చెప్పారు. ట్రైబల్ ఏరియాస్‌లో 29 ప్రాజెక్టులు వున్నాయి. ఫార్ ఆఫ్ ఏరియాస్‌లో కూడా తీసుకోవాలనే వుద్దేశంతో అక్కడ మేము మినీ అంగన్ వాడీ సెంటర్స్ మొదలుపెట్టాము. రెగ్యులర్ అంగన్‌వాడీస్ కాకుండా 3000 మినీ అంగన్‌వాడీ సెంటర్స్ ట్రైబల్ ఏరియాస్‌లో వున్నాయి. We have established a Centre for taking up the tribal

children and providing nutiritious food. ఇందులో 360 మంది ఛిల్డ్రెన్‌కు ట్రీట్‌మెంట్ కూడా యివ్వడం జరిగింది. డిజేబుల్డ్ ఛిల్డ్రన్‌కు సంబంధించిన స్కాలర్‌షిప్స్ గురించి రవిగారు మాట్లాడారు. వారికిచ్చే స్కాలర్‌షిప్స్ యిన్‌అడిక్వేట్ అని వారు అంటున్నారు. ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 30 నుండి 50 వరకు యిస్తున్నాము. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ దాదాపు 75 యిస్తున్నాము. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ శిశు విహార్స్ యివ్వాలని చెప్పారు. వర్కింగ్ విమెన్స్ హాస్టల్స్ కూడా ప్రతి జిల్లాకు యివ్వాలని వారు తెలిపారు. శిశువిహార్స్ విశాఖపట్నం, విజయవాడలలో కావాలని వారు కోరారు. అవి కన్సిడరేషన్‌లో వున్నాయి. ఇప్పటివరకు 18 వర్కింగ్ వుమెన్స్ హాస్టల్స్ వర్క్ చేస్తున్నాయి. ఎక్కడయితే లేవో అటువంటి చోట్ల స్వచ్ఛంద సంస్థలకు, యన్‌జీవోస్‌కు ఫండ్స్ యిచ్చి ప్రతి చోట పెట్టాలని చెప్పాము. ప్రతి జిల్లాలో వర్కింగ్ వుమెన్స్ హాస్టల్స్ నడుస్తున్నాయి. బండారు షారా రాణి మాట్లాడుతూ అంగన్ వాడీ సెంటర్స్ ప్రతి విలేజ్‌లో కావాలని అడిగారు. ప్రతి వెయ్యి జనాభాకు ఒక అంగన్ వాడీ సెంటర్ వుంది. రిమోట్ ఏరియాస్‌లో, ట్రైబల్ ఏరియాస్‌లో కూడా మేము పెట్టాము. అవి ఆల్‌రెడీ అక్కడ ఫంక్షన్ చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడారు. The Government has issued a G.O. providing 33 1/3 % reservations to the women in the Government, Public Undertakings and also in Autonomous Bodies.రోస్టర్ సిస్టం ఫాలో అవుతున్నాము. జాబ్స్‌లో ఆల్‌రెడీ 33.1/3 శాతం రిజర్వేషన్ వుంది. హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రివెంట్ చేయాలని చెప్పారు. రు. 3 లక్షలు ఖర్చు పెట్టి ఎడాలసెంట్ గర్ల్సకు ి అవేర్‌నెస్ ప్రోగ్రామ్ పెట్టడం జరుగుతోంది.

మ.3.40

ఏయిడ్స్ ఈవిల్ గురించి చర్యలు తీసుకోవాలని శారారాణిగారు చెప్పారు. అదే విధంగా అంగన్ వాడీ సెంటర్లో ప్రతి గ్రూపుకు ప్రీ నర్సరీ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. దానికి మేము ఆల్‌రెడీ స్పందించాము. అంగన్‌వాడీ సెంటర్లే ఈ ప్రీ నర్సరీ సెంటర్స్‌ను కూడా చూసుకుంటాయి. It is one of their duties. అని చెప్పడం జరిగింది. Mid day meals for women in drought affected areas. అని అన్నారు. This we have to discuss with the Hon'ble Chief Minister as it is a policy matter.

తరువాత, ఫ్లోరైడ్ వాటర్ సమస్య గురించి కూడా చెప్పడం జరిగింది. ఈ సమస్య ముఖ్యంగా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. This of course is a cause for concern. మేము పంచాయితీరాజ్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్స్‌తో ఈ విషయం గురించి తప్పకుండా చర్చించి, ఏదో ఒక విధంగా పరిష్కారమయ్యేందుకు దోహదం చేస్తాము. Monthly pensions to widows. గురించి కూడా చెప్పడం జరిగింది. ఇది సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు సంబంధించినది. దానికి మంత్రిగారు ఈపాటికే జవాబు చెప్పి ఉండి ఉంటారు. అదే విధంగా ఓల్డ్ ఏజ్ హోమ్స్ గురించి శారారాణి గారు చెప్పారు. మా వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ The Government has got two old aged homes one at Hyderabad and another at Tirupathi. తరువాత స్వచ్ఛంద సంస్థలు ఏవైనా ముందుకు వస్తే, కూడా మేము వారికి దాదాపు 90 శాతం సహాయం ఇచ్చే దానికి కూడా తయారుగా ఉన్నాము.

వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కొరకు ప్రతి డిపార్టుమెంట్ నుండి 15 శాతం నిధులు కేటాయించి మాకు ఇవ్వాలని ఇప్పటికే ఒక జి.ఓ.ను జారీ చేశాము. దానిని అమలుపరచడం జరుగుతున్నది.

చాలా మంది గౌరవ సభ్యులు చాలా చక్కటి సూచనలు చేశారు. వివిధ అంశాలను లేవనెత్తారు. వారందరికీ నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు ఇంకా ఎంతో చేయాలని ఉంది. బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. అవకాశం వచ్చినపుడు తప్పకుండా బడ్జెట్ కేటాయింపులు పెంచడానికి సిద్ధంగా ఉన్నాము. Having said all this, I request the Members to kindly withdraw the Cut Motions given by them and pass my department Demand.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : అధ్యక్షా, 2001 జనాభా లెక్కల ప్రకారం మన ఆంధ్రప్రదేశ్ జనాభాలో మైనార్టీల జనాభా 84 లక్షలు. అంటే 11.2 శాతం పై బడి ఉన్నారు. ఇందులో అధిక భాగము దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారే. సాధారణంగా మైనార్టీలకు చెందిన వారిలో మహిళలు కానివ్వండి, పిల్లలు కానివ్వండి విద్యాపరంగా, ఆర్థిక పరంగా చాలా వెనుకబడి ఉన్నారు. వారి యొక్క ప్రధాన సమస్యలను, వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల గురించి నేను షార్ట్‌గా చెపుతాను.

"Economic development, women development, educational development, protection of wakf properties, development of Urdu Language, social and cultural development"

ఈ పై ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని మైనార్టీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ 1985లో స్థాపించబడింది. ఈ సంస్థ నాలుగు పథకాలను అంటే 1.ఆర్థిక సహాయం (బ్యాంకబుల్ ), 2. తత్కాల్ 3. మైక్రో క్రెడిట్ (డిఓంయండబ్ల్యుయుఎ గ్రూపు సభ్యులు ), 4. construction of work sheds in Autonagar. ఈ కార్యక్రమాలు అమలుపరచడానికి 14 కోట్ల 10 లక్షల రూ.లు కేటాయించబడింది.

Social-economic conditions and programmes for minority welfare which includes, educational benefits, scholarships to minority students గాను 2004-05 సంవత్సరానికి స్కాలర్‌షిప్స్ నిమిత్తం రూ. 403 లక్షలు కేటాయించబడింది.

Development of minority women and children in urban areas డ్వాక్రా పథకంతో సమానంగా పట్టణ ప్రాంతాల్లో మైనారిటీల మహిళ సంక్షేమ చర్యల కోసం డిఓఎండబ్ల్యుయుఏ ద్వారా సహాయం అందించడం జరుగుతున్నది. ఇందుకు గాను రూ. 110 లక్షలు కేటాయించడమయింది.

ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ కింద హైదరాబాద్ పాతనగరంలో నివాసం ఉన్న మైనార్టీల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి శిక్షణ మరియు ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. చిన్న తరహా లఘు వ్యాపార యూనిట్లను మైనారిటీలు నెలకొల్పడానికి గాను 80 లక్షల రూ.లు కేటాయించడం జరిగింది.

అదే విధంగా, assistance for health camps ద్వారా రాష్ట్రమంతటా హెల్త్ క్యాంప్స్ నిర్వహించబడుచున్నవి. పేద మహిళలు మరియు పిల్లలకు వైద్య సహాయం అందించడం జరుగుతున్నది. 2004-05 సంవత్సరానికి గాను రూ. 25 లక్షలు కేటాయించడమయింది.

అదే విధంగా , repairs and renovations, protection of wakf institutions, churches, gurdwaras ఆంధ్రప్రదేశ్‌లో 35 వేలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి రిపేర్స్ మరియు రెన్నోవేషన్ కొరకు 329 లక్షల రూ.లు కేటాయించడమయింది.

అదే విధంగా, grant-in-aid to A.P. State Wakf Board మొత్తం భారతదేశంలోనే అతి పెద్ద బోర్డు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు. దీని కింద 35 వేల సంస్థలు పనిచేస్తున్నవి. దీని కింద రూ. 55 లక్షలు కేటాయించడమయింది.

అదే విధంగా, assistant to Wakf Board as revolving fund for the development of Wakf Institutions కింద వక్ఫ్ ఆస్థులను అభివృద్ధి పరచడానికి 110 లక్షల రూ.లు కేటాయించడమయింది.

అదే విధంగా maintenance of HAZ House కింద, ప్రతి సంవత్సరం వెళ్లే వేల కొద్ది హజ్ యాత్రీకులకు సౌకర్యాలు కల్పించడానికి హజ్ యాత్ర నిర్వహణ కొరకు 10 లక్షల రూ.లు కేటాయించడం జరిగింది. మరింత ఆదాయాన్ని పొందేందుకు ప్రణాళికలు తయారుచేయడానికి 6 లక్షల రూ.లు కేటాయించడమయింది.

అదే విధంగా assistant to the muslim divorced women under Divorce and Protection Act, 1996 ప్రకారం విడాకులు పొందిన మహిళల జీవన భృతి మంజూరు కొరకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 10 లక్షల రూ.లు కేటాయించడమయింది.

అదే విధంగా promotion of Urdu Language through Urdu Academy కింద ఉర్దూ మీడియం విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం, ఉర్దూ లైబ్రరీస్‌కు ఆర్థిక సహాయం అందించడం, ఇతర భాషల పుస్తకాలను ఉర్దూ భాషలోనికి అనువదించడం, ఉర్దూ జర్నల్‌ను ప్రచురించడం, ఉత్తమ ఉర్దూ విద్యార్థులు, టీచర్లకు అవార్డులు అందచేయడం వంటి పథకాలను చేపట్టడం జరుగుతున్నది. దీనికి గాను ఈ సంవత్సరం రూ. 90 లక్షలు కేటాయించడమయింది.

అదే విధంగా generating awareness over Government schemes and policies to the minorities. ఈనాడు మైనార్టీలు పూర్తిగా వెనుకబడి ఉండటానికి గల ముఖ్యమైన కారణాల్లో ప్రభుత్వ పథకాల గురించి వారికి అవగాహన లేకపోవడమేనని అనేక పరిశీలన అధ్యయనాల వల్ల తెలుస్తున్నది. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని అవగాహన కల్పించడం కోసం ఈ సంవత్సరం 5 లక్షల రూ.లు కేటాయించడమయింది.

ఈ విధంగా ఎక్కువ మటుకు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న మైనార్టీలను పైకి తీసుకొని రావాలని ఈ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నది. అనేక మంది గౌ.సభ్యులు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు తక్కువుగా ఉన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. దాంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. గతంలో ప్రశ్నల రూపంలో వచ్చినపుడు కూడా నేను చెప్పాను. ఇది కేవలం 8 మాసాల బడ్జెట్ కాబట్టి గతం కన్నా తక్కువుగా కనపడుతుండవచ్చు. అయితే అవసరం వచ్చినపుడు బడ్జెట్ కేటాయింపులు పెంచుతామని గౌ. ముఖ్యమంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చారు. అదే విధంగా ఈ సభలో ఫైనాన్స్ మినిస్టర్‌గారు కూడా చెప్పారు, ఇప్పుడు కేటాయించిన కేటాయింపులు పూర్తిగా వినియోగించుకున్న తరువాత, అవసరమైనప్పుడు కేటాయింపులు పెంచుతామన్నారు. కాబట్టి గౌరవ సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్ అన్నీ ఉపసంహరించుకుని, ఈ బడ్జెట్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు : అధ్యక్షా.............................

మ. 3.50

కెప్టెన్ శ్రీ వి. లక్ష్మీకాంత రావు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోని బి.సి.ల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపేందుకు గాను బి.సి.ల సంక్షేమ శాఖ ఏర్పాటు చేసి, వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ క్రింది సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమీషనరు కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయ సంస్థ లిమిటెడ్, ఎ.పి. రజక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, ఎ.పి. నాయీ బ్రాహ్మిణ్ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, ఎ.పి. వెనుకబడిన తరగతుల కమిషన్.

వీటి ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం 2004-05 సంవత్సరానికి గాను మొత్తం రూ. 26,766.62 లక్షలను ప్రతిపాదించడం జరిగింది. ఇది పోయిన బడ్జెట్ కంటే రూ.948.04 లక్షలు ఎక్కువ. ఈ సంక్షేమ పథకాలలో ముఖ్యమైనవి విద్య, శిక్షణ, సాంఘిక సమైక్యత, కమ్యూనిటీ హాల్సు నిర్మాణం మరియు ఆర్థిక సహాయం అందజేయడం.

విద్యకు సంబంధించి ప్రధానమైనది హాస్టళ్ల నిర్వహణ. పేద, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు వీలుగా ఉచిత భోజనం, మరియు వసతి కల్పిస్తూ వారికి కావలసిన ట్రంకు పెట్టెలు, బెడ్డింగు, పుస్తకాలు మొదలైన సామగ్రిని సమకూరుస్తూ 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివే బాలురకు గాను రాష్ట్రంలో 1142 హాస్టల్సును, బాలికలకు 285 హాస్టల్సును మొత్తం 1427 హాస్టల్సు పని చేస్తున్నాయి. వీటిలో 82 ఆశ్రమ పాఠశాలలు మత్స్యకారులు, గొర్రెల కాపరుల పిల్లల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో డీ నోటిఫై కోసం 14 హాస్టల్సును ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ మొత్తం 1427 హాస్టల్సులో 1,52,219 మంది బాలబాలికలకు వసతి కల్పించబడుతోంది. దీనికి గాను 2004-05కి రూ.11,789.84 లక్షలను కేటాయించడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యుల సూచన ప్రకారం ఈ సంవత్సరం హాస్టల్సులో 10 వేల సీట్లను పెంచాలని నిర్ణయించడం జరిగింది.

10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించే ఉద్దేశంతో ఇంగ్లీషు, గణితం, సైన్సు, హిందీ వంటి సబ్జెక్టులకు ట్యూషనును ఏర్పాటు చేసి, శిక్షణ ఇవ్వడం కొరకు నిర్ణయించడం జరిగింది. ఆది అంతకు ముందు కూడా జరుగుతోంది. 2004 మార్చి నెలలో బిసి హాస్టల్సు నుంచి 17,515 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షకు హాజరు కాగా అందులో 9,492 మంది ప్రథమ శ్రేణిలోను, 4,349 మంది ద్వితీయ శ్రేణిలోను, 1,622 మంది తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణత పొందడం జరిగింది. రాష్ట్రం మొత్తం ఉత్తీర్ణత సగటు 80.41 కాగా బి.సి. హాస్టల్సులో పాస్ అయిన విద్యార్థుల సగటు 88.28.

1427 హాస్టల్సులో 475 హాస్టల్సు ప్రభుత్వ భవనాలలో నడుపబడుతున్నాయి. 326 భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఈ సంవత్సరం నిర్మాణ వ్యయానికి గాను రూ.663.33 లక్షలు ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా గౌరవ సభ్యులు సూచించిన మేరకు ఈ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను సకాలంలో అందజేయడానికి, బినామీ విద్యార్థులను తొలగించడానికి , పౌష్టికాహారం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బాలికలకు సౌకర్యాలు కల్పించడం ద్వారా డ్రాపవుట్స్‌ను నివారించేందుకు ఈ సంవత్సరం కాలేజీకి వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు జిల్లాకు ఒక హాస్టల్ చొప్పున ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

నైవాశిక పాఠశాలల విషయానికి వస్తే, ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే ఉద్దేశంతో బాలురకు 20, బాలికలకు 10 నైవాశిక పాఠశాల లను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి గాను, 2004-05లో రూ.1,208.91 లక్షలను కేటాయించడం జరిగింది. ఈ నైవాశిక పాఠశాలల నుంచి మార్చి, 2004లో 2,099 మంది 10వ తరగతి పరీక్షకు హాజరు కాగా, రికార్డు స్థాయిలో

2,066 మంది, అనగా 99.4 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. రాష్ట్రం సగటు 80.41 శాతం ఉంది. ఇది 1999 నుంచి ఉంది. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు చేసిన సూచన ప్రకారం నైవాశిక పాఠశాలల ప్రమాణాలను మెరుగుపరచడానికి అన్ని చర్యలూ తీసుకుంటాము. అదే విధంగా పాఠశాలల భవన నిర్మాణాలకు గాను రూ.461.67 లక్షలను ప్రతిపాదించడం జరిగింది.

ఇక పోస్టు మెట్రిక్ స్కాలరుషిప్పులు. బి.సి. విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను పి.జి. మరియు వృత్తి, వైద్య అనుబంధ హాస్టల్సులో ఉంటున్న విద్యార్థులకు నెలకు రూ.525 చొప్పున, అదే విధంగా గ్రాడ్యుయేట్ చదువుతూ అనుబంధ హాస్టల్సులో ఉంటున్న విద్యార్థులకు రూ.400 చొప్పున, విద్యార్థులు నిర్వహించుకునే హాస్టల్సులో ఉంటున్న వారికి రూ.250 చొప్పున స్కాలరుషిప్పులను మంజూరు చేయడం జరుగుతోంది. వీటిలో 33.33 శాతం బాలికలకు మంజూరు చేయడం జరుగుతోంది. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడం జరుగుతోంది. గత సంవత్సరం ఈ విధంగా 3,18,076 మందికి స్కాలరుషిప్పులను మంజూరు చేయడం జరిగింది. 2004-05లో రూ.6,190 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ సభ్యుల సూచన మేరకు వీటిని సకాలంలో అందించడం కొరకు గాను అన్ని చర్యలూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

స్టడీ సర్కిల్సు విషయానికి వస్తే, ఐఎఎస్, ఐపిఎస్ వంటి అఖిల భారత సర్వీసులకు, రాష్ట్ర గ్రూప్ వన్ సర్వీసులకు, ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఈ పథకం ద్వారా దాదాపు 38 మంది అఖిల భారత లేక రాష్ట్ర ఉన్నత సర్వీసులను బి.సి. విద్యార్థులు సాధించేందుకు తోడ్పడటం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 8 బి.సి. స్టడీ సర్కిల్సు ద్వారా ఏటా 9,490 మంది వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ పొందడం జరుగుతోంది. వీటి నిర్వహణ కొరకు గాను 2004-05లో రూ.120 లక్షలను ప్రతిపాదించడం జరుగుతోంది. అదే విధంగా వృత్తి విద్యా కోర్సు చదువుకి బిసి విద్యార్థులకు హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతిలలో ప్రత్యేక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ట్యూషను ఫీజు చెల్లింపు విషయంలో - పోస్టు మెట్రిక్ విద్య నభ్యసించే బి.సి. విద్యార్థులకు ట్యూషను ఫీజు మినహాయింపు ద్వారా ఫీజును తిరిగి కాలేజీ యాజమాన్యాలకు ఇవ్వడం ద్వారా గత సంవత్సరం 66,943 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించడం జరిగింది. ఇందుకు గాను 2004-05 సంవత్సరంలో రూ.620 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా ఐ.టి.ఐ. చదువుకునే బి.సి. విద్యార్థులకు స్టైఫండు నిమిత్తమై రూ.50 లక్షలు, ఎంఫిల్, పిహెచ్‌డి విషయంలో, ఫెలోషిప్పుల నిమిత్తం స్థిరపడేందుకు వీలుగా 3 సంవత్సరాల కాలం నెలకు రూ.500 చెల్లించడం జరుగుతోంది. ఎన్‌రోల్‌మెంట్ రుసుము రూ.585 మరియు పుస్తకాలకు రూ.3000 మంజూరు చేయడం జరుగుతోంది.

సా 4 .00

సామాజిక సమైక్యతను కులాంతర వివాహాలు చేయడం ద్వారా సాధించాలనే ఉద్దేశ్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఒకరు బిసి అయినా, లేక బిసిలకు చెందిన రెండు కులాలవారయినా రు 5 వేలు నగదు ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుంది . అలాంటి దంపతుల పిల్లలకు స్కాలర్‌షిప్స్, ఫీజులలో రాయితీలు కల్పించడం జరుగుతుంది . దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా బిసిలకు హైదరాబాదులో కమ్యూనిటీ హాలును నిర్మించడం జరుగుతుంది . దీని నిర్మాణ నిమిత్తం 2004-05 లో రు 50 లక్షలతో ప్రారంభించడం జరిగింది . ఎపి వెనుకబడిన తరగతుల సహకార ఆర్థికసంస్థ ద్వారా బిసి వర్గాల అభ్యున్నతి కోసం బ్యాంకుల ప్రమేయంతో మార్జిన్ మనీ ఇచ్చి అభివృద్ధికి రుణాలు కల్పించడం జరుగుతున్నది . వ్యవసాయం, చిన్న చిన్న వ్యాపారాలు వివిధ రంగాలకు వ్యక్తిగతంగా రు 10 వేలు గ్రూపులకు రు 50 వేలు గరిష్ట పరిమితితో పాటు 20 శాతం మార్జిన్‌మనీ సమకూరుస్తుంది . ఇందుకుగాను రు 364 లక్షలు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది . చేతివృత్తుల పనివారికి ఆధునిక పనిముట్లు సమకూర్చే ఉద్దేశ్యంతో

ఏర్పాటుచేయబడిన పథకం ద్వారా ఈ సంవత్సరానికి రు 4 లక్షలు ప్రతిపాదించడం జరిగింది . ఈ సందర్భంగా గౌరవసభ్యులు తెలిపిన విధంగా గతంలో ఆదరణ పథకం ద్వారా అందజేసిన పనిముట్లు నాసిరకం, అధికధరలు చెల్లించడం జరిగిన మాట వాస్తవం . దానికి జిల్లాస్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి ధరలు సవరించడం జరిగింది . ఈ అవకతవకలకు బాధ్యులైన అధికారులపై తగినచర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను . ఎపి రజక సహకార సంఘాల సమాఖ్య ద్వారా సామాజిక బట్టలు ఉతికే సంప్రదాయం నుండి వారికి దోబీఘాట్ల నిర్మాణం రజక సహకార సంఘాల సమాఖ్య పెట్టుబడుల నుండి కమ్యూనిటీ సర్వీసుల నిమిత్తం ఈ సంవత్సరంలో రు 50 లక్షలు ప్రతిపాదించడం జరిగింది . ఈ సమాఖ్య నిబంధన ప్రకారం ప్రాథమిక రజక సహకార సంఘాలకు రుణాలు మంజూరుచేసే నిమిత్తం 2004-05 లో రు 25 లక్షలు ప్రతిపాదించడం అయింది . ఇందులో సభ్యునికి ఒక్కొక్కరికీ గరిష్ట మొత్తం రు 5 వేలు రుణంగా, సమాఖ్య తన సంఘ సభ్యులకు 5 శాతం వడ్డీకి ఇవ్వడం జరుగుతుంది . గౌరవసభ్యుల అభ్యర్థన మేరకు దోభీఘాట్స్ నిర్మాణానికి అధికనిధులకు తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను . ఎపి నాయీ బ్రాహ్మణ సహకార సమాఖ్య లిమిటెడ్, సంప్రదాయ వృత్తిలో ఏర్పడిన నాయీబ్రాహ్మణ సభ్యులను సంఘాలుగా ఏర్పాటుచేసి తద్వారా వృత్తి నిర్వహణ, పరికరాలు నిర్వహణ, సామగ్రి కొనుగోలు నిమిత్తం ఆర్థికసహాయం ఏర్పాటుచేయడం, నాయీబ్రాహ్మణ పిల్లలకు డోలు, సన్నాయి వంటి సంప్రదాయ వాయిద్యాలలో శిక్షణ కార్యక్రమం అమలుచేయడం ద్వారా వారి జీవనప్రామాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది . ఇందుకుగాను రు 45 లక్షలు ప్రతిపాదించడం జరిగిందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను . వెనుకబడిన తరగతుల కమీషన్ దీని విషయంగా రాష్ట్రంలో 93 కులాలు చేర్చినా, 53 వృత్తులు కలిగి, బిసి జాబితాలో లేని కులాలను జాబితాలో చేర్చడానికి సంబంధించిన అభ్యర్థనలు పరిశీలించడం జరుగుతున్నది . ఇందుకుగాను 2004-05 కు రు 35 లక్షలు ప్రతిపాదించడం జరిగింది . ఇందులో ముఖ్యంగా చాలామందికి ఆవేదన ఉంది . ప్రత్యేకంగా గౌరవసభ్యులు అయ్యన్నపాత్రుడుగారు కాపు, తెలగ, బలిజ కులస్థులను బిసి జాబితాలో చేర్చాలని చేసిన అభ్యర్థన మేరకు ఈ సందర్భంగా మీద్వారా తెలియజేసేది ఏమిటంటే, గత ప్రభుత్వహయాములో పనిచేసిన పుట్టుస్వామి కమీషన్ కాలపరిమితి 30 . 9 . 2002 న ముగిసే నాటికి ఏ విధమైన నివేదిక సమర్పించలేకపోవడం, ఇతర సభ్యులను నియమించలేకపోవడం వలన ఎలాంటి కార్యక్రమాలు ఇందులో చేర్చాలి, చేర్చవద్దు అనేదానికి ఏ విధమైన పరిశీలన జరగలేదు . ఈ ప్రభుత్వం కొద్ది సభ్యులను తిరిగి నియమించడం ద్వారా పెండింగ్‌లో వున ఫిర్యాదులను పరిశీలించాలని నిర్ణయించింది . దీనిపై గౌరవసభ్యులు సూచించిన మేరకు నిర్ణయం తీసుకుంటాము . గౌరవసభ్యులు ఈ పద్దులను ఆమోదిస్తూ, కట్‌మోషన్స్‌ను రద్దుచేయాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః వెల్ఫేర్‌కు అందరం చెప్పాము . ముందుకు వచ్చారు . దీనితో డిబేట్ కొంత జరిగింది . దీనిపై కొన్ని ముఖ్యమైన క్లారిఫికేషన్లు ఉన్నాయి . మేము మినిస్టరు వారీగా అడగాలని భావించాము . కానీ అన్ని కలిపివేశారు . మినిస్టరువారీగా అడగమంటారా లేక ఏ మంత్రికి ఆ మంత్రిని అడిగితే 5 నిముషాలలో ఐపోతుంది . మా వరకు సబ్జక్టువైజ్ క్లారిఫికేషన్ అడుగుతాము . గవర్నమెంట్‌లో సీరియస్‌నెస్ కనిపిస్తుంది . 5, 10 నిముషాలలో మొత్తం పూర్తిచేయడానికి ప్రయత్నం చేశారు . కొత్త ప్రభుత్వం ఎలక్షన్ల తరువాత మొదటి బడ్జెట్ సెషన్‌లో వెల్ఫేర్‌కు సంబంధించిన చాలా విషయాలు మా ముందు పెడతారని ఆశించాము గానీ ఆ విధంగా కాకుండా బిసి వెల్ఫేర్ 15 నిముషాలు, ఉన్న కాగితం చదివి కూర్చున్నారు . మినిస్టరువారీగా చూస్తే బ్యాక్‌లాగ్ పోస్టులు 50 వేలు ఉందని మీరు చెప్పారు . అసలు బ్యాక్‌లాగ్ ఎంత, లేటెస్ట్‌గా ఏమన్నా పోస్టులు తీసుకున్నారా ? తీస్తే ఎప్పటిలోగా భరీచేస్తారు ? ఎస్‌సి బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి చెప్పాలని కోరుతున్నాను . ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్ కలుగజేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు . దీని ప్రోగ్రస్ ఏమిటి ? ఎప్పటిలోగా చేయగలుగుతారు అనేది చెప్పాలని కోరుతున్నాను . అదేవిధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కంట్రాక్టు విషయంలో గాని గవర్నమెంట్ ప్రాజెక్టుల విషయంలో గానీ ఎంకరేజ్ చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు . దానిపై ఏమి చేయబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను . అదేవిధంగా రజకులు, వడ్డెర కులస్థులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని చెప్పారు . వీటి పరిస్థితి ఏమిటి ? చెప్పాలని

కోరుతున్నాను . గిరిజన సంక్షేమానికి వచ్చేప్పటికి గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తామని చెప్పారు . దీనిపై చాలా డిమాండ్ ఉంది . వీటిపై ఏమి ఆలోచన చేస్తున్నారు ? ప్లైయిన్ ఏరియాలలో ఉన్న గిరిజనుల గురించి ఈ ప్రభుత్వం ఏమిచేస్తుంది ? ఐటిడిఏలలో ప్రాజెక్టు ఆఫీసర్‌గా ఐ ఏ ఎస్ అధికారులను నేరుగా నియామకం చేస్తే బాగుంటుంది, అభివృద్ధి జరుగుతుందని భావిస్తూ, ఆ విధంగా చేయాలని కోరుతున్నాను .

సా.4.10

వాటి మీద చెప్పాల్సిందిగా రెడ్యా నాయక్ గారిని కోరుతున్నాను. మీరు హౌజింగ్ గురించి గొప్పగా చెప్పారు. బడ్జెట్‌లో రు.700 కోట్లు పెట్టామని అంటున్నారు. హౌజింగ్ లోన్స్ రీపేమెంట్‌కు రు.358 కోట్లు ఈ బడ్జెట్‌లో ఏర్పాటు చేసారు. అవి పోగా, మిగతా వాటికి మాత్రం సబ్సిడీ ప్రొవిజన్ పెట్టారు. మీరు అన్న విధంగా టోటల్‌గా చేయడానికి ఏ విధంగా ప్లాన్ చేయదలచుకున్నారో చెప్పాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను, వారు చెప్పిన తరువాత మిగిలిన మినిస్టర్స్‌కు సంబంధించిన అంశాలను అడుగుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బి.సి. వెల్ఫేర్ మినిస్టర్ గారు బి.సి.ల ఇబ్బందులను చూసారే తప్ప అనుభవించిన వారు కాదని నేను అనుకుంటున్నాను. మంత్రిగారు కొన్ని వివరాలు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను. బి.సి.లకు సంబంధించి విద్యలో, ఉపాధిలో ఇంకా ఇతరత్రా రిజర్వేషన్లను ఇచ్చారు. నిన్న కాక మొన్న మెడికల్ కౌన్సిలింగ్ అయింది. మెడికల్ కౌన్సిలింగ్‌లో ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఒ.సి.లకు వుండే రోస్టర్ సిస్టమ్‌కు సంబంధించి వారు పాటించవలసిన రిజర్వేషన్ కోటాను పాటించకుండా, మెరిటోరియస్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లను వారి కోటా క్రిందనే ఫిక్సప్ చేసారు. మరి ప్రభుత్వమంటే, it is the custodian of the public.

ఈ అన్యాయం జరిగిందని ప్రతిసారీ చెబుతూనే వున్నాము. పోయినసారి అప్పుడు వున్న ప్రభుత్వం మీద కొంత గొడవ చేసాము. అప్పుడు ప్రభుత్వం రియాక్ట్ అవడం వల్ల 200 మంది మెడికోలకు లాభం జరిగింది. బి.సి.వెల్ఫేర్ కమీషన్ ముందుకు పిలిచి నానా చీవాట్లు పెట్టాము. అయినా మళ్లీ ఇట్లాగే మొదలు పెట్టారు. ఈ ప్రక్రియ ఇట్లాగే కొనసాగించుకుంటూ పోతారా ? రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి సుప్రీం కోర్ట్ ఇచ్చిన జడ్జ్‌మెంట్‌ను, గైడ్‌లైన్స్‌ను ఫాలో అవుతారా లేదా ? ఇందులో జరిగే అన్యాయాలను అరికట్టాలంటే, ఒకటే ఒక మార్గం వుంది. కౌన్సిలింగ్ చేసే ప్రక్రియలో కాని, డి.ఎస్.సి.లో కాని, దామాషా పద్ధతిలో రిజర్వేషన్ క్యాటగిరీకి సంబంధించిన వారిని ఖచ్చితంగా వుంచాలి. లేకపోతే కొంతమంది గూడుపుఠాణిగా తయారై ఈ వర్గాలకు అన్యాయం చేస్తున్న పరిస్థితి వుంది. కోర్ట్‌కు వెళితే ఏమి జరుగుతుంది ? సగం సంవత్సరం అయిపోతుంది. అన్యాయం జరిగిపోతోంది. ఈ విషయంలో క్లారిటీ వస్తుందా లేదా ?

గత ప్రభుత్వం అనేక రకాలుగా మంచి చేసినా, చెడు చేసినా, వారికి నష్టం జరిగింది. మీరైనా సరే దీనిని సరి చేయడానికి సిద్ధంగా వున్నారా ? మీరు 8 నెలలకు ఈబడ్జెట్‌ను పెట్టారు. మిగిలిన అన్ని విషయాలనూ పరిశీలించాలని కోరుతున్నాను. మంత్రిగారు చాలా చెప్పారు. బి.సి.లకు సంబంధించి కమ్యూనిటీ హాల్స్ వచ్చాయని, దోభీఘాట్స్ వచ్చాయని చెబుతున్నారు. అసలు మీరు ఇచ్చిన బడ్జెటే ఎటూ సరిపోకుండా వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, రోశయ్య గారు పెద్ద మనిషి, ఆర్థిక మంత్రిగా వున్నారు. ఎవరెవరి ఇబ్బందులు ఎట్లా వుంటాయో వారికి తెలుసు. బి.సి.లకు ఇచ్చిన బడ్జెట్, అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకించినట్లుగా వుంది. దానికి ఇది అందదు, దీనికి అది అందదు. ఏ వర్గం వారికీ సరిపోదు ఇది.

బి.సి. వర్గాల వారికి సంబంధించి, బడ్జెట్ సఫీషియంట్‌గా లేదు. మీరు వారిని ఏమి చేయదలచుకున్నారు ? వేలాది మంది ఆందోళనతో వున్నారు. అసలు వారికి స్కాలర్‌షిప్‌లు ఇస్తారా ఇవ్వరా ? వారు చదువు వదిలేద్దామని అనుకుంటున్నారు. ఇంతకు ముందు సప్లిమెంటరీ బడ్జెట్ వెంటబడి తీసుకున్నాము. 8 నెలల బడ్జెట్ ఇది. చదువులు మానివేసి బాల కార్మికులుగా వెళ్లమంటారా ? దీని మీద వివరణ కావాలి. ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి, పూర్వం మునులు ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసి చదువు చెప్పేవారు. అందులో కూడా కాంట్రాక్ట్ టీచర్లు వుంటారా ? వారికి ఏమి రెస్పాన్సిబిలిటీ వుంటుంది, ఆన్సరబిలిటీ వుంటుంది ?

కాంట్రాక్ట్ టీచర్ల వ్యవస్థ ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఆశ్రమ పాఠశాలలు అన్నిటిలోనూ అనివార్యంగా వున్నారు. దీనిని సరి చేయడానికి మీరు ఆలోచిస్తున్నారా లేదా ? అట్లా ఆలోచించకపోతే, వారికి ఏ రకంగా కూడా మనం ఇచ్చే విజ్ఞానం అందదని నా ఆలోచన. ఇకపోతే, మీరు అన్న దోభీఘాట్లు మండలంలోఒక్క పర్సెంట్ కూడా లేవు. మీరు ఎంతమందికి ఇస్తారు, ఎట్లా ఇస్తారో ఆలోచించండి.

బి.సి. అడ్వొకేట్ల గురించి చెప్పాలి. నేను అడ్వొకేట్ కమ్యూనిటీ నుంచి వచ్చిన వాటిగా చెబుతున్నాను. బి.సి. అడ్వొకేట్లు వందలలో వుంటే మీరు ఒకట్లలో ఇస్తున్నారు. అది ఏ మేర కు సరిపోతుంది ? మీరు లైబ్రరీలు ఇస్తున్నారా ? మీరు వారికి ఇచ్చే స్టయిపెండ్ సరిపోతుందా ? మీరు చేసిన ఎలొకేషన్‌ను ఒకసారి చూసుకుంటే మంత్రిగారికి తెలుస్తుంది. అతి దారుణమైన పరిస్థితి వుంది. గతంలో హైకోర్ట్ జడ్జిలుగా వచ్చిన వారు నామమాత్రం. అన్ని రకాలుగా అర్హతలేని వారిని కూడా అందలం ఎక్కించారు కాని, ఈ వర్గాల నుంచి రాలేదు, రావలసిన అవసరం వుంది. దీని గురించి మీరు ఎటు వైపు నుంచి ఎంకరేజ్‌మెంట్ ఇస్తున్నారో చూడవలసిన అవసరం వుంది.

గీత కార్మికులకు సంబంధించి, బడ్జెట్‌లో ఎలొకేషన్ లేదు. వారు ఎటు పోవాలి ? వారిని ఏమి చేయదలచుకున్నారు ? కల్లు గీత కార్మికులు గుజరాత్ వంటి రాష్ట్రాలు పోతే వారికి దెబ్బలు ఎదురవుతున్నాయి. వీరిని ఏ రకంగా ఆదుకుంటారు? గొర్రెలు కాసే వారు సమాజంలోఅనేక రకాలుగా అవమానాలకు గురవుతున్నారు. నొమాడిక్, సెమీ నొమాడిక్ హాస్టల్స్ వున్నాయి. వాటికి పోయే పరిస్థితులు లేవు. వాటిని పేరుకు మాత్రమే పెట్టారు. వాటిని మూసివేయాలంటే మూసివేయండి. కార్పెంటర్లు, గోల్డ్‌స్మిత్‌లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చింది ఏమీ లేదు. అంతకు ముందు ఆదరణ పథకం వుంది. గత ప్రభుత్వం ఆదరణ పేరుతో అందలం ఎక్కింది. తరువాత వారు కోటి వరాలు పెట్టారు. కోటి వరాలను ప్రజలు నమ్మకుండా వారిని తీసివేసారు. కోటి వరాలలో విఫలం అయిన వారిని ఏమి చేస్తారు? ఆదరణ పేరుతో అన్ని రకాలుగా ఆశలు పెట్టి ముంచిన వారిని ఏమి చేస్తారు ?

మీరు ఏమైనా చేయదలచుకున్నారా, లేక అదే లైన్‌లో వెళతారా ? దయచేసి ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడు వున్న పరిస్థితులలో బి.సి.లకు సంబంధించి క్యాటగారికల్‌గా వడ్డెర వారిని బి.సి. ఎ గ్రూప్ నుంచి తీసి ఎస్.సి. జాబితాలో పెడతామని చెప్పారు. వడ్డెర అనే వారు వున్నారు, వారు మట్టి పని చేస్తున్నారు, మెషిన్లు వచ్చిన తరువాత వారి పనులు పోయాయి, బజారు పాలయ్యారు. పొట్ట చేత పట్టుకుని పట్టణాలకు వెళ్లిపోతున్నారు. వీరిని ఏ రకంగా ఆదుకుంటారు ?

వృత్తిదారులందరూ వారి వారి వృత్తులను పక్కన పెట్టేసి, వృత్తులు మొత్తం కోల్పోయి, అన్ని రకాలుగా అడుక్కు తినే పరిస్థితి వుంది. అది ఎందుకు వచ్చిందంటే, గ్లోబలైజేషన్ పేరుతో వచ్చింది. యాంత్రికత వల్ల వచ్చింది. వారికి ప్రత్యామ్నాయంగా మీరు ఏమి చేయబోతున్నారు ? మీరు కూడా ఏమీ చేయడానికి లేదంటే ఇంకేమీ లేదు. కుమ్మరి వారి కుండలు కొనే దిక్కు లేదు. నేత కార్మికుల బట్టను ప్రభుత్వం ఖరీదు చేయడం వల్ల వారికి పని దొరుకుతుంది. అది చేయడానికి మీరు సిద్ధంగా వున్నారా లేదా ?

రైల్వే మంత్రి ఎవరైనా కాని, కుండలు, మట్టి పాత్రలు రైళ్లలో ప్రవేశపెట్టిన తరువాత కుండలకు, మట్టి పాత్రలకూ గిరాకీ ఏర్పడి ఆ వృత్తుల వారికి లాభం వచ్చింది. చేతి వృత్తులకు సంబంధించి, కనీసం ప్రభుత్వం వారికి ఇవ్వవలసిన వాటిని వారికి ఇప్పించే ఆలోచన చేస్తుందా లేదా ? అటువంటి ఆలోచన మీ దగ్గర వుందా లేదా ? ఇంతకు ముందు ఐ.టి. రంగమని, ల్యాప్‌ట్యాప్‌లని వారు అటు వైపు పోయారు. సర్, ఇది బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి నేను అడగదలచుకున్నవి. మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

సా. 4.20

శ్రీ టి. దేవేందర్ గౌడ్: గౌరవనీయులు రోశయ్యగారు వినాలి. మీ ప్రభుత్వంలో మీరు బిసిలను గురించి పట్టించుకోకపోగా, మంత్రిపదవి కూడా అవసరం లేదని టిఆర్‌యస్ వారికి అప్పగించారు. వారికి బిసి దొరకలేదు.

బిసిల పరిస్థితి అలా వుంది. ఒక్క బిసి మంత్రిలేని పరిస్థితి మొట్టమొదటిసారి రాష్ట్రంలో వచ్చింది. బిసి సమస్యలు తెలిసిన ఒక్క బిసి దొరలేదా మంత్రిపదవి యివ్వడానికి? ఆ పెద్ద మనిషికి కాగితాలు తప్ప యింకేమీ రెండో విషయం తెలియదు కాగితాలు పక్కన పెడితే. రోశయ్యగారూ, మీరన్నా మా గోడు విని ఏమి చేయదలచుకున్నారో మా చెవిన వేయండి. కనీసం బిసిలలో ఎన్ని కులాలు వున్నాయో వారికి తెలియదు.

ఆయన్ను తెచ్చి బిసి మంత్రిని చేశారు.

( ఇంటరప్షన్స్ )

పరిస్థితి ఈవిధంగా వున్నది కనుక మీరు విని జవాబు చెప్పే పరిస్థితి వుండాలని కోరుతున్నాను. ఇప్పుడు మొత్తం బిసి వెల్ఫేర్ బడ్జెట్ తగ్గించారు. జనాభాలో 50 శాతం బిసిలు వున్నారు. వీరు అనేక వృత్తులు చేసుకొని బ్రతుకుతున్నారు. చేతి వృత్తులు దెబ్బతినడం వల్ల గ్రామాలలో పరిస్థితి దారుణంగా వుంది. ఈనాడు రైతుల ఆత్మహత్యలను మనం చూస్తున్నాము. గ్రామాలలో చేతి వృత్తులు చేసుకునే వారి వృత్తులు కూడా దెబ్బతింటున్నాయి. అందువల్ల గ్రామాల నుండి మేక్సిమం వలసలు పోతున్నారు. నా కాన్‌స్టిట్యుయెన్సీ నుండి హైదరాబాదు చుట్టుపట్లకు చేతివృత్తుల వారు పెద్ద సంఖ్యలో వలసలుపోతున్నారు. 'ఆదరణ' గురించి మీరు ఎన్ని విమర్శలు చేసినా, ఆ పథకం ద్వారా కొన్ని టూల్స్ యిచ్చే ప్రయత్నం చేశాము. కొన్ని వేల మందికి పనిముట్లు దొరికాయి. కొంతవరకు ఆధునీకీకరించే ప్రయత్నం జరిగింది. దాన్ని మీరు కొనసాగిస్తున్నారు. ఆధునిక పద్ధతుల్లో చేతి వృత్తుల వారు తమ వృత్తులను చేసుకొని బ్రతకడానికి మీరు చేస్తున్న ప్రయత్నం ఏమీ ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేయబోతోందో తెలియజేయండి. గతంలో కంటే యిప్పుడు బిసి బడ్జెట్ తగ్గించారు. పోయిన సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల కంటే తరువాత మేము పెంచాము. ఈసంవత్సరం మీరు రు. 267 కోట్లు కేటాయించారు. స్కాలర్‌షిప్స్‌తో సహా అన్నీ తగ్గుతున్నాయి. ఈ విషయంలో బయట ఆందోళన వుంది. వాటి పరిస్థితి ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను. వడ్డెర వారిని యస్‌టిల జాబితాలో చేర్చుతామని చెప్పారు. ముదిరాజ్ లను' బి ' క్యాటగిరీ నుండి 'ఎ 'క్యాటగిరీకి మారుస్తామని చెప్పారు. ఆ క్యాటగరైజేషన్ విషయం ఏమిటి? సియం గారు సభలో వుంటే బాగుండేది. ఆర్థికమంత్రిగారయినా జవాబు చెబితే బాగుంటుంది. బిసిలకు కేటాయింపులు తగ్గాయి. ఇంత పెద్ద జనాభాకు రు. 267 కోట్లు ఏమాత్రం చాలవు. దీని పైన ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించవలసిందిగా కోరుతున్నాను. కేటాయింపులు యింకా పెంచవలసిన అవసరం వుంది. ఈ విషయంలో ఆర్థికమంత్రిగారు మాకు ఖచ్చితమైన హామీ యివ్వాలని, దీనికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని, ఈ బడ్జెట్ కేటాయింపులు ఏమాత్రం సరిగా లేవని తెలియజేస్తున్నాను. మైనారిటీస్ వెల్ఫేర్‌కు సంబంధించి ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్‌కు సంబంధించి క్లారిఫికేషన్స్ అడిగిన సందర్భంగా ఒక మాట చెప్పారు. గతంలో కేటాయించిన దానికంటే మీరు బడ్జెట్ తగ్గించారు

అని అడుగుతే, ఇన్ కోర్స్ ఆఫ్ టైమ్ మేము పెంచుతాము అని చెప్పారు. ఆవిధంగా ఎంత పెంచదలచుకున్నారు? ఏ క్యాటగిరీలో పెంచదలచారు? బిసి క్యాటగిరైజేషన్ చేసి ముస్లింలను బిసిలలో చేర్చి 5 శాతం రిజర్వేషన్ యిస్తామన్నారు. వారికి ఏ ప్రొవిజన్‌తో స్కాలర్‌షిప్స్ యివ్వదలచుకున్నారు? బిసి బడ్జెట్ నుండి యిస్తారా లేక మైనారిటీస్ బడ్జెట్ నుండి యిస్తారా? ఫైనాన్స్ మినిష్టర్ గారు చెబితే బాగుంటుంది. మైనారిటీస్ వెల్ఫేర్ మంత్రిగారికి ఈ శాఖ కొత్త. అందువల్ల వీటిపై క్లారిఫై చేయవలసిందిగా ఫైనాన్స్ మినిష్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పెద్దలు దేవేందర్ గౌడ్ గారు మొదట ఒక మాట అన్నారు. దానికి జవాబు చెప్పకపోతే పొరబాటు అవుతుంది. ఈ ప్రభుత్వం బిసిల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని, బిసిలను మంత్రులుగా పెట్టుకోలేదని వారన్నారు. కులాల పేర్లతో పిలవడం యిష్టంలేదు కాని వారికి తెలియదేమో, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఒక బిసి .

శ్రీ టి. దేవేందర్ గౌడ్: బిసి వెల్ఫేర్ శాఖకు బిసి మంత్రి దొరకలేదని మాత్రమే నేను అన్నాను.

శ్రీ కె. రోశయ్య: ఒక్క నిముషం ఓపిక పట్టండి. రామకృష్ణుడు బిసి, రఘువీరారెడ్డింద్ర బిసి, పొన్నాల లక్ష్మయ్య బిసి, సత్తిబాబు బిసి. వీరి పోర్ట్‌ఫోలియోస్ ఏమిటి? దేవేందర్ గౌడ్ వారు యిదివరలో మంచి పోర్ట్‌ఫోలియో, హోం శాఖ నిర్వహించారు. హోం అంటే లాఠీ తప్ప పని వుండదు. దానిలో అభివృద్ధి వుండదు. మా డిపార్ట్‌మెంట్ అలా కాదు. రెవిన్యూ మినిష్టర్, కమర్షియల్ ట్యాక్సెస్ మినిష్టర్, వ్యవసాయ శాఖ మంత్రి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి ఇంత మంది బిసి మంత్రులను మేము పెడితే బిసిలను చిన్నచూపు చూశామని వారనడం సరికాదు అధ్యక్షా. బిసి వెల్ఫేర్‌కు సంబంధించి ఒక మాట చెబుతాను. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేవేందర్ గౌడ్, రామకృష్ణుడు, బిసిల అభివృద్ధి కోసం వీరు చేసిన పనులు రాబోయే దశాబ్ద కాలంలో మరెవరూ చేయకుండా సరిపోయేంత చేశారు. రెండు నెలలే కదా మేము ఆగింది. మీరు చేసిన మహత్తర కార్యక్రమాలు మరో దశాబ్దానికి సరిపోతాయి. బడ్జెట్ తగ్గించారనిం అనడం న్యాయం కాదు. గతంలో కంటే రు.10 కోట్లు అదనంగా పెట్టాము. అడిషనల్‌గా మీరు 'కోటి వరాలు' పేరుతో కొంత యిచ్చారు కాని బిసి వెల్ఫేర్‌కు, మైనారిటీస్ వెల్ఫేర్‌కు ఒరిజినల్‌గా మీ బడ్జెట్ ప్రొవిజన్ ఎంతో చెప్పండి? అనేక ఆర్థికపరమైన యిబ్బందులున్నా, మీ నుండి రొక్కం అందుకోకుండా మేము పుస్తకాలే అందుకున్నా, చాలా పెద్ద పెద్ద కమిట్‌మెంట్స్ వున్నా, బిసిల పట్ల కపట నాటకం, కపట ప్రేమ కాకుండా నిస్వార్థంగా రు. 10 కోట్లు అదనంగా యిచ్చాము. అవసరమైతే ఎనిమిది మాసాల కాలంలో తీసుకునే కార్యక్రమాలకు అదనపు తోడ్పాటునిస్తాము. బిసి వెల్ఫేర్‌ను ఈ ప్రభుత్వం నిర్లిప్తంగా చూడదు. సంవత్సరం తరువాత దేవేందర్ గౌడ్ గారిచేతనే ' ఫరవాలేదు, బాగా చేశారు' అనిపించుకుంటాము.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు సమాధానం చెబుతూ , ఎవరు ఎప్పుడు ఏది అడిగినా ' వెల్ఫేర్‌కు మేము ఏమీ తక్కువ చేయడం లేదు. భవిష్యత్తులో యిస్తాము' అంటున్నారు. మైనారిటీస్ వెల్ఫేర్ విషయంలో, మరో డిపార్ట్‌మెంట్ విషయంలో, యింకో డిపార్ట్‌మెంట్, యింకో డిపార్ట్‌మెంట్ విషయంలో అట్లాగే చెబుతున్నారు. రాబోయే రోజుల్లో ఖర్చు చేస్తామని అంటున్నారు. ఇది కాకుండా ఫైనాన్స్ మినిష్టర్ గారికి మరేదైనా హిడెన్ బడ్జెట్ వుందా? అది ఉపయోగిస్తారా? సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యకాక్ష, తెలియని వారికి చెప్పవచ్చు. అన్నీ తెలిసిన వారికి చెప్పవలసిన పనిలేదు. బడ్జెట్, బడ్జెట్ ప్రపోజల్స్ గురించి రామకృష్ణుడు గారికి తెలియంది కాదు. వారు చాలాకాలం ఫైనాన్స్ మినిష్టర్‌గా పనిచేశారు. బడ్జెట్‌లో టెక్నికల్‌గా ప్రొవిజన్ అంటూ వుంటే , మెసులుబాటును బట్టి , అవకాశాన్ని బట్టి మరికొంత అదనంగా యివ్వవచ్చు. కొన్ని చోట్ల పది రూపాయలు మిగిలితే సర్దుబాటు చేయవచ్చు. ఇది మామూలుగా జరిగే ఎక్సర్‌సైజ్. బిసి వెల్ఫేర్, మైనారిటీస్ వెల్ఫేర్, ఇలా

కొన్ని సెక్టార్స్‌కు మన దగ్గర వున్న పరిమితమైన నిధులతో ఎక్కువ కేటాయించాలని మనసు వున్నా కోటాయించలేకపోయినాము. అటువంటివి గుర్తు పెట్టుకొని అదనంగా కొంత యిస్తాము. ఇరిగేషన్‌కు, ఇండస్ట్రీస్‌కు యిస్తామని మేము అనడం లేదు. మరొక దానికి యిస్తామనడం లేదు. ఏ కార్యక్రమానికి అవసరమో, ఆ కార్యక్రమానికి , మీరు సర్దినంత కాకపోయినా, కొద్దిమేరకు సర్దుబాటు చేసి ముందుకు వస్తాము.

సా.4.30

MR.SPEAKER : Ramakrishnudu Garu, మీరు Public Accounts Committee లో ఛైర్మన్‌గా ఉంటారు. You can keep a watch on the Budget.

శ్రీ జి.దేముడు(చింతపల్లి) :- అధ్యక్షా, ఎస్.సి. లకు, సీలింగ్ భూములకు సంబంధించిన పట్టాలు ఇచ్చారు. అయితే, పట్టాలు మాత్రమే ఎస్.సి. ల వద్ద ఉన్నాయి. భూములు మాత్రం ఇప్పటికీ భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పటికి పది, పదిహేను సంవత్సరాలైనా ఇవ్వలేదు. ఎస్.టి. లకు ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించడానికి స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ ఉన్నారు. అలాగే ఎస్.సి. లకు కూడా ఒక స్పెషల్ ఆఫీసర్‌ని నియమించి, ఎస్.సి. లకు సీలింగ్ భూములను అప్పచెపుతారా, లేదా? చెప్పాలి.

ఎస్.సి.లకు సంబంధించి ల్యాండ్ కొనుగోలు చేసి ఇస్తామని అంటున్నారు. కానీ ల్యాండ్ కొనేప్పుడు రేటు ఎక్కువగా ఉంది కాబట్టి మేము కొనలేమని చెపుతున్నాయి. మీకు ల్యాండ్ కొనుగోలు చేసి ఎస్.సి. లకు ఇవ్వాలన్న ఉద్దేశ్యమే ఉంటే, ఆ రేటు ఎంత ఉన్నాకానీ, కొనుగోలుచేసి ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

గత సంవత్సరం నుండి నేటి వరకు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చదివే ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యార్థులకు, స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదు. వెంటనే ఇప్పిస్తారా? బి.సి. హాస్టల్స్‌లో సీట్లు పెంచామని చెప్పారు. కానీ, ఆడపిల్లలు సీట్ల నిమిత్తం తిరుగుతున్నారు. మీరు బి.సి. హాస్టల్స్‌ని పెంచుతారా? లేదా? చెప్పండి.

హౌసింగ్ విషయంలో, ఎస్.సి. మరియు ఎస్.టి. లకు ఒక్కో సైడ్ సమస్యలు ఉన్నాయి. ఎస్.సి. ల తరఫున ఇందిరాగాంధీ గారి హయాంలో, ఇచ్చిన ఇళ్లు ఉన్నాయి. ఎన్.టి. రామారావు గారు నూతనంగా ఎన్నికైనప్పుడు ఇచ్చిన ఇళ్లు ఉన్నాయి. ప్రభుత్వ లెఖ్ఖల ప్రకారం అవి ఇచ్చినట్లే ఉన్నాయి. కానీ అవి కూలి పోయాయి. ఎమ్.ఎల్.ఏ కోటాలో రిజర్వేషన్ ప్రకారంగా ఇచ్చినవి కాకుండా, ప్రభుత్వం స్పెషల్ కోటా క్రింద కేటాయించి ఇళ్లు ఇస్తారా? అప్పర్ ఏజన్సీ కొండ ప్రాంతాల్లో పక్కా ఇళ్లు నిర్మించడం సాధ్యంకాదు. ఎందుకంటే, ఇసుక, సిమెంట్ తదితరాలను, తీసుకు వెళ్లడం సాధ్యం కాదు. కాబట్టి పెంకులు, రేకులతో సెమీ పర్మనెంట్ హౌస్‌లు ఖచ్చితంగా మంజూరు చేసి వారికి ఇస్తారా?

ఎస్.సి. ఎస్.టి. బి.సి. స్టూడెంట్స్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు చదువు కోవాలంటే, కాలేజీ యాజమాన్యాలు ముందుగానే ఫీజు కట్టమంటున్నారు. ఈ డబ్బుని ప్రభుత్వం ముందుగానే యూనివర్శిటీల్లో కడుతుందా, లేక, ముందు విద్యార్థులను చేర్చుకోమని చెప్పి, ఆ తరువాత డబ్బు కట్టే విధంగా ప్రభుత్వం వారికి గ్యారెంటీ ఇస్తుందా?

ఎస్.సి. ఎస్.టి. బి.సి. లోన్స్ బ్యాంకు ద్వారా కొన్ని అవుతుంటే, ఎవరో కొందరివి బాకీలు ఉంటున్నాయి. వీటి వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. డైరెక్టుగా ఇవ్వమంటే ఇవ్వడం లేదు. ఎమ్.పి.డి.ఓ. ల ద్వారా డైరెక్టుగా లోన్ ఇచ్చే ప్రతిపాదన చేస్తారా?

గిరిజనులు పండించే పంటలు కొన్ని జి.సి.సి. కొనడం లేదు. రాజ్మా, తదితరాలను కొనడం లేదు. జి.సి.సి. వీటిని కొంటే ఫర్వాలేదు, లేకపోతే, నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తారా? మంత్రి గారు చెప్పాలి.

ఐ.టి.డి.ఏ పరిధిలో లేని గ్రామాలు ఉన్నాయి. మైదాన ప్రాంతాలకు సంబంధించి 'మాడా' పెట్టారు. ఐ.టి.డి.ఏ.లో కొన్ని ఉన్నాయి, కొన్ని లేవు, ఐ.టి.డి.ఏ. పరిధిలో ఉండనివి చూస్తున్నాము. మైదాన ప్రాంతాల్లో ఉన్నవటికి ఎటువంటి, రాయతీలు కల్పించలేదు. ఇటువంటి వాటిని అయిడెంటిఫై చేసి ఐ.టి.డి.ఎ..లో కలుపుతారా? లేక, స్పెషల్‌గా గుర్తించి, 'మాడా' లాంటివి గుర్తించి ఐడెంటిఫై చేయాలి.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ :–అధ్యక్షా, హౌసింగ్‌కి సంబంధించి, హౌసింగ్ కార్పోరేషన్ గురించి మంత్రి గారు చెప్పారు. హౌసింగ్ బోర్డు అర్బన్ ఏరియాల్లో మిడిల్ క్లాస్ వారికి క్వార్టర్స్ కట్టి అలాట్ చేసే విషయం అందరికి తెలిసిందే. మీరు కూడా పాత ప్రభుత్వ మైండ్ సెట్‌తోనే పనిచేస్తున్నారు. హౌసింగ్ బోర్డు యాక్టివిటీలు క్లోజ్ చేస్తున్నారు. వీరు జాయింట్ వెంచర్ స్కీమ్స్‌కి వెళుతున్నారు. హౌసింగ్ బోర్డు పాత యాక్టివిటీలను పునరుద్ధరిస్తారా? లేదా? బోర్డులోని పోస్టులను రద్దు చేస్తున్నారు. వర్క్ ఛార్జ్‌డ్ ఎంప్లాయిస్ చేసే పనులు ప్రయివేటైజ్ చేస్తునారు. వీరు జాయింట్ వెంచర్ స్కీమ్స్‌కి వెళుతున్నారు. ఈ విషయంలో మంత్రి గారు ఆలోచించాలి.

హౌసింగ్‌లో చాలా సంవత్సరాలుగా రకరకాలుగా, రాజకీయ కారణాలతో అలాట్ చేశారు. అవి అన్ ఆక్యుపైడ్‌గా ఉన్నాయి. కర్నూలు నియోజకవర్గంలో, దాదాపు 800 ఇళ్లు అన్ ఆక్యుపైడ్ గా ఉన్నాయి. వాటిని క్యాన్సిల్ చేసి క్రొత్త వారికి ఇస్తారా? దీనికి సంబంధించి ఆర్డర్స్ ఇస్తారా?

మైనారిటీస్ వెల్ఫేర్‌కి సంబంధించి డబ్బు ఎట్లా అలాట్ చేయాలా అని ఆలోచిస్తుంటే, వక్ఫ్ బోర్డుకి సంబంధించిన మూడు కోట్ల రూపాయలు గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకులో పెట్టారు. అవి వస్తాయో, రావో తెలియదు. అసలెవరు ఆథరైజ్ చేయగా వారు డిపాజిట్ చేశారు. ఈ ప్రయివేటు బ్యాంకులో ఎందుకు డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన అధికారులపై ఏమి చర్యలు తీసుకొంటారు. వక్ఫ్ ప్రాపర్టీస్ ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటే, మైనారిటీస్‌కి ఉపయోగపడవచ్చు. దీనికి సంబంధించి ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకోండి. లేకపోతే రొటీన్‌గా వదిలి పెడితే ఒక లక్షా 30వేల ఎకరాల భూములు పోతాయి. ఈ విషయం ఆలోచించండి.

ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యార్థులకు రెండు వేల నుండి మూడు వేల రూపాయలు స్కాలర్‌షిప్స్ ఇస్తారు. మైనారిటీస్ విద్యార్థులకు రూ.120ల చొప్పున సంవత్సరానికి ఒక పర్యాయం ఇస్తున్నారు. ఈ స్కాలర్‌షిప్‌ని పెంచితే బాగుంటుంది. దయచేసి ఆలోచించండి.

ఓల్డేజీ పెన్షన్స్ నిమిత్తం ముసలి, ముతక వారు అడుగుతున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి అసిస్టెన్స్ వస్తోంది. మీరు దీన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా? వృద్ధులు చాలా మంది నిరాదరణకు గురౌతున్నారు. వారు పెన్షన్‌న్ని అడుగుతున్నారు. ఖాళీ అయితే తప్ప మీకు అవకాశం లేదని చెపుతున్నాము. ఖాళీ కావాలంటే, వారు పైకి పోవాలి. ఓల్డేజీ పెన్షన్స్‌ని పెంచితే మంచిదని తెలియజేస్తున్నాను.

ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ వారికి కనీసం ట్రై సైకిల్ కూడా ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఈ బడ్జెటును పెంచి సమాజం యొక్క నిరాదరణకు గురౌతున్న వారికి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేయాలి

స్ట్రీట్ చిల్డ్రన్ చౌరస్తాల్లో కనిపిస్తున్నారు. వీరి గురించి స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్‌ని ఏర్పాటు చేస్తారా? లేక ఏర్పాటు చేసేవారికి అసిస్టెన్స్ ఇస్తారా? స్ట్రీట్ చిల్డ్రన్‌ని భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం చేస్తారా?

బి.సి. వెల్ఫేర్ కి సంబంధించి ' కోటి వరాల పథకం' పేరుతో గత ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. బి.సి.లు డబ్బు కట్టిన డి.డి.లు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. వారేం పాపం చేశారని వారికి ఇప్పుడు ఇవ్వడం లేదని అడుగుతున్నాను. ఈ కార్యక్రమాన్ని కొన్ని చోట్ల యింప్లిమెంట్ చేశారు. కొన్ని చోట్ల చేయలేదు. ఈ అకాడెమిక్ ఇయర్‌లో ఎలక్షన్ నోటిఫికేషన్ ముందు డబ్బు కట్టిన వారికి ఇస్తారా ? ఇవ్వరా మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, ఈ పట్టణ గృహ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. ప్రస్తుతం అది కేవలం కేంద్ర ప్రభుత్వ సహాయంతో నిర్మాణం చేపట్టే 'వాల్మీకి ఆవాస్ యోజన' కి మాత్రమే పరిమితమైంది. గతంలో రూరల్ హౌసింగ్ 'హడ్కో' సహకారంతో చేపట్టడం జరుగుతుండేది. అర్బన్‌కి హడ్కో ఆర్థిక సహాయంతో చేపట్టడం జరుగుతోంది.
సా. 4.40

మళ్లీ మీరు ఈ వాంబే స్కీముకు అదనంగా దాదాపు గా రాష్ట్ర స్థాయిలో హడ్కో ఆర్థిక సహాయంతో అర్బన్ పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణం కొనసాగించేలా పునఃప్రారంభించాలి.

రెండవది, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టరు గారికి సంబంధించి, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా కాలేజీ స్థాయి విద్యార్థులకు వసతి గృహాల ఏర్పాటు చేశారు. ట్రైబల్ పిల్లలకు కళాశాల స్థాయిలో వసతి గృహాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. కనీసం ఈ సాంఘిక సంక్షేమ శాఖ త్వరలో నిర్వహించబోతున్న వసతి గృహాలలో ఎస్‌టి విద్యార్థులకు అవకాశం కల్పిస్తే వారు అందులో నివాసం ఉండి విద్యాభ్యాసం చేయగలుగుతారు.

మూడవది, మైనారిటీ వెల్ఫేర్ మినిస్టరు గారికి సంబంధించింది. రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా కేవలం 13 జిల్లాలలో మాత్రమే గుర్తింపు పొందడం జరిగింది. మిగతా 10 జిల్లాలలో ఈ ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తిస్తే, మైనారిటీ సోదరులకు గౌరవ కల్పించినట్లు అవుతుందనే అభిప్రాయంతో మినిస్టరు గారిని, రాష్ట్ర స్థాయిలో ఉర్దూను రెండవ అధికార భాషగా చేయడం జరగలేదు. ముఖ్యంగా మా కరీంనగరు జిల్లాలో గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, ఈరోజు ట్రైబల్ వెల్ఫేర్ మీద మాట్లాడటానికి అవకాశం ఇస్తారని ఆశించాను. ప్రొద్దున్న టైము ఇస్తారని ఆశించాను గానీ, రాష్ట్రం అంతటా తిండి, నీళ్లకు కరువు అయితే నాకు హౌసులో మాట్లాడే టైము కరువైంది. అందువల్ల క్లారిఫికేషనుతోనే సంతృప్తి చెందుతాను.

మంత్రి గారు బడ్జెటు ఎక్కువ కేటాయించామంటున్నారు. ఇళ్లకు సంబంధించి కాస్టు ఎక్కువ పెంచామని అన్నారు. గిరిజనుల విద్యకు సంబంధించి చాలా డబ్బు వెచ్చించామని అన్నారు. రోడ్లు 200 నుంచి 300 కిలోమీటర్లు నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కానీ 1995వ సంవత్సరం నుంచి 2004 వరకూ ఇంతకు ముందు కేటాయించిన నిధులు ఎందుకు ఖర్చు కాలేదు? రూ.450 కోట్లు మిగిలి ఉన్నాయి. ఎందుకు అడుగుతున్నానంటే నిధులు కేటాయిస్తున్నారు గానీ,

ప్రతిసారీ వాటిని సక్రమంగా ఖర్చు చేయడం లేదు. చేయకపోవడం వల్ల గిరిజనుల వద్ద చేయాల్సిన పనులు పెండింగు పడుతున్నాయి. దీనిని మంత్రి గారి దృష్టికి తీసుకురావడం కొరకు చెబుతున్నాను.

అట్లాగే రాష్ట్రంలో మొత్తం బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన హాస్టల్సుకు సంబంధించి చాలా మంది మాట్లాడేరు. మంత్రి గారు సమాధానం చెప్పేరు. హాస్టలులో 10వ తరగతి చదివే విద్యార్థులు ఇంటి నుంచి వచ్చి చదువుకోలేరు. అందువల్ల హాస్టల్ వసతి కల్పించాలి. కాని 10 వ తరగతి పూర్తి అయినాక వాళ్ల కుటుంబాలు ఉన్నత కుటుంబాలు అవుతున్నాయా లేక వారికి ఇబ్బందులు పెరుగుతున్నాయా అనేది పరిశీలించాలి. అట్లాగే రాష్ట్రంలో విద్యార్థులు ఇళ్లు కిరాయికి తీసుకుని ఉండలేక రాను పోనూ ఖర్చులు పెట్టుకుని ఉండలేక చదువు మానేసిన వాళ్లు బాల కార్మికులుగా తయారవుతున్నారని మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. ఇంటర్‌మీడియెట్, డిగ్రీ వంటివి ప్రతి నియోజకవర్గ పరిధిలో ఉంటున్నాయి. ఇంటర్ కాలేజీలు మండల పరిధిలో.... పల్లెలలో ఆశ్రమ పాఠశాలలు ఉంటున్నాయి. ఆశ్రమ పాఠశాలల్లో (హాస్టల్సు) ఉంటే ఇబ్బంది లేదు. కాని మండల స్థాయికి వచ్చేసరికి మారుమూల గ్రామాల నుంచి మండల స్థాయికి వచ్చి ఇంటర్ చదువుకుని ఇంటికి పోవాలన్నా లేదా అక్కడ ఉండాలన్నా ఇల్లిల్లూ దొరకక దొరికినా కిరాయి కట్టుకోలేని పరిస్థితి ఉంది. మంత్రి గారిని కోరేది, గిరిజన ప్రాంతాలలో ఉన్న జూనియర్ కాలేజీల పరిధిలో డిగ్రీ కాలేజీల పరిధిలో గిరిజన విద్యార్థులకు డిగ్రీ వారికి, ఇంటర్ వారికి హాస్టల్ వసతి కల్పించాలి. అట్లాగే డిగ్రీకి వచ్చేసరికి నియోజకవర్గ పరిధిలో, డిగ్రీ కాలేజీలో సీట్లు దొరకక ఇతర విద్యార్థులు – అనగా నాన్ గిరిజన విద్యార్థులు అయితే వాళ్లు ఏమి చేస్తారో గానీ సీట్సు సంపాదించుకుంటున్నారు. వారికి దొరకడం లేదు. అట్లా పోతోంది. ప్రత్యేకంగా డిగ్రీ కాలేజీలు నియోజకవర్గ పరిధిలో గిరిజనులకు ప్రత్యేకంగా డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి.

రోడ్లకి సంబంధించి, ఇప్పుడు కొత్తగా 300– 500 కి.మీ. వేస్తారో గాని ఇప్పుడు వేసినవి పోయాయి. వాటిని చేయించిన తీరు ఏమిటో గాని మొత్తం బిటిలు, సిమెంటు రోడ్లు అన్నీ పోయాయి. గ్రామాలకు కల్వర్టులు లేక టేకుల పల్లి మండలంలో వాగు దాటుతూ ఒక గిరిజనుడు కొట్టుకుపోయాడు. చనిపోయాడు.

రీబ్యాక్ పోలసీ గత ప్రభుత్వం తీసుకువచ్చింది. రీబ్యాక్ పోలసీ గత ప్రభుత్వం తెస్తే మీరు దీనిని ఏం చేయబోతున్నారు? దీని వల్ల గిరిజనులు వాళ్లున్న నివాసాల నుంచి తరిమేస్తున్నారు. మొన్న భద్రాచలం చింతూరు ప్రాంతంలో , అడవులలో ఉన్న గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి ఇళ్లు తగలబెట్టారు. ఇది మరీ అన్యాయం. అడవులలో వన్య ప్రాంతంలో జీవించే హక్కు వారికి లేదా? ఇళ్లు తగుల బెట్టి, పైనుంచి తప్పుడు కేసులు పెడుతున్నారు. మగ వారిని జైళ్లలో పెట్టారు. మరి ఆడవారి పరిస్థితి, వారి పిల్లల పరిస్థితి ఏమిటి? గిరిజనుల మీద జరుగుతున్న ఈ విధంగా కేసులు పెట్టడం వంటివి జరుగుతూ ఉంటే వాటి మీద మీరు ఏవిధంగా స్పందించి, సహాయం చేస్తారు?

గృహ నిర్మాణానికి సంబంధించి, మా మంత్రి గారు సమాధానం చెప్పారు. 4–5 స్కీమ్సు ఉన్నాయి. దీనిలో 2 స్కీమ్సుకి సంబంధించి రూ. 35 వేలు పెంచామని అన్నారు. ఆర్.హెచ్.ఎస్ అని ఉంది. ఎక్కువమంది లబ్ధిదారులకు దానిని ఇస్తున్నాము. వీరికి సంబంధించి దీనిని పెంచుతున్నారా?

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): గత సంవత్సరం ప్రైవేటు కళాశాలలో చదివే బి.సి. విద్యార్థులకు హాస్టల్ ఫీజు కట్టుకున్నా , కాలేజీ ట్యూషన్ ఫీజు కట్టుకున్నా ప్రభుత్వం ఇచ్చే పారితోషికం వచ్చిన తర్వాత మీరు ఇస్తారనే నమ్మకంతో అనేక వందల వేల విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో చదివించారు. ఇంతవరకూ స్కాలర్‌షిప్పులు రాలేదు. మంత్రి గారి వద్ద క్యూలు కట్టి అడుగుతున్నారు. అలాంటి ప్రైవేటు కాలేజీలలో చదివే బి.సి. విద్యార్థులకు ఎప్పుడు స్కాలర్‌షిప్పు ఇస్తారు? బడ్జెటులో ప్రావిజన్ పెడతారా? బి.సి. సంక్షేమ శాఖ వారు గొర్రెల పెంపకందారులకు పచ్చిక బైళ్ల కొరకు 4 ఎకరాలు సహకార సంఘాలకు లక్ష

రూపాయల వరకు ఇస్తామని 50 గ్రాంటు అని 50 లోను అని. ఎక్కువ విలువైన భూములు సంఘాలు కొనమంటే వరంగల్ జిల్లాలో వంద సంఘాలవారు భూములు కొన్నారు. అదనపు డబ్బు పెట్టుకుని బయానా (Advance) ఇచ్చారు. భూకామందుల వద్ద sale అగ్రిమెంటు చేసుకున్నారు. ఎక్కువ విలువైన భూములు ఖరీదు చేసినప్పటికీ ఇంతవరకూ బిసి సంక్షేమ శాఖ నుంచి గొర్రెల కాపరుల సహకార సంఘాలకు ఇస్తామన్న డబ్బు ఇవ్వలేదు. దానికి బడ్జెటులో ప్రొవిజన్ పెడతారా? పెట్టాలని కోరుతున్నాను.

సా.4.50

అధ్యక్షా, దాంట్లో కూడా బడ్జెటు ప్రొవిజన్ పెట్టినారా? పెట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బిసిలలో పుట్టిన వాళ్లకి బిసిల పరిస్థితి తెలుస్తుందని అనుకుంటే పొరపాటు. బిసిలలో చాలా మంది ఎసిబిసిలు ఉన్నారు. ఏసిలలో వుండే ఏసిబిసిల వాళ్లకు అట్టడుగున ఉన్న బిసిల సంగతి తెలియదు. అగ్రవర్ణాల వాళ్లకి కూడా అట్టడుగున ఉన్న వాళ్ల బాధలు తెలుస్తాయి. కెప్టెన్ లక్ష్మీకాంతారావు మన మంత్రిగారు, వారు పుట్టడం దొర బిడ్డ అయి వుండవచ్చు. ఆయన బడుగు బలహీనవర్గాలతో చిన్నప్పటి నుంచి తిరుగుతున్నారు, వారికి అన్ని తెలుసు.

శ్రీమతి ఎల్. లలితా కుమారి( పలమనేరు ): అధ్యక్షా, మా పలమనేరు నియోజకవర్గంలో ఎస్. సి. పాపులేషన్ తరువాత బిసి వర్గానికి చెందిన కమ్యునిటికి సంబంధించిన వారు ఎక్కువగా ఉన్నారు. పగడపల్లి మండలంలో బిసి బాలికల వసతి గృహం అద్దె భవనంలో వున్నది. బాలికలు అద్దె భవనంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ పక్కా భవనం మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గంగవరం , యాదమరి మండలాలలో ఎలిమంటరీ స్కూల్, అప్పర్ ప్రయిమరీ, హైస్కూల్ ఉన్న వెల్ఫేర్‌కు సంబంధించిన హాస్టల్సు లేవు. బాలికలకు బి.సి. హాస్టలు మంజూరు చేయాలని మనవిచేస్తున్నాను. ఓల్డేజి పెన్షన్సు హెన్‌హ్యాన్సు చేశారు. విడో పెన్షన్సు ఎప్పుడో శాంక్షన్ చేసినవి ఉన్నాయి. విడో పెన్షన్సు ఎక్కువ శాంక్షన్ చేయాలని , ఇందులో ల్యాండ్ లెస్ పూర్, హెల్ప్‌లెస్ పూర్ ఓల్డేజి పెన్షన్సు నోచుకోని వారు, విడో పెన్షన్సు ఎక్కువగా పెంచి ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. డిజేబుల్డు వెల్ఫేర్ పెన్షన్సు ఇస్తూ వుండి తరువాత ఆపివేశారు. దానిని కంటిన్యూ ప్రోగ్రామ్‌గా చేయాలని వారికి చెందిన సెక్రటరీ ద్వారా కాని నేరుగా కాని చేరే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంగన్‌వాడీ భవనాలు చాలా అద్దె భవనాలలో ఉన్నాయి . మట్టి నేలలు ఉన్నాయి చిన్న పిల్లలు ఉంటారు కాబట్టి వారు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. వారికి పక్కా భవనాలు మంజూరు చేసి ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری ۔ اسپیکر صاحب میں جو ڈیمانڈس رکھا تھا انمیں سے تین چار کی وضاحت چاہتا ہوں ۔ سب سے پہلے یہ کہ مینارٹیز کیلئے جو 39 کروڑ روپے رکھے تھے انمیں اضافہ کا مطالبہ کیا تھا ۔ دوسرا یہ مینارٹی فینانس کارپوریشن کیلئے بھی رقم میں اضافہ کیا جائے اور علحدہ مینارٹی فینانس کارپوریشن فار ویمن کا اعلان کیا جائے ۔ اسکے علاوہ اردو کیلئے میں نے کہا تھا کہ اردو کو دوسری سرکاری زبان کا موقف عطا کیا گیا لیکن اس پر عمل آوری نہیں ہو رہی ہے اسلئے اردو کمیشن قائم کیا جائے تاکہ معلوم کیا جاسکے کہ تمام محکمہ جات میں کہاں اردو کا استعمال ہو رہاہے اورکہاں اردو کے مخالفین اردوکو روک رہے ہیں۔ تیسری بات یہ ہیکہ وقف بورڈ کے تعلق سےمیں نے کہا تھا کہ وقف بورڈ کے چیرمین کو ہٹایا جائے کیونکہ تین سال سے گلوبل ٹرسٹ بینک خسارے میں چل رہا تھا اسکے باوجود بھی 3 کروڑ روپے کی رقم وقف بورڈ نے گلوبل ٹرسٹ بینک میں رکھائی تھی ۔ اسکے معاوضہ میں کروڑوں روپے کے ذاتی قرض حاصل کئے گئے اسکی بھی تحقیقات کرائی جائے ۔ چوتھی بات یہ ہیکہ میں نے خواتین کیلئے ایک علحدہ فینانس کارپوریشن کا ڈیمانڈ کیا تھا اور اردو اکیڈیمی جو تحلیل ہوچکی ہے اس میں 57 لاکھ روپے کے کمپیوٹرس خریدے اور وہ کمپیوٹرس کہاں گئے اسکی انکوائری کی ضرورت ہے۔ حج کے لئے درخواست لئے گئے ہیں اور حج کمیٹی تحلیل کردی گئی ہے اور حج کمیٹی کے فارم کے ساتھ 100 روپے وصول کئے جا رہے ہیں ۔ یہ -/100 روپے کو لینا برخواست کیا جائے' اس سے پہلے بھی ایسے رقومات جمع کئےگئے تھے اور اسکو ہمارے ڈیمانڈس پر برخواست کیا گیا ۔ حج کا سیزن قریب آرہاہے اور حج کمیٹی کو تحلیل کر دیاگیاہے ' نئی حج کمیٹی جلد سے جلد فارم کرنا چاہئے ۔ یہ میرے ڈیمانڈس ہیں اسکی وضاحت چاہتا ہوں ۔

శ్రీమతి జి.చరిత(నందికొట్కూరు):అధ్యక్షా, మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే వారి కుటుంబం సుఖశాంతులతో ఉంటుంది. ముఖ్యంగా మహిళలలో అక్షరాస్యత శాతం పెంపొందించవలసిందిగా కోరుతున్నాను. మహిళల అక్షరాస్యత

పెంపొందించి దానికి కావలసిన హాస్టల్సు, రెసిడెన్షియల్ స్కూల్సు, రెసిడెన్షియల్ కాలేజెస్ ఏర్పాటు చేసి వాళ్లకి ఉద్యోగావకాశలు లభించే విధంగా వృత్తి విద్యాకోర్సులలో శిక్షణ, ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను. స్వస్థలలాలో నివశించే మహిళల కోసం వర్కింగ్ ఉమెన్సు హాస్టల్ ప్రతి జిల్లాలో నెలకొల్పాలని కోరుతున్నాను. ఓల్డేజ్ పెన్షన్సు , విడో పెన్షన్సు , నేషనల్ ఫ్యామిలి పెన్షన్సు ఆపదబంధు స్కీమ్ ఎక్కువ శాతం మంజూరు చేసి వెనుకబడిన అనాథ మహిళలను ఆదుకొనే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను. బాలబాలికల చదువుల కోసం హాస్టల్సు, రెసిడెన్షియల్ స్కూల్సు, కాలేజీలు నెలకొల్పి స్కాలర్‌షిప్స్ ఇచ్చి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం వున్నది. ఆడశిశువు పుట్టిన వెంటనే వారి పేర బాలిక సంరక్షణ పథకం, బాలికల సమృద్ధి యేజనా పథకం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. ఈ సారి ఎక్కువ మందికి ఇవ్వవలసిన అవసరం వున్నది. గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. వికలాంగులు సంక్షేమం కోసం ఎక్కువ కాన్‌సెంట్రేషన్ చేయాలి. ఎందుకంటే శారీరకంగా మానిసికంగా ఇబ్బందులతో ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం పథకాలు అమలు చేయాలి. వారికి విద్యాఅకాశలు కల్పించడానికి హాస్టల్సును ఏర్పాటు చేయాలి వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా కొన్ని వృత్తి విద్యాకోర్సులలో శిక్షణ ఇవ్వాలి. వారికి ఆర్థిక సహాయం లేక లోను అందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.సిహెచ్. సత్యనారాయణమూర్తి(పాలకొల్లు): అధ్యక్షా, డిజేబుల్డు బెనిఫిట్సు బిసిలకు, ఎస్‌సిలకు 30 శాతం వుంటే వస్తున్నాయి. అట్లాగే ఇపిఎం, ఓసిలకు 60 శాతం ఉంటేనే ఇస్తున్నారు. 60 శాతం అంటే చాలా కష్టం . చాలాసార్లు యాక్సిడెంట్సు, బరన్సు, స్ట్రోక్ వచ్చినా చాలామంది గెట్‌ఆన్ అవడంచాలా కష్టం అవుతుంది. పిల్లలను చదివించడం కష్టం అయిపోయింది. 60 శాతం నుంచి 40 శాతం చేస్తే బాగుంటుంది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, (నేను కోయ భాష మాట్లాడుతాను. )(స్పీకర్‌గారి ఆదేశాల ప్రకారం మరల తెలుగు భాషలో ఇవ్వడమైనది) ప్రభుత్వం వారు జి.ఒ. 14 తీసుకొని వచ్చారు, డిఎస్.సి. 2002లో ఉపాధ్యాయులు 9 వేల మంది ఉన్నారు, ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ను రద్దు చేయాలి, స్పెషల్ విద్యా వాలంటరీస్ అందరిని రెగ్యులర్ చేయాలి, చేస్తారా? లేదా? గిరిజన విద్యార్థుల ఉపకార వేతనాలు 270, 330 రూపాయలు ఇస్తున్నారు. దానిని 800 రూపాయలకు పెంచుతారా? లేదా? గిరిజన హస్టల్సులో ఉన్న విద్యార్థులకు 120 రూపాయలు ఉపకార వేతనం ఉండాలి.అంగన్‌వాడీ టీచర్సును మదర్సు కమిటి ద్వారా చేస్తున్నారు. గతంలో ఎంఎల్‌ఎ, సబ్‌కలెక్టర్, ప్రోగ్రామ్ ఆఫీసర్, వైద్య శాఖ అధికారి కలసి సెలక్టు కమిటి ఉండేది. ఆ పద్ధతి అమలు జరుపుతారా? లేదా? మదర్స్ కమిటి ద్వారా నియామకం చేసే అంగన్‌వాడీ టీచర్సు పద్ధతి రద్దు చేయాలి . గృహ నిర్మాణానికి ప్రభుత్వం 22,500 రూపాయలు ఇస్తున్నారు దానిని 30 వేల రూపాయలకు పెంచుతారా? లేదా?
సా.5.00

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. సభ్యులుగాని, మీరుగాని మాట్లాడే మాటలన్నీ రికార్డులలోకి పోతుంది. అవి రికార్డులలో పర్మనెంట్‌గా ఉండాలి. రికార్డ్సు వ్రాసే షార్ట్‌హ్యాండ్ రైటర్స్‌కు ఈ భాష వచ్చా? భాష రాకపోతే ఎట్లా? భాష రాకపోతే వారు మాట్లాడిన మాటలు రికార్డ్సులో ఎట్లా ఉంటాయి? ఇప్పుడు అవి రికార్డ్సులోకి పోకపోతే మన పరిస్థితి ఏమిటి అనే దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రిపోర్టర్‌గారికి అర్థంకాకపోతే మెంబర్‌ను అడిగి వారు చెప్పిన మాటలు విని మరలా రికార్డ్ చేస్తాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల తరువాత రెండవ స్థానంలో చేనేత కార్మికులు వస్తారు. వారికొరకు ఏదైనా ప్రత్యేకమైన ప్యాకేజ్‌ను ఆలోచించి ప్రకటిస్తారా? గతంలో కొంతమంది ఆకలిచావులకు గురయ్యారు. అటువంటి వారికి

ఎగ్జంప్షన్ ఇస్తారా, లేదా? బి.సి.లకు సంబంధించి ఇప్పుడు పెట్టిన బడ్జెట్‌ను తరువాత పెంచబోతున్నామని చెప్పారు. ఎప్పటిలోగా పెంచబోతున్నారు, ఎట్లా పెంచబోతున్నారు అనే విషయాలు చెప్పాలి. 50% కంటే ఎక్కువగా ఉన్న బి.సి.ల కొరకు ఉద్దేశించిన హాస్టల్స్ సంఖ్యను కూడా పెంచవలసిన అవసరం ఉన్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో బి.సి. విద్యార్థులు ఫీజులు చెల్లించాలని ఆందోళన చేస్తే వారిని జైళ్లకు పంపించారు. వారిపై అక్రమ కేసులు బనాయించారు. ఆవిధంగా వారిపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలి. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఆరు నెలలో 40,000 ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగాలు, 70,000 బి.సి. ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన నాలుగు నెలల్లో ఇవి భర్తీచేస్తారా, లేదా? రజకుల కొరకు సుమారు రూ.50 లక్షలు కేటాయించారు. రజకులకు సంబంధించి నా నియోజకవర్గంలోనే సుమారు రూ.10 లక్షల ఎస్టిమేట్స్ తయారుచేయించి పంపించాము. ఈ కేటాయింపులు సరిపోవు కాబట్టి రజకులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు పెంచుతారా? రాజ్యాంగపరంగా ఉద్యోగాలలో వికలాంగులకు 3% రిజర్వేషన్ కల్పించాము. ఇది మన రాష్ట్రంలో ఏ రకంగానూ ఇంప్లిమెంట్ కావటంలేదు. వికలాంగులకు సంబంధించిన రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీచేయబోతున్నామని చెప్పారు. కనుక వికలాంగులకు కేటాయించిన 3% రిజర్వేషన్‌ను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. ఇంతకుముందు సోదరీమణి చెప్పారు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రామన్‌గారు సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగా ఉన్నప్పుడు వికలాంగుల కొరకు నెలవారీ పెన్షన్‌లు తీసుకువచ్చారు. ఆ రోజునుండి అదే ఇంప్లిమెంట్ అవుతోంది. అయితే దానిని ఇప్పటివరకు పెంచలేదు. ఆ పెన్షన్ ఎమౌంట్‌ను పెంచాలి. అర్హులైన వారికి ఇవ్వాలి. అదేవిధంగా హౌసింగ్ స్కీమ్స్ కూడా వికలాంగులకు ఇవ్వాలి. గతంలో కూడా చెప్పాను. ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించారు. ఆ రిజర్వేషన్ ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు, పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారు, నరసింహయ్యగారు, రామకృష్ణుడుగారు, ఫరూక్‌గారు మరియు మాట్లాడిన గౌరవసభ్యులందరూ చాలా విషయాలు చెప్పారు. అవన్నీ పరిశీలించి వాటికి తగిన న్యాయంచేస్తాము. రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో ఇంతకుముందే డిస్కస్ చేయటం జరిగింది. ఈ రాష్ట్రంలో 1999 మార్చి 31 నాటికి 2000 పైన ఉద్యోగాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. గత ప్రభుత్వం ఇవే ఖాళీలు ఉన్నాయని తేల్చి చెప్పటం జరిగింది. వాస్తవానికి చాలా ఖాళీలు ఉన్నాయంటూ విద్యార్థి సంఘాలనుండి ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ఖాళీలను ఎట్లాగైనా భర్తీచేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. అందుకొరకు 2004 జూన్ 30వ తేదీవరకు మొత్తం డిపార్ట్‌మెంట్స్‌నుండి ఇన్ఫర్మేషన్ తెప్పించి ఎన్ని బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి అనే విషయం నిర్ధారించి అవసరమైతే అందరు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌లతో ఒక సమావేశం ఏర్పరచి ఆ ఖాళీలన్నింటినీ బయటకు తీయాలనే ఆలోచన ఉన్నది. ప్రమోషన్స్ విషయానికి వస్తే అంతకుముందు 15% ఉంటే మరల ప్రమోషన్స్‌లో తీసుకోకూడదనే ఒక క్లాజ్ ఉన్నది. ముఖ్యమంత్రిగారికి ఫైలు పంపించటం జరిగింది. ఆనాడు ప్రత్యేక కేటగిరీలో, జనరల్ కేటగిరీలో వచ్చి ఉంటే అటువంటివారిని రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో చూపించకూడదు. కేవలం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో రిక్రూట్ చేసినవారినే చూపిస్తే ఎక్కువ ఖాళీలు రావటానికి వీలుంటుంది. దీని విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకుంటాము. మెడికల్ సీట్స్‌గురించి చెప్పారు. నావద్దకు పిల్లలు వచ్చినప్పుడు వెంటనే బి.సి. వెల్ఫేర్ సెక్రటరీగారికి చెప్పాను. మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరి భళేరావుగారితో మాట్లాడి ఈ సమస్య పరిష్కారం చేయాలని చెప్పాను. వారు చెప్పిన దాంట్లో న్యాయం ఉందనిపించి ఆవిధంగా చెప్పటం జరిగింది. వారు వెళ్లి దానిని సార్టౌట్ చేయటం జరుగుతుంది. ఈ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. ఖాళీల భర్తీ విషయంలోగాని, హౌసింగ్ విషయంలోగాని ఒక కమిటెడ్ పాలసీతో ఉంది. అదేవిధంగా చాలామంది సభ్యులు మాట్లాడుతూ అర్బన్ హౌసింగ్‌లో యూనిట్ కాస్ట్ పెంచితేనే గృహనిర్మాణం జరుగుతుందని చెప్పారు. గత కొన్నేళ్లనుండి ప్రోగ్రెస్ కన్పించటం లేదని చెప్పారు. ఆ విషయంలో ఒక సబ్-కమిటి ఉన్నది. వారు కూర్చుని మాట్లాడతారు. తద్వారా ఒక పరిష్కారం కనుగొంటారు. దయచేసి మా మూడు డిమాండ్‌లను 18, 21, 22 డిమాండ్‌లను పాస్ట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. గీతారెడ్డి: అధ్యక్షా, గఫూర్‌గారు మాట్లాడుతూ ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ పెంచాలని చెప్పారు. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ విషయం రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ చూస్తుంది కాబట్టి గఫూర్‌గారు ప్రస్తావించిన విషయాన్ని వారికి తెలియచేస్తాము. ఫిజికల్లీ హేండీకాప్డ్ బడ్జెట్ పెంచమన్నారు. అది మంచి సూచనే. నేను ఇందాకే చెప్పటం జరిగింది. మరలా ఇంటెరిమ్ బడ్జెట్ వస్తే బడ్జెట్ పెంచే అవకాశాలు ఉన్నాయి. తప్పనిసరిగా ప్రయత్నిస్తాము. 3% వారికి అందచేయాలంటే ఇతర డిపార్ట్‌మెంట్స్ 3% బడ్జెట్ కేటాయింపులు మాకు ఇవ్వాలి. Other Departments should also come forward to give their share in the schemes of Physically Handicapped persons. స్ట్రీట్ చిల్డ్రన్ గురించి అడిగారు. 2003-04 సంవత్సరంలో 4 స్వచ్ఛందసంస్థలనుండి మాకు ప్రపోజల్స్ వచ్చాయి. అవి మేము గవర్నమెంట్‌కు ఫార్వాడ్ చేయటం జరిగింది. స్ట్రీట్ చిల్డ్రన్స్‌కు హోమ్స్ ప్రొవైడ్ చేస్తామనే ప్రతిపాదనలు వచ్చాయి. ఆ ప్రతిపాదనలను ఫార్వాడ్ చేశాము. స్వచ్ఛందసంస్థలు ముందుకు వస్తే మేము తప్పకుండా ప్రమోట్‌చేస్తామని మీద్వారా గఫూర్‌గారికి తెలియచేస్తున్నాను. లలితకుమారిగారు మాట్లాడుతూ డిసేబుల్డ్ వెల్ఫేర్‌వారి హాస్టల్స్ పెంచాలని అడిగారు. అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్స్‌కు పక్కా బిల్డింగ్స్ కావాలన్నారు. ఆల్‌రెడీ డిసేబుల్డ్ వెల్ఫేర్ క్రింద 38 హాస్టల్స్, 3 హోమ్స్ ఉన్నాయి. అందులో 3,500 మంది చదువుకుంటున్నారు. అంతేకాకుండా ఇతర హాస్టల్స్‌లో కూడా 3% సీట్ల కేటాయింపు మాకు ఉన్నది.

సా.5.10

అధ్యక్షా, అలాగే మూడు వేల మందికి ఒకేషనల్ ట్రైనింగ్ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గౌరవ సభ్యులు అంగన్‌వాడి సెంటర్స్ ఎక్కువగా రెంటెడ్ బిల్డింగ్స్‌లో వున్నాయని చెప్పారు. నిజమే! దాదాపు two thirds of the Angan Wadi Centres are running in rented buildings only. వాటికి own sites acquire చేసే ప్రయత్నంలో వున్నాము. అ తరువాత వాటికి సొంత బిల్డింగులు కట్టే ప్రయత్నం కూడా తప్పకుండా చేస్తాము. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోవున్న అంగన్‌వాడి సెంటర్లలో 15,750 సెంటర్లు ఓన్ బిల్డింగ్స్‌లో వున్నాయి. అలాగేచరితా రెడ్డి గారు మాట్లాడుతూ కొన్నిమంచి సూచనలు చేశారు. ఆర్ఫన్స్ ఆదుకోవాలని, ఓల్డేజ్ పెన్షన్స్‌ను, విడో పెన్షన్స్‌ను పెంచాలన్నారు. అదేవిధంగా బాలికా సంరక్షణ యోజన కింద గత సంవత్సరం కంటే ఎక్కువ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ యోజన కింద గతసంవత్సరంలో 68 వేల కుటుంబాలకు లబ్ది చేకూరితే ఈ సంవత్సరం 91 వేల కుటుంబాలకు ఇవ్వదలచుకున్నాము. అలాగే డా. సత్యనారాయణ గారు పర్సెంటేజ్ ఆఫ్ మార్క్స్ 60 నుంచి 40కి తగ్గించాలని అన్నారు. It is a policy decision. దీనిపైన పరిశీలించి నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. ఆఖరున మాట్లాడిన రాజయ్య గారు చెప్పింది నాకు అర్థం కాలేదు.If the question is repeated, I would like to answer.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, అంగన్‌వాడి టీచర్స్ నియామకానికి సంబంధించి గతంలో ఎమ్ ఎల్ ఎ, సబ్ కలెక్టర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు వైద్య శాఖాధికారి కలిసి సెలెక్ట్ చేసేవారు. ఒక సంవత్సర కాలంగా మదర్స్ కమిటీని ఏర్పాటు చేయడంలో మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. దీని వల్ల అన్యాయం జరుగుతున్నది. కాబట్టి గతంలో వున్న పద్ధతినే ఇప్పుడు కూడా అమలు పరుస్తారా అని అడుగుతున్నాను.

డా. జె.గీతా రెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన విషయం ఆల్‌రెడీ కన్సిడరేషన్‌లో వుంది.

మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గౌరవనీయులు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూబడ్జెట్ అలొకేషన్ చాలా తక్కువగా వుంది, దానిని ఎన్‌హేన్స్ చేయాలని కోరారు.అధ్యక్షా, నేను గతంలో చెప్పాను.ఇంతకుముందు కూడా చెప్పాను. బడ్జెట్‌ను ఎన్‌హేన్స్ చేస్తామని అస్యూరెన్స్ ఇస్తున్నాను. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో వుపయోగించిన తరువాత అవసరమైనప్పుడు మళ్లీ కేటాయింపు చేస్తామన్న హామీని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. కాబట్టి దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ చేస్తాము. అదేవిధంగా స్కాలర్‌షిప్పుల గురించి కేటాయింపులు ఎక్కువ లేవనే మాట చెప్పారు.2004-05 సంవత్సరానికి రు.403 లక్షల

కేటాయించడం జరిగింది. గఫూర్ గారు మాట్లాడుతూ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకులో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన మూడు కోట్ల రూపాయలు ఏవిధంగా డిపాజిట్ చేశారని అడిగారు.

అధ్యక్షా, గతంలోనే ప్రభుత్వం ఒక జీవో ఇవ్వడం జరిగింది. జీఓ ఎమ్ ఎస్ నంబర్ 32, తేది 7.10.2002 మేరకు Central Bank of India, Dena Bank, Jammu & Kashmir Bank, Lakshmi Vilas Bank, Tamilnadu Mercantile Bank, Global Trust Bank, The South Indian Bank Ltd., The Federal Bank Ltd. ఈ ఎనిమిది బ్యాంకులను ప్రభుత్వమే గుర్తించి గవర్నమెంట్ డబ్బులను అక్కడ పెట్టాలని ఆదేశించడం జరిగింది. అందువల్ల మూడు కోట్ల రూపాయలను గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగింది. అదేవిధంగా enhancement of scholarship అమౌంట్ గురించి అడిగారు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అమౌంట్ పెంచే విషయం సాంఘిక సంక్షేమ శాఖ పరిశీలనలో వుంది. It is a policy decision. త్వరలోనే దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 జిల్లాలలో ఉర్దూను సెకండ్ లాంగ్వేజీగా ట్రీట్ చేస్తున్నారు కాబట్టి కరీంనగర్ జిల్లాలో కూడా సెకండ్ లాంగ్వేజీగా ట్రీట్ చేస్తారా అని అడిగారు. ఇది పరిశీలనలో వుంది. తగిన నిర్ణయం తీసుకొని త్వరలోనే డిక్లేర్ చేయడం జరుగుతుంది. అదే విధంగాగౌ.సభ్యులు Syed Ahmed Pasha Khadri గారు మాట్లాడుతూ ........

جناب محمد فرید الدین - جناب سید احمد پاشاہ قادری صاحب نے بجٹ enhacement کیلئے بات کے اور Urdu Commission to be established بولے ہیں - اردو کے تحفظ کیلئے اردو کمیشن کے قیام کی وہ درخواست کئے ہیں اور وقف بورڈ چیرمین کو ہٹانے کی تجویز رکھے ہیں - آندھراپردیش اسٹیٹ وقف بورڈ چیرمین has not yet resigned Speaker Sir, this matter is under examination with legal openion. اور حج کمیٹی announce کرنے کا مطالبہ کرے جو جلد از جلد announce کی جائے گی اور سید احمد پاشاہ قادری صاحب نے اردو کمیشن کے لئے اور سپریٹ ویمن فینانس کارپوریشن کا بھی مطالبہ کیا ہے اس تعلق سے میں بیناریٹیز سے تعلق رکھے والے تمام ایم-ایل-ایز کی ایک میٹنگ بلا کر ان کے جو بھی suggestions ہیں لیتے ہوئے آگے کی کاروائی کروں گا -

This matter is under consideration for legal opinion.

గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ కుల ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్స్ కల్పించడం సమంజసం కాదని అన్నారు. అధ్యక్షా, ఈ అంశం కోర్టు పరిశీలనలో వుంది కాబట్టి దీని గురించి తరువాత పరిశీలిస్తాము.

శ్రీ వి. లక్ష్మీకాంతరావు: Sir, first I strongly protest and condemn what respected Member, Sri T.Devevender Goud said about me........ కావచ్చు . నేను గడీల దొరనే. నేను ఒక గ్రామం నుంచి వచ్చిన వాణ్ణి. ప్రథమంగా నేను ఒక వ్యవసాయదారుణ్ణి. రెండు టర్ములు సర్పంచ్‌గా వున్నాను. దేశానికి అవసరమైనప్పుడు Emergency Commissioned Officerగా ఆర్మీకి వెళ్లాను. పాకిస్తాన్ వార్‌లో పార్టిసిపేట్ చేశాను. నాకు వార్ మెడల్ అంటే రక్షా మెడల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా వచ్చింది.

(తెలంగాణా రాష్ట్రసమితి సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

దాని తరువాత లాల్ బహదూర్ శాస్త్రి గారి నినాదం జై జవాన్-జైకిసాన్ మేరకు వార్‌లోపనిచేసిన తరువాత గ్రామంలో వుండి వ్యవసాయం చేయడం జరిగింది. అంటే గ్రీన్ రివల్యూషన్‌లో కూడా నేను ఈ దేశంలో పార్టిసిపేట్ చేసిన తరువాత తెలంగాణా

ప్రాంతం విద్యలో వెనుకబడి వుంది కాబట్టి అక్కడ కొన్ని కళాశాలలను స్థాపించడం జరిగింది. ప్రత్యేకంగా వరంగల్‌లో. మా దగ్గర వున్న ఎమ్.పి.పి.లలో నలుగురు బీసీలున్నారు. బహుశా మా సత్యనారాయణ రెడ్డి గారన్నట్లు దేవేందర్ గౌడ్ గారు ఏసీబీసీ కాబట్టి వారికి నిజంగా ఈ విషయాలు తెలియవని నేను అనుకుంటున్నాను.

(ఏసీబీసీ అంటే ఏమిటో చెప్పాలనే మాటలు వినిపించాయి)

ఇది వారికి ఎరుకే! అధ్యక్షా, ఆవేశంలోవున్న మనుషులకు ఆలోచన తక్కువవుతుంది. వారు ఓటమిని ర్జీంచుకొని బయటికి రాలేకపోతున్నారు. అధ్యక్షా, బీసీల సంక్షేమం గురించి చెప్పింది కొత్తగా ఏమీ లేదు. వారు చేసిన దానిని నేను రిపీట్ చేశాను. అది వారికి బాగా లేకపోతే ఆ పొరపాటు వారిదే కాని నాది కాదు

సా.5.20

ఎందుకంటే మేము చేయవలసిన కార్యక్రమం వుంది. మీకందరికీ తెలుసు, ఇప్పుడే నేను మంత్రినై మొదటిసారిగా అసెంబ్లీకి వచ్చాను. మంత్రినై గత 30 రోజుల నుంచి ఇక్కడే వుంటున్నాను. అది మీకు తెలుసు, వారికి కూడా తెలుసు, తెలియదని కాదు. కాని ఇంకొక విషయం వారేమన్నారంటే ఈ బి.సి. సంక్షేమానికి సంబంధించి గడీల దొరను మంత్రిగా పెట్టారన్నారు. బి.సి. సంక్షేమానికి వారు చేసిన ప్రయోగం సరిగా లేదని ఈ ముఖ్యమంత్రిగారు సరిగా విచారించి ఈ గడీల దొరను మంత్రిగా నియమించారని మనవి చేస్తున్నాను. అయ్యా, ఎస్.సి. లకు ఎస్.సి లే న్యాయం చేస్తారని, బి.సి. లకు బి.సి. లే న్యాయం చేస్తారని, ఇంకొకటి ఇంకొకటి చేసుకుంటారనే తత్వం గల పార్టీ మీది కాబట్టి ఈనాడు మీరు అక్కడ వున్నారు, మేము ఇక్కడ వున్నామని మనవి చేస్తున్నాం . సంక్షేమం అన్నది అడ్మినిస్ట్రేషన్, it is not the community. ఎవరి వెల్ఫేరైనా చూడదలుచుకుంటే మనకు కావలసింది అడ్మినిస్ట్రేషన్ గాని కులం కాదని దేవేందర్‌గౌడ్ గారికి తెలియజేస్తున్నాను. అయ్యా, ఇప్పటికి జరిగిందేదో జరిగింది, ఇక ముందైనా ఇటువంటి ప్రస్తావన తీసుకరావద్దని వారిని ఈ సభాముఖంగా కోరుతున్నాను. I am an administrator, I have lot of confidence, that made me a man, that is why I am here today.

అధ్యక్షా, మెడికల్ కౌన్సిలింగ్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించడం జరగడం లేదని మన గౌరవ సభ్యులు చెప్పారు. కౌన్సిలింగ్ జరిగే చోట మన గవర్నమెంట్ రెప్రజెంటేటివ్స్ వుంటారు, ఇంజినీరింగ్, మెడికల్ కౌన్సిలింగ్ విషయంలో వాళ్లు తప్పకుండా సరైన చర్యలు తీసుకుంటారు. ఏదైనా సమస్యలుంటే లా ప్రకారం ఏదైతే వాళ్లకు అడ్మిషన్స్ కావాలో అవి జరగడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాం . ఈ సంవత్సరం బడ్జెటు తక్కువ లేదు. ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 10 కోట్లు పెంచడం జరిగింది. ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు, ఎప్పటికపుడు అవసరమైన చోట అదనంగా మంజూరు చేసి నిధులను సమకూర్చుకోవడం జరుగుతుంది. ఇప్పటికే వారు సభాముఖంగా చెప్పారు. అడ్వకేట్స్‌కు సంబంధించి ఇప్పటివరకు తక్కువ జరుగుతోందనే రిపోర్టు మా ఆఫీసులో లేదు. ఇప్పటివరకు వాళ్లకు ఇచ్చే స్టైపెండ్ గాని, పుస్తకాల కోసం ఇస్తున్నది కాని సరిపోతున్నాయి. తక్కువైనట్లు మా దృష్టికి వస్తే వారికి తప్పకుండా సహాయం చేస్తాం . దోబీఘాట్స్ ప్రస్తుతం ఇపుడున్నవి సరిపోతున్నాయి. ఇంకా ఎక్కడైనా డిమాండ్ వుంటే వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకుంటాం .

అలాగే గౌరవ సభ్యులు దేముడుగారు మాట్లాడుతూ, బి.సి. హాస్టల్స్‌లో సీట్ల సంఖ్యను పెంచాలన్నారు. ఇంతకు ముందే చెప్పాను, ఈ సంవత్సరం పదివేల సీట్లను పెంచడం జరిగింది. గత పది సంవత్సరాలనుంచి ఒక్క కొత్త హాస్టల్ కూడా కట్టడం జరగలేదు. ఇప్పుడు కొత్త హాస్టల్స్‌కు డిమాండ్ బాగా వుంది. కొత్త హాస్టల్స్ కావాలని చాలా మంది కోరుతున్నారు. ఆ విషయం పరిశీలనలో వుంది. గౌరవ సభ్యులు గఫూర్‌గారు మాట్లాడుతూ, కొంతమంది డబ్బులు కట్టారు, వారికి సహాయం జరగడం లేదన్నారు. ఎలక్షన్ నోటిఫికేన్‌కు ముందు ఎవరైతే లబ్ధిదారులున్నారో వారికి సహాయం జరిగింది, ఎలక్షన్ అయిన తర్వాత జరిగిన విషయంపై ఏమి చేయాలో ఇంకా నిర్ణయం జరగలేదు. గౌరవ సభ్యుల కోరిక మేరకు బంగారుపాలెం బాలికల హాస్టల్స్‌కు సంబంధించి పక్కా భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటాం . 1427 హాస్టల్స్ వున్నాయి , ఇప్పుడు 307 నిర్మాణంలో

వున్నాయి, అవి ఈ సంవత్సరం పూర్తి అవుతాయి. Phased manner లో అన్ని గవర్నమెంటు హాస్టల్స్ పక్కా భవనాలలో ఏర్పాటు చేయడానికి బి.సి. సంక్షేమంలో చర్యలు తీసుకుంటాం . గౌరవ సభ్యులు సత్యనారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ, గొర్రెల కాపరులకు భూముల గురించి అడిగారు. ఆ విషయం ఏమిటో పరిశీలించి దాన్ని ఏవిధంగా చేయాలో నిర్ణయం తీసు కుంటాం . అలాగే నోముల నరసింహయ్యగారు చెప్పిన పాయింట్స్ పన్నెండు వరకున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా చేయాలో ఆలోచించి, తప్పకుండా వాళ్లందరికీ సహాయం చేసే బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తు న్నాను. తప్పకుండా వీటి విషయంలో తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER : Replies to the clarifictions from the Government side are over. Now protest or any further clarifications from the Members' side.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, గౌరవ మినిష్టర్‌గారు ఒక ప్రస్తావన తీసుకొచ్చారు. వారికి అనుభవం లేదని నేను చెప్పలేదు, వారికి అనుభవం వున్నది. వారు సైనికునిగా వుండవచ్చు, ఒక రైతుగా గ్రీన్ రెవల్యూషన్‌లో పార్టిసిపేట్ చేశానని కూడా చెబుతున్నారు. నేను అనేదేమంటే, వారికి అనుభవం వున్న సబ్జెక్ట్‌కు సంబంధించి మంత్రి పదవి ఇస్తే వారి అనుభవాన్ని ఉపయో గించి ఆ మంత్రి పదవికి న్యాయం చేస్తారు. వారికి బి.సి. ల వెల్ఫేర్ గురించి, బి.సి. ల సమస్యల గురించి తెలియదు. ఒక ఉదాహరణ చెబుతున్నాను. లాస్ట్ టైమ్ ఇదే బి.సి. రిజర్వేషన్ విషయంలో మెడికల్, ఇంజినీరింగ్ సీట్లలో బి.సి.లకు తీవ్ర అన్యాయం జరిగింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించని కారణంగా చాలా అన్యాయం జరిగింది బి.సి. లకు . అపుడు బి.సి. మంత్రిగా వున్న మా మిత్రుడు ఇమ్మీడియేట్‌గా ఆ సబ్జెక్ట్ మేటర్ తెలుసుకోగలిగిన మా దగ్గరకు వచ్చి, బి.సి. లకు సంబంధించిన విషయంలో ఆఫీసర్స్ మిస్‌లీడ్ చేస్తున్నారని చెప్పి మా సపోర్ట్ తీసుకుని దాన్ని సరిచేయడం జరిగింది. అప్పుడు నాలుగువేల మంది విద్యార్థులకు లాభం జరిగింది. మళ్లీ ఈరోజు ప్రొఫెషనల్ కోర్సు అయిన మెడిసిన్‌లో ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్‌కు అన్యాయం జరి గింది. ఆయనకేమి తెలుసు బి.సి. ల సంగతి? నేను ఏమంటున్నానంటే వారికి అనుభవం వున్న శాఖ ఇప్పించండి . తెలంగా ణాలో గడీల సంగతి మాకు తెలియదా? గడి దగ్గర చెప్పులు విడిచిపెట్టి లోపలికి పోయి వీళ్ల కాళ్లు మొక్కాలి సార్ . ఇదీ పరి స్థితి. అటువంటి పరిస్థితుల్లో బి.సి. లకే బి.సి. వెల్ఫేర్ మంత్రి పదవి ఇవ్వాలని చెబుతున్నాను. బి.సి. ల సమస్యలు తెలిసిన వారికే ఈ మంత్రి పదవి ఇవ్వమని చెబుతున్నాను. ఈ దేశంలో కుల వ్యవస్థ వాస్తవం, ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోక పోయినా ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో, ఈ సమాజంలో కుల వ్యవస్థ వాస్తవం . ఈ కుల వ్యవస్థ మూలంగా ఇప్పటికీ వేల మంది బాధలు పడుతున్నారు. వారి బాధలు తెలిసిన వ్యక్తులకే ఈ బి. సి. వెల్ఫేర్ మంత్రి పదవి ఇవ్వమని కోరుతున్నాను. లక్ష్మీకాంతారావు గారికి మాకూ ఏమీ లేదు, వ్యక్తిగతంగా మాకు ఆయనతో సంబంధం లేదు. ఆయన న్యాయంగా గుండెమీద చేయి వేసుకొని చెప్ప మనండి whether he is happy to be the Minister of B.C. Welfare. కావాలంటే మంచి మినిస్ట్రీ ఇవ్వండి . కావాలంటే you can make him Home Minister, you can make him Agriculture Minister, we have no objection. బి.సి. లకు రాష్ట్రంలో సామాజికంగా అనేక సమస్యలున్నాయి. వృత్తి పరంగా చాలా సమస్యలున్నాయి, ఆ వృత్తులపై అవగాహన వుండి, ఆ వృత్తులలో వుండే సమస్యలను తెలుసుకున్న వ్యక్తులను బి.సి. మినిష్టర్‌గా నియమిస్తే బాగుంటుందనే విషయం చెబుతున్నాం తప్ప మరొకటి కాదు. let him do, వారికి అనుభవం వున్న ఫీల్డ్‌లో చేయమనండి. వారు సైనికునిగా పని చేసి వుండవచ్చు, విద్యా సంస్థలు పెట్టవచ్చు, వారిపై వ్యక్తిగతంగా నాకు ఏమీ లేదు.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇప్పటివరకు ఆయనగారు ఒక్క బి.సి. హాస్టల్ కూడా విజిట్ చేయలేదు.

మిష్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. You are all senior Members. Personal allegations will not go on record. Please take your seat.
సా.5.30

శ్రీ టి.దేవేందర్ గౌడ్: దేశంలో ఎన్ని కులాలున్నాయో తెలియదు. ఆయనకు ఏమి సమస్యలు తెలుసు?

(అంతరాయం)

SPEAKER: This is not the area to make personal allegations. Please take your seats. This is Indian Republic. What is this?

(అంతరాయం)

ఎందుకంటే personal calibre of a person should not be expressed. I appreciate if all the Members co-operate. From the Government side, the reply and clarifications are over. Let us not go into personal observations.

SRI T.DEVENDER GOUD: Kindly understand me. I want to make it clear to the Hon'ble Minister. It is nothing personal to any one. I am very clear in my mind. It is a political statement I am making. The sincerity of this Government I am not questioning. The sincerity of the Minister I am not questioning. This is a social issue. Social clarity should be there. The man who is holding a Ministry should have a clarity about people and people's sufferings. They may give him a good Ministry. I will appreciate.

SPEAKER: Let us not go beyond. You leave it there.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: దేవేందర్ గౌడ్‌గారు అనుభవం ఉన్నవారు. అనుభవంతో నిమిత్తం లేకుండా మంత్రి వర్గం నిర్మాణం ముఖ్యమంత్రిగా ఎన్నికైన వారు, వారి ఇష్టాఇష్టాలపై అన్ని ప్రాంతాలను, సమస్యలను సర్దుబాటు చేసుకుంటూ మంత్రులుగా ఏర్పాటు చేస్తారు. మంత్రులుగా ఉన్నటు వంటి మా లాంటి వారము మాత్రమే తెలివిగలవారము మిగతా వారు తెలివి లేని వారు అనడం బాగుండదు. అనేక మంది సమర్థమైన వారికి అవకాశం రాకపోవచ్చు. సమర్థత ఉండి అవకాశం రాని వారిని తక్కువగా అంచనా వేయకూడదు. మీరు తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా చేశారు. మా వాళ్లు చాలామంది ఆయన బ్యాలెన్స్‌గా ఉంటారు, ఆయన ముఖ్యమంత్రి అయి ఉంటే మంచిది అనే వారు. ఇది కాంప్లిమెంట్ తప్ప **తక్కువ** చేసి మాట్లాడడం కాదు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన చంద్రబాబుగారు వారి సేవలు ఎలా వినియోగించుకోవాలనుకున్నారో, ఆ విధంగా హోమ్ మినిస్టర్‌గా, రెవిన్యూ మంత్రిగా కాని ఉపయోగించుకున్నారు. సభా నాయకులుగా ఎన్నికైన వారు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసే హక్కు సంపూర్ణంగా ఉంటుంది. వారి ఆలోచనలో ఏ టీమ్ అయితే బాగుంటుందని అని అనుకుని తీసుకుంటారే తప్ప, ఈయన పనికిరాడు, ఈయనకు చేతకాదు అనే సంధర్భాలుండవు. దీనిని ఇష్యూగా చేసి డిమాండ్సు చివరి దశలో ఉన్నాము. డిమాండ్సు మీద చర్చ అయిపోయింది, జవాబు అయిపోయింది, ఓటింగ్ తీసుకోవాలి, మరల అప్రూవ్ చేయాలి . దేవేందర్ గౌడ్‌గారు అన్యథా భావించకుండా వారికి గౌరవం ఉంది . వీరికి గౌరవం ఉంది.దీనిని ఇంతటితో ఆపివేస్తే బాగుంటుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో బిసిలకు బడ్జెట్ కావాలసినంత పెంచనందుకు, చేనేత, గీత కార్మికులకు నిధుల కేటాయింపులో అలక్ష్యం వహించినందుకు సెక్యులర్ కంట్రీలో చేసిన మత పరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజెపి తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

/బిజెపి సభ్యులు సభ నుండి బయటకు వెళ్లిపోయారు./

SPEAKER: The Cut-Motion Nos. 415 to 609 are before the House.

సా.5.40

స్పీకర్ సర్, ఈ ప్రభుత్వం వెల్ఫేర్‌కు సరైనటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా, సరైన బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. బి.సి.లకు సంబంధించి కూడా చాలా వరకు సరిగా ఇవ్వలేదు. హెసిటేటెడ్‌గా వున్న పిల్లలకు గవర్నమెంట్ ఎస్యూరెన్స్ ఇవ్వలేదు. మైనారిటీలకు సంబంధించి ఇంతవరకూ బడ్జెట్‌లో కేటాయిస్తామని చెబుతున్నారు. ఏది అడిగినా వచ్చే బడ్జెట్‌లో అంటున్నారు. బడ్జెట్ ఏవిధంగా చేస్తారు? ఆల్‌రెడీ బడ్జెట్ సరిగా లేదు. మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇస్తామన్నారు, అది కూడా ఇవ్వలేదు. మైనారిటీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా వారికి కేటాయింపులు చెయ్యలేదు. మహిళలకు గ్యాస్ కనెక్షన్‌లు కంపల్సరీగా ఇవ్వాలి. వృద్ధాప్య ఫించన్‌లు ఇవ్వని కారణంగా, యస్.సిలకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు కాని తీసుకోలేదు.యస్.టిలకు సంబంధించినంతవరకు కేటాయింపులు సరిగా జరగని కారణంగా వీటన్నింటికి నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు )

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XVIII** (18) - గృహ నిర్మాణం
**అభ్యర్థన నెం . XXII** (22) - గిరిజన సంక్షేమం
**అభ్యర్థన నెం . XXV** (25) - మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం
**అభ్యర్థన నెం . XXIV** (24) - అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
**అభ్యర్థన నెం . XXI** (21) - సాంఘిక సంక్షేమం
**అభ్యర్థన నెం . XXIII** (23) - వెనుకబడిన తరగతుల సంక్షేమం

(ఆమోదించబడినవి)

SPEAKER: Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.775,81,42,000 under Demand No.XVIII - Housing."

"That the Government be granted a sum not exceeding Rs.544,50,36,000/- under Demand No.XXII - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.574,60,19,000/- under Demand No.XXV - Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.39,03,49,000/- under Demand No.XXIV - Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.860,54,51,000/- under Demand No.XXI - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.267,66,62,000/- under Demand No.XXIII - Backward Classes Welfare."

(PAUSE)

The Motions were carried and the Demands were granted.

## ప్రకటన

SPEAKER: All the Hon'ble Members are requested to attend and participate in the Seminar to be organised by Rajaji International Institute of Public Affairs and Administration, Viswaniketan, Hyderabad at 6.00 PM today.

Now, the House is adjourned to meet again at 08.30 AM tomorrow, Tuesday, the 27th July, 2004.

(The House then adjourned at 05.42 PM to meet again at 08.30 AM on Tuesday, the 27th July, 2004.)